అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శనివారం 12-8-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 223 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 14 పేజీలు | వెల : 6.50

కంటోన్మెంట్‌లో తీరనున్న ట్రాఫిక్ కష్టాలు

రక్షణ శాఖ భూమి రాష్ట్రానికి కేటాయింపు

- కంటోన్మెంట్ బోర్డు ఆమోదం
- స్కైవే, హైవేల నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్



నవతెలంగాణ-కంటోన్మెంట్

హైదరాబాద్ సికింద్రాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి.. ఇరుకు రోడ్లతో ఇబ్బందికరంగా ఉండే కంటోన్మెంట్‌లో ఇక విశాలమైన రోడ్లు రానున్నాయి. తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థన మేరకు కంటోన్మెంట్‌కు సంబంధించిన 33 ఎకరాల భూమిని స్కైవే, హైవేల నిర్మాణాలకు ఇచ్చేందుకు కేంద్ర రక్షణ శాఖ నుంచి అనుమతి లభించింది. ఈ మేరకు కంటోన్మెంట్ ...13లో

న్యాయ వ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీస్తున్నారు !

ఎన్నికల కమిషన్‌ను నియంత్రించే చర్యలకు సీపీఐ(ఎం) ఖండన



న్యూఢిల్లీ : ఎన్నికల కమిషన్‌ను నియంత్రించేందుకు మోడీ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. సుప్రీం కోర్టు తీర్పులను వ్యతిరేకించడం ద్వారా న్యాయ వ్యవస్థకు రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన స్వాతంత్ర్యాన్ని మోడీ ప్రభుత్వం దెబ్బ తీస్తున్న తీరును పొలిట్‌బ్యూరో తన ప్రకటనలో తీవ్రంగా నిరసించింది. ప్రధాని, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తిలతో కూడిన కమిటీ ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను, ఇతర ఎన్నికల కమిషనర్లను నియమించాలని సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది. తాజాగా మోడీ ప్రభుత్వం లోక్‌సభలో ఒక బిల్లును ప్రవేశపెట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి స్థానంలో ప్రధాని నియమించే కేంద్ర మంత్రిని తీసుకువచ్చింది. దీనివల్ల కార్యనిర్వాహక వర్గం మెజారిటీ అభిప్రాయమే అమలు చేయబడుతుంది. దీనివల్ల నిష్పాక్షికత, ఎన్నికల కమిషన్ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు నాశనమవుతాయి. ప్రభుత్వ ఒత్తిళ్లు, ప్రభావాలు లేకుండా స్వేచ్ఛగా, సక్రమంగా ...6లో

విద్వేష ప్రసంగాలపై సుప్రీం కొరడా...

కేసుల పరిశీలనకు కమిటీ.. ● కేంద్రానికి ఆదేశం



న్యూఢిల్లీ : దేశంలోని పలు చోట్ల విద్వేష ప్రసంగాల కేసులపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసుల పరిశీలనకు ఒక కమిటీని ఏర్పాటుచేయాలని కేంద్రాన్ని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. విద్వేష ప్రసంగాలపై ఉక్కుపాదం మోపేలా కేంద్రానికి ఆదేశాలివ్వాలంటూ జర్నలిస్టు షహీన్ అబ్దుల్లా వేసిన పిటిషన్‌పై న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, ఎస్‌వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారించింది. 'మతాల మధ్య పరస్పర సామరస్యం, స్నేహం ఉండాలి. ఇది అన్ని మతాల బాధ్యత. విద్వేష ప్రసంగాల సమస్య ఏమాత్రం మంచిది కాదు. ఇది ఎవరికీ ఆమోదయోగ్యమూ కాదు' అని ధర్మాసనం తెలిపింది. కమిటీ ఏర్పాటుకు సంబంధించి ఈ నెల 18వ తేదీలోగా సమాధానం ఇవ్వాలని కేంద్రం తరపున హాజరైన అడిషనల్ సొలిసిటర్ ...13లో

క్రిమినల్ న్యాయ చట్టాల స్థానంలో

కొత్త కోడ్‌లు

ఐపీసీ స్థానే భారతీయ న్యాయసంహిత

ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీపీసీ), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (ఐఈఏ)లను సవరించేందుకు కేంద్రం ముందుకొచ్చింది. ఐపీసీ స్థానంలో 'భారతీయ న్యాయ సంహిత' (బీఎన్ఎస్), సీపీసీ స్థానంలో 'భారతీయ నాగరిక్ సురక్షా సంహిత' (బీఎన్ఎస్ఎస్), ఐఈఏ స్థానంలో 'భారతీయ సాక్ష్య' (బీఎస్) చట్టాలుగా పేర్లు మార్చింది. దీనికి సంబంధించిన బిల్లులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వీటిని పార్లమెంట్ స్టాండింగ్ కమిటీకి పంపారు.



ఇంగ్లీష్ తీసేసి హిందీ పేర్లు

- రాజద్రోహ చట్టం రద్దు పేరుకే
- మరిన్ని కోరలతో కొత్త చట్టం
- వర్షాకాల సమావేశాల చివరి రోజు ప్రవేశపెట్టిన అమిత్‌షా
- పార్లమెంట్ స్టాండింగ్ కమిటీకి సిఫారసు

ప్రతిపక్షాలు సభలో లేని టైంలో కీలక బిల్లులు

న్యూఢిల్లీ : మోడీ ప్రభుత్వం మూడు వివాదాస్పద కొత్త క్రిమినల్ బిల్లులను శుక్రవారం పార్లమెంటులో ప్రవేశపెట్టింది. నేర న్యాయ వ్యవస్థను సంస్కరించే క్రమంలో మూడు కొత్త బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టిన మోడీ ప్రభుత్వం దేశద్రోహ చట్టాన్ని రద్దు చేయాలని నిర్ణయించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుక్రవారం (ఆగస్టు 11) పార్లమెంటులో ప్రకటించారు. వాస్తవానికి పేరులో రాజద్రోహం అన్న పదాన్ని తొలగించారే తప్ప అందులోని నిబంధనలకు మరిన్ని కోరలు తొడిగి మరింత క్రూరంగా మార్చారు.

ప్రతిపక్షాలు సభలో లేని సమయంలో ఈ కీలకమైన బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ బిల్లులలో పూర్తిగా ఇంగ్లీష్‌ను నిర్మూలించారు. కేవలం హిందీ పేర్లతోనే బిల్లులను తీసుకొచ్చారు.

మూడు కొత్త బిల్లుల్లో భారతీయ శిక్షాస్మృతి-1860 స్థానే భారతీయ న్యాయ సంహిత బిల్లు-2023, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్1898 స్థానే భారతీయ నాగరిక్ సురక్ష సంహిత బిల్లు- 2023 , ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్- 1872 స్థానే భారతీయ సాక్ష్యాధారాల బిల్లు - 2023ను తీసుకొచ్చారు. "ఈ బ్రిటీష్ చట్టాలు బ్రిటిష్ ప్రభుత్వాన్ని బలోపేతం చేయడానికి మరియు రక్షించడానికి రూపొందించబడ్డాయి. వాటి లక్ష్యం శిక్షించడమే తప్ప న్యాయం చేయడం కాదు. మేము తీసుకువస్తున్న మూడు కొత్త చట్టాల స్ఫూర్తి శిక్షించడమే కాకుండా ప్రతి పౌరుడికి న్యాయం చేయడంతోపాటు మరిన్ని నేరాలు జరగకుండా ఉండేందుకు ఉద్దేశించినది" అని కేంద్ర హోం మంత్రి సెలవిచ్చారు.

మూడు కొత్త బిల్లులను క్లుప్తంగా ప్రవేశపెట్టిన అమిత్‌షా, వాటిని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపుతామని, ఆ తర్వాత పార్లమెంటుకు అందజేస్తామని ...6లో

ముగిసిన పార్లమెంట్

ఉభయ సభల్లో 21 బిల్లులు ఆమోదం

- లోక్‌సభలో 44 శాతం, రాజ్యసభలో 63 శాతం కార్యకలాపాలు



న్యూఢిల్లీ : పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ముగిశాయి. జూలై 20న ప్రారంభమైన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు 23 రోజుల పాటు 17 సిట్టింగ్‌లు నిర్వహించి శుక్రవారం ముగిశాయి. ఈ సమావేశాల్లో ఉభయ సభల్లో మొత్తం 21 బిల్లులు ఆమోదం పొందాయి. ఉభయ సభల్లో ఒక్కో బిల్లును ఉపసంహరించుకున్నారు. ఢిల్లీ బిల్లు, ...6లో

మణిపూర్ మండుతుంటే

మీకు జోకులా..?

ప్రధానిపై రాహుల్ తీవ్ర విమర్శలు



న్యూఢిల్లీ : నెలలు తరబడి మణిపూర్ మండుతుంటే ఆ అంశంపై చర్చలో పాల్గొన్న ప్రధాని నవ్వులు చిందిస్తూ, జోక్‌లు విసరడాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ప్రధాని హోదాకు ఇది తగదన్నారు. శుక్రవారం నాడిక్కడ ఏఐసీసీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. ప్రధాని మోడీ, హెూంమంత్రి అమిత్ షాలు మణిపూర్‌లో భారతమాతను హత్య చేశారంటూ తాను చేసిన వ్యాఖ్యలు బూటకపు మాటలు కాదని అన్నారు. 'పార్లమెంటులో ప్రధానమంత్రి 2:13 గంటలు మాట్లాడారు. అందులో మణిపూర్‌పై మాట్లాడింది 2 నిమిషాలే. రాష్ట్రాన్ని, అక్కడి మహిళలను ప్రధాని "ఎగతాళి" చేశారు. మణిపూర్ నెలల తరబడి మండుతోంది. ప్రజలు విలువైన ప్రాణాలు కోల్పోయారు. అత్యాచారాలు జరిగాయి. కానీ ప్రధాని మాత్రం నవ్వులు చిందిస్తూ, జోకులు విసురుతున్నారు. ఇది ఆయనకు తగదు" అని రాహుల్ విమర్శించారు. మణిపూర్ ఘర్షణలను ఆర్మీ కేవలం రెండు రోజుల్లో నిలిపివేయగలదన్నారు. కానీ మణిపూర్ రగులుతూనే ఉండాలని ప్రధాని కోరుకున్నారనీ, అందుకే మంటలను చల్లార్చే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. మణిపూర్‌ను సైన్యం అదుపులోకి తీసుకోవాలని తాను కోరినప్పుడు బీజేపీ తనను విమర్శించిందని అన్నారు. మణిపూర్‌పై అసలు చర్చలే జరగలేదని, కేవలం హింస మాత్రమే చోటచేసుకుందని దుయ్యబట్టారు. హింసను మొదట అదుపు చేసి, ఆ తరువాత దానికి చరమగీతం పాడాల్సి ఉంటుందని అన్నారు. ప్రధాని వద్ద ఇందుకు అవసరమైన అన్ని అస్త్రాలు ఉన్నప్పటికీ ఆయన వాటిని వాడలేదని, చేసిందేమీ లేకపోగా నవ్వులు చిందిస్తున్నారని తప్పుపట్టారు.

"మణిపూర్‌లో దేశం ఆలోచనను బీజేపీ హత్య చేసిందని చెప్పాను. నేను రూపకంగా మాట్లాడలేదు. నేను అక్షరాలా మాట్లాడుతున్నాను" అని అన్నారు. 'అందుకే నేను నా ప్రసంగంలో (లోక్‌సభలో) మణిపూర్‌లో భారత మాత హత్యకు గురయ్యిందని చెప్పాను. మొదటిసారిగా, భారత మాత అనే పదాలను పార్లమెంట్ నుండి బహిష్కరించారు. ఇది ఆ మాటలను అవమానించడం. నేను చెప్పింది తప్పా? ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, సామరస్యపూర్వకంగా, ఆప్యాయతతో జీవించే భారతదేశ ఆలోచన అయిన భారత్ మాత మణిపూర్‌లో హత్యకు గురైంది, ఇది వాస్తవం' అని రాహుల్ గాంధీ అన్నారు.

> రెండు గంటల ప్రసంగంలో మణిపూర్‌పై మాట్లాడేది రెండు నిమిషాలేనా?

'నేను గత 19 ఏండ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. అన్ని రాష్ట్రాలకు వెళ్లాను. కానీ మణిపూర్‌లో నేను చూసిన వాటిని ఎక్కడా చూడలేదు. నేను మెయిటీ ప్రాంతానికి వెళ్లినప్పుడు, మా భద్రతలో ఎలాంటి కుకీని తీసుకురావద్దని చెప్పారు. మెయిటీ ప్రాంతంలో ఏదైనా కుకీ ఉంటే కుకీలను చంపుతారని మాకు చెప్పారు. కుకీ ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. కాబట్టి, మణిపూర్‌ను కుకీ, మెయిటీగా విభజించారు. మణిపూర్ రాష్ట్రంగా ఉనికిలో లేదు. ఇదే నేను పార్లమెంట్‌లో చెప్పాను' అని అన్నారు. మీడియాను (కేంద్రం) అదుపులో పెట్టుకున్నారనే విషయం తనకు తెలుసునని, రాజ్యసభ, లోక్‌సభ టీవీని తమ ...6లో

ఆర్టీసీ కార్మికులకు సర్కారీ జీతాలు

కొత్త బస్సులు, డిపోలు, స్టేషన్లు ఉండవు

- అభివృద్ధి కోసమే ఆర్టీసీ ఆస్తుల వినియోగం
- చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ వెల్లడి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



ఆర్టీసీ కార్మికులకు మరో నెలరోజుల్లో ప్రభుత్వ ట్రెజరీ నుంచి వేతనాలు అందుతాయని టీఎస్‌ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. శుక్రవారంనాడాయన్ని కలిసిన పాత్రికేయులతో మాట్లాడారు. సాధ్యమైతే ఈనెల జీతాలనే ట్రెజరీ ద్వారా ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నామనీ, సాంకేతిక సమస్యలు ఏవైనా ఎదురైతే కచ్చితంగా వచ్చే నెల నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విలీన ప్రక్రియపై ఆర్టీసీ ఉన్నతాధికారులు కూడా అధ్యయనం చేస్తున్నారనీ, అవన్నీ ఓ కొలిక్కి వచ్చాక విధివిధానాలు ఖరారు అవుతాయని వివరించారు. ఆర్టీసీ కార్మికులకు ప్రస్తుతం అదనపు అలవెన్సులు ఇవ్వట్లేదనీ, దానిపై వారిలో కొంత అసంతృప్తి ఉన్నదని అన్నారు. విలీన ప్రక్రియ పూర్తయితే గతంలో కంటే మరింత మెరుగైన జీతాలు, అలవెన్సులు వస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ) యథాతథంగానే ఉంటుందనీ, ఉద్యోగులు మాత్రమే ప్రభుత్వంలో విలీనం అవుతున్నారని వివరణ ఇచ్చారు. వారి జీతాలను ప్రభుత్వం చెల్లిస్తే, సంస్థకు రోజువారీగా వచ్చే ఆదాయంతో అప్పులు తీరుస్తామని స్పష్టం చేశారు. ఆర్టీసీ ఉద్యోగుల కష్టం ఇప్పటిలాగే ఉంటుందనీ, దానిలో ఎలాంటి తేడా ఉండబోదన్నారు. సంస్థ ఆస్తుల్ని అభివృద్ధి, విస్తరణకే వినియోగిస్తామని చెప్పారు. కొత్త బస్సుల్ని కొనాలనే ప్రణాళికలు ఏవీ ప్రస్తుతం లేవని తేల్చి చెప్పారు. కొత్త ...13లో

విలీనం ఓకే...సమస్యల సంగతేంటి?

వాటి పరిష్కారానికి సిఫార్సులు చేయండి

- టీఎస్‌ఆర్టీసీ విలీన కమిటీకి ఎస్‌డబ్ల్యూఎఫ్ వినతి
- ఆంధ్రప్రదేశ్‌లో అధ్యయనం చేసివచ్చిన బృందం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ)ని ప్రభుత్వంలో విలీనం చేసే క్రమంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి అనుగుణంగా సిఫార్సులు చేయాలని టీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) విలీన కమిటీ చైర్మెన్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావుకు విన్నవించింది. శుక్రవారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు మాట్లాడారు. టీఎస్‌ఆర్టీసీ విలీన ప్రక్రియపై తమ సంఘం ప్రతినిధి బృందం ఇటీవలే ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించి ఏపీఎస్‌ఆర్టీసీ విలీనం తర్వాత అక్కడి కార్మికుల స్థితిగతులు, ఇబ్బందులు, పరిష్కారమార్గాలపై అధ్యయనం చేసి వచ్చిందని తెలిపారు. ఫెడరేషన్ విలీన అధ్యయక బృందానికి ఫెడరేషన్ అధ్యక్షులు వీరాంజనేయులు కన్వీనర్‌గా వ్యవహరించారు. ఉప ప్రధాన కార్యదర్శి జీ లింగమూర్తి, ప్రచార కార్యదర్శి ...13లో



మత్స్యశాఖలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయండి

- జిల్లాకు రెండు చేప, రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రాలను నిర్మించాలి : సీఎం కేసీఆర్‌కు తమ్మినేని లేఖ

వివరాలు 13లో..

మరో రైతాంగ ఉద్యమానికి సిద్ధం కావాలి

రాత పూర్వక హామీల అమలుకై దశలవారీ ఆందోళనలు

- కార్పొరేట్ వ్యవసాయం కోసం మోడీ సర్కారు యత్నం
- వ్యవసాయాన్ని రక్షించుకోవాలంటే బీజేపీని గద్దెదించాల్సిందే...
- ఆయా రాష్ట్రాల్లో పటిష్టమైన ఉద్యమ కార్యాచరణ చేపట్టాలి
- ఎస్‌కేఎం రాష్ట్ర సదస్సులో వక్తలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వ్యవసాయాన్ని కాపాడుకుంటూనే, అన్నదాతల హక్కుల కోసం ఢిల్లీ రైతాంగ పోరాట తరహాలో మరో ఉద్యమానికి సిద్ధం కావాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) రాష్ట్ర సదస్సులో వక్తలు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను ఏడాదిన్నర గడిచినా అమలు చేయలేదని విమర్శించారు. అవిశ్రాంత పోరాటంతో మోడీ సర్కారు మెడలు వంచి మూడు నల్ల చట్టాలను రద్దు చేయించిందని గుర్తు చేశారు. ఆ సందర్భంగా ప్రధాని రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీల అమలు కోసం సుదీర్ఘ పోరాటం చేయాల్సిన అవసరముందని తెలిపారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పరోక్షంగా మోడీ ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని గద్దెదించడం ద్వారానే రైతులకు, వ్యవసాయానికి రక్షణ ఉంటుందని అభిప్రాయపడ్డారు. రైతులకు మోడీ ఇచ్చిన హామీలేంటి? మద్దతు ధరలు, విద్యుత్ సవరణలు, రుణవిమోచన చట్టాలను, స్వామినాథన్ ...13లో





వివరాలు తెలియజేస్తున్న పోలీస్ అధికారి...

శంషాబాద్‌లో మహిళ దారుణ హత్య

పెట్రోల్ పోసి కాల్చిన దుండగులు

- పూర్తిగా కాలిన మృతదేహం

వివరాలు 13లో..

గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలి

• ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలి : డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్, ఏఐఎఫ్‌డీవై డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈనెల 29,30 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 రాతపరీక్షలను వాయిదా వేసి రెండు నెలల తర్వాత జరపాలని డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్, ఏఐఎఫ్‌డీవై రాష్ట్ర కమిటీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆయా సంఘాలు సమావేశాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వల్లీ ఉల్లా ఖాద్రీ, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి కెఎస్ ప్రదీప్, ఏఐఎఫ్‌డీవై అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ, వనం సుధాకర్ మాట్లాడుతూ ఈనెల 29,30 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలను నిర్వహిస్తున్నట్టు టీఎస్‌పీఎస్సీ ప్రకటించిందని చెప్పారు. గురుకుల బోర్డు పరీక్షలు ఈనెల 23 వరకు ఉండడంతో అభ్యర్థులు సన్నద్ధమయ్యేందుకు సమయం లేకపోవడంతో తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని వారు డిమాండ్ చేశారు. జాబ్ క్యాలెండర్‌ను ఏటా ప్రకటించకపోవడం వల్లే ఇలాంటి గందరగోళం ఎదురవుతున్నదని చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ కోసం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇందురు సాగర్, కోలా లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై కేసులను ఎత్తేయాలి

• గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలి :

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈనెల 29,30 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. విద్యార్థులు చేస్తున్న డిమాండ్‌పై టీఎస్‌పీఎస్సీ సానుకూలంగా పరిశీలించాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. వరుసగా గురుకుల ఉపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్ నియామక పరీక్షల నిర్వహణ మధ్యలో గ్రూప్-2 పరీక్షలు రావడంపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. దీనిపై పరిశీలన చేస్తామంటూ స్వయంగా సీఎం కేసీఆర్ ఇటీవల శాసనసభ సమావేశాల్లోనే హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేస్తున్న తరుణంలో విద్యార్థులు అవకాశం కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వాయిదా వేయాలంటూ టీఎస్‌పీఎస్సీ కార్యాలయం వద్ద గురువారం నిరసన తెలిపిన కారణంతో పోలీసులు అరెస్టు చేసిన విద్యార్థులు, అభ్యర్థులపై కేసులు నమోదు చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వానికి కూనంనేని విజ్ఞప్తి చేశారు.

అరెస్టయిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసులు పెడితే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

నిరుద్యోగ జీవితాలతో కేసీఆర్ చెలగాటం

సీఎం కేసీఆర్‌పై చనగాని దయాకర్ ఆగ్రహం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నిరుద్యోగుల జీవితాలతో సీఎం కేసీఆర్ చెలగాటమాడుతున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి చలగాని దయాకర్ విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆరు లక్షల మంది గ్రూప్ 2 అభ్యర్థుల ఆవేదనను ప్రభుత్వం వినాలని కోరారు.

ఆగస్టు నెలలో నాలుగు పరీక్షలు ఉంటే, ఏ పరీక్ష రాయాలో ప్రభుత్వమే చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేసిన తప్పిదాలకు నిరుద్యోగులెందుకు ఆవేదనను అనుభవించాలని ప్రశ్నించారు. రెండు నెలల సమయమిస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టమేందని నిలదీశారు.

విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టడంలో విఫలం

ఆప్ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల ఆత్మహత్యలను నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆప్ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ విమర్శించారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ట్రిపుల్ ఐటీ విద్యార్థి జాదవ్ బబ్లు కుటుంబానికి న్యాయం చేయాలనీ, విద్యార్థులు ఆత్మహత్యలను నివారించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నిర్మల్ ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీ ప్రధాన ద్వారం వద్ద ఆందోళనకు దిగిన ఆప్ విద్యార్థి విభాగం నేతలను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తక్షణమే వారిని విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యా సంస్థలు మత్యు కేంద్రాలుగా మారుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. విద్యార్థి జాదవ్ బబ్లు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

అంబేద్కర్ ఓవర్‌సిస్ విద్యానిధికి దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రస్తుత విద్యాసంవత్సరానికి అంబేద్కర్ ఓవర్‌సిస్ విద్యానిధి పథకం కోసం ఈ నెల శుక్రవారం నుంచి ఈ నెల 30వరకు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అదనపు సంచాలకులు డి ఉమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా కులాలకు చెందిన అర్హులైన విద్యార్థినీ, విద్యార్థులు ఉపకార వేతనాలకోసం https\\telanganaepass.gov.in ఈ-పాస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

MANOR ESTATES AND INDUSTRIES LIMITED

Regd.Office: S.No.321, Kallakal Village, Toopran Mandal, Medak Dist.,Telangana - 502336, India
CIN: L45400TG1992PLC014389 Phone: 8897642711 Email: meilmedak@gmail.com Website: www.meilmedak.in

30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్అలోన్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో ఇపిఎస్ మినహా)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30-06-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికానికి సంబంధించి 30-06-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2022 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్స్ నుండి పూర్తి ఆదాయం (నికర)	4.21	2.55	2.87	0.16
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	(10.96)	(12.32)	(60.01)	(175.81)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	(10.96)	(12.32)	(60.01)	(175.81)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	(10.96)	(12.32)	(60.01)	(175.81)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(10.96)	(12.32)	(60.01)	(175.81)
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	823.50	823.50	823.50	823.50
7	రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వును మినహాయించి) గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా)	(1,050.02)	(990.01)	(990.01)	(990.01)
8	(ఎ) బేసిక్/ డైల్యూటెడ్ వాటా ఒక్కింటికి రాబడి	(0.13)	(0.15)	(0.73)	(2.13)

1) సెక్యూరిటీస్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్స్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్‌తో దాఖలుచేసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. సదరు త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్: www. bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.meilmedak.in పై అందు బాటులో ఉంటాయి.
2) 30.06.2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను 11 ఆగష్టు, 2023న నిర్వహించిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే రికార్డుపై తీసుకోబడినవి.

ప్రదేశం: మెదక్
తేది: 11-08-2023

సం/-
రిషబ్ అగర్వాల్
పూర్తికాలిక డైరెక్టర్
DIN: 06963740

SOPHIA TRAEXPO LIMITED

CIN: L21000TG1983PLC113227
Regd Office : 2nd Floor, Jyothi Pinnacle, Survey No.11, Kondapur Village
Serilingampally Mandal and Municipality Hyderabad TG 500084 IN
30.06.2023తో ముగిసిన మొదటి త్రైమాసికం కొరకు
ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల నివేదిక

(మొత్తం రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30.06.2022 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	పూర్తి ఆదాయం	0.00	0.00	0.31	0.31
2	నికర లాభం (పన్ను, మినహాయింపుగలమరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(2.98)	(3.27)	(2.45)	(11.09)
3	పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదాఅసాధారణ ఐటంల తరువాత)	(2.98)	(3.27)	(2.45)	(11.09)
4	పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదాఅసాధారణ ఐటంల తరువాత)	(2.98)	(3.27)	(2.45)	(11.09)
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(2.98)	(3.27)	(2.45)	(11.09)
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (రూ.10/- చొప్పున ఈక్విటీ వాటాకు)	510.00	510.00	510.00	510.00
7	రిజర్వులు (గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీటులో చూపినట్లుగా రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	(60.73)
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది) (ఎ) బేసిక్ :	(0.06)	(0.06)	(0.05)	(0.22)
	(బి) డైల్యూటెడ్ :	(0.06)	(0.06)	(0.05)	(0.22)

గమనిక:
1) 30.06.2023తో ముగిసిన త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పై నివేదిక ఆడిట్ కమిటీచే సమీక్షించబడినది మరియు ఆ తరువాత 11 ఆగష్టు, 2023న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల చే ఆమోదించబడినవి.
2) కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 మరియు కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) అమెండ్‌మెంట్స్ రూల్స్, 2016లోని రూల్3తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 33 క్రింద నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి-ఎఎస్)ను అనుసరించి ఆర్థిక ఫలితాల పై నివేదిక సిద్ధం చేయబడినది.
3) కంపెనీ సింగిల్ సెగ్మెంట్‌ను నిర్వహిస్తున్నది మరియు ఫలితాలు సింగిల్ సెగ్మెంట్‌కు చెందినవి.
4) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్& డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లచే ఐఎన్‌డి-ఏఎస్ ఆర్థిక ఫలితాలు సమీక్షించబడినవి.
5) గత సంవత్సరాలు/ కాలవ్యవధుల అంకెలు పోల్చుటకు వీలుగా అవసరమైనచోట రీ-గ్రూప్ చేయబడినవి.

For Sohpia Traexpo Limited
సం/-
వై. మల్లికార్జున్ రావు
పూర్తి కాలపు డైరెక్టరు
DIN:00905266

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-08-2023

BAMBINO AGRO INDUSTRIES LIMITED

CIN: L15440TG1983PLC004363
No.4E, Surya Towers, S.P. Road, Secunderabad - 500 003, Telephone No. 040-44363332,
Email id cs@bambinoagro.com, Website: www.bambinoagro.com

EXTRACT OF STATEMENT OF STANDALONE UN AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 30TH JUNE 2023 (Rs. in lakhs)

Sl. No	Particulars	Quarter Ended 30-06-2023 Un-audited	Quarter Ended 30-06-2022 Un-audited	Year Ended 31-03-2023 Audited
1	Total Income	7680.31	6343.28	30510.23
2	Net Profit / (Loss) for the period (before Tax Exceptional and /or Extraordinary items)	440.29	383.76	1300.07
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and /or Extraordinary items)	440.29	383.76	1300.07
4	Net Profit/(Loss) for the period after tax (after Exceptional and /or Extraordinary items)	317.80	277.00	921.38
5	Total Comprehensive Income for the period (Comprising Profit/Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)	317.80	277.00	921.38
6	Equity Share Capital	800.88	800.88	800.88
7	Earnings Per Share (of Rs.10/- each) (not annualised): 1. Basic	3.97	3.46	11.50
	2. Diluted	3.97	3.46	11.50

Notes:
1. The above is an extract of the detailed format of Un-audited Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the Securities and Exchange Board of India(Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.
2. The full format of the Un-audited financial Results is available on the websites i.e. www.bseindia.com & www.bambinoagro.com.

For and on behalf of the Board of Directors of
BAMBINO AGRO INDUSTRIES LIMITED
Sd/-
SHIRISHA RAGHUVEER MYADAM
CHAIRMAN AND MANAGING DIRECTOR
DIN: 07906214

Place: Secunderabad
Date : 11-08-2023

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా పేరుగలది)
రిజిష్టర్డ్ ఆఫీసు: కెఆర్‌ఎం టవర్స్, 7వ అంతస్తు, హార్రింగ్‌టన్ రోడ్,
చెట్‌పేట్, చెన్నై-600031. ఫోన్: +91 44 4564 4000/ ఫ్యాక్స్: +91 44 4564 4022.
అధీకృత అధికారి: శ్రీ. శివ్‌కాంత్ తివారి/ సంప్రదించు నెంబరు: 70040 73072.

అనుబంధం-4-A (రూల్ 8(6) ప్రొవిజన్ చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా పేరుగలది** యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడినది, దానిని **1) శ్రీ.అకవరం ప్రవీణ్‌కుమార్ రెడ్డి, 2) అకవరం శ్రావణి** నుండి **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌**కు బకాయిఉన్న **రూ.2064003.89/- (రూపాయలు ఇరవైలక్షల అరవై నాలుగువేల మూడు & ఎనభైతొమ్మిది పైసలు మాత్రమే)** యొక్క రికవరీ కొరకు "ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే ప్రాతిపదికన" **29.08.2023**న విక్రయించబడును. **రిజర్వు ధర రూ.20,47,500/- (రూపాయలు ఇరవైలక్షల నలభైఏడువేల ఐదువందలు మాత్రమే)** మరియు **ధరావత్తు రూ.2,04,750/-** (రూపాయలు రెండులక్షల నాలుగువేల ఏడువందల యాభై మాత్రమే)గా ఉంటుంది.

తాకట్టు ఆస్తి యొక్క వివరణ

మహేదేవ్‌పూర్ (గ్రా), బీబీనగర్ మండలం, యాదాద్రి-భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్దగల 360 చ.గ.లు లేదా 300.96చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నెం.లు 117, 120, 121, 122లోని ప్లాట్‌నెం.149 మరియు 150 మొత్తం కలిగియున్న ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు:
ఉత్తరం: 33' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.148, తూర్పు: ప్లాట్ నెం.151 & ప్లాట్ నెం.152, పడమర: 33' వెడల్పు రోడ్డు.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, దయచేసి **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్** వెబ్‌సైట్ అనగా., www.idfcfirstbank.com లో ఇవ్వబడిన లింక్‌ను పరిశీలించండి.

తేది: 12-08-2023

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా పేరుగలది)

తెలంగాణ ప్రభుత్వం

మున్సిపల్ కౌన్సిల్-తుంకుంట

ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వానం ప్రకటన (ఇఓఐ)

మున్సిపాలిటీచే చేపట్టుటకు సివిల్ మరియు ఇతర అభివృద్ధి పనులపై నాణ్యత పరీక్ష నిర్వహించుటకు అనుభవంగల ఏజెన్సీల నుండి సీల్డు కవర్లలో ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వానం (ఇఓఐ)ను తుంకుంట మున్సిపాలిటీ వారు ఆహ్వానిస్తున్నారు. ఆసక్తిగల ఏజెన్సీలు 18.08.2023 ఉ.11.00గం.లకు లేదా సీల్డు కవర్లలో వారి కోటేషన్లను సమర్పించాలి. కోటేషన్లు అదే రోజు, ఉ.11.30గం.లకు తెరువబడును. షరతులు: ఏ) బిడ్డింగ్ సంస్థ/ ఏజెన్సీ తెలంగాణలో వ్యాలిడ్ రిజిస్ట్రేషన్ ఉండాలి మరియు వ్యాలిడ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కాపీనిసమర్పించాలి. బి)కన్సల్టెన్సీ సంస్థలు/ఏజెన్సీలు తెలంగాణ రాష్ట్రంలో ఏదేని రాష్ట్ర ప్రభుత్వ శాఖలో గత 5సం॥ల్లో థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ సర్వీసెస్‌ను విజయవంతంగా కల్పించిఉండాలి. సి) బిడ్డరు అసెస్‌మెంట్ సంవత్సరం 2023-24 కోసం పాన్‌కార్డు మరియు జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, చివరి త్రైమాసికం జీఎస్టీ రిటర్నులు మరియు ఐటివరీ ఐట రిటర్నుల కాపీని సమర్పించాలి. డి) బిడ్డరు అక్రిడేటెడ్ ఐఎస్ఓ 9001: 2015 క్యూఎంఎస్ సర్టిఫికేట్ ఉండాలి. ఇ) సంస్థ/ఏజెన్సీ హైదరాబాద్ వద్ద స్వంత ఇంజనీరింగ్ టెస్టింగ్ ల్యాబొరేటరీ ఉండాలి అది నేషనల్‌అక్రిడేషన్ బోర్డు ఫర్ టెస్టింగ్ మరియు క్యాలిబ్రేషన్ ల్యాబొరేటరీస్ (ఎన్ఏబిఎల్) చే అనుబంధం ఉండాలి. ఎఫ్) సంస్థ/ ఏజెన్సీ ప్రత్యేకంగా ఈ జాబ్ కొరకు ఇతర సపోర్టింగ్ టెక్నికల్ & నాన్ టెక్నికల్ సిబ్బంది భాగంగా థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్‌లో 20 సం॥ల అనుభవంతో బీఇ/బి.టెక్ (సివిల్) యొక్క టీమ్ లీడర్ నియామకం. జి) సంస్థ/ ఏజెన్సీ తనిఖీచేసిన పూర్తి పనుల విలువ గత ఐదు ఆర్థిక సంవత్సరాల కాలంలో ఏదేని ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.100.00 కోట్ల కంటే తక్కువ కాకుండా పూర్తి విలువ పనులను తనిఖీచేసి ఉండాలి. తగిన సర్టిఫికేట్‌ను సమర్పించాలి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు క్యాడర్ కంటే తక్కువకాకుండా అధికారులచే ధృవీకరించబడాలి. హెచ్) సంస్థ కొరకు థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ సర్వీసెస్ నుండి గత 5(ఐదు) సం॥లో ఏదేని ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.2.00 కోట్లకు తక్కువకాకుండా వార్షిక టర్నోవర్‌ను బిడ్డరుదారులు గత 5సం॥ల్లో సిఏ మరియు ఆడిట్‌చేసిన వార్షిక ఖాతాచే ధృవీకరించిన వార్షిక టర్నోవర్ సర్టిఫికేట్‌ను సమర్పించాలి. ఐ) ఏజెన్సీ/ సంస్థ అనునది కమీషనర్, తుంకుంట మున్సిపాలిటీ వారిపేరున తీసిన ప్రాసెస్ ఫీజు రూ.10,000/- డిడి నాన్-రీఫండబుల్‌ను సమర్పించాలి. జె) ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్ రిజిస్ట్రేషన్ కాపీ మరియు చెల్లించిన కాపీల చివరి ఒక సంవత్సరం). కె)ఈఎస్ఐ (ఈఎస్ఐ రిజిస్ట్రేషన్ కాపీ మరియు చెల్లించిన కాపీల చివరి ఒకసంవత్సరం). ఎల్)జాయింట్ వెంచర్ లేదా మరొక ఏజెన్సీలతో టైఅప్‌లు అనుమతించ బడవు మరియు ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ అనుమతించబడవు. ఎం) బిడ్డరుదారుల డిస్‌క్వాలిఫైడ్‌కు లోబడి ఉంటుంది మరియు బ్లాక్ లిస్టింగ్ బాధ్యులు మరియు బిడ్ సెక్యూరిటీ జప్తుచేయబడును, ఒకవేళ బిడ్డరుదారు తప్పుడు సమాచారం లేదా తప్పుదోవ సమాచారం సమర్పించినయెడల. ఎన్) సబ్-కాంట్రాక్టింగ్‌కు అనుమతి ఉండదు. ఓ) ఏదేని తదుపరి నోటీసు/ సమాచారం లేకుండా స్వీకరించిన ఓఐలను రద్దుచేయు/ మార్పుచేయు కంపిటెంట్‌అథారిటీగా కమీషనర్, తుంకుంట మున్సిపాలిటీవారు ఉంటారు. తదుపరి వివరాలు అవసరంఉన్నా కార్యాలయపు వేళల్లో అసిస్టెంట్ ఇంజనీరు/ డిప్యూటీ ఇఇ సంప్రదించవచ్చును.

సం/- కమీషనర్,
టిఎంసి

DIPR R.O.No.5353-PP/CL/ADVT/1/2023-24, Date: 11.08.2023

COVIDH TECHNOLOGIES LIMITED

CIN: L72200TG1993PLC015306
Registered office: B-2, Plot 797/A, Road 36, Jubilee Hills, Hyderabad, Telangana 500033
30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు కాలవ్యవధి కొరకు
స్టాండ్‌అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు

(రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30-6-2023 ఆడిట్‌చేయనివి	31-3-2023 ఆడిట్‌చేసినవి	30-6-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	-	-	-	-
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	-1.14	-2.02	-2.15	-11.64
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	-1.14	-2.02	-2.15	-11.64
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	-1.14	-2.02	-2.15	-11.64
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-1.14	-2.02	-2.15	-11.64
6	ఈక్విటీ వాటా మూలధనం	30.00	30.00	30.00	30.00
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	-
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-ల చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు)- (ఎ) బేసిక్:	-0.38	-0.67	-0.72	-3.73
	(బి) డైల్యూటెడ్:	-0.38	-0.67	-0.72	-3.73

గమనికలు:
సెబీ (లిస్టింగ్ మరియు అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలుచేయబడిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్: (www.bseindia.com) పై మరియు మా వెబ్‌సైట్: www.covidh.co.in పై లభించును.

For COVIDH TECHNOLOGIES LIMITED
Sd/-
GANAPA NARSI REDDY
Director
DIN : 09482406

Place : Hyderabad
Date : 11-08-2023

GVK POWER & INFRASTRUCTURE LIMITED

CIN: L74999TG2005PLC059013
Regd. Office: Darshak Chambers, Plot No:32, Ground Floor, H.No.1-8-303/48/32, Street No:1, Penderghast Road, Sec-bad-500 003, Telangana, India
Ph no.+91 40 2790 2663/64 Fax no.+91 40 2790 2663.
Email: cs.gvkpil@gvk.com, Website: www.gvk.com

30,జూన్, 2023తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక

(రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం (ఆడిట్‌చేయనివి) 30.06.2023	31.03.2023	30.06.2022	ముగిసినసం॥నికి (ఆడిట్‌చేసినవి) 31.03.2023
ఆపరేషన్ల నుండి నికర అమ్మకాలు/ ఆదాయం	250	250	250	1,000
పన్ను తరువాత సాధారణ కార్యకలాపాల నుండి లాభం/(నష్టం)	146	237	-	646
పన్ను తరువాత సాధారణ కార్యకలాపాలనుండి లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	146	237	-	646
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు రూ.1/- చొప్పున)	15,792	15,792	15,792	15,792
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (వార్షికంకానిది)				
ఎ) బేసిక్ (రూ.లో)	0.01	0.02	-	0.04
బి) డైల్యూటెడ్ (రూ.లో)	0.01	0.02	-	0.04
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తర్వాత) (వార్షికం కానిది)				
ఎ) బేసిక్ (రూ.లో)	0.01	0.02	-	0.04
బి) డైల్యూటెడ్ (రూ.లో)	0.01	0.02	-	0.04

30,జూన్, 2023తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక

(రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం (ఆడిట్‌చేయనివి) 30.06.2023	31.03.2023	30.06.2022	ముగిసినసం॥నికి (ఆడిట్‌చేసినవి) 31.03.2023
ఆపరేషన్ల నుండి నికర అమ్మకాలు/ ఆదాయం	50,036	18,625	61,469	2,12,036
పన్ను తరువాత సాధారణ కార్యకలాపాల నుండి లాభం/(నష్టం)	27,527	(8,512)	(20,522)	(17,092)
పన్ను తరువాత సాధారణ కార్యకలాపాలనుండి లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	27,527	(8,512)	(40,008)	3,07,108
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు రూ.1/- చొప్పున)	15,792	15,792	15,792	15,792
రీవాల్యూయేషన్ రిజర్వ్ మినహాయించుకొని రిజర్వ్ బ్యాలెన్స్ షీట్‌లో పేర్కొన్నట్లు				
వాటా ఒక్కింటికి రాబడి : బేసిక్ మరియు డైల్యూటెడ్ (అసాధారణ ఐటమ్స్ తరువాత) (వార్షికం చేయబడనిది)	1.74	(0.54)	(1.30)	(1.08)
వాటా ఒక్కింటికి రాబడి: బేసిక్ మరియు డైల్యూటెడ్ (అసాధారణ ఐటమ్స్ తర్వాత) (వార్షికం చేయబడనిది)	1.74	(0.54)	(2.53)	19.45

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ ఇతర డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలు చేయబడిన వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మెట్ సారాంశం పై విధంగా ఉన్నది. వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్ బిఎస్ఇ (www.bseindia.com) లేదా ఎన్ఎస్ఇ (www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ పై అందుబాటులో ఉంటాయి.
గమనిక: 1. పైన పేర్కొన్న ఆర్థిక ఫలితాలు 11, ఆగష్టు, 2023 తేదీన ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 11, ఆగష్టు, 2023 తేదీన నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో రికార్డుపై తీసుకోబడినవి.

For GVK Power & Infrastructure Limited
పి వి ప్రసన్న రెడ్డి
పూర్తికాలపు డైరెక్టర్

తేది:11, ఆగష్టు,2023
ప్రదేశం: హైదరాబాద్

PEETI SECURITIES LIMITED

D. No:7-3-81/1, Old Kurnool Road, Kattedan, HYDERABAD-500077
30.06.2023తో ముగిసిన మొదటి త్రైమాసికానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు
సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47(1) (ఎ) (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	సంవత్సరం నుండి తేది 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30.06.2022 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	554.64	790.14	612.00
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	5.98	2.35	28.69
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	5.98	2.35	28.69
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	4.48	0.45	22.23
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	34.56	(18.58)	1.79
6	ఈక్విటీ వాటా మూలధనం	375.04	375.04	375.04
7	ఇతర ఈక్విటీ (రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)	707.54	672.98	620.48
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-ల చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు) 1. బేసిక్:	0.12	0.01	0.59
	2. డైల్యూటెడ్:	0.12	0.01	0.59

గమనికలు:
సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజ్‌తో దాఖలుచేసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్లపై అందుబాటులో ఉంటాయి.

for Peeti Securities Limited
సం/-
రాజేష్ పీటీ
పూర్తికాలపు డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-08-2023

GATI
గతి లిమిటెడ్

CIN: L63011TG1995PLC020121
రిజిష్టర్డు ఆఫీస్: ప్లాట్ నెం.13(బి), కొండాపూర్, హైదరాబాద్, రంగారెడ్డి-500084, తెలంగాణ, ఇండియా.
Tel: (+91)-040-7120 4284, Fax: (+91)-040-2311 2318,
Email id: investor.services@gati.com, Website: www.gati.com

28వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్ మరియు పుస్తక ముగింపు ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, కంపెనీ యొక్క సదరు 28వ ఏజియం నిర్వహణ నోటీసులో పేర్కొన్నట్లు వ్యాపార నిర్వహణకు గతి లిమిటెడ్ ("కంపెనీ") (సిఐఎన్:ఎల్63011టిజి1995పిఎల్‌సి020121) యొక్క సభ్యుల 28వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజియం) సోమవారం, 4 సెప్టెంబర్, 2023న మ.3:00గం.లకు వీడియో కాన్ఫరెన్సింగ్ (విసి) లేదా ఇతర ఆడియో విజువల్ మాధ్యమాలు (ఓఎవిఎం) సదుపాయం ద్వారా మాత్రమే నిర్వహించబడును.

28వ ఏజియం నోటీసులో ఇవ్వబడినట్లుగా వ్యాపార నిర్వహణకు సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) జారీచేసిన సర్క్యులర్లు, సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 (లిస్టింగ్ రెగ్యులేషన్స్) మరియు సర్క్యులర్ నెం. సెబి/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి-2/సి/సిఐఆర్/2023/24, తేది.05,జనవరి,2023 ప్రకారం మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ సర్క్యులర్స్)చే జారీచేయబడిన జనరల్ సర్క్యులర్ నెం.20/2020 తేది మే 5, 2020, జనరల్ సర్క్యులర్ నెం.02/2021, తేది జనవరి 13, 2021, జనరల్ సర్క్యులర్ 19/2021, తేది.08 డిసెంబర్, 2021, జనరల్ సర్క్యులర్ నెం.21/2021 తేది.14 డిసెంబర్, 2021 మరియు జనరల్ సర్క్యులర్ నెం.02/2022, తేది.5 మే, 2022,జనరల్ సర్క్యులర్ నెం.10/2022, తేది.28, డిసెంబర్,2022తో చదువబడే కంపెనీల చట్టం, 2013(ది యాక్ట్) యొక్క ఇతర వర్తించు నియమాలతో అనుసరించి సభ్యుల భౌతిక హాజరు లేకుండా విసి/ఓఎవిఎం ద్వారా 28వ ఏజియం నిర్వహించబడుతుంది. విసి/ఓఎవిఎం సదుపాయం ద్వారా ఏజియంకు హాజరగు సభ్యులు చట్టంలోని సెక్షన్ 103 క్రింద కోరం పరిగణించుటకు నిమిత్తం లెక్కలోకి తీసుకోబడుతారు. తదుపరి లిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 42 మరియు చట్టం యొక్క సెక్షన్ 91 అనుసరించి, 28వ ఏజియం నిమిత్తం సభ్యుల రిజిస్టరు మరియు కంపెనీ యొక్క వాటా బదిలీ పుస్తకాలు సోమవారం,28,ఆగస్టు, 2023 నుండి సోమవారం, 04 సెప్టెంబర్, 2022 వరకు (రెండు రోజులుకలిపి) మూసియుంచబడును కంపెనీ నిర్ణయించింది.

పై సర్క్యులర్స్ అనుసరించి, ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు వార్షిక రిపోర్టు మరియు 28వ ఏజియం నోటీసు శుక్రవారం, 4ఆగస్టు, 2023న వ్యాపార వేళలు ముగియుటకు వరకు రిజిస్టర్ ఆఫ్ మెంబర్స్/ రిజిస్టర్ ఆఫ్ బెనిఫిషియల్ ఓనర్స్‌లో పేర్లు కనిపించిన అట్టి సభ్యులకు మరియు డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో లేదా కంపెనీ యొక్క రిజిస్ట్రార్ & వాటా బదిలీ ఏజెంట్ (ఆర్ & టి ఏజెంట్) లేదా కంపెనీతో ఇమెయిల్ అడ్రస్‌ను రిజిస్టర్‌చేసిన వారికి ఎలక్ట్రానిక్‌గా పంపబడినది. ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు వార్షిక రిపోర్టు మరియు 27వ ఏజియం నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.gati.com వద్ద, స్టాక్ ఎక్ఛేంజిల వెబ్‌సైట్, బిఎస్ఇ లిమిటెడ్ www.bseindia.com వద్ద, నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ www.nseindia.com వద్ద మరియు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డిఎల్) సమకూర్చిన ఇ-ఓటింగ్ సదుపాయం యొక్క వెబ్‌సైట్: www. evoting.nsdl.com వద్ద కూడా అందుబాటులో ఉంటాయి.

ఇ-మెయిల్ అడ్రస్‌ల రిజిస్టరింగ్/అప్‌డేటింగ్ విధానం దిగువ విధంగా కలదు:
భౌతిక విధానంలో వాటాలు కలిగియున్న మరియు ఎవరైతే కంపెనీతో వారి ఇ-మెయిల్ అడ్రస్‌లు రిజిస్టర్/ అప్‌డేట్ చేసుకోని సభ్యులను కోరడమేమనగా వారి ఫోలియో నెంబరు మరియు సభ్యుని పేరు పేర్కొంటూ దిగువ పేర్కొన్న వారి చిరునామా వద్ద మరియు కంపెనీ యొక్క ఆర్& టి ఏజెంట్ అనగా., లింక్ ఇన్‌టైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారికి సంతకంచేసిన అభ్యర్థన లేఖనుపంపుట ద్వారా వారి ఇమెయిల్ అడ్రస్‌ను రిజిస్టర్/ అప్‌డేట్ చేసుకోవలసిందిగా కోరబడుచున్నది లేదా investor.services@gati.com వద్ద మిస్ టి.ఎస్.మహారాణి, కంపెనీ సెక్రటరీకి ఇ-మెయిల్ కూడా పంపవచ్చును.

లింక్ ఇన్‌టైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
(యూనిట్: గతి లిమిటెడ్)
సి-101, 247పార్క్, ఎల్.బి.ఎస్.మార్గ్,
విక్రోలి (వెస్ట్), ముంబయి-400 083, మహారాష్ట్ర
టెలి నెం: 18003454001
ఇ-మెయిల్: rnt.helpdesk@linkintime.co.in

డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలు కలిగియున్న సభ్యులను కోరడమేమనగా వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వారి ఇమెయిల్ అడ్రస్‌ను రిజిస్టర్/అప్‌డేట్ చేసుకోవలసిందిగా కోరబడుచున్నది.

కంపెనీస్ (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 108 ("ది రూల్స్") సమయానుసారం సవరించినట్లు లిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 44ను అనుసరించి మరియు సెబీ ద్వారా సర్క్యులర్ నెం.సెబి/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి/సిఐఆర్/పి/2020/242, తేది.09 డిసెంబర్, 2020 నియమాలను అనుసరించి లిస్టెడ్ ఎంటిటీచే ఇప్పటికే కల్పించిన ఇ-ఓటింగ్ సదుపాయానికి సంబంధించి ఇ-ఓటింగ్ వసతి ఏర్పాటు కొరకు ఏజెన్సీగా ఎన్ఎస్‌డిఎల్ యొక్క సేవలను కంపెనీ నియమించింది.

ఎ) 28వ ఏజియం నోటీసులో ఇచ్చిన విషయాలపై వారి ఓటువేయుటకు సభ్యులకు సదుపాయాన్ని ఏజియంకు ముందు "రిమోట్ ఇ-ఓటింగ్" విధానం ద్వారా లేదా ఏజియం కాలవ్యవధిలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం రూపంలో సదుపాయాన్ని కంపెనీ కల్పిస్తుంది, ఏజియంలో పాల్గొనుటకు సూచనలు మరియు పాల్గొను విధానం 28వ ఏజియం నోటీసులో పేర్కొనబడినది.
బి) డీమెటీరియలైజ్డ్ విధానంలో, భౌతిక విధానంలో వాటాలు కలిగియున్న సభ్యులు మరియు వారి ఇమెయిల్ అడ్రస్‌లు రిజిస్టర్ చేసుకోని సభ్యులకు ఓటింగ్ విధానం 28వ ఏజియం నోటీసులో ఇవ్వబడినది.
సి) **కటాఫ్ తేది అనగా., సోమవారం, 28,ఆగస్టు,2023** నాటికి డిపాజిటరీలతో నిర్వహించబడుచున్న బెనిఫిషియల్ ఓనర్ రిజిస్టర్‌లో లేదా సభ్యుల రిజిస్టర్లలో పేరు రికార్డుచేయబడినవారు వారు మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ లేదా 28వ ఏజియం వద్ద పాల్గొనుట మరియు ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్ సదుపాయం పొందుటకు అనుమతించబడుదురు.
డి) సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం దిగువ కాలవ్యవధిలో (రెండు రోజులుకలిపి) అందుబాటులో ఉంటాయి:

రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభ తేది , రోజు& సమయం	01 సెప్టెంబర్, 2023 శుక్రవారం, ఉ.9.00గం.లు (ఐఎస్‌టి)
రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు తేది, రోజు& సమయం	3, సెప్టెంబర్, 2023 ఆదివారం, సా.5.00గం.లు (ఐఎస్‌టి)

ఇ) 28వ ఏజియం నోటీసు పంపబడిన తరువాత కంపెనీ యొక్క సభ్యుడైన ఎవరైనా వ్యక్తి మరియు కటాఫ్ తేదీనాటికి వాటాలు కలిగియున్న, investor.services@gati.com కు ఒక కాపీతో evoting@nsdl.co.in వద్ద ఇమెయిల్, డిపి ఐడి తెలియజేస్తూ మరియు క్లైయింట్ ఐడి/ ఫోలియో నెంబరు పంపుట ద్వారా ఇ-ఓటింగ్ కొరకు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును. యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందుట కొరకు విధానం వివరాలు కూడా 28వ ఏజియం నోటీసులో ఇవ్వబడినవి అది కంపెనీ యొక్క వెబ్‌సైట్ మరియు ఎన్ఎస్‌డిఎల్ వెబ్‌సైట్ పై అందుబాటులో ఉంటాయి. అయితే, ఒకవేళ మీరు ఇ-ఓటింగ్ కొరకు ఎన్ఎస్‌డిఎల్‌తో ఇప్పటికే రిజిస్టర్ ఉన్నట్లో, మీరు మీ ఓటు వేయుటకు ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించుకోవచ్చును.
ఎఫ్)రిమోట్ ఇ-ఓటింగ్ ఆదివారం, 3 సెప్టెంబర్, 2023న సా.5.00గం.ల తరువాత అనుమతించబడదు.
జి) తదుపరి, సభ్యులకు ఎవరైతే 28వ ఏజియంకు హాజరవదలచిన వారు మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు(లు) ఇప్పటికే వేయని వారు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్ కొరకు సదుపాయం 28వ ఏజియం కాలవ్యవధిలో అందుబాటులో ఉంటుంది.
హెచ్) రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటువేసిన సభ్యుడు 28వ ఏజియంకు కూడా హాజరుకావచ్చును కాని 28వ ఏజియం వద్ద తిరిగి ఓటువేయుటకు అనుమతించబడరు.
ఐ) ఎలక్ట్రానిక్ మీన్స్ ద్వారా ఓటింగ్‌కు సంబంధించిన ఏవేని సందేహాల విషయంలో, దయచేసి సభ్యుల కొరకు తరుచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఏక్యూలు)ను మరియు www.evoting.nsdl.co.in యొక్క డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద అందుబాటులోగల సభ్యుల కొరకు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ను పరిశీలించవచ్చును. ఎలక్ట్రానిక్ మీన్స్ ద్వారా ఓటింగ్‌కు సంబంధించిన ఏవేని సాధకబాధకాల విషయంలో, సభ్యులు సంప్రదించండి: శ్రీ. అమిత్ విశాల్, సీనియర్ మేనేజర్, ఎన్ఎస్‌డిఎల్, ట్రేడ్ వరల్డ్ 'A' వింగ్, 4వ అంతస్తు, కమల మిల్స్ కాంపౌండ్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పారెల్, ముంబయి-400013. evoting@nsdl.co.in, లేదా టోల్ ఫ్రీ నెంబరు 1800 1020 990 మరియు 1800 22 44 30 పై సంప్రదించండి.

సభ్యులను ప్రత్యేకించి, 28వ ఏజియంలో పాల్గొనుటకు కొరకు సూచనలు, రిమోట్ ఇ-ఓటింగ్ లేదా 28వ ఏజియం కాలవ్యవధిలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఓటువేయు విధానం మరియు 28వ ఏజియం నోటీసులో ఇవ్వబడిన గమనికలన్నింటిని జాగ్రత్తగా చదువుకోవలసిందిగా కోరబడుచున్నది.

For Gati Limited
సం/-
టి.ఎస్. మహారాణి
కంపెనీ సెక్రటరీ
M. No. F8069

ప్రదేశం: హైదరాబాద్
తేది: 12, ఆగష్టు, 2023

BLUE CLOUD SOFTECH SOLUTIONS LIMITED

CIN: L72200TG1991PLC013135
Regd. Office: 1-2-286, Domalguda, Hyderabad, Telanagana, INDIA – 500029
Phone: +91-9848819242 : email: csbluecloudsoft@gmail.com:
Website: www.bluecloudsoftech.com

30.06.2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

(రూ.లక్షల్లో ఇపిఎస్ కొరకు మినహా)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్ చేయనివి	30.06.2022 ఆడిట్ చేయనివి	31.03.2023 ఆడిట్ చేసినవి	ముగిసిన సం॥కి 31.03.2023 ఆడిట్ చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	3454.25	16.00	2,868.52	2,918.67
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	109.61	1.65	86.17	89.79
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	109.61	1.65	86.17	89.79
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	81.11	1.20	63.83	66.48
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	80.96	1.20	63.63	66.28
6	ఈక్విటీ వాటా మూలధనం (రూ.2/- చొప్పున)	1162.02	1162.02	1162.02	1162.02
7	గత అకౌంటింగ్ సంవత్సరపు బ్యాలెన్స్ షీట్ ప్రకారం రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి రిజర్వులు	-	-	-	70.60
8	వాటా ఒక్కింటికి రాబడి బేసిక్ ఇపిఎస్(రూ.)	0.14	0.002	0.11	0.11
	డైల్యూటెడ్ ఇపిఎస్(రూ.)	0.14	0.002	0.11	0.11

For BLUE CLOUD SOFTECH SOLUTIONS LIMITED
సం/-
మనోజ్ శాండిల్య తెలకపల్లి
పూర్తి స్థాయి డైరెక్టర్
(DIN: 09630299)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10-08-2023

విభజన రాజకీయాలు దేశానికి ప్రమాదం

అయినా..దేశం సమైక్యంగానే ఉంటుంది

- శాంతిభద్రతలను కాపాడడం పెద్ద సవాల్
- మౌలిక వసతులపై పెట్టే ప్రతిపైసా భవిష్యత్తుకి భరోసాను ఇచ్చేదే : మొహాలీ ఐఎస్బీ కార్యక్రమంలో ఐటీశాఖ మంత్రి కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'విభజన రాజకీయాలు దేశానికి ప్రమాదం. అయితే ఆ విభజన ఏ స్థాయిలో ఉన్న ఈ దేశం సమైక్యంగా ఉంటుందన్న నమ్మకం ఉన్నది. విభజన రాజకీయాలు పెద్ద ఎత్తున దేశంలో ఉన్న ఈ తరుణంలో రాజకీయ పార్టీల మధ్య చర్చలు స్నేహపూర్వ వాతావరణంలో ఉంటా యని ఆశించడం కొంత వాస్తవ దూరమే. మతపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో శాంతిభద్రతలను కాపాడడం భవిష్యత్‌లో అన్ని ప్రభుత్వాలకు పెద్ద సవాల్. ఒక చిన్న సంఘటన కూడా శాంతిభద్రతల విఘాతానికి దారి తీసే ప్రమాదం ఉంది' అని మంత్రి కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. పంజాబ్‌లోని మొహాలీలో ఐఎస్బీ క్యాంపస్‌లో 'అడ్వాన్స్ మేనేజ్‌మెంట్ ప్రొగ్రామ్ ఇన్ పబ్లిక్ పాలసీ' కోర్స్ ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్ కీలకోపన్యాసం చేశారు. పాలనలో తన అనుభవాలను ఆయన అక్కడి విద్యార్థులతో పంచుకున్నారు.

'తెలంగాణ రాష్ట్రం అనేక ప్రజాస్వామ్య పోరాటాలు, ఉద్యమాల తర్వాత ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వాన్ని ప్రగతి పథంలో నడపడంలో మేం విజయం సాధించాం. ఒక్క మాటలో చెప్పాలంటే స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రమూ సాధించని విజయాలను అతి తక్కువ సమయంలో సాధించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఎనిమిదేండ్లల్లో రాష్ట్రం తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ భారీగా పెరగడం తెలంగాణ అభివృద్ధికి ప్రాథమిక సాక్ష్యం. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు వినూత్న పాలసీలతో ముందుకుపోయాం. ప్రభుత్వ పరిపాలనలోనూ, పాలసీల నిర్మాణంలోనూ ఇన్నోవేషన్‌ని తీసుకొచ్చిన రాష్ట్రం మాదే. టీఎస్ ఐపాస్ ప్రభుత్వ పాలన ఇన్నోవేషన్‌కి అద్భుతమైన నిదర్శనం' అని కేటీఆర్ ఈ సందర్భంగా అన్నారు.

మారుతున్న పరిస్థితులు, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రజాప్రతినిధులతో కలిసి అధికారులు పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాజకీయ నాయకులకు ఉన్న విజన్ గొప్పదైతే ప్రభుత్వ యంత్రాంగం కూడా అదే స్ఫూర్తితో పనిచేస్తుందని, అందుకు తెలంగాణ తొమ్మిదేండ్ల పాలనే నిదర్శనమన్నారు. నాయకత్వమంటే ప్రతిరోజు నేర్చుకోవడమేనని, రేపటి రోజు బాగుంటుందన్న ఆశను ప్రజలకు అందించగలిగితే ప్రజలు ప్రభుత్వాలకు, పార్టీలకు మద్దతివ్వడంతోపాటు అండగా ఉంటారని తెలిపారు. పాతకాలపు ఆలోచన ధోరణి వల్ల దేశ ప్రగతి కుంటుపడుతున్నదని చెప్పారు. అన్ని దేశాలూ రుణాలను భవిష్యత్తుపై పెట్టుబడిగా చూస్తుంటే భారతదేశంలో మాత్రం రుణాల విషయంలో అనేక అపోహలు ఉన్నాయని పేర్కొన్నారు. మారుతున్న యువత ఉద్యోగం రాగానే రుణాలు తీసుకుని జీవితాలను బాగుపర్చుకుంటున్న మాదిరే దేశాలు కూడా మౌలిక వసతుల కోసం అవసరమైతే రుణాలు తీసుకుని భవిష్యత్‌పై పెట్టుబడిగా భావించి ముందుకు వెళ్లాల్సిన వినూత్న పరిపాలన విధానాలు ప్రస్తుతం దేశానికి అవసరమన్నారు. మౌలిక వసతులపై పెట్టే ప్రతి పైసనూ దేశ భవిష్యత్‌కు పెట్టే పెట్టుబడిగానే భావించాలన్నారు. గొప్ప విజయం సాధించాలంటే అందుకు తగిన త్యాగాలు చేయాల్సి ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఇందుకు రాజకీయ నాయకులు మినహాయింపు ఏమాత్రం కాదన్నారు. రాజకీయాలను వృత్తిగా ఎంచుకునే అంశం ఎంతో సవాళ్లతో కూడుకున్నదని చెప్పారు. విభిన్న రంగాల్లో అనుభవం కలిగిన నిపుణులు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరముందని నొక్కి చెప్పారు. ప్రజాక్షేత్రంలో గెలవడం యూపీఎస్సీ పరీక్ష కంటే కఠినమైనదని తెలిపారు.

ఈ-వ్యర్థాల నిర్వహణ పెద్ద సవాల్ సెలెక్ట్ మొబైల్స్'మిషన్ ఇ-వేస్ట్'లో మంత్రి కెటిఆర్



హైదరాబాద్ : వ్యర్థాల నిర్వహణ పెద్ద సవాల్‌గా మారిందని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కె తారక రామారావు అన్నారు. ముఖ్యంగా ప్రతీ ఇంటిలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల వినియోగం విరివిగా పెరిగిపోయిందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో మల్టీ బ్రాండ్ మొబైల్స్ బ్రాండ్ రిటైల్ చెయిన్ సెలెక్ట్ మొబైల్స్ కొత్తగా చేపట్టిన ఎలక్ట్రానిక్ వేస్ట్ నిర్వహణ, రీసైక్లింగ్‌లో 'మిషన్ ఈ-వేస్ట్' వినూత్న కార్యక్రమాన్ని సెలెక్ట్ సిఎండి వై గురుతో కలిసి మంత్రి కెటిఆర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వీటి వ్యర్థాల వల్ల వచ్చే సమస్యలు చాలా ఆందోళకరంగా ఉన్నాయన్నారు. కాగా.. వీటిని ఓ క్రమపద్దతిలో సేకరించడానికి సెలెక్ట్ మొబైల్స్ నిర్వాహకులు చేస్తున్న ప్రయత్నం ప్రశంసనీయమన్నారు. వ్యర్థాల నిర్వహణపైనే మానవ మనగడ ఆధారపడి ఉందన్నారు. ఏడాదికి దేశంలో 20 లక్షల ఈ-వేస్ట్ ఉత్పత్తి అవుతోందని.. ఇందులో అతి తక్కువ మాత్రమే రీసైక్లింగ్‌కు వస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణకు బడా వ్యాపార సంస్థలు, రైల్వే, బస్ స్టేషన్లు తదితర కేంద్రాల వద్ద ఇలాంటి వాటి సేకరణ ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ తీసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ-వేస్ట్ ఉత్పత్తులను శాస్త్రీయంగా రీసైకిల్‌కు చొరవ తీసుకోవడం అందరి బాధ్యత అన్నారు.

వాటిపై రూ.10వేల వరకు డిస్కౌంట్ : గురు

పనికిరాని పాత ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులపై రూ.1000 నుంచి రూ.10,000 వరకు డిస్కౌంట్ అందించనున్నామని సెలెక్ట్ సిఎండి వై గురు తెలిపారు. ఆరోగ్యం, పర్యావరణంపై ఈ-వేస్ట్ ప్రభావానికి వ్యతిరేకంగా తాము బాధ్యాతయుతంగా ఓ అడుగు ముందుకు వేశామన్నారు. ఇందుకోసం తమ 150 స్టోర్లలోనూ ప్రత్యేక బాక్స్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వినియోగదారులు ఆయా ఉత్పత్తులను తమకు అందజేయడం ద్వారా డిస్కౌంట్ ఓచర్లను పొందవచ్చన్నారు.

అగ్రకుల అహంకారంతోనే దళితుడిపై దాడి

- నిందితుడు రాంరెడ్డిని కఠినంగా శిక్షించాలి: కేవీపీఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అగ్రకుల అహంకారంతో దళితుడిని కట్టేసి కొట్టిన రాంరెడ్డిని కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్‌వెస్లీ, టి స్కైలాబ్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం సెట్‌పెల్లి గ్రామానికి చెందిన దళిత రైతు దుర్గం బాపు పశువులు సూరం రామిరెడ్డి పొలంలో పడ్డాయనే కారణంతో బాపును నానా బూతులు తిడుతూ ఇంట్లో నుంచి ఇడ్చుకుంటూ. కొట్టుకుంటూ తీసుకొచ్చి చెట్టుకు కట్టేసికొట్టిన చర్య అత్యంత దుర్మార్గమైందని తెలిపారు. తక్షణమే రాంరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని కోరారు. ఆయన్ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేదంటే బాధితుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు

మహిళల రక్షణకు పకడ్బందీగా చట్టాల అమలు



- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి
- మహిళా సాధికారత, గృహహింస, ఉపాధి, ఆరోగ్యంపై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా ఉన్న చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తున్నదని, మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో గల ప్రజావాణి హాల్‌లో శుక్రవారం 'మహిళా సాధికారత, గృహహింస, ఉపాధి, ఆరోగ్యం'పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని చెప్పారు. మహిళల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసిందని, 181, 100, శిశు సంరక్షణ (చైల్డ్ వెల్ఫేర్)కు 1098, సైబర్ క్రైంకు సంబంధించి 1930కు ఫోన్ చేస్తే వెంటనే స్పందించేలా చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. ప్రత్యేకంగా పోక్సో చట్టాన్ని అమలు చేయడంతోపాటు పోష్ యాక్టు కింద అన్ని శాఖల్లో (డిపార్టుమెంట్) వీటిని అమలు చేయాలని సూచించారు. విద్యార్థినులకు ప్రత్యేకంగా కాలేజీలు, హాస్టళ్లను ఏర్పాటు చేసి ఇంటిని మరిచేలా అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నట్టు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందజేయడంతోపాటు విదేశాల్లో చదువుకునేందుకు సాయం చేస్తున్నట్టు చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కింద విదేశాల్లో చదువుకునేందుకు విద్యార్థులకు రూ.20 లక్షలు అందిస్తున్నట్టు తెలిప్పారు. మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డ పుట్టిన తర్వాత ఇంటికి వెళ్లే వరకు ఎంతో బాధ్యతగా చూసుకోవడంతోపాటు వారికి ఆర్థిక సహాయం కూడా అందజేస్తున్నట్టు చెప్పారు. కేసీఆర్ న్యూట్రిషియన్ కిట్, కేసీఆర్ కిట్, ఆడపిల్ల పుడితే రూ.13 వేలు, అబ్బాయి పుడితే రూ.12 వేలు అందజేస్తూ వారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో ఇంటి వద్దకు చేర్చుతున్నట్టు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా మహిళలకు ఎప్పటికప్పుడూ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళల సంక్షేమానికి తోడ్పాటునందిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులు తమ శాఖల ఆధ్వర్యంలో మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన, సంక్షేమానికి తీసుకున్న వివరాలను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి కృష్ణారెడ్డి, డీసీపీ ఉషారాణి, కమిషన్ జాయింట్ డైరెక్టర్ శారద, సభ్యులు ఈశ్వరీబాయి, పడాల పద్మ, సూదం లక్ష్మీ, రేవతి తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ సాధన కోసం నేడే చలో హైదరాబాద్

- ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఉద్యోగుల రాష్ట్రస్థాయి మహాసభ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలంటూ తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) ఆధ్వర్యంలో శనివారం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. నాంపల్లిలోని ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో మధ్యాహ్నం మూడు గంటలకు ఉద్యోగుల రాష్ట్రస్థాయి మహాసభను జరగనుంది. 'అభీ నహీతో కభీ నహీ'అనే నినాదంతో పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్రను 33 జిల్లాల్లో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్‌గౌడ్‌తోపాటు ఇతర నాయకులు పాల్గొంటారు. సీపీఎస్‌ను రద్దు చేసిన రాజస్థాన్ ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఎన్‌ఎంవోపీఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు హాజరు కానున్నారు. అయితే దక్షిణాది రాష్ట్రాల్లో సీపీఎస్‌ను రద్దు చేసే తొలి రాష్ట్రం తెలంగాణ కావాలని స్థితప్రజ్ఞ కోరుతున్నారు.

రేపు సివిల్ సర్వీసెస్‌పై ఉచిత అవగాహన సదస్సు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆదివారం ఉదయం పది గంటల నుంచి హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లోనిఅమిగోస్ ఐఏఎస్ అకాడమిలో సివిల్ సర్వీసెస్‌పై ఉచిత అవగాహన సదస్సును నిర్వహించనుంది. ఈ మేరకు ఆ అకాడమి అకడమిక్ డైరెక్టర్ మంజునాథ్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సివిల్ సర్వీసెస్ సిలబస్, సన్నద్ధత, ప్రణాళిక, నోట్స్ మేకింగ్, సమయ పాలన వంటి అంశాలపై జాతీయ స్థాయి అధ్యాపకులు సమగ్ర అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు 040 35052121, 9000230735 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

చేయందుకునేందుకు ఢిల్లీకి షర్మిల..!

- నేడు రాహుల్, ఖర్గేతో భేటీ?
- కాంగ్రెస్‌లో వైఎస్‌ఆర్టీపీ విలీనం!

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు పూర్తి స్థాయిలో రంగం సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో పాటు రాహుల్ గాంధీతో భేటీ అయ్యేందుకు ఆమె శుక్రవారం బెంగుళూరు నుంచి హుటాహుటిన ఢిల్లీ వెళ్లారని తెలిసింది. షర్మిల కాంగ్రెస్‌లో చేరడం దాదాపు ఖాయమేనని, పార్టీ విలీనం పైనే చర్చించేందుకు ఆమె ఢిల్లీ వెళ్లారని ఖమ్మం జిల్లాలోని షర్మిల అనుచరులు అంటున్నారు. ఆ పార్టీ అగ్రనేతలతో శనివారం ఆమె భేటీ అవుతారని చెబుతున్నారు. సోనియాగాంధీ సమక్షంలో ఆ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైనట్టు ప్రచారం సాగుతోంది. ఎలాంటి షరతులు లేకుండానే తన పార్టీని విలీనం చేసేందుకు ఒప్పుకున్నట్టు సమాచారం. ఈ విషయంలో ఇప్పటివరకు కాంగ్రెస్ వైపు నుంచి ఎలాంటి ప్రకటనా లేదు. అయితే ఆమె కాంగ్రెస్‌లో చేరిన తర్వాత పార్టీ ఏవిధంగా ఉపయోగించుకుంటుందనే ఆసక్తి నెలకొన్నది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు జనరల్ స్థానాలు మాత్రమే ఉండగా టిక్కెట్ విషయంలో వీటికి తీవ్ర పోటీ నెలకొంది. దీంతో షర్మిలను సికింద్రాబాద్ నుంచి పోటీ చేయిస్తారనే వాదన గట్టిగా వినిపిస్తోంది. లేదంటే ఖమ్మం పార్లమెంటుకు పోటీ ఛాన్స్ ఉందని అంటున్నారు. షర్మిల చేరిక రాష్ట్రంలో కాంగ్రెస్ మరింతగా పుంజుకునేందుకు దోహదపడుతుందని ఒక గ్రూపు అంటుండగా మరో గ్రూపు ఆమెను ఆంధ్రప్రదేశ్ పార్టీ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచిస్తోంది.

పాలమూరుకు-రంగారెడ్డికి పర్యావరణ అనుమతులు

- రాజకీయ శ్రేణుల్లో కదలిక
- ఎన్నికల నేపథ్యంలో కీలక పరిణామం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు కేంద్ర అటవీ మంత్రిత్వశాఖ పర్యావరణ అనుమతులు మంజూరు చేసిన నేపథ్యంలో రాజకీయ శ్రేణుల్లో హడావిడి ప్రారంభమైంది. తాజా ఎన్నికల నేపథ్యంలో ఈ పరిణామం కీలకమని భావిస్తున్నారు. ఇప్పటివరకు ఉత్తర తెలంగాణ ప్రాజెక్టులకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారనే విమర్శలు ప్రభుత్వంపై ఉండేవి. తాజాగా ఇచ్చిన అనుమతులతో మహబూబ్‌నగర్, నల్లగొండ, రంగారెడ్డి ఉమ్మడి జిల్లా పరిధిలో కదలిక వచ్చినట్టయింది. శుక్రవారం ఇటు మహబూబ్‌నగర్, ఇటు రంగారెడ్డి జిల్లాల్లో చోటుచేసుకున్న పరిణామాలే ఇందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. మహబూబ్‌నగర్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తోటి ప్రజాప్రతినిధులతో కలిసి ఆ ప్రాజెక్టు పనులు జరుగుతున్న చోట సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం, జలాభిషేకం చేశారు. అలాగే రంగారెడ్డిలో మంత్రి సబితారెడ్డి సైతం ఆనందం ప్రకటించారు. సీఎం కేసీఆర్ మాత్రమే ఈ ప్రాజెక్టును నిర్మించగలరని వ్యాఖ్యానించారు. దాదాపు 12.38 లక్షల ఎకరాలకు సాగునీటితోపాటు ఆయా జిల్లాల పరిధిలోని వేలాది గ్రామాలకు తాగునీటిని అందించడం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రధాన లక్ష్యం. 2016లోనే ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. శ్రీశైలం జలాశయం బ్యాక్‌వాటర్ల నుంచి రోజుకు 1.5 టీఎంసీల చొప్పున 60 రోజుల్లో 90 టీఎంసీలను ఎత్తిపోసేందుకే ఈ పనులు చేపట్టారు.నాలుగు లిఫ్టులు, ఐదు జలాశయాల ద్వారా శ్రీశైలం బ్యాక్‌వాటర్స్‌ను సరఫరా చేయనున్నారు. రూ. 55,086.57 కోట్ల అంచనాలతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. ఇప్పటికే తొలిదశ పనులు తుదిదశకు చేరుకున్నాయి. రెండో పనులు తాజా పర్యావరణ అనుమతులతో వేగాన్ని పుంజుకోనున్నట్టు సాగునీటిశాఖ ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు. తాజా ఎన్నికల తరుణంలో రాజకీయ పార్టీలు ఎన్నికల ఎజెండాగా వినియోగించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రధానంగా బీఆర్‌ఎస్ ఈ ప్రయత్నాలు చేస్తున్నది.

బండి వ్యాఖ్యలపై లోక్‌సభ స్పీకర్ ఏం చేస్తారు?

- మంత్రి కేటీఆర్ ట్వీట్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఇప్పుడు స్పీకర్ ఏం చేస్తారు?' అంటూ ప్రశ్నించారు. ప్రధాని మోడీని అవమానించారన్న కారణంతో గతంలో కాంగ్రెస్ ఎంపీపై చర్యలు తీసుకున్నారు, మరి ఇప్పుడు సీఎం కేసీఆర్‌పై అత్యంత నీచమైన భాషలో మాట్లాడిన బీజేపీ ఎంపీని ఏం చేయాలో స్పీకర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఉదయం ట్వీట్ చేశారు. 'ప్రధాని ఇంటిపేరును అవమానకరంగా పిలిచినందుకు కాంగ్రెస్ ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేశారు. ఇప్పుడు తెలంగాణకు చెందిన ఒక బీజేపీ ఎంపీ లోక్‌సభలో గురువారం రాష్ట్రానికి రెండు సార్లు ఎన్నికైన పాపులర్ సీఎం కేసీఆర్‌ను అత్యంత నీచమైన భాషలో దూషించారు. ఇప్పుడు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఏం చేస్తారు?' అని కేటీఆర్ ట్విట్టర్ ద్వారా ప్రశ్నించారు.

ఫోన్ ఆశ చూపి..

- బాలికపై తండ్రీకొడుకుల లైంగికదాడి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నాగరికతకి నిదర్శనంగా చెప్పుకునే భారతదేశంలో బాలికలపై ఆకృత్యాలు ఆగడం లేదు. లైంగికదాడుల పర్వాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా అలాంటి ఘటనే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్‌లోని కొంపల్లిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

కొన్నాళ్ల కిందట కొంపల్లికి ఓ కుటుంబం వలస వచ్చింది. వారికి ఏడేండ్ల బాలిక ఉంది. తల్లిదండ్రులు పాపను పొరుగింటి వారిని చూసుకోమని అప్పగించి పనికి వెళ్లారు. అయితే, పక్కింట్లో ఉండే శివకుమార్, అతని కుమారుడు ఫైజల్ బాలికకు ఫోన్ ఆశ చూపించి తీసుకెళ్లారు. ఆ తర్వాత ఇద్దరూ లైంగికదాడి చేశారు. సాయంత్రం తల్లిదండ్రులు వచ్చేసరికే బాలిక నొప్పితో విలవిల్లాడటాన్ని చూసి వెంటనే ఆస్పత్రికి తరలించారు. శివకుమార్, అతని కుమారుడు శ్యామెల్ చేసిన దారుణాన్ని చిన్నారి తల్లిదండ్రులకు చెప్పింది. మెరుగైన చికిత్స కోసం పాపను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీపీఐ(ఎం) కార్యాలయాలు కష్టజీవుల పోరాట కేంద్రాలు

ఉద్యమాల రూపకల్పనకు వేదికలు : కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య



నవతెలంగాణ- మహబూబాబాద్

సీపీఐ(ఎం) కార్యాలయాలు కష్టజీవులు, పేదల సమస్యల పరిష్కారానికి పోరాట కేంద్రాలుగా నిలబడాలని, ప్రజా పోరాటాల నిర్మాణం చేయాలని కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండల కేంద్రంలో సీపీఐ(ఎం) కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మల్లేడి కోటయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో నాగయ్య మాట్లాడారు. కమ్యూనిస్టు కార్యాలయాలు పేదలకు అండగా ఉంటాయని, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాల రూపకల్పనకు వేదికలవుతాయని చెప్పారు. రాబోయే కాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు మరిన్ని పోరాటాలు నిర్వహించాలని అన్నారు. దేశంలో బీజేపీ మతోన్మాదాన్ని, పాసిజాన్ని అమలు చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను విభజించి పాలిస్తూ విద్వేషాలను రగిలిస్తోందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తే కమ్యూనిస్టులు, మేధావులు.. ఇతర ప్రజాగళాలను దేశద్రోహులుగా చిత్రీకరించి జైళ్లల్లో పెడుతోందని, ఇందుకు రాజ్యాంగ సంస్థలైన సీబీఐ, ఈడీలను ఉపయోగిస్తోందని విమర్శించారు. బీజేపీ మతోన్మాద, ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలని సూచించారు. మణిపూర్ ఘటన దేశం మొత్తం సిగ్గుపడేదని, ఒక తెగను మరో తెగపైకి ఉసిగొల్పి దాడులు నిర్వహించడంలో ప్రభుత్వం పాత్ర స్పష్టంగా తేలిందని అన్నారు. మోతీ వర్గం దాడుల్లో 150 మంది కాల్చివేయబడ్డారని, వేలాదిమంది నిరాశ్రయులయ్యారని, అనేక మంది మహిళలపై లైంగిక దాడులు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీని ఓడించి లౌకిక పక్షాలను ఐక్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో బీజేపీని ఓడించే పాత్రలో బీఆర్‌ఎస్ కలిసి రావాలన్నారు. డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వామపక్ష పార్టీల నాయకులపై అక్రమ కేసులు పెట్టడం.. దాడులు దౌర్జన్యాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. గతంలో సీపీఐ(ఎం) చేసిన పోరాట ఫలితంగానే వెన్నవరం కాలువ ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిందని గుర్తుచేశారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే ఉమ్మడి జిల్లాలో పేదలకు ఇండ్ల స్థలాలు వచ్చాయని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలిచ్చి వారిని ఆదుకోవాలని కోరారు. ఇంటి స్థలం ఉన్న పేదలకు మూడు లక్షల కాకుండా ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు సీనియర్ నాయకులు జి.రాములు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి ప్రదర్శనగా బయలుదేరి ఓం ఫంక్షన్ హాల్ వద్ద సభ నిర్వహించారు. ఈ సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు, శెట్టి వెంకన్న, గునగంటి రాజన్న, ఆల్వాల వీరయ్య, కందునూరి శ్రీనివాస్, ఆంగోత్ వెంకన్న, సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు నల్లపు సుధాకర్ పిట్టల వెంకన్న, ఎస్.కె మన్సూర్, ఎస్టీ కాజా, జక్కుల మల్లయ్య, మాలోత్ కిషన్, కట్ల కృష్ణయ్య, గంధసిరి జ్యోతిబాసు పాల్గొన్నారు.

అక్రమంగా కృష్ణాజలాల వాడకం

- ఏపీపై కేఆర్‌ఎంబీకి తెలంగాణ ఫిర్యాదు
- కొనసాగుతున్న ప్రాజెక్టుల పంచాయితీలు
- చోద్యం చూస్తున్న కేంద్రం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర విభజన జరిగి పదేండ్లయినా సాగునీటి పంచాయితీలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్నది. రాష్ట్రం విడివడ్డా సమస్యలు కొలిక్కి రావడం లేదు. పునర్విభజన చట్టం ఉన్నా ఎక్కడ వేసిన గొంగలి అక్కడేలా తయారైంది. రెండు రాష్ట్రాల మధ్య నిత్యం ప్రచ్ఛన్న యుద్ధం నడుస్తూనే ఉంది. సమస్యలకు చరమగీతం పాడాల్సిన పాలక ప్రభుత్వాలు మాత్రం తమ రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడంలో తీరికలేకుండా ఉన్నాయి. పునర్విభజన చట్టం పరిధిలోని సమస్యలు అలాగే పెండింగ్‌లో ఉన్నాయి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించకపోవడంతో సాగునీటి సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. కాగా కేఆర్‌ఎంబీ, జీఆర్‌ఎంబీలు రెండు రాష్ట్రాల్లో సాగునీటి ప్రాజెక్టులు, ఇతర రిజర్వాయర్లపై పెత్తనం చేస్తున్నాయి. నిర్వహణ పేర రూ. 200 కోట్ల చొప్పున డిపాజిట్ చేయాలని కేంద్రం ఆదేశించిన సంగతి తెలిసిందే. తద్వారా సమస్యను పరిష్కరించకుండా పెద్దన్న పాత్ర పోషించేందుకే తహతహలాడుతున్నది. తాజాగా కృష్ణాలాలను ఆంధ్రప్రదేశ్ అక్రమంగా అధికంగా వాడుకుందంటూ తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం కృష్ణానదీ యాజమాన్య బోర్డు(కేఆర్‌ఎంబీ)కు ఫిర్యాదు చేసింది. ఈ తరహా వ్యవహారాలపై పదే పదే చెబుతున్నా, ఇటు కేఆర్‌ఎంబీగానీ, అటు కేంద్ర ప్రభుత్వానికి గానీ చీమకుట్టినట్టు కూడా లేకపోవడం గమనార్హం. 2022-23లో కృష్ణాజలాలను ఏపీ తమ వాటాకంటే 205.20 టీఎంసీలను వాడుకుంది. ఒకవేళ 34:66 నిష్పత్తిలో అయితే ఇప్పటికే ఏపీ 51.745 టీఎంసీలను అదనంగా వినియోగించుకుంది. ఇదిలావుండగా సమర్థంగా నీటిని వాడుకున్న తెలంగాణ మాత్రం ఉమ్మడి జలాశయంలో 18.701 టీఎంసీలను అలాగే పొదుపుచేసింది. ప్రత్యేకంగా ఆఫ్‌లైన్ రిజర్వాయర్లు లేనిపక్షంలో గతేడాది 18.7 టీఎంసీల నీటిని నాగార్జునసాగర్ జలాశయంలో నిల్వచేసుకున్నామనీ, 2023-24 మొదటి సీజన్‌లో తాగు, సాగనీటి అవసరాలకు వాటిని వినియోగించుకోవాలనేది తమ ప్రణాళిక సాగునీటి శాఖ అభిప్రాయపడింది. ఇదే విషయాన్ని గతంలోనే బోర్డుకు కూడా నివేదించింది. అదనంగా వాడుకున్న జలాలను ఈ ఏడాది జమచేయాలని శుక్రవారం సాగునీటి శాఖ ఇరిగేషన్ ఇంజినీర్ ఇన్ చీఫ్ సి. మురళీధర్ లేఖ రాశారు. గత మే నెల 31 నాటికి వాడుకున్న నీటిని ఏపీ ఖాతాలో లెక్కించాలని విజ్ఞప్తి చశారు. ఈనేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆయా ప్రాజెక్టుల అనుమతులు, సాగునీటి కేటాయింపుల విషయంలో చోద్యం చూస్తున్నది. పంచాయితీలు కొనసాగడం రెండు తెలుగు రాష్ట్రాలకు నష్టమని సాగునీటిరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

అల్లం నారాయణకు నాన్ బెయిలబుల్ వారెంట్!

అసత్యపు వార్తల కేసులో కోర్టు ఉత్తర్వులు

నవతెలంగాణ-కొత్తగూడెం

తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణకు నాన్ బెయిలబుల్ వారెంట్ జరీ అయింది. అసత్యపు వార్తలు రాసిన కేసులో కొత్తగూడెం కోర్టు నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. గతంలో కొత్తగూడెం సింగరేణిలో మెడికల్ ఉద్యోగాలు ఇప్పిస్తానని కోట్ల రూపాయలు దండుకున్నట్టు నమస్తే తెలంగాణలో కథనాలు ప్రచురించారు. ఆ డబ్బును బ్యాంకుల్లో నిల్వ చేసుకున్నట్టుగా, మెడికల్ బోర్డు డైరెక్టర్లను మాయ చేసి జీకే సంపత్ కుమార్ అనే ఉద్యోగి తన బ్యాంకు అకౌంట్ నుంచి సింగరేణి మెడికల్ బోర్డు డైరెక్టర్ అకౌంట్లోకి రోజు లక్షలాది రూపాయలు పంపినట్టుగా కథనాలు ప్రచురించడంపై కొత్తగూడెంలో కేసు నమోదైంది. 2013 నుంచి 2023 వరకు కోర్టులో కేసు నడిచింది.

ఈ క్రమంలో కేసు విషయంలో రెండేండ్లు కోర్టుకు హాజరు కానందున అప్పటి నమస్తే తెలంగాణ ఎడిటర్ అల్లం నారాయణ, చైర్మెన్ లక్ష్మీరాజంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అడిషనల్ మెజిస్ట్రేట్ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.

సంపాదకీయం

బుల్డోజర్ (అ)న్యాయం!


ప్రజాస్వామ్యానికి నోరుంటే దేశంలో మారణహోమంపై గొంతుచించుకుని అరిచేది... న్యాయానికి కండ్లుంటే జరుగుతున్న అన్యాయంపై చూపుల్ని కత్తులు చేసేది... రాజ్యాంగానికి చేతులుంటే హననమవుతున్న హక్కులకు రక్షణ కవచంలా కాపాడుకునేది... కేంద్రం విభజన రాజకీయాల గురించి ఇంతకన్నా వేరే చెప్పనక్కర్లేదు. దేశంలో 'రాజ' హింస పెరుగుతున్నది. మొన్న మణిపూర్, నిన్న హర్యానా, రేపు ఏ

అక్రమ కట్టడాలనేవి ఉద్రిక్తతల సమయంలోనే ఎందుకు గుర్తొస్తున్నాయనేది ఇక్కడ ప్రశ్న. వాటికి పాలకుల దగ్గర జవాబు లేదు. అస్సాంలో విచారణ ముసుగులో ఐదుగురు నిందితుల ఇండ్లపైకి బుల్డోజర్ నడిపించినందుకు గౌహతి కోర్టు అక్కడి పోలీసు సూపరింటెండెంట్‌ను మందలించింది. అయినా వారికి పట్టింపు లేదు. న్యాయవ్యవస్థపై గౌరవం ఉంటే కదా! ఈ కూల్చివేతలకు అక్రమ నిర్మాణాలని ముద్రవేస్తున్న ప్రభుత్వాలు... కోర్టులకు సైతం ఆక్రమణ లేనని తప్పుడు సమాచారాన్ని ఇస్తున్నాయి. మళ్లీ జనాల్లోకి వచ్చి చేసిన తప్పులకే శిక్ష అంటూ ప్రచారం చేస్తున్నాయి.

రాష్ట్రమో...? అయినా ఆయన మౌనం దేశాన్ని ఇంకా ఆశ్చర్యానికి గురిచేస్తూనే ఉంది. ఈ మౌనం బుల్డోజర్‌లకు ఇంధనమవుతున్నది. ఇప్పటిదాకా కులం, మతం, అసమానతలే దేశంలో హింసను పెంచిపోషిస్తున్నాయనుకున్నాం! కానీ ఇప్పుడు బుల్డోజర్‌ది కూడా కీలకపాత్రేనని హర్యానాలో జరుగుతున్న విధ్వంసం ఎత్తి చూపుతున్నది.

ప్రపంచ దేశాల్లో దేశఖ్యాతి గురించి గొప్పగా చెప్పే నాయకుడు ఇక్కడ హింసను చల్లార్చే ప్రయత్నం చేయడం లేదు. మణిపూర్‌లో మంటలు ఆరకముందే... హర్యానా లోనూ విభజన రాజకీయం బుసలు కొడుతోంది. మన రాజు మాత్రం మణిపూర్ విషయంలో ఎలాంటి మౌనపాత్రను పోషించారో ఇంకా అదేపాత్రలో లీనమై ఉన్నారు. బుల్డోజర్లు మాత్రం బ్రేకుల్లేని బండ్లలా దూసుకెళ్తున్నాయి. శాంతిని, సామరస్యతను ధ్వంసం చేస్తున్నాయి.

మణిపూర్‌లో కుకీ, మైతేయిల మధ్య సృష్టించబడిన జాతివైషమ్యం రగులుతుండగానే హర్యానాలో హిందూ, ముస్లింల మధ్య నిప్పురాజుకుంది. ఘటనకు సంబంధించిన పూర్వపరాలు తెలిసినవే. ఈ రెండు రాష్ట్రాల్లో ఉన్నవి డబులింజన్ సర్కార్లే... హింస జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమాత్రం లేకుండా ప్రభుత్వం నిద్ర నటిస్తున్నదని పోయిన ప్రాణాలను చూస్తే అవగతమవుతున్నది. అయితే ఇక్కడ మాట్లాడుకోవాల్సిన అంశాల్లో రెండు ప్రధానమైనవి. ఒకటి పాలనా వైఫల్యం కాగా మరొకటి బుల్డోజర్ 'అ'న్యాయం. ఇవే ఇప్పుడు దేశాన్ని రావణకాష్టంలా మారుస్తున్నవి. ఇటీవల మతపరమైన అల్లర్లు చోటుచేసుకున్న హర్యానాలోని నుహ్ ప్రాంతంలో



బుల్డోజర్ వెళ్లి అనీష్ అనే వ్యక్తి ఇల్లు కూల్చింది. కారణం ఆయన ముస్లిం కాబట్టి! అయితే అంతకుముందు ఉద్రిక్తతల సమయంలో ముగ్గురు హిందువులకు మూక గుంపు ఎదురుకావడంతో వారు ప్రాణభయంతో పరుగెత్తుతూ అనీష్ ఇంటి వద్ద ఆగడంతో, ఆయన వారిని లోపలికి తీసుకెళ్లి తిండిపెట్టి ఆశ్రయం కల్పించారు. భయం వద్దని చెప్పి సాయంత్రం తన కారులో తీసుకెళ్లి సురక్షితమైన చోట వదిలిపెట్టి వచ్చాడు. ఇది జరిగిన వారం రోజులకు అనీష్ ఇంటిని బుల్డోజర్ కూల్చేసింది. బాధితుడు ఎంత మొత్తుకున్నా వినిపించుకోలేదు. పైగా ఇది అక్రమ కట్టడమని వాదించింది. గురుగ్రామ్ నగరంలోనూ ఇరవై ఏండ్లుగా ఉన్న మెడికల్ షాపుల్ని బీజేపీ ప్రభుత్వం కూల్చివేసే ప్రయత్నాలు చేయగా సుమోటోగా తీసుకున్న అక్కడి హైకోర్టు కూల్చివేతలను ఆపాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. మరి అనీష్ ఇల్లును ఎందుకు కూల్చినట్టు? ఎందుకంటే ఆయన అల్లరిమూకల నుంచి వారిని రక్షించినందుకు...

ఈ బుల్డోజర్ వ్యవస్థకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మొదట శ్రీకారం చుట్టారు. క్రమంగా మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తరాఖండ్, అస్సాం ఇలా బీజేపీ పాలిత రాష్ట్రాలకు వ్యాపించింది. రాష్ట్రం ఏదైనా, కారణాలు ఏమైనా ఈ బుల్డోజర్లన్నీ ఒక మతానికి సంబంధించిన వారినే టార్గెట్ చేస్తుండటం గమనార్హం! పలువురు ఈ కూల్చివేతలపై హైకోర్టు, సుప్రీంకోర్టులను సైతం ఆశ్రయించగా 'కూల్చివేతలనేవి చట్టానికి లోబడి ఉండాలి...అవి ప్రతీకారం తీర్చుకునేలా ఉండకూడదు' అని యూపీ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు గతంలోనే హెచ్చరించింది. అయినా ఈ బుల్డోజర్లు ఆగడం లేదు. అనీష్‌లాంటి వ్యక్తుల ఇండ్లను కూల్చివేస్తూనే ఉన్నాయి.

అక్రమ కట్టడాలనేవి ఉద్రిక్తతల సమయంలోనే ఎందుకు గుర్తొస్తున్నాయనేది ఇక్కడ ప్రశ్న. వాటికి పాలకుల దగ్గర జవాబు లేదు. అస్సాంలో విచారణ ముసుగులో ఐదుగురు నిందితుల ఇండ్లపైకి బుల్డోజర్ నడిపించినందుకు గౌహతి కోర్టు అక్కడి పోలీసు సూపరింటెండెంట్‌ను మందలించింది. అయినా వారికి పట్టింపు లేదు. న్యాయవ్యవస్థపై గౌరవం ఉంటే కదా! ఈ కూల్చివేతలకు అక్రమ నిర్మాణాలని ముద్రవేస్తున్న ప్రభుత్వాలు... కోర్టులకు సైతం ఆక్రమణ లేనని తప్పుడు సమాచారాన్ని ఇస్తున్నాయి. మళ్లీ జనాల్లోకి వచ్చి చేసిన తప్పులకే శిక్ష అంటూ ప్రచారం చేస్తున్నాయి. మరి ఇంత నిరంకుశంగా శిక్షలు అమలు చేస్తుంటే కోర్టులు, పోలీసుస్టేషన్లు ఎందుకున్నట్టు? యోగి ప్రారంభించిన ఈ 'బుల్డోజర్ న్యాయవ్యవస్థ'ను ఇటీవల శివరాజ్‌సింగ్‌చౌహాన్ కూడా తన భుజాన వేసుకున్నాడు. తాజాగా కట్టర్ ఖాతాలో కూడా చేరిపోయింది. మరి అడ్డుకట్టవేసేదెవరు? ప్రజలే ఆలోచించాలి.

ఆధిపత్య రాజకీయాలు - దళితుల దుస్థితి


రామ్ పునియానీ

"సబ్ కా సాత్, సబ్ కా వికాస్" (అభివృద్ధి అందరి కోసం) అని బీజేపీ నినదిస్తున్నప్పటికీ, సమాజంలోని బడుగు బలహీన వర్గాల దుస్థితి రోజురోజుకూ మరింతగా దిగజారుతోంది. ఆధిపత్య రాజకీయాలకు ముస్లింలు ప్రధాన లక్ష్యంగా పరిగణలో ఉండగా, అంతే సమానంగా ఈ రాజకీయాలు దళితులను కూడా లొంగదీసుకోవడం ప్రధానమైన అంశం. ఓవైపు దళితుల సామాజిక, ఆర్థిక పరిస్థితులు దిగజారుతుండడం, మరోవైపు బీజేపీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని దళితులకు దగ్గరవుతున్న పరిస్థితులు పెరగుతుండటం చూస్తున్నాం. దళితుల్ని హిందూ జాతీయవాద స్రవంతిలోకి చేర్చుకునే లక్ష్యంతో ఆధిపత్య రాజకీయాలకు మూలాధారమైన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ప్రభావం కూడా పెరుగుతుంది.

19వ శతాబ్దం మధ్యకాలంలో హిందూ మతంలో అణచివేతకు గురైన ప్రజల విద్య, ఇతర హక్కుల కోసం పాటుపడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 'దళితుడు' అనే పదాన్ని కనుగొన్నాడు. ఆసక్తికరమైన విషయమేమంటే, స్వామీ వివేకానంద "భారతదేశ భవిష్యత్తు"పై చేసిన ప్రసంగంలో పేర్కొన్న విధంగా, ఇంతకుముందు ఈ వర్గాల ప్రజలు చాలా మంది కుల వ్యవస్థ అణచివేత కారణంగా ఇస్లాం మతాన్ని స్వీకరించారు. అంబేద్కర్ చేపట్టిన దళితుల ప్రజా తాగునీటి వద్దకు ప్రవేశం, దేవాలయాల్లోకి ప్రవేశించే హక్కు, ఇండిపెండెంట్ లేబర్ పార్టీ (1935) స్థాపన లాంటి అనేక అవిశ్రాంత పోరాటాల ద్వారా సామాజిక సమానత్వం, ఆర్థిక న్యాయం కోసం జరిగిన

హిందూత్వ ఎజెండా మార్గ దర్శకత్వంలో బీజేపీ, సమాజాన్ని రెండుగా విభజించడానికి, అట్టడుగువర్గాలు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యల్ని దాటవేసేందుకు అస్థిత్వ సమస్యల్ని లేవనెత్తుతుంది. గోరక్షక దళాలు ముస్లిం సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని, మూకదాడుల ద్వారా మనుషుల్ని హతమార్చడం మామూలు విషయంగా మారింది. ప్రేరేపించబడిన మూకల ఆగ్రహాన్ని ఎదుర్కొంటున్న దళితుల్ని కూడా ఈ మూకలు లక్ష్యం చేసుకుంటున్నాయి. ఇలాంటి హింస ముస్లింలపై అసమానమైన ప్రభావం చూపుతుంటే, గణనీయమైన సంఖ్యలో దళితులు కూడా మూకదాడుల్లో హత్య గావించబడుతున్నారు.

పోరాటాల స్థాయి కొంతవరకు పెరిగింది. విద్య, ఉద్యోగాలు, ఎన్నికల రంగంలో దళితులకు రిజర్వేషన్ల ద్వారా అవకాశాలు కల్పించే నిర్ణయాత్మక చర్యల కోసం చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఇది దళితుల జీవితాల్లో కొంత ప్రభావం చూపించగా, కొద్ది సంఖ్యలో సంభవించిన మార్పులు మాత్రం నత్తనడకన సాగాయి.


గడిచిన కొన్ని దశాబ్దాలలో దళితుల పరిస్థితులు నాటకీయంగా మరీ అధ్వాన్నంగా మారాయి. వివిధ ఆర్థిక, సామాజిక, రాజకీయ సూచికలు ఈ పతన పరిస్థితుల్ని తెలియజేస్తాయి. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలను బలోపేతం చేయడానికి ఏర్పడిన జాతీయ కూటమి గణాంక నివేదిక ప్రకారం... "షెడ్యూల్డ్ కులాల వారికి వ్యతిరేకంగా జరిగిన నేరాలు లేదా అకృత్యాలు 2021లో 1.2శాతం పెరిగాయి. అదే 2021లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీలకు వ్యతిరేకంగా జరిగిన అకృత్యాలు అత్యధికంగా 25.8శాతం నమోదు కాగా, రాజస్థాన్ 14.7శాతం, మధ్యప్రదేశ్ 14.1శాతంతో ఆ తరువాతి స్థానాల్ని ఆక్రమించాయి." హిందూత్వ ఎజెండా మార్గ దర్శకత్వంలో బీజేపీ, సమాజాన్ని రెండుగా విభజించడానికి, అట్టడుగువర్గాలు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యల్ని దాటవేసేందుకు అస్థిత్వ సమస్యల్ని లేవనెత్తుతుంది. గోరక్షక దళాలు ముస్లిం సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని, మూకదాడుల ద్వారా మనుషుల్ని హతమార్చడం మామూలు విషయంగా మారింది. ప్రేరేపించబడిన మూకల ఆగ్రహాన్ని ఎదుర్కొంటున్న దళితుల్ని కూడా ఈ మూకలు లక్ష్యం చేసుకుంటున్నాయి. ఇలాంటి హింస ముస్లింలపై అసమానమైన ప్రభావం చూపుతుంటే, గణనీయమైన సంఖ్యలో దళితులు కూడా మూకదాడుల్లో హత్య గావించబడుతున్నారు. వాస్తవంగా ఏమి జరుగుతుందో తెలియచేయడానికి, ఉనాలో జరిగిన భయంకర సంఘటన మన ముందుంది.

చారిత్రక తప్పిదాలను సరిచేయడంలో దళితులకు రిజర్వేషన్ల కల్పన చాలా కీలకమైన అంశమే కానీ, బీజేపీ అధికారం చేపట్టిన నాటి నుండి, ఆర్థిక ప్రాతిపదికపై రిజర్వేషన్లను ప్రవేశపెట్టడం ద్వారా రిజర్వేషన్లను నీరుగార్చే ప్రయత్నం చేస్తుంది. కేవలం ఐదు శాతం శ్రామిక దళిత జనాభా మాత్రమే రిజర్వేషన్ల నుండి ప్రయోజనం పొందుతున్నారని సామాజిక శాస్త్రవేత్త సుఖ్ దేవ్ థోరట్ అభిప్రాయపడ్డాడు. అస్పష్టమైన ఆర్థిక ప్రాతిపదికపై ఆధారపడి దళితేతరులకు రిజర్వేషన్ల కల్పన కూడా వారి అర్హతల్ని, హక్కుల్ని బలహీనపరుస్తుంది. 'క్రీమీ లేయర్' (పైపొర)ను ప్రవేశపెట్టడం, కుటుంబాలలోని వ్యక్తిగత ఆదాయాల్ని కలపడం వల్ల రిజర్వేషన్లకు ఒక వర్గాన్ని దూరం చేసినట్లే అవుతుంది. 2018లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అన్ని కళాశాలల్లో 700 ఖాళీలు ఉన్నాయని ఓ సర్క్యులర్ జారీ చేసింది. ఆ సర్క్యులర్‌లో దళిత అభ్యర్థులకు కేవలం 2.5శాతం పోస్టులు, ఎస్టీ అభ్యర్థులకు ఎలాంటి పోస్టులు రిజర్వ్ కాలేదు. ఇలాంటి చర్యలే ఈ వర్గాల ప్రజల దుస్థితిని మరింత దిగజార్చుతున్నాయి.

ఆర్ఎస్ఎస్ ప్రణాళికలు

ప్రతి సందర్భంలో బీజేపీ దళితుల హక్కులు, నిబంధనలను బలహీనపరిచే ప్రయత్నం చేస్తుందని స్పష్టంగా తెలుస్తుంది. దీనిని అర్థం చేసుకోవడానికి బీజేపీ మాతృసంస్థ అయిన ఆర్ఎస్ఎస్ చరిత్రను, అది ఏ పరిస్థితుల్లో స్థాపించబడిందో క్లుప్తంగా తెలుసుకుందాం. వలస పాలనా కాలంలో భారతదేశంలో సామాజిక సంస్కరణల ప్రక్రియ పుంజుకోవడంతో, దళితుల్లో విద్యను ప్రోత్సహించడానికి జ్యోతిరావు పూలే చేసిన ప్రయత్నాలు, ఆ తరువాత సామాజిక సమానత్వం కోసం అంబేద్కర్ చూపిన చొరవ దళితుల్లో బ్రహ్మాండమైన సామాజిక అవగాహనకు లేదా స్పృహకు దారి తీసింది. ఈ అవగాహనే 1920లో మహారాష్ట్రలోని విదర్భలో "బ్రాహ్మణేతర ఉద్యమానికి" దారి తీసింది. ఇలాంటి మార్పుల కారణంగా అగ్రకులాలకు చెందిన వారు నిరాశ చెందారు, వారే ఆర్ఎస్ఎస్ స్థాపనకు దారితీసిన కారణాలలో ఒకరయ్యారు. ఓవైపు హిందూ రాష్ట్ర ఎజెండా, ముస్లింలను, క్రైస్తవులను 'విదేశీయులుగా' పేర్కొంటూ మరోవైపున దళితులను బానిసలుగా పరిగణించిన మనుస్మృతి చట్టాల గురించి అదేపనిగా మాట్లాడ్డం మొదలుపెట్టింది. సమాజంలో సమానత్వం కోసం జరిగే ఏ ఉద్యమాన్నైనా అగ్రకులాలకు చెందిన వారు వ్యతిరేకించారు. భారత రాజ్యాంగం ఏర్పడినప్పుడు ఆర్ఎస్ఎస్, దాని మద్దతుదార్లు రిజర్వేషన్ల నిబంధనలను తీవ్రంగా వ్యతిరేకించారు. రిజర్వేషన్ల అమలు, ప్రభుత్వ రంగంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పించడం వల్ల దళితులు సామాజిక రంగంలోకి రావడం మొదలైంది. 1980లో దళిత సమాజం, సమానత్వం వైపు సాగించిన యాత్రను వ్యతిరేకించారు. అహ్మదాబాద్‌లో దళిత వ్యతిరేక హింస కూడా చోటుచేసుకుంది. 1990లో మండల్ కమీషన్ నివేదికను అమలు చేయడంతో రథ యాత్రకు బ్రహ్మాండమైన ఊపు రావడంతో, అది 1992లో బాబ్రీ మసీదు కూల్చివేతకు దారి తీసింది. వీటన్నిటి ద్వారా బీజేపీకి పెద్దఎత్తున ఎన్నికల ఆధిపత్యానికి మార్గం తెరుచుకుంది.

అదే సమయంలో బీజేపీ ఆధిపత్య రాజకీయాలు, ఓవైపు దళిత సమాజాన్ని అదుపులో ఉంచుతూనే, వారిని సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థాయిలో సంతోషపెట్టాలనుకుంది. దళితులలో పని చేసేందుకు ఆర్ఎస్ఎస్ 'సామాజిక్ సంరాష్ట మంచ్' (సామాజిక సామరస్య వేదిక)ను ఏర్పాటు చేసింది. ఈ సంస్థ కుల శ్రేణీగత వ్యవస్థను కాపాడుకుంటూనే "హిందూ ఐక్యతా" సందేశాన్నిచ్చింది. అంబేద్కర్ "కుల నిర్మూలనకు" భిన్నంగా ఈ సంస్థ భిన్న కులాల మధ్య సామరస్యాన్ని పెంపొందిస్తూనే దళితుల్లో పని చేసింది. సోషల్ ఇంజనీరింగ్ (తమ రాజకీయ విశ్వాసాలకు అనుగుణంగా సామాజిక మార్పుకోసం ప్రయత్నం),



కో-ఆప్షన్ ద్వారా ఆర్ఎస్ఎస్ దళిత సమాజంలో కొంత భాగాన్ని గెలిచింది.దళితుల్ని సంతోషపెట్టేందుకు, యూపీలో సుహేల్ దేవ్ లాంటి ముఖ్యమైన దళిత వ్యక్తులను ముస్లిం వ్యతిరేకులుగా చిత్రించడం మొదలు పెట్టింది. ఇది ఒకే రాయికి రెండు పిట్టలను చంపడం లాంటిది. దళితుల ఇళ్ళలో తినడం ద్వారా వారిని ప్రసన్నం చేసుకునే బీజేపీ ప్రయత్నాలు, "సంస్కృతీకరణ" అనే ప్రక్రియ ద్వారా సమాజంలోని ఒక వర్గ ప్రజల్ని గెలిపించాయి. ఆర్ఎస్ఎస్, స్వయం సేవకుల(కార్యకర్తలు) విశాలమైన నెట్ వర్క్ ద్వారా దళిత సమాజంలో ఎన్నికల పునాదిని నిర్మించింది. ఎన్నికలకు ముందు 'ఆర్ఎస్ఎస్ పరివారం' దళితుల్ని హిందువులుగాను, ఇతర పార్టీల వారిని ముస్లింలను ప్రసన్నం చేసుకునే వారిగా ప్రచారం చేస్తారు. ఉత్తరప్రదేశ్‌లో ఇదే జరిగింది. ఎన్నికల ఇంటింటి ప్రచారంలో, హిందువుల ప్రయోజనాలు కాపాడే పార్టీ, ముస్లింలను ప్రసన్నం చేసుకోని పార్టీ బీజేపీ మాత్రమేనని దళితుల్లో ప్రచారం చేసింది. ఈ వ్యూహం ద్వారా ఎస్సీలకు రిజర్వ్ అయిన స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ ఇలాంటి వ్యూహాలతో, 2014 సాధారణ ఎన్నికల్లో ఉత్తర ప్రదేశ్‌లోని మొత్తం 84 సీట్లకుగాను 44సీట్లను గెలుచుకుంది.

దళిత ముస్లింల సమస్య

ఇస్లాం మతాన్ని స్వీకరించిన దళితులకు, రిజర్వేషన్లు కల్పించాలా, వద్దా అనేది ప్రాధాన్యతను సంతరించుకున్న మరో అంశం. "దళిత ముస్లింలు" రెండు రకాల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. ముస్లింలుగా మతపరమైన హింసను ఎదుర్కొంటారు. దళితులుగా రిజర్వేషన్ల ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. ఇస్లాంలో కుల వ్యవస్థ ఉండదు, అందరూ సమానమే అని విశ్వసిస్తారు కాబట్టి వారికి రిజర్వేషన్లను ఎందుకు కల్పించాలని అనేకమంది దళిత రచయితలు, మేధావులు వాదిస్తున్నారు. ఖురాన్‌లో కుల శ్రేణీగత వ్యవస్థను అనుమతించలేదని కూడా వారు అంటున్నారు. ప్రముఖ దళిత మేధావులైన దిలీప్ మండల్, సూరజ్ యెంగ్డేలు ముస్లింలైన దళితులకు రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్నారు. ఇస్లాం పవిత్ర గ్రంథాల ప్రకారం, ఇస్లాంలో కుల శ్రేణీగత వ్యవస్థ లేదు కాబట్టి రిజర్వేషన్ల వర్తింపులో దళిత ముస్లింలను పరిగణలోకి తీసుకోకూడదని వారు వాదిస్తున్నారు. వారి వాదనలో ఉన్న లోపం ఏమంటే, మత గ్రంథాలు చదవడం ద్వారా సమాజాలు నడవవు. సమాజంలోని ఉన్నత వర్గాలు అనేక కారణాలతో అణగారిన వర్గాల స్థితిని నిర్ధారిస్తాయి. దక్షిణాసియా సమాజాలలో కులం అనేది అనేక అంశాలను ప్రభావితం చేసే వాస్తవం. దీనికి ముస్లింలు కూడా మినహాయింపు కాదు. ముస్లింలకు ఆధునిక విద్యనందించే ఉద్దేశ్యంతో ప్రయత్నాలు ప్రారంభించినపుడు, నిమ్న కులాల ముస్లింలకు ఎలాంటి ఆధునిక విద్య అవసరం లేదనే కారణంతో ఆధునిక విద్యను అందించడంలో వారిని పరిగణలోకి తీసుకోలేదు.

కనీస నిర్ణయాత్మక చర్యల నుండి ఇతర దళితుల లాంటి దళిత ముస్లింలను దూరం చేయడం అంటే జనాభాలో ఒక పెద్ద వర్గానికి అన్యాయం చేసినట్టే. అసలు సమస్య ఏమంటే, కేక్‌ను ఎక్కువ మంది కోరినప్పుడు, దాని పరిమాణాన్ని పెంచాల్సి ఉంటుంది. ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించే ప్రక్రియ, ఎస్సీ రిజర్వేషన్లను గణనీయంగా తగ్గిస్తున్నాయి, కాబట్టి సమస్య ఇక్కడే ఉంది. దళిత ముస్లింలకు రిజర్వేషన్లు, ఎన్నికల్లో ముస్లిం రిజర్వేషన్ల పై ప్రభావం చూపి, వారి ఎన్నికల నిబంధనల అవసరాల్ని కూడా పెంచుతాయని కొందరు మేధావులు వాదిస్తున్నారు.

కనీస నిర్ణయాత్మక చర్యల నుండి ఇతర దళితుల లాంటి దళిత ముస్లింలను దూరం చేయడం అంటే జనాభాలో ఒక పెద్ద వర్గానికి అన్యాయం చేసినట్టే. అసలు సమస్య ఏమంటే, కేక్‌ను ఎక్కువ మంది కోరినప్పుడు, దాని పరిమాణాన్ని పెంచాల్సి ఉంటుంది. ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించే ప్రక్రియ, ఎస్సీ రిజర్వేషన్లను గణనీయంగా తగ్గిస్తున్నాయి, కాబట్టి సమస్య ఇక్కడే ఉంది. దళిత ముస్లింలకు రిజర్వేషన్లు, ఎన్నికల్లో ముస్లిం రిజర్వేషన్ల పై ప్రభావం చూపి, వారి ఎన్నికల నిబంధనల అవసరాల్ని కూడా పెంచుతాయని కొందరు మేధావులు వాదిస్తున్నారు. ముస్లింల ఎన్నికల రిజర్వేషన్లు సంబంధించినంతవరకు, ఎన్నికల రంగంలో ముస్లింల ప్రాతినిధ్యం ఇప్పటికే చాలా తక్కువ స్థాయికి, అంటే జనాభాలో వారి ప్రాతినిధ్యం కంటే చాలా తక్కువ స్థాయికి పడిపోయింది. దళిత ముస్లింలకు రిజర్వేషన్లు విస్తరించే క్రమంలో దీనిని ఎట్టి పరిస్థితుల్లో పరిగణలోకి తీసుకోకూడదు.

("ద వైర్" సౌజన్యంతో)

అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451



'సామాజిక, ఆర్థిక భద్రతకు ఓపీఎస్'

ప్రజల సామాజిక, ఆర్థిక భద్రత కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఓల్డ్ పెన్షన్ స్కీమ్(ఓపీఎస్) విషయంలో నాన్చుడు ధోరణి అవలంభిస్తోంది. ఇప్పటికే వినతులు, నిరసనలు, ఉద్యమాల ద్వారా తమ గళం వినిపించిన ఉపాధ్యాయ లోకం సమస్యను మరింత గట్టిగా చెప్పడానికే 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఇటీవల జరిగిన కేబినేట్ మీటింగ్‌లో ఓపీఎస్‌పై సానుకూల నిర్ణయం వస్తుందని అందరూ ఎదురుచూశారు. కానీ ప్రభుత్వం పట్టించుకోలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 3.28లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉండగా వారిలో రెండు లక్షల మంది సిపిఎస్ ఉద్యోగులున్నారు. నూతన ఉద్యోగ నియామకాల వల్ల ఈ సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1 సెప్టెంబర్ 2004 నుండి సర్వీసులో చేరిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థల ఉద్యోగులు, విశ్వవిద్యాలయాల ఉద్యోగులు, గ్రాండ్ ఇన్ ఎయిడ్ పొందుతున్న సంస్థల్లోని ఉద్యోగులు, అటానమస్ కార్పొరేషన్ పరిధిలోని ఉద్యోగులందరికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సిపిఎస్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్వయించుకుంటూ 23 ఆగస్టు 2014న జీఓను జారీ చేసింది. దీంతో 2004 తర్వాత నియమితులైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అందరూ సిపిఎస్ పరిధిలోకి నెట్టబడ్డారు. అందుకే సెప్టెంబర్1ని ఉపాధ్యాయ సంఘాలు పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తున్నాయి.


పాకాల శంకర్‌గౌడ్
9848377734

ఒక సిపిఎస్ ఉద్యోగి, ఉద్యోగంలో ఉండగా మరణిస్తే వారికి వచ్చే పెన్షన్ ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్షన్ల కన్నా తక్కువ ఉన్న సందర్భాలు ఉన్నాయి. సామాజిక ఆర్థిక భద్రతలేక వారి కుటుంబాలు వీధిన పడ్డాయి. ఉద్యోగ, ఉపాధ్యాయులు సిపిఎస్ పరిధిలోకి రావడం వల్ల రిటైర్‌మెంట్ సమయంలో వచ్చే 50శాతం పెన్షన్, కుటుంబ సభ్యులకు 30శాతం పెన్షన్, కనీసం రూ.16 లక్షల గ్రాట్యుటి, కమ్యూటేషన్ వంటి సౌకర్యాలను కోల్పోతున్నారు. పెన్షన్ల ఆర్థిక భారం ప్రభుత్వాలపై పడకుండా ఉండడానికి ఈ సీపీఎస్‌ని తీసుకువచ్చారు. ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు దేశంలోని మెజారిటీ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. కాని ఉద్యోగుల సామాజిక, ఆర్థిక భద్రతను విస్మరించారు. సిపిఎస్ కింద ఉద్యోగి తన బేసిక్ పేడిఏలలో కలిపి 10శాతం, మ్యాచింగ్ గ్రాంట్‌గా ప్రభుత్వం నుంచి మరో 10శాతం సొమ్మును కలిపి నేషనల్ పెన్షన్ స్కీం ట్రస్ట్(ఎన్‌పిఎస్‌టి)లో జమ చేస్తారు ఉద్యోగికి కేటాయించిన పర్మనెంట్ రిటైర్‌మెంట్ అకౌంట్ నెంబర్(ప్రాన్)లో ఈ సొమ్ము జమవుతుంది. ఉద్యోగి పదవి విరమణ పొందే వరకి జమ అయిన మొత్తం నుంచి 60శాతం డబ్బును మాత్రమే ఉద్యోగికి నగదుగా చెల్లిస్తారు. మిగతా 40శాతం డబ్బును భారతీయ స్టాక్ మార్కెట్లో పెట్టుబడిగా పెడతారు. దానిపై వచ్చే లాభాన్ని నెలవారి పెన్షన్ కింద రిటైర్డ్ ఉద్యోగికి చెల్లిస్తారు. ఒకవేళ షేర్ మార్కెట్లో నష్టాలను చవిచూస్తే ఉద్యోగి డబ్బుల నుంచి తీసుకుంటారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల డబ్బులు స్టాక్ మార్కెట్లో పెట్టి స్టాక్ మార్కెట్ లాభనష్టాలపై ఉద్యోగి పెన్షన్ ఇవ్వడం అనేది చాలా విచారకరం. వారి సొమ్ముకు ఆర్థిక భద్రత లేకుండా పోతుంది. అందుకే ఈ సిపిఎస్ విధానం నష్టదాయకంగా ఉందని దాన్ని రద్దుచేసి ఓపీఎస్‌ని అమలు చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఏండ్లుగా డిమాండ్ చేస్తున్నాయి.

దేశంలోని రాజస్థాన్ ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, కర్నాటక రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్‌ను రద్దు చేశాయి. ఈ విధంగా కొన్ని రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవడం వల్ల మిగతా రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెరిగింది. సిపిఎస్‌ని రద్దు చేసుకునే అధికారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకి పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పిఎఫ్ఆర్‌డిఏ) చట్టం ప్రకారం వీలు కల్పిస్తుంది. ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా వారి ఉద్యోగుల సామాజిక ఆర్థిక భద్రత కోసం సిపిఎస్‌ని రద్దు చేయాలనుకుంటే చేసుకునే స్వేచ్ఛ ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ముఖ్యమంత్రి కేసీఆర్ సిపిఎస్ ఉద్యోగుల కోసం జీఓ ఎంఎస్ నెంబర్58, 11జూన్ 2021 ప్రకారం ఉద్యోగి మరణిస్తే వారి వారసులకు కుటుంబ పెన్షన్ చెల్లించబడుతుందని ఉత్తర్వులు జారీ చేశారు దీనిలో అప్పటి వరకు ఉద్యోగ జీతం నుండి మినహాయించబడిన సిపిఎస్ చందా మొత్తం ప్రభుత్వానికి సరెండర్ చేయాల్సి ఉంటుంది. ఇలాంటి విధానాలున్న స్కీమ్‌ను తక్షణమే రద్దు చేయాల్సిన అవసరం ఉన్నది. ప్రజల అభివృద్ధి, పాలనలో ప్రభుత్వానికి ఎంతో సహకరించే ఉద్యోగులపై మెడమీద కత్తి లాంటి సిపిఎస్‌ను అమలు చేయడం ఎంతమాత్రం సరికాదు. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఉద్యోగ ఉపాధ్యాయులు ఐక్య ఉద్యమాలకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రాబోయే ఎన్నికలకు ముందే ముఖ్యమంత్రి కేసీఆర్ సిపిఎస్‌ని రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరిస్తారని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.

దేశంలో అసమానతలు పెరుగుతున్నాయి!


జి.తిరుపతయ్య
9951300016

ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్యం ఆగస్టు 15తో మరో ఏడాదిలోకి ప్రవేశించనుంది. ఇప్పటికే దేశం అభివృద్ధిలో వెలిగిపోతోందని కేంద్రం అమృతోత్సవాలు నిర్వహించింది. వారు చెప్పే అమృతకాలం ప్రజల కోసమా... ప్రభుత్వాన్ని వెనుక నుంచి నడిపే పెట్టుబడిదారుల కోసమా? అనేది జగమెరిగిన సత్యం. ఇది ఓ వైపు చర్చ జరుగుతున్న సమయంలోనే పేదరికం తగ్గిందని ఇటీవల విడుదలైన నివేదికలను చూపి కేంద్రం సంకలు గుద్దుకుంటోంది. నిజంగా పేదరికం తగ్గిందా? వాస్తవానికి తగ్గచ్చు! కానీ తినడానికి తిండి, ఉండటానికి గూడు, కట్టు కోవడానికి బట్ట లేని అభాగ్యులు ఈ భారతావనిలో కోట్లలో ఉన్నారు. కేంద్రం అనుకూలమైన నివేదికలను పట్టుకుని ప్రపంచంలోనే దేశం అగ్రగామిగా దూసుకెళ్తోందని భ్రమపడితే అంతకన్నా సిగ్గుచేటు మరోటి ఉండదు.

"గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ" ఇండెక్స్ నివేదిక ప్రకారం 'గత పదిహేనేండ్ల కాలానికి సంబంధించి భారతదేశంలో 415 మిలియన్ల జనాభా(41.5 కోట్లు) పేదరికం నుండి బయటపడింది. ప్రపంచంలో 25 దేశాలు తమ దేశంలోని మొత్తం పేదల్లో సగాన్ని ఈ 15ఏళ్ల కాలంలో తగ్గించుకోగలిగాయి.' ఆహా ఎంత మంచి వార్త కదా ఇది..! అదే అదునుగా ఏలికల వారి సోషల్ మీడియా కావలసినంత ఊదరగొడుతుంది. సదరు నివేదిక ప్రకారం ఈ సంఖ్యలన్నీ సరైనవే కావచ్చు! కానీ గణాంకాలు అన్వయించుకునే వారి తెలివితేటలను బట్టి అవి గమ్మత్తుగా దర్శన మిస్తాయి. కనీస వసతులు తీరిన వారందరూ పేదలు కారని తేల్చేస్తున్నారు, కానీ ఆదాయాల, ఆస్తిపాస్తుల వ్యత్యాసాల్లో మూడు దశాబ్దాల కిందటికంటే మూడు రెట్లు పెరిగింది. అనగా ఆదాయాల పెరుగుదలల్లో విపరీత వ్యత్యాసాలున్నవి.

ఈ మధ్యకాలంలో అనేక ప్రపంచ నివేదికలు, ప్రపంచ స్థాయి సంస్థలు దారిద్ర్యాన్నీ, పేదరికాన్ని, వెనుకబాటుతనాన్ని ఆయా వేదికలపై ప్రస్తావించడానికి మొగ్గుచూపటం లేదు. దేశాలలోని అంతర్గత, మత పరమైన కలహాలనూ బయటికి పొక్కకుండా జాగ్రత్త వహిస్తున్నారు. దీనినే "ఫాల్స్ ప్రెస్టేజ్" అని అంటారు. అత్యధిక ధన వంతులు, వారి వర్గానికి సంబంధించిన వారు ఎక్కువ మంది పరిపాలనలో భాగస్తులై చట్టసభల్లో కూర్చున్నప్పుడు ఇలాంటి భావనలే ప్రాచుర్యంలోకి వస్తాయి. సమస్యను అనుభవిస్తున్న వర్గం, చైతన్యానికి ప్రతీకగా నిలిచే మేధావులకు నేటి చట్టసభల్లో, అంతర్జాతీయ వేదికలలో స్థానం తగ్గిపోతున్నది. అందువల్ల వాస్తవాలను వ్యక్తీకరించే కన్నా ప్రగల్భాలను ప్రచురించడంలో సదరు ధనిక వర్గం సఫలమవుతుంది. మన దేశంలో కూడా వాస్తవాలను కప్పి ఉంచి దేశం వెలిగిపోతుంది అని ప్రచారం చేయడానికి ఏమాత్రం వెనుకాడరు. దీని అర్థం దేశం పూర్తిగా వెనకబడి పోయిందని అసలు అభివృద్ధి అనేది జరగలేదని చెప్పడం కాదు. మారుతున్న కాలానికి అనుగుణంగా అభివృద్ధి చోటు చేసుకోవడం ఖాయం. ఆ అభివృద్ధి జీవుల సమూహాల మధ్య ఎంత సమతుల్యతతో జరిగింది అనేది ప్రధానం. సోషల్ మీడియాలో అందమైన దృశ్యాలకు ఉన్నంత ప్రాధాన్యత అందవిహీనమైన వాటికి ఉండదు. అంచేత వినోదం భక్తి సంబరాలు, సాధించబడిన కొన్ని విజయాలు మాత్రమే అందరికీ వార్తలుగా చేరు తుంటాయి. వెనుకబడిన, నిర్లక్ష్యం కాబడిన అనేక అంశాలు కనుమరుగవుతుంటాయి. ఈవాస్తవాన్ని గమనించకుంటే గణాంకాలు తప్పుదోవ పట్టిస్తాయి.



ఈ నివేదిక ప్రకారం ప్రపంచంలో విద్యా వైద్యం, విద్యుత్తు, పారిశుధ్యం, తాగునీరు మొదలగు సౌకర్యాల అందుబాటును బట్టి పేదరికం నుండి బయటపడ్డట్లుగా నిర్ధారించడం జరిగింది. 2005లో భారత దేశంలో 645 మిలియన్ల పేదలు ఉంటే 2021లో 230 మిలియన్ల పేదలకు తగ్గిపోయింది. ఈ విధంగా శిశు మరణాలు పౌష్టిక ఆహారం వంటి అనేక కీలక అంశాల్లో పేదలు తమ స్థాయిని పెంచుకున్నారని, ఇది భారత్‌లో మాత్రమే కాకుండా అభివృద్ధి చెందిన చైనా వంటి దేశాల్లో కూడా నమోదైందని ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఒక నివేదికలో తెలిపింది. అయితే ఇవే నివేదికల ప్రకారం ప్రపంచం మొత్తం మీద 1.1 బిలియన్ (110 కోట్ల) ప్రజలు కడుపేదరికంలో ఉన్నారని ఈ సమస్య ఆఫ్రికాలో ఎక్కువగాను ఆ తర్వాత స్థానంలో ఆసియా ఉన్నదని పేర్కొన్నది.

వసతులు అందుబాటులో ఉండడానికి వాటిని వినియోగించడానికి, వాటి వల్ల నమోదయ్యే తుది ఫలితాలకు చాలా వ్యత్యాసం ఉన్నది. మనదేశంలో పాఠశాలలు 90శాతం అందుబాటులో ఉన్నవి అయినప్పటికీ మొత్తం చిన్నారులంతా పాఠశాలలో చేరడం లేదు. చేరిన చిన్నారుల్లో నాణ్యమైన విద్యను అభ్యసించే వారి సంఖ్య నామమాత్రం. పాఠశాల విద్య నుండి ఉన్నత విద్యకు వెళ్లే వారి సంఖ్య మరింత తక్కువగా ఉన్నది. మధ్యాహ్న భోజన పథకం లేకుంటే, దేశంలో ప్రతి రాష్ట్రంలో సగటున 25లక్షల విద్యార్థులు ఉన్నారని చెప్పబడుచున్న చోట, సగానికి పైగా హాజరు శాతం పడిపోయే ప్రమాదం ఉన్నది. వైద్యం విషయంలోనూ అంతే. ప్రైమరీ హెల్త్ సెంటర్ల ద్వారా వైద్యాన్ని ప్రజల వద్దకు తెచ్చామని ప్రభుత్వాలు చెబుతాయి కానీ వాటి వల్ల నామమాత్రపు ఉపయోగం ఉందని ప్రజలు వాపోతున్నారు. తాగునీరు విషయంలోనూ అభివృద్ధి నమోదైన మాట వాస్తవమే కానీ అది పరిమిత ప్రాంతాలకు మాత్రమే ప్రాధాన్యతనివ్వబడి ఇతర ప్రాంతాలు అరకొర ఏర్పాట్లతో నిర్లక్ష్యం చేయబడుతున్నవి. పారిశుద్ధ్యం విషయంలో చూసినప్పుడు స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్లు నిర్మించడానికి సహాయం చేయడం జరిగింది. కానీ కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడకుండా నామమాత్రంగా నిర్మించబడిన మరుగుదొడ్ల ఉపయోగం నిరుపయోగమైంది. ఇలాంటి కొలమానాలన్నీ పేపర్ మీద పులుల్లా కనిపిస్తాయి, క్షేత్రస్థాయిలో పరిశీలించి నప్పుడు అవి ప్రకటించబడిన స్థాయిని చేరుకోవడానికి చాలాకాలం పడుతుందని అవగతం అవుతుంది. సగటున ఒక్కో రాష్ట్రంలో 6వేల మంది బాల కార్మికులున్నట్లు వార్తలు వెలువడ్డాయి.

తలసరి ఆదాయం లక్షా 73 వేల కోట్ల రూపాయలు అని అధికారికంగా ప్రకటించిన భారతదేశంలో 95శాతం జనాభా సగటు సాలీన ఆదాయం లక్ష ఇరవై వేలకు మించలేదన్నది కూడా నమోదైంది. ఇవన్నీ ప్రస్తావిం చడం దేశాన్ని తక్కువ చేయడం కోసమో లేదా నిరాశావాహ దృక్పథాన్ని వెలిగించడం కోసమో కాదు, గణాంకాలు వాస్తవ పరిస్థితులను ఎలా ప్రతిబింబించలేవో చెప్పడానికి చేస్తున్న ప్రయత్నం మాత్రమే. తాజాగా, ఎంప్లాయిమెంట్ జనరేషన్‌పై ఒక నివేదిక వెలువడినది. దాని ప్రకారం ప్రపంచంలో 6.8కోట్ల ఉద్యోగాలు ఊడిపోతే 8.6 కోట్ల ఉద్యోగాలు కొత్తగా సృష్టించబడ్డాయి. దీని ప్రకారం కొత్త ఉద్యోగాల కల్పన ఎక్కువగా ఉన్నదని అర్థం అవుతుంది. కానీ జరిగిందేమంటే ఊడిపోయిన 6.8 కోట్ల మందిలో తిరిగి ఉపాధి పొందిన వారి సంఖ్య నామమాత్రం. ఇలా ఎందుకు జరిగింది అంటే అధిక జీతాలు పొందుతున్న సీనియర్లను తొలగించి నిరుద్యోగంతో అల్లాడుతున్న కొత్త వారిని తక్కువ జీతాలకు నియమించుకొని అధిక లాభాలు గడించడానికి కొత్త కంపెనీలు వేస్తున్న పన్నాగం. ఉపాధి స్థిరీకరణపై ప్రభుత్వాలకు సరైన నియంత్రణ లేకపోవడం వల్ల ఈ రకమైన అనిశ్చిత స్థితి ఏర్పడి ఫలితంగా నిన్న పేదరికానికి పైన ఉన్న వ్యక్తి నేడు బిపిఎల్ కిందకి పడిపోతున్న సందర్భంగా ఉన్నది. దేశం వెలిగిపోతుందని చెప్పే కేంద్ర పెద్దలు, తాము అధికారంలో లేని రాష్ట్రాల్లో దారిద్ర్యం రాజ్యమేలుతున్నదని చెప్పడానికి వెనుకాడరు. గణాంకాలకూ వాటిని అన్వయించే వారికి మధ్య అభివృద్ధి మందగిస్తుండటం వాస్తవం.

కనకరాజు మరణానికి కారణమైన

నారాయణ కాలేజీపై చర్యలు తీసుకోవాలి

డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జావీద్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ విద్యార్థి కనకరాజు మరణానికి కారణమైన నారాయణ కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ జావీద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ మాదాపూర్ నారాయణ కాలేజ్ ప్రణవి క్యాంపస్‌లో కనకరాజు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మరణానికి కారకులైన ప్రిన్సిపల్, ఏజీఎం, కాలేజీ యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే నారాయణ విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయని విమర్శించారు. కనకరాజుది నాలుగో మరణమని వివరించారు. విద్యార్థులను వేధింపులకు గురిచేస్తూ వారి ఆత్మహత్యలకు నారాయణ విద్యాసంస్థ కారణమవుతున్నదని విమర్శించారు. ఇంటర్ బోర్డు నిబంధన ప్రకారం ప్రతి కళాశాలలో మానసిక నిపుణులకు సంబంధించి పర్యవేక్షణ చేయాలని ఉన్నా కార్పొరేట్ కాలేజీలు అవి పాటించడం లేదని తెలిపారు. అందుకే నారాయణ, శ్రీచైతన్య ఇతర కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థుల ఫీజుల ధన దహమే తప్ప విద్యార్థుల భద్రతను పట్టించుకోవడం లేదని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్ బోర్డు అధికారులు తక్షణమే స్పందించి కార్పొరేట్ విద్యా సంస్థలను నిషేధించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని కోరారు.

ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు కేసీఆర్‌కు చెంచాలు

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు కేసీఆర్‌కు చెంచాలుగా మారారని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. దళితుల భూములను ప్రభుత్వం గుంజుకుంటుంటే ఎందుకు మాట్లాడటం లేదని ఆయన వారిని ప్రశ్నించారు. ఐడంగ్‌పేట్‌లోని దావుద్‌ఖాన్ గూడలో భూములు కోల్పోయిన దళితులు సాగిస్తున్న ఆందోళనకు ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దావుద్ ఖాన్ గూడలోని సర్వే నంబర్-2 లో అసైన్డ్ భూమి ఆక్రమణలకు వ్యతిరేకంగా గత 12 రోజులుగా బాధితులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆక్రమణల వెనుక విద్యాశాఖ మంత్రి హస్తం ఉందని ఆరోపించారు. తక్షణమే మంత్రిని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.మంత్రి ప్రోద్భలంతోనే పోలీసులు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై,దళితులపై అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. మీర్ పేట్, మేడ్చల్, మేడిపల్లి, బుద్వేల్, ఉప్పల్, బోడుప్పల్, మొకిలాలో తరతరాలుగా సేద్యం చేసుకుంటున్న దళితుల అసైన్డ్ భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకున్నదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను ప్రభుత్వం గుంజుకుని, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నదని ప్రవీణ్‌కుమార్ ఈ సందర్భంగా విమర్శించారు.

గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలి
నేడు గన్ పార్క్ వద్ద శాంతియుత సత్యాగ్రహ దీక్ష

గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ శనివారం హైదరాబాద్‌లోని గన్ పార్క్ వద్ద శాంతియుత సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నట్టు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల టీచర్ పోస్టులు, పాలిటెక్నిక్ లెక్చరర్లు, జూనియర్ లెక్చరర్ల పరీక్షలు పూర్తయిన తర్వాతే గ్రూప్-2 నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెలలోనే ఐబీపీఎస్,ఆర్ఆర్ బీ వంటి అనేక పరీక్షలు ఉండటం వల్ల అభ్యర్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో వరుసగా పోటీ పరీక్షల షెడ్యూలు విడుదల కావటంతో లక్షలాది మంది గ్రూప్-2 అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన గ్రూప్-2 అభ్యర్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయటాన్ని ఆయన హేయమైన చర్య అని విమర్శించారు. గతంలో టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్ -1 తో సహా అన్ని పరీక్షల పేపర్లు లీకేజీ కావడం వల్లనే ఈ దుస్థితి నెలకున్నదని గుర్తుచేశారు. గ్రూప్-2 అభ్యర్థుల విన్నపం మేరకు మరో మూడు నెలలు ఆ పరీక్షను వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి పరీక్షకు మధ్య మూడు నెలల గ్యాప్ ఉండేలా చర్యలు తీసుకుంటామని గతంలో సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు.

Ramky Infrastructure Limited

CIN: L74210TG1994PLC017356
Regd. Office: 15th Floor, Ramky Grandiose, Sy. 136/2 & 4, Gachibowli, Hyderabad - 500032
Ph: 040 - 23015000; website: www.ramkyinfrastructure.com; E-mail: secr@ramky.com

30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(పూర్తి మొత్తం రూ.మిలియన్లలో, షేర్ డేటాను మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్				కన్సాలిడేటెడ్			
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరానికి	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరానికి
		జూన్30,2023	మార్చి31,2023	జూన్30,2022	మార్చి31,2023	జూన్30,2023	మార్చి31,2023	జూన్30,2022	మార్చి31,2023
		ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	5,537.55	4,540.19	3,460.37	15,712.68	5,942.11	6,009.94	4,090.43	18,665.60
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	1,415.51	774.85	668.75	3,010.58	1,430.91	194.98	292.44	947.72
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	1,415.51	774.85	668.75	3,010.58	1,430.91	13,139.00	292.44	13,891.74
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	1,064.01	482.15	492.56	2,144.70	1,052.98	10,778.02	83.39	11,526.35
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	1,067.54	481.36	490.57	2,139.46	1,056.26	10,776.84	81.40	11,520.72
6	ఈక్విటీ వాటా మూలధనం	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98
7	ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపించినట్లుగా (రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి) రిజర్వులు				8,306.77				13,424.82
8	వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ రూ.10/-ల చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)								
	1) బేసిక్: (రూ.ల్లో)	15.38	6.97	7.12	30.99	14.64	155.65	0.68	164.83
	2) డైల్యూటెడ్: (రూ.ల్లో)	15.38	6.97	7.12	30.99	14.64	155.65	0.68	164.83
		Not annualised				Not annualised			

ముఖ్యాంశాలు:
1. పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 10 ఆగస్టు, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలుచేయబడిన 30, జూన్,2023తో ముగిసిన త్రైమాసికం స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజిల వెబ్‌సైట్ పేర్లు అనగా, బిఎస్ఇ లిమిటెడ్ (www.bseindia.com)మరియు నేషనల్‌స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.ramkyinfrastucture.com పై అందుబాటులో ఉంటాయి.

For Ramky Infrastructure Limited
సం/-
వై ఆర్ నాగరాజా,
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00009810

తేది: 10-08-2023
ప్రదేశం: హైదరాబాద్

VINTAGE COFFEE AND BEVERAGES LIMITED

(formerly known as SPACEAGE PRODUCTS LIMITED)
Regd. Off.: 202, Oxford Plaza, S.D Road, Secunderabad, Hyderabad, Telangana-500003
CIN: L15100TG1980PLC161210 | Contact no.: 040 -27700805 | Email Id: cs@vintagecoffee.in | Website: www.vcbl.coffee

30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం						ముగిసిన ఆర్థిక సంవత్సరం	
		30.06.2023		31.03.2023		30.06.2022		31.03.2023	
		స్టాండ్అలోన్	కన్సాలిడేటెడ్	స్టాండ్అలోన్	కన్సాలిడేటెడ్	స్టాండ్అలోన్	కన్సాలిడేటెడ్	స్టాండ్అలోన్	కన్సాలిడేటెడ్
		ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1,362.67	2,095.02	837.04	1,867.96	464.81	1,064.82	3,711.71	6,328.51
2	నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	73.87	201.11	35.88	163.78	18.16	51.45	155.90	474.72
3	పన్నుకు ముందు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	73.87	201.11	35.88	163.78	18.16	51.45	155.90	474.72
4	పన్ను తరువాతనికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	54.66	169.32	26.55	140.85	13.44	34.26	115.37	386.20
5	పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	54.66	169.32	26.55	140.85	13.44	34.26	115.37	386.20
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు రూ.10/- చొప్పున)	6,980.23	6,980.23	6,980.23	6,980.23	6,980.23	6,980.23	6,980.23	6,980.23
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది)								
	ఎ) బేసిక్:	0.08	0.24	0.04	0.20	0.02	0.05	0.17	0.55
	బి) డైల్యూటెడ్:	0.08	0.24	0.04	0.20	0.02	0.05	0.17	0.55

గమనికలు:
1. పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సిఫారసు చేసినట్లుగా పరిగణలోకి తీసుకోబడినవి మరియు 11.08.2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేయబడిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కుపై పేర్కొన్నవి సారాంశం. పరిమిత సమీక్ష రిపోర్టుతోసహా త్రైమాసికపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్: (www.bseindia.com) మరియు లిస్టెడ్ ఎంటిటీ (www.vcbl.coffee) నందు అందుబాటులో ఉంటాయి.
3. మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలు ఐఎన్‌డి-ఏఎస్ రూల్స్/ ఏఎస్ రూల్స్‌ను అనుసరించి లాభ నష్టాల నివేదికలో సర్దుబాటు చేయబడినవి.

For Vintage Coffee and Beverages Limited
(గతంలో స్పేస్‌ఏజ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్‌గా తెలిసినది)
సం/-
బాలక్రిష్ణ తాటి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 02181095

తేది: 11-08-2023
ప్రదేశం: హైదరాబాద్

ఆబ్జెక్ట్‌వన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ లిమిటెడ్

CIN No: L31300TG1996PLCO23119
రిజిస్టర్డ్ ఆఫీస్: 8-3-988 / 34/7/2/1&2, కమలాపురి కాలనీ, శ్రీనగర్ కాలనీ మెయిన్ రోడ్, హైదరాబాద్ - 500 073

స్టాండ్ అలోన్ అన్ ఆడిటెడ్ ఫలితాల సారాంశం 30 జూన్, 2023 తో ముగిసిన త్రైమాసికానికి (రూపాయలు లక్షల్లో)

క్ర.స	వివరాలు	స్టాండ్ అలోన్			
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరానికి
		30-06-2023	31-03-2023	30-06-2022	31-03-2023
	(క్రింద గమనికలను చూడండి)	అన్-ఆడిటెడ్	ఆడిటెడ్	అన్-ఆడిటెడ్	ఆడిటెడ్
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	402.89	303.15	1021.95	2220.74
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	71.74	59.16	109.86	232.40
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	178.35	59.16	109.86	232.40
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	148.33	31.83	85.73	163.30
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	148.33	31.83	85.73	163.30
6	ఈక్విటీ వాటా మూలధనం	105.12	105.12	105.12	105.12
7	రిజర్వులు (గత సం॥యొక్క ఆడిట్ చేసిన బ్యాలెన్స్ షీట్ లో చూపినట్లు రివ్యాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	0.00	0.00	0.00	0.00
8	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటెంల తరువాత) (రూ. 10/- చొప్పున)				
	(ఎ) బేసిక్ (రూ.లలో)	1.41	0.30	0.82	1.55
	(బి) డైల్యూటెడ్ (రూ.లలో)	1.41	0.30	0.82	1.55

గమనిక :
1. సెబీ (లిస్టింగ్ & అదర్ డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్ సైట్లు: www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్ సైట్: www.objectinfo.com పై అందుబాటులో ఉంటాయి.
2. మునుపటి కాలం / సంవత్సరానికి సంబంధించిన గణాంకాలు అవసరమైన చోట తిరిగి సమూహం చేయబడ్డాయి / తిరిగి వర్గీకరించబడ్డాయి
3. Stiaos Technologies Inc, సంబంధించిన అనుబంధ సంస్థ విక్రయించబడింది మరియు 30-06-2023తో ముగిసిన త్రైమాసికంలో వాటాదారుల నుండి ఆమోదం తీసుకోబడింది. కావున ఏకీకృత ఫలితాలు ఇక్కడ వర్తించవు.

బోర్డు ఉత్తర్వుల మేరకు
ఆబ్జెక్ట్ వన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ లిమిటెడ్ కోసం
కె. రవిశంకర్
మేనేజింగ్ డైరెక్టర్, DIN: 00272407

స్థలం: హైదరాబాద్
తేది : 11-08-2023

SSPDL LIMITED

Building the big picture
(CIN: L70100TG1994PLC018540)
Regd. Office : 3rd Floor, Serene Towers, 8-2-623/A, Road No. 10, Banjara Hills, Hyderabad, Telangana - 500 034.
Telephone No. 040 - 6663 7560, E-mail: investors@sspdl.com, website: www.sspdl.com.

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED JUNE 30, 2023 (₹ .in Lakhs)

Particulars	Standalone				Consolidated			
	For the Quarter Ended	For the Quarter Ended	For the Quarter Ended	For the Year Ended	For the Quarter Ended	For the Quarter Ended	For the Quarter Ended	For the Year Ended
	30-06-2023	31-03-2023	30-06-2022	31-03-2023	30-06-2023	31-03-2023	30-06-2022	31-03-2023
	Unaudited	Audited	Unaudited	Audited	Unaudited	Audited	Unaudited	Audited
Total income from operations (net)	991.38	708.84	70.19	5,072.04	991.38	708.84	98.91	5,129.17
Net Profit / (Loss) for the Period (before Tax, Exceptional items)	(116.73)	(46.35)	(193.48)	(863.10)	(117.27)	(46.59)	(182.10)	(863.09)
Net Profit / (Loss) for the Period before tax (after Exceptional items)	(116.73)	(46.35)	(193.48)	(863.10)	(117.27)	(46.59)	(182.10)	(863.09)
Net Profit / (Loss) for the Period after tax (after Exceptional items)	(116.73)	(46.35)	(193.48)	(863.10)	(117.27)	(46.59)	(182.10)	(863.09)
Total Comprehensive Income for the Period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(116.73)	(46.35)	(193.48)	(863.10)	(117.27)	(46.59)	(182.10)	(863.09)
Equity Share Capital	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93
Other Equity (excluding Revaluation Reserve)	-	-	-	(1,062.29)	-	-	-	(145.17)
Earnings Per Share (after Extraordinary items) (Face Value of ₹. 10/- each)								
Basic	(0.90)	(0.36)	(1.50)	(6.68)	(0.91)	(0.36)	(1.41)	(6.68)
Diluted	(0.90)	(0.36)	(1.50)	(6.68)	(0.91)	(0.36)	(1.41)	(6.68)

Note: The above is an extract of the detailed format of Quarterly Standalone and Consolidated Financial Results filed with the Stock Exchange under regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Standalone and Consolidated Financial Results are available on BSE Limited website www.bseindia.com and company's website www.sspdl.com

1. The above financial results were reviewed by the Audit Committee and approved and taken on record by the Board of Directors at their respective meetings held on 11th of August, 2023 and The Financial Results for the quarter ended June 30, 2023 have been reviewed by the Statutory Auditors of the Company.
2. Figures for the prior period / year have been regrouped and / or reclassified wherever considered necessary.

For SSPDL LIMITED
Sd/-
PRAKASH CHALLA
CHAIRMAN AND MANAGING DIRECTOR
(DIN 02257638)

Place: Hyderabad
Date : 11.08.2023

ANJANI PORTLAND CEMENT LIMITED

CIN:L26942TG1983PLC157712 Website Address :www.anjanicement.com
Regd. Office: #6-3-553, Unit No. E3 & E4, 4th Floor,Quena Square Off: Taj Deccan Road, Erramanzil, Hyderabad, Telangana 500082
Tel no: +91-40-23353096

Extract of Un-Audited Consolidated Financial Results for the Quarter ended 30th June, 2023 (Rs in Lakhs except for EPS)

Sl.No.	Particulars	Consolidated			
		Quarter Ended			Year Ended
		30-06-2023	31-03-2023	30-06-2022	31-03-2023
		Un-Audited	Audited	Un-Audited	Audited
1	Total income from Operations	15,555	13,295	19,554	66,150
2	Net Profit for the period (before tax, Exceptional/Extraordinary Items)	(1,510)	(1,831)	(993)	(6,414)
3	Net Profit for the period Before Tax, (after Exceptional/ Extraordinary Items)	(1,510)	(1,831)	(993)	(6,414)
4	Net Profit for the period After Tax (after Exceptional/Extraordinary Items)	(1,354)	(1,690)	(773)	(5,850)
5	Total Comprehensive Income for the period (Comprising Profit for the period after tax and Other comprehensive income after tax)	(1,387)	(1,681)	(737)	(5,791)
6	Paid up Equity Share Capital	2,937	2,937	2,529	2,937
7	Reserves Excluding Revaluation Reserve	29,058	30,435	28,571	30,435
8	Earnings per Share (EPS) (Basic & Diluted)	(4.58)	(5.98)	(3.04)	(22.35)

Notes:
1. The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the BSE Ltd and NSE Ltd under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations 2015. The full format of the Results is available on the Stock Exchange website (www.bseindia.com), (www.nseindia.com) and the Company's website (www.anjanicement.com).

The specified items of the standalone financial results of the Company for the quarter ended June 30, 2023 are given below:-

Additional Information on Standalone Financial Results is as follows: (Rs in Lakhs except for EPS)

Sl. No.	Particulars	Standalone			
		Quarter Ended			Year Ended
		30-06-2023	31-03-2023	30-06-2022	31-03-2023
		Un-Audited	Audited	Un-Audited	Audited
1	Revenue from Operations	11,066	9,589	11,061	42,218
2	Profit before Tax (after Exceptional/Extraordinary Items)	(280)	(205)	(279)	(2,011)
3	Profit after tax	(242)	(180)	(257)	(1,892)
4	Total Comprehensive Income	(264)	(164)	(229)	(1,860)

For and on behalf of the Board of Directors of
Anjani Portland Cement Limited

N.Venkat Raju
Managing Director
(DIN 08672963)

Place : Hyderabad
Date : 11th August, 2023

BHAGYANAGAR INDIA LIMITED

SURANA GROUP
(CIN: L27201TG1985PLC012449)
Regd. Office: Plot No.P-9/13/1 & P-9/14, IDA, Nacharam, Hyderabad-500076.
Tel: 040-27175861, 27151278, Website: www.bhagyanagarindia.com

30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ॥లక్షలలో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్				కన్సాలిడేటెడ్			
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం
		30.06.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	30.06.2022 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	30.06.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	30.06.2022 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	27,323.27	55,330.73	31,422.87	138,701.06	34,627.43	66,317.07	41,418.21	184,659.07
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	4309.21	364.28	66.91	806.88	4424.98	829.47	94.51	1447.96
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	4309.21	364.28	66.91	806.88	4424.98	829.47	94.51	1447.96
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	3723.88	323.23	37.67	609.96	3800.94	579.80	60.65	1013.04
5.	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	3723.88	323.23	37.67	609.96	3800.94	579.80	60.65	1013.04
6.	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.2/- చొప్పున)	639.90	639.90	639.90	639.90	639.90	639.90	639.90	639.90
7.	ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)				12835.91				14124.41
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)								
	బేసిక్:	11.64	1.01	0.12	1.91	11.88	1.81	0.19	3.17
	డైల్యూటెడ్:	11.64	1.01	0.12	1.91	11.88	1.81	0.19	3.17

ముఖ్యాంశాలు:
1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కుపై పేర్కొన్నవి సారాంశం. పరిమిత సమీక్ష రిపోర్టుతోసహా త్రైమాసిక ఆర్థిక ఫలితాలు మరియు సెగ్మెంట్ ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా www.bseindia.com & www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.bhagyanagarindia.com పై అందుబాటులో ఉంటాయి.
2. పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 10,ఆగస్టు, 2023 తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.

బోర్డు ఆదేశాల మేరకు
For BHAGYANAGAR INDIA LIMITED
సం/-
నరేందర్ సురానా
చైర్మన్

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 10-08-2023

నవతెలంగాణ





దళిత అజెండాపై జాతీయ సమ్మిట్

హైదరాబాద్ వేదికగా 26, 27 తేదీల్లో భేటీ

న్యూఢిల్లీ : హైదరాబాద్‌లో ఈ నెల 26, 27 తేదీల్లో దళిత అజెండాపై జాతీయ సమ్మిట్ నిర్వహించనున్నామని దళిత, వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు తెలిపారు. శుక్రవారం నాడిక్కడ ఏపీ, తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మల్లేపల్లి లక్ష్మయ్య (సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్), రామచంద్ర డోమ్ (దళిత్ శోషణ్ ముక్తి మంచ్), బి. వెంకట్ (అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం), జీఎల్ గోరియా (భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్), వీఎస్ నిర్మల్ (అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం), శ్రీరాం చౌదరి (ఆల్ ఇండియా అగ్రికల్చరల్ అండ్ రూరల్ లేబర్ అసోసియేషన్), కర్నైల్ సింగ్ ఇకోలోహ (ఆల్ ఇండియా సంయుక్త కిసాన్ సభ), ధర్మేందర్ (ఆల్ ఇండియా అగ్రహరి కృషి శ్రామిక్ యూనియన్) తదితరులు మాట్లాడారు.



హైదరాబాద్‌లోని టూరిస్ట్ ప్లాజాలో జరగనున్న సమ్మిట్‌లో దాదాపు వంద దళిత, వ్యవసాయ కార్మిక సంఘాల దేశవ్యాప్తంగా నుంచి 300 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. యూజీసీ మాజీ చైర్మెన్ సుఖదేయో థోరట్, ప్రముఖ సీనియర్ మాజీ ఐఏఎస్ అధికారి రాజశేఖర్‌ల నాయకత్వంలో దళిత అజెండా కీ నోట్ రూపొందించి జాతీయ కన్వెన్షన్ ముందుంచనున్నారు.

దేశంలో 40 కోట్ల ఎకరాల భూమి ఉన్నా దళితులకు దక్కలేదు : బి. వెంకట్

దేశంలో 40 కోట్ల ఎకరాల భూమి ఉన్నా సాగు భూమి లేని నిరుపేదలుగా దళితులు ఉన్నారు. రాజ్యాంగంలో విద్యా ఉపాధి కల్పన కోసం పొందుపరిచిన రిజర్వేషన్లు అమలు కావడం లేదు. ప్రయివేటు రంగంలో రాజ్యాంగ హక్కుల మనుగడకే ప్రమాదం ఏర్పడింది. నరేంద్ర మోడీ తొమ్మిదేండ్ల పాలనలో దళితులపై పెద్ద ఎత్తున దాడులు పెరిగాయి. దళిత మహిళలపై హత్యలు, లైంగికదాడులు, నగ్న ఊరేగింపులు పెరుగుతున్న వాటిని అడ్డుకొని వారికి రక్షణ కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైంది. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు, ప్రభుత్వ రంగాన్ని బీజేపీ ధ్వంసం చేస్తున్న తీరు, దళితుల రాజ్యాంగ హక్కులు - పాలకుల దాడి, భూ సమస్య - చట్టాలు - భూ సేకరణ, పునరావాసం, అంటరానితనం వంటి అంశాలతో పాటు రాజ్యాంగ పరిరక్షణ కోసం విశాల ఉద్యమాల రూపకల్పనకు కార్యాచరణను రూపొందిస్తామని చెప్పారు. దీనిని జయప్రదం చేయాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

గురునానక్, శ్రీనిధి వర్సిటీ విద్యార్థులకు ఊరట

- ఇతర విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో సర్దుబాటు
- 2,555 మంది భవితకు భరోసా
- ప్రభుత్వ ప్రతిపాదనను అంగీకరించిన యాజమాన్యాలు
- వారంలో ఉత్తర్వులు జారీ?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


రాష్ట్రంలో అనుమతి లేకుండానే అడ్మిషన్లు చేపట్టిన గురునానక్, శ్రీనిధి ప్రయివేటు విశ్వవిద్యాలయాల్లో గత విద్యాసంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఊరట లభించింది. వారిని ఇతర విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో సర్దుబాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఆ రెండు విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు పొందిన 2,555 మంది విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా దక్కింది. ఇందుకు సంబంధించి వారంరోజుల్లో ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశమున్నది. ఈ దిశగా ఉన్నత విద్యాశాఖ, ఉన్నత విద్యామండలి అధికారులు కసరత్తును పూర్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రతిపాదనను గురునానక్, శ్రీనిధి ప్రయివేటు విశ్వవిద్యాలయాల యాజమాన్యాలు అంగీకరించాయి. 2022-23 విద్యాసంవత్సరంలో శ్రీనిధి విశ్వవిద్యాలయంలో 284 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. వారిని ప్రస్తుత విద్యాసంవత్సరంలో బీటెక్ రెండో సంవత్సరంలో శ్రీనిధి ఇంజినీరింగ్ కాలేజీలో ప్రవేశాలను కల్పిస్తారు. ప్రవేశాల ప్రక్రియ పూర్తయ్యాక మొదటి సంవత్సరం పరీక్షలను రాస్తారు. నాలుగేండ్లు పూర్తయ్యే నాటికి వారు ఇతర విద్యార్థులతోపాటు పరీక్షలకు హాజరవుతారు. అప్పటి వరకు వారి పరిస్థితిని బట్టి పరీక్షలను నిర్వహిస్తారు. ఇక గురునానక్ విశ్వవిద్యాలయంలో 2,893 మంది ప్రవేశం పొందారు. వారిలో 622 మంది విద్యార్థులు ఆ ప్రవేశాలను రద్దు చేసుకున్నారు. ఇక మిగిలిన 2,271 మంది విద్యార్థులను ఇతర వర్సిటీలు, కాలేజీల్లో సర్దుబాటు చేశారు. ఇందులో బీటెక్‌లో చేరిన 1,255 మందిని గురునానక్ ఇంజినీరింగ్ కాలేజీలో, బయోటెక్నాలజీ కోర్సులో చేరిన 160 మందిని జేఎన్టీయూ హైదరాబాద్ కూకట్‌పల్లి ప్రాంగణంలో, బీఎస్సీ పారామెడికల్ కోర్సుల్లో చేరిన 281 మందిని మల్లారెడ్డి విశ్వవిద్యాలయంలో, బీఎస్సీ అగ్రికల్చర్‌లో చేరిన 75 మందిని అనురాగ్ విశ్వవిద్యాలయంలో, బీకాం, బీబీఏ, బీసీఏ, ఎంసీఏ కోర్సుల్లో చేరిన 480 మంది విద్యార్థులను ఓయూ విశ్వవిద్యాలయ క్యాంపస్ కాలేజీల్లో, ఎంబీఏలో చేరిన 20 మందిని గురునానక్ కాలేజీలో ప్రవేశాలను కల్పించారు.

విద్యార్థుల భవిష్యత్తు కోసమే నిర్ణయం

రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి రాకుండానే శ్రీనిధి, గురునానక్ ప్రయివేటు విశ్వవిద్యాలయాలు 2022-23 విద్యాసంవత్సరంలో అడ్మిషన్లు చేపట్టాయి. శ్రీనిధిలో బీటెక్ ఇంజినీరింగ్ కోర్సులో 284 మంది, గురునానక్‌లో ఇంజినీరింగ్‌తోపాటు ఇతర వృత్తి విద్యాకోర్సుల్లో 2,893 మంది విద్యార్థులు చేరారు. అయితే వాటికి అనుమతి రాకపోవడంతో విద్యార్థుల బతుకులు రోడ్డున పడ్డాయి. వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. రూ.లక్షల ఫీజు, హాస్టల్ ఫీజు, రవాణా ఫీజు ఇలా విద్యార్థుల నుంచి భారీగానే వసూలు చేశాయి. అనుమతి వస్తుందంటూ యాజమాన్యాలు బుకాయించాయి. తీరా రాకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు పలుమార్లు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం వద్ద గురునానక్ ప్రయివేటు విశ్వవిద్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఇప్పటి వరకు ఆ వర్సిటీలకు అనుమతి రాకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇతర విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో సర్దుబాటు చేయాలని నిర్ణయించింది. అయితే రాష్ట్రంలో 2021-22 విద్యాసంవత్సరంలో మహీంద్రా, మల్లారెడ్డి, వాక్సన్, అనురాగ్, ఎస్ఆర్ విద్యాసంస్థలు ప్రయివేటు విశ్వవిద్యాలయాలను నెలకొల్పాయి. వాటిలో మూడు విద్యాసంవత్సరాలుగా ప్రవేశాలు జరుగుతున్నాయి. గతేడాది సెప్టెంబర్ 13న రాష్ట్రంలో మరో ఐదు ప్రయివేటు విశ్వవిద్యాలయాలను నెలకొల్పుతూ ప్రవేశపెట్టిన బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. అందులో శ్రీనిధి విశ్వవిద్యాలయం (ఘట్‌కేసర్), గురునానక్ విశ్వవిద్యాలయం (ఇబ్రహీంపట్నం), నిక్‌మర్ కన్‌స్ట్రక్షన్ విశ్వవిద్యాలయం (శామీర్‌పేట), ఎంఎన్ఆర్ విశ్వవిద్యాలయం (సంగారెడ్డి), కావేరి విశ్వవిద్యాలయం (గౌరారం) ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లును గవర్నర్ ఆమోదం కోసం పంపించింది. కానీ ఆమె ఆమోదించలేదు. రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపారు. అయితే ఈనెల ఐదో తేదీన ఐదు ప్రయివేటు విశ్వవిద్యాలయాల బిల్లును రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ప్రవేశపెట్టి అసెంబ్లీలో ఆమోదం పొందింది. దాన్ని గవర్నర్ ఆమోదానికి పంపించింది. ఆమె దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. అయితే రెండోసారి అసెంబ్లీ ఆమోదించిన బిల్లును గవర్నర్ తప్పనిసరిగా ఆమోదించాల్సి ఉంటుందని నిబంధనలు చెప్తున్నాయి.

నూతన ఎత్తుగడలతో పోరాటాలు

టీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ జనరల్‌బాడీ సమావేశంలో ఎస్ వీరయ్య



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో నూతన ఎత్తుగడలతో కార్మికోద్యమం ముందుకు సాగాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య అన్నారు. టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) జనరల్ బాడీ సమావేశం శుక్రవారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞానకేంద్రం షోయబ్‌హాల్‌లో జరిగింది. దీనికాయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశాక అనేక కొత్త సమస్యలు ఉత్పన్నమవుతాయనీ, వాటిని పరిష్కరించుకోవడానికి ఆ సంస్థ కార్మికులు కార్యోన్ముఖులై ఉండాలని చెప్పారు. దీనికోసం ఎస్‌డబ్ల్యూఎఫ్ ఎప్పటికప్పుడు కార్మికులను చైతన్యపరిచే కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఫెడరేషన్ అధ్యక్షులు వీరాంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఏపీఎస్ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం తర్వాత ఏర్పడిన సమస్యలు, పరిష్కారాలపై చేసిన అధ్యయన వివరాలను తెలిపారు. ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు మాట్లాడుతూ విలీన సందర్భంగా 27 సమస్యల్ని గుర్తించి, వాటి పరిష్కారాలు సూచిస్తూ విలీన కమిటీ చైర్మెన్, రవాణాశాఖ మంత్రి, టీఎస్ఆర్టీసీ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్‌లకు వినతిపత్రాలు పంపామన్నారు. విలీన ప్రక్రియ పూర్తయ్యేవరకు కార్మికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలనీ, కార్మిక హక్కులకు విఘాతం కలిగే నిర్ణయాలను తిరస్కరిస్తూ, భవిష్యత్ పోరాటాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ప్రచార కార్యదర్శి పీ రవీందర్‌రెడ్డి ఆహూతులను వేదికపైకి ఆహ్వానించారు. అనంతరం సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు.

సక్సెస్ మంత్ర..

- అసంతృప్తులను చల్లార్చేందుకు కేసీఆర్ వ్యూహం
- దూరంగా ఉన్న వారిని కలుపుకుపోండి..
- ద్వితీయ శ్రేణి నాయకులను, కార్యకర్తలను 'చే'జారనీయొద్దు
- ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలకు గులాబీ బాస్ దిశా నిర్దేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ సీఎం కేసీఆర్.. తన వ్యూహాలకు మరింత పదును పెడుతున్నారు. ఎలక్షన్ల సమయంలో ఎక్కడా.. ఎలాంటి చిన్న లోపం లేకుండా చూసుకోవాలని, తద్వారా పార్టీని మూడోసారి కూడా విజయపథంలో నడిపించాలని ఆయన ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశా నిర్దేశం చేశారు. ఈ రకమైన 'సక్సెస్ మంత్ర'ను అన్ని నియోజక వర్గాల్లోనూ అమలు చేయాలంటూ ఆయన ఆదేశించారు. 2018లో బీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ నుంచి 12 మంది ఎమ్మెల్యేలు.. అధికార పార్టీలోకి జంప్ చేశారు. ఆ తర్వాత బీజేపీ, టీడీపీ, ఇతర పార్టీల నుంచి వలసలు జోరందుకున్నాయి. వీరితోపాటు కేసీఆర్‌తో ఉద్యమంలో పాల్గొన్న పాత నాయకులు, భవిష్యత్తుల్లో రాజకీయాల్లో రాణించాలనుకుంటున్న నూతన నాయకత్వంతో కారు నిండిపోయింది. అది నిండిపోవటమే కాదు.. లోడెక్కువైంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఇది ఇబ్బందులు తెచ్చేలా ఉంది. ఒక్కో నియోజకవర్గం నుంచి ముగ్గురు, నలుగురు (సిట్టింగులతో కలిపి) సీటు కోసం పోటీ పడుతున్నారు. తమ పార్టీ బలానికి ఇది నిదర్శమంటూ నాయకులు చెబుతు న్నా.. ఎన్నికల నాటికి టిక్కెట్ దక్కని వారితోపాటు ఆశావహుల్లో అసంతృప్తి పెరిగే అవకాశం లేకపోలేదు. అందుకే రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవమున్న కేసీఆర్.. ఈ విష యాన్ని ముందే పసిగట్టి, అందుకనుగు ణంగా కార్యాచరణ రూపొందించారని పలువురు సీనియర్లు చెప్పుకొచ్చారు.

ఇందులో భాగంగా హైదరాబాద్‌తో పాటు మిగతా అన్ని జిల్లాల నియోజక వర్గాల్లోని ఎమ్మెల్యేలకు కీలక బాధ్యలను ఆయన అప్పగించారు. ముఖ్యంగా ఇప్పటిదాకా ఏ పదవులు దక్కని ఉద్యమ నాయకులు, సీటు దక్కని సీనియర్లు, సీటు కోసం ఎదురు చూస్తున్న ఆశావహులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సీఎం సూచిం చారు. వారిలో ఏ మాత్రం అసంతృప్తి ఉందని తెలి సినా.. వెంటనే పిలిచి మాట్లాడాలంటూ ఆదేశిం చారు. ఒకవేళ తాము చెప్పినా వినకపోతే సంబంధిత జిల్లా మంత్రి సమక్షంలో సుహృద్భావ వాతావరణం లో వారితో చర్చలు జరపాలని కోరారు. అసంతృప్తి తో ఉన్న వారి మనసు నొప్పించకుండా... వారిని ఒప్పించాలని మార్గదర్శనం చేశారు. ఈ మొత్తం ప్రక్రియను ఎమ్మెల్యేలే నిర్వహించాలనీ, బాధ్యత మొత్తం వారిదేనని కేసీఆర్ సూచించినట్టు తెలిసింది. దీంతోపాటు నగరాలు, పట్టణాల్లో అయితే కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, గ్రామాల్లో అయితే సర్పంచులు, వార్డు మెంబర్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలనీ, ఎన్నికల సమయంలో వారు 'చే'జారకుండా చూసుకోవాలంటూ ఆయన నిర్దేశించారని తెలిసింది. ఇప్పటికే ఆత్మీయ సమ్మేళనాలు, దశాబ్ది ఉత్సవాలు, అసెంబ్లీ సమావేశాల పేరిట బీఆర్ఎస్ క్యాడర్‌లో జోష్ నింపేందుకు ప్రయత్నించిన సీఎం.. అసంతృప్తులను తేలిగ్గా తీసుకోవద్దంటున్నారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 'చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలనే' సామెత మాదిరిగా ఏ చిన్న అసంతృప్తి కనిపించినా.. దాన్ని ఆదిలోనే చల్లార్చేందుకు ఈ సక్సెస్ మంత్రాన్ని కేసీఆర్ ఎమ్మెల్యేలకు ఉపదేశించారని ఆయా వర్గాలు పేర్కొనటం గమనార్హం.

క్రిమినల్ న్యాయ చట్టాల స్థానంలో కొత్త కోడ్‌లు

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. ప్రతిపాదిత చట్టంలో మూక దాడులు, పెళ్లి చేసుకోవడం లేదా మోసం చేయడ ద్వారా స్త్రీతో లైంగిక సంబంధాలు కలిగి ఉండటం వంటి వాటిని నేరంగా పరిగణిస్తూ ముఖ్యమైన మార్పులను తీసుకొచ్చింది. ఇది లైంగిక నేరాల బాధితుల వాంగ్మూలాలను తప్పనిసరిగా వీడియో రికార్డింగ్ చేయడానికి, ఛార్జిషీట్‌లను దాఖలు చేయడానికి, విచారణలను పూర్తి చేయడానికి కాల పరిమితులను విధించడం, అలాగే పరారీలో ఉన్న నేరస్థుల కోసం విచారణ నిర్వహించడం వంటి వాటిని కూడా అందిస్తుంది.

దేశద్రోహ స్థానంలో 'కఠినమైన' నిబంధనలు

దేశద్రోహ నిబంధనను ఉపసంహరించుకుంటున్నామని ప్రకటించిన అమిత్ షా దీనికి సంబంధించి తనదైన శైలిలో భాష్యం చెప్పారు. "బ్రిటిషర్లు తమ పాలనను కాపాడుకోవడానికి దేశద్రోహం (చట్టం) తీసుకొచ్చారు. దేశద్రోహాన్ని పూర్తిగా రద్దు చేసేందుకు మేం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాం. ఇది ప్రజాస్వామ్యం, ప్రతి ఒక్కరికీ మాట్లాడే హక్కు ఉంది' అని ఆయన అన్నారు.

ఏది ఏమైనప్పటికీ, భారతీయ న్యాయ సంహిత, 2023లోని సెక్షన్ 150ని పరిశీలిస్తే , రాజద్రోహం అనే పదాన్ని తొలగించినప్పటికీ, చట్టం అలాగే ఉంది. మరింత క్రూరంగా మార్చబడింది. జైలు శిక్ష, జరిమానా కూడా విధించబడుతుంది

బ్రిటిష్ కాలం నాటి రాజ ద్రోహ చట్టం (124 సెక్షన్ కింద) ఇలా పేర్కొంది: "మాటల ద్వారా, మాట్లాడిన లేదా వ్రాసిన, లేదా సంకేతాల ద్వారా, లేదా కనిపించే ప్రాతినిధ్యం ద్వారా, లేదా ద్వేషం లేదా ధిక్కారాన్ని తీసుకురావడానికి ప్రయత్నించడం లేదా ప్రేరేపించడం లేదా ప్రయత్నించడం భారతదేశంలో చట్టం ద్వారా స్థాపించబడిన ప్రభుత్వం పట్ల అసంతప్తిని ప్రేరేపించడానికి, జీవితకాలం పాటు జైలు శిక్ష విధించబడుతుంది, దీనికి జరిమానా కూడా జోడించబడవచ్చు లేదా మూడు సంవత్సరాల వరకు పొడిగించబడే జైలు శిక్షతో పాటు జరిమానా విధించవచ్చు , లేదా జరిమానాతో సరిపెట్టవచ్చు."

దానికి ఇప్పుడు, "అసంతప్తి" నమ్మకద్రోహం, శత్రుత్వం వంటి పదాలను కొత్త బిల్లులో జోడించారు. కొత్త చట్టంలోని సెక్షన్ 150 ప్రకారం వివరణ "అసంపూర్ణంగా ఉంది" అని సుప్రీం కోర్టులో న్యాయవాది , ఇండియన్ సివిల్ లిబర్టీస్ యూనియన్ వ్యవస్థాపకుడు అనాస్ తన్వీర్ ది వైర్‌తో మాట్లాడుతూ అన్నారు.

"ఇది రాజద్రోహాన్ని తొలగించినప్పటికీ, ఇది చాలా క్రూరమైన నిబంధన అని, కొత్త కోడ్ అసంపూర్తి వివరణలు అస్పష్టమైన పదాలు ఉన్నాయి. ఏదైనా చర్యకు వ్యతిరేకంగా నిరసనను నేరంగా పరిగణించే ప్రమాదముంది "అని ఆయన అన్నారు. .

కొత్త నేరాలు, కఠినమైన శిక్షలు

ఇటీవలి సంవత్సరాలలో మూక దాడులకు సంబంధించి చట్టం లేకపోవడం వల్ల కొత్త చట్టంలో దీనిని ప్రస్తావించినట్టు అమిత్ షా చెప్పారు.

"గత ఏడేళ్లలో మూకదాడుల గురించి చాలా చెప్పబడింది. ఇప్పుడు ఈ నేరానికి ఏడేళ్ల జైలు శిక్ష లేదా జీవిత ఖైదు లేదా మరణశిక్ష ఉంటుంది "అని ఆయన చెప్పాడు. గ్యాంగ్ రేప్ కేసుల్లో శిక్షను పెంచామని, ఇప్పుడు 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు యావజ్జీవ కారాగార శిక్ష కూడా పడే అవకాశం ఉందని హెూం మంత్రి తెలిపారు.

"18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలికలకు సంబంధించిన కేసులలో, ఉరిశిక్ష విధించబడుతుంది," అని ఆయన చెప్పారు.

"ఒక శిక్షను మరణశిక్ష నుండి యావజ్జీవ కారాగారానికి, యావజ్జీవ కారాగార శిక్ష ఏడేళ్లకు , ఏడేళ్ల నుండి మూడు సంవత్సరాలకు తగ్గించవచ్చు. రాజకీయ సంబంధాలు ఉన్నవారిని వదిలిపెట్టేది లేదని ఆయన అన్నారు.అదనంగా, మోసం లేదా తప్పుడు ఆధారాలతో ఒక మహిళను వివాహం చేసుకోవడం లేదా లైంగిక సంబంధాలు కలిగి ఉండటం, అలాగే ఇంతకు ముందు నిర్వచించని స్నాచింగ్ కోసం ప్రత్యేక నేరాల వర్గం తీసుకురాబడిందని అన్నారు.

లైంగిక వేధింపుల నుండి బయటపడిన వారి వీడియో స్టేట్‌మెంట్‌లను రికార్డ్ చేయడం కూడా కొత్త చట్టాల వల్ల పోలీసులకు తప్పనిసరి అవుతుంది.

విచారణ, ఛార్జిషీటింగ్ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి, 90 రోజుల గడువు విధించబడుతుందని, అందులో ఛార్జిషీట్ దాఖలు చేయాలని షా చెప్పారు. ఈ గడువును కోర్టులు మరో 90 రోజులు పొడిగించవచ్చు కానీ 180 రోజుల తర్వాత కేసు విచారణకు వెళ్లాలి.

"వాదనలు ముగిసిన తర్వాత, కోర్టులు 30 రోజుల్లో తీర్పులు ఇవ్వాలి. తీర్పులను కూడా ఏడు రోజుల్లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది కాబట్టి అవసరమైతే అప్పీల్‌ను దాఖలు చేయవచ్చు" అని ఆయన చెప్పారు.

వ్యవస్థీకత నేరం కూడా శిక్షార్హమైన నేరంగా పరిగణించబడింది. కొన్ని నేరాలకు మొదటిసారిగా సమాజ సేవను ప్రవేశపెట్టారు.

పోలీసులకు జవాబుదారీతనం తీసుకురావడానికి, ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లయితే ఫోర్స్ డాక్యుమెంటరీ, డిజిటల్ సాక్ష్యాలను అందించాల్సి ఉంటుందని షా చెప్పారు. "ఒక వ్యక్తిని అరెస్టు చేసిన తర్వాత పోలీసులు 4 రోజుల వరకు ఏమీ మాట్లాడకపోవడం మనం తరచుగా చూస్తాము. ఇప్పుడు వారు అదుపులోకి తీసుకున్నట్టు నిందితుల బంధువులకు భౌతిక మరియు డిజిటల్ నోటిఫికేషన్ ఇవ్వవలసి ఉంటుంది. దీంతోపాటు నేర న్యాయ వ్యవస్థను డిజిటలైజ్ చేసేందుకు మార్పులు తీసుకొచ్చారు. 7 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ శిక్ష విధించే నేరాలకు ఫోరెన్సిక్ సాక్ష్యం తప్పనిసరి. ఏడేళ్లకు పైగా ఉన్న కేసును ఉపసంహరించుకోవాలంటే బాధితురాలి సమ్మతి తీసుకోవాలి.

కొత్త బిల్లుల ముఖ్య లక్షణాలు

మూడు కొత్త బిల్లులు భారతీయ సమాజానికి సంబంధించి ముఖ్యమైన మార్పులను తీసుకువస్తాయని, వలస పాలనకు సంబంధించిన సూచనలను విరమించుకుంటాయని షా అన్నారు.

కొత్త చట్టాలు నేర న్యాయ వ్యవస్థను సమూలంగా మారుస్తాయని షా చెప్పగా, ఇది కార్యాచరణ ఇబ్బందులను తెచ్చిపెడుతుందని లాయర్లు అన్నారు.

వర్షాకాల సమావేశాల చివరి రోజున బిల్లులు ప్రవేశపెట్టడంతోపాటు వాటిని ప్రవేశపెట్టడానికి ముందు క్షణాలను జాబితా చేయడం ఆందోళన కలిగిస్తోంది.

న్యాయ వ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీస్తున్నారు !

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలు నిర్వహించేందుకు నిష్పాక్షికతతో వ్యవహరించే ఎన్నికల కమిషన్ వుండాలని భారత రాజ్యాంగం పేర్కొంటోంది. ఢిల్లీ ప్రభుత్వ అధికారాలపై సుప్రీం కోర్టుకు చెందిన మరో రాజ్యాంగ ధర్మాసనం తీర్పును వ్యతిరేకించిన వెంటనే ప్రభుత్వం ఈ చర్యను తీసుకుంది. ఈ తీర్పును రద్దు చేస్తూ మొదటగా మోడీ ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. ఆ తర్వాత పార్లమెంట్ ఆ చర్యను చట్టబద్ధం చేసింది. ప్రభుత్వ పరిధికి లోబడకుండా స్వతంత్రంగా వుండే విభాగాలను నియంత్రించేందుకు మోడీ ప్రభుత్వం చేపట్టిన చొరవలు పూర్తిగా హేయమైనవని పొలిట్‌బ్యూరో విమర్శించింది. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఈ బిల్లును సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ఆ ప్రకటన పేర్కొంది. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు నిబద్ధతతో పనిచేసే పార్టీలన్నీ ముందుకు వచ్చి ఈ బిల్లును ఓడించాలని పొలిట్‌బ్యూరో పిలుపిచ్చింది.

దేశాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెరగాలి

సమాజ ఆలోచనలోనూ మార్పు రావాలి

- మహిళ బిల్లును ఎందుకు తీసుకు రావటం లేదు? : పుస్తకావిష్కరణ సభలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

న్యూఢిల్లీ: దేశాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెరగాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మహిళలు రాణించాలంటే సమాజం ఆలోచనల్లోనూ మార్పు రావాల్సిన అవసరముందన్నారు. ప్రముఖ పాత్రికేయురాలు నిధి శర్మ రాసిన 'షి ద లీడర్: విమెన్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్' పుస్తకావిష్కరణ శుక్రవారం నాడిక్కడ జరిగింది. సామాజిక సమానత, మహిళ అభ్యున్నతి సమాజంలోని వివిధ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిన సోనియా గాంధీ, సుచేత కృపలాని, జయలలిత, వసుంధర రాజే, షీలా దీక్షిత్, మాయావతి, ప్రతిభా పాటిల్, సుష్మా స్వరాజ్, మమతా బెనర్జీ, బృందాకరత్, అంబికా సోనీ, స్మృతీ ఇరానీ, సుప్రియా సూలే, కనిమొళి, కల్వకుంట్ల కవిత తదితరుల కథనాలను పుస్తకంలో పొందుపర్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాజ్యసభ సభ్యుడు జాన్ బ్రిట్టాస్, కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారి, రచయిత నిధి శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవిత పుస్తకావిష్కరణ అనంతరం మాట్లాడుతూ మహిళలకు ప్రాతినిధ్యం కల్పించడంలో అందరి ఇండ్లలో ఏం జరుగుతుందో రాజకీయ పార్టీలోనూ అదే జరుగుతుందన్నారు. మహిళలకు తగిన ప్రాతినిధ్యం ఉండాలనే తప్పనిసరి నిబంధన లేనంత వరకు పార్టీల్లోనూ అదే పరిస్థితి కొనసాగుతుందని అన్నారు. జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలకు 50 శాతం కాకుండా 33 శాతం రిజర్వేషన్ ఎందుకన్న చర్చ సాగుతున్నదనీ, అయితే ఎక్కడో ఒక చోట అడుగు ముందుకు పడాలన్నారు. ఐపీసీ, సీఆర్పీసీ, ఎవిడెన్స్ చట్టాల పేర్లను మార్చుతూ కొత్త చట్టాలు తెచ్చిన కేంద్రం, మహిళా బిల్లు ఎందుకు తీసుకురావడం లేదని కవిత ప్రశ్నించారు. కార్పొరేట్ రంగంలోనూ బోర్డు రూముల్లో మహిళల ప్రాతినిధ్యం స్వల్పంగా ఉందని, వివక్ష కొనసాగుతూనే ఉందన్నారు. పురుషుల వ్యాపారాలతో పోల్చితే మహిళలు చేస్తున్న వ్యాపారానికి బ్యాంకులు తక్కువ రుణాలు ఇస్తున్నాయని విమర్శించారు. దేశంలో 29 శాతం మహిళలు మాత్రమే ఉద్యోగాల్లో ఉన్నారనీ, ఇలా అయితే దేశం వృద్ధి చెందలేదని అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎంత మంది మహిళా న్యాయమూర్తులు ఉన్నారని ప్రశ్నించారు.

మణిపూర్ సీఎంను తొలగించాలి

- గవర్నర్‌ను కలిసిన ఐద్వా ప్రతినిధి బృందం



న్యూఢిల్లీ: మణిపూర్ ప్రజల కష్టాలు, కన్నీళ్లను తీర్చేందుకు ముఖ్యమంత్రి ఎన్.బీరెన్‌సింగ్‌ను ఆ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఐద్వా ప్రతినిధి బృందం గవర్నర్ అనసూయ ఉకేని కోరింది. ఈ మేరకు శుక్రవారం గవర్నర్‌కు ప్రతినిధి బృందం వినతిపత్రం సమర్పించింది. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన అనంతరం నేతలు గవర్నర్‌ను కలిశారు. మణిపూర్ విడిపోయిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. మహిళలపై దాడులు కొనసాగుతున్నాయని, 100 రోజులకు పైగా శిబిరాల్లో ఉంటున్న వారికి కనీస సౌకర్యాలు కల్పించలేదని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యమంత్రి అసమర్థతే ఈ పరిస్థితికి కారణమని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఐద్వా ప్యాట్రన్ బృందా కారత్, అధ్యక్షురాలు శ్రీమతి టీచర్, ప్రధాన కార్యదర్శి మరియం ధావలే, మణిపూర్ రాష్ట్ర అధ్యక్షురాలు సుందరి, కార్యదర్శి ఆశాబాలా గవర్నర్‌ను కలిశారు.

బీఈడీ అభ్యర్థులకు నిరాశ

- ఎస్జీటీ పోస్టులకు డీఈడీ అభ్యర్థులే అర్హులు
- సుప్రీంకోర్టు సంచలన తీర్పు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టులకు డీఈడీ అభ్యర్థులే అర్హులని సుప్రీంకోర్టు శుక్రవారం సంచలన తీర్పునిచ్చింది. ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) పేపర్-1 డీఈడీ అభ్యర్థులు, పేపర్-2 మాత్రమే బీఈడీ అభ్యర్థులు రాయాలని స్పష్టం చేసింది. దీంతో బీఈడీ అభ్యర్థులు నిరాశలో ఉన్నారు. రాజస్థాన్‌కు సంబంధించిన ఎస్జీటీ వర్సెస్ బీఈడీ కేసులో సుప్రీంకోర్టు ఈ తీర్పును వెల్లడించింది. అయితే ఈ తీర్పు అన్ని రాష్ట్రాలకూ వర్తిస్తుందని ప్రకటించింది. అయితే ఎస్జీటీ పోస్టులకు బీఈడీ అభ్యర్థులు అర్హులేనని గతంలో జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్సీటీఈ) నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అందుకనుగుణంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ఎస్జీటీ పోస్టులకు బీఈడీ వారికి అర్హత కల్పించింది. దాని ప్రకారం 2017లో చేపట్టిన ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియలో ఎస్జీటీ పోస్టులకు బీఈడీ అభ్యర్థులు అర్హులుగా ఉన్నారు. అయితే బీఈడీ అభ్యర్థుల ఆశలపై సుప్రీం కోర్టు తాజా తీర్పుతో నీళ్లు చల్లింది.

ముగిసిన పార్లమెంట్

(మొదటిపేజీ తరువాయి)

అటవీ సంరక్షణ బిల్లు, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, సినిమాటోగ్రాఫ్ బిల్లు, మల్టీ స్టేట్ కోఆపరేటివ్ సొసైటీ బిల్లు, జీవ వైవిధ్య బిల్లు, ఆఫ్‌షోర్ ఏరియాస్ మినరల్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్ బిల్లు, జనవిశ్వాస్ బిల్లు, జనన మరణాల నమోదు బిల్లు, మధ్యవర్తిత్వ బిల్లు మొదలైనవి ఉభయ సభల్లో ఆమోదం పొందాయి. కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై 20 గంటల పాటు చర్చ జరిగింది. మొత్తం ఏడుగురు మంత్రులతో సహా 58 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. మూజువాణి ఓటు ఈ తీర్మానాన్ని సభ తిరస్కరించింది. లోక్‌సభలో 44 శాతం కార్యకలాపాలు జరగగా, రాజ్యసభ 63 శాతం కార్యకలాపాలు జరిగాయి.

ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా సస్పెండ్

రాజ్యసభ ప్రారంభం కాగానే పదవీ విరమణ చేయనున్న గుజరాత్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన తొమ్మిది మంది రాజ్యసభ సభ్యులకు సభ వీడ్కోలు పలికింది. రాజ్యసభ నుంచి ఆప్ ఎంపి రాఘవ్ చద్దాను సస్పెండ్ చేశారు. ఆయనను సస్పెండ్ చేయాలని సభా నాయకుడు, కేంద్ర మంత్రి పియూష్ గోయల్ తీర్మానం ప్రవేశపెట్టారు. దాన్ని సభలో మూజువాణి ఓటుతో ఆమోదించారు. ఆప్ ఎంపి సంజయ్ సింగ్‌పై వచ్చిన ఫిర్యాదులపై ప్రివిలేజ్ కమిటీ నిర్ణయం తీసుకునే వరకు ఆయన సస్పెన్షన్ వ్యవధిని పొడిగించారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల తరువాత లోక్‌సభ సమావేశాలను ప్రతిపక్షాలు బహిష్కరించాయి. కాంగ్రెస్ పక్షనేత అధిర్ రంజన్ చౌదరిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష ఇండియా కూటమికి చెందిన 23 పార్టీలు, 142 మంది ఎంపిలు లోక్‌సభ కార్యక్రమాలను బహిష్కరించారు. పార్లమెంట్ సమావేశాల ముగింపు సందర్భంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆతిథ్యాన్ని కూడా తిరస్కరించారు. అధిర్ రంజన్ చౌదరి సస్పెన్షన్ రద్దు చేయాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఎంపిలు లేఖ రాశారు. శుక్రవారం పార్లమెంట్ ఆవరణంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు ప్రదర్శన నిర్వహించారు. అధిర్ రంజన్ చౌదరి సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా నినాదాలు హెూరెత్తించారు. సస్పెన్షన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తదితరులు పాల్గొన్నారు. పార్లమెంట్‌లో మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లంఘించిదని ఖర్గే విమర్శించారు.

మణిపూర్ మండుతుంటే.. మీకు జోకులా..?

(మొదటిపేజీ తరువాయి)

అదుపులో పెట్టుకున్నారని, అయినప్పటికీ తాను తన పని తాను చేసుకుంటూ పోతానని అన్నారు. భారతమాతపై ఎక్కడ దాడి జరిగినా అక్కడ తాను ఉంటానని, భారత మాత పరిరక్షణకు కట్టుబడి ఉంటానని రాహుల్ మీడియా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

బ్రిజ్ భూషణ్‌ను విచారించేందుకు తగిన సాక్ష్యాధారాలు వున్నాయ్ !

- కోర్టుకు తెలియచేసిన ఢిల్లీ పోలీసులు

న్యూఢిల్లీ : మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించిన కేసులో బిజెపి ఎంపి, భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యుఎఫ్ఐ) అధ్యక్షుడు అయిన బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను విచారించడానికి తగినన్ని సాక్ష్యాధారాలు వున్నాయని ఢిల్లీ పోలీసులు శుక్రవారం మెట్రోపాలిటన్ కోర్టుకు తెలియచేశారు. సింగ్, సహ నిందితుడిపై ప్రాథమిక సాక్ష్యాధారాలు కలిగిన కేసు నమోదైందని, డబ్ల్యుఎఫ్ఐ సహాయ కార్యదర్శి వినోద్ తోమర్‌ను సస్పెండ్ చేశామని నగర పోలీసులు అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ హర్‌జీత్ సింగ్ జస్పాల్‌కు తెలియచేశారు. నిందితులపై చార్జిషీట్లు దాఖలు చేశామని పోలీసుల తరపున వాదనలు వినిపిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ అతుల్ శ్రీవాస్తవ కోర్టుకు చెప్పారు.

15 నుంచి సమ్మె

- తెలంగాణ యూనైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ)

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వైద్యారోగ్యశాఖలో పనిచేస్తున్న రెండో ఏఎన్‌ఎంలు, ఈసీ ఏఎన్‌ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్‌ఎంలు, వైద్య విధాన పరిషత్ ఏఎన్‌ఎంలు, హెచ్‌ఆర్డీ ఏఎన్‌ఎంలు, ఇతర అన్ని రకాల ఏఎన్‌ఎంలను యధావిధిగా రెగ్యులర్ చేయాలని తెలంగాణ యూనైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) డిమాండ్ చేసింది. ఇదే అంశంపై ఈనెల 15 నుంచి సమ్మెలోకి వెళ్తున్నామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఎండీ. ఫసియోద్దీన్, కె.యాదనాయక్ తెలిపారు. సమ్మె జయప్రదానికి ఆదివారం హైదరాబాద్‌లోని సీఐటీయూ నగర కార్యాలయంలో రాష్ట్రస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పీహెచ్‌సీ/యూపీహెచ్‌సీల నుంచి కాంట్రాక్టు ఏఎన్‌ఎం నాయకులు తప్పకుండా హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

రాజేశ్వర్ రావుకు మంత్రి వేముల శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు శుక్రవారం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావుకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులు, బీఆర్‌ఎస్‌ఎల్పీ ఇంచార్జి రమేష్‌రెడ్డి ఉన్నారు.

టీఎస్‌యూఈఈయూలో చేరిన విద్యుత్ కార్మికులు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌యూఈఈయూ)లో వివిధ సంఘాలకు చెందిన విద్యుత్‌రంగ అన్‌మ్యాన్డ్ కార్మికులు పెద్ద సంఖ్య చేరారు. శుక్రవారం కామారెడ్డిలో జరిగిన సర్వసభ్య సమావేశంలో వీరంతా తమ సమస్యల పరిష్కారం టీఎస్‌యూఈఈయూతోనే సాధ్యమౌతుందని విశ్వసిస్తూ చేరుతున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే ఈశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ స్వామి, కంపెనీ నాయకులు రాంచంద్రనాయక్, శివకృష్ణ తదితరులు హాజరయ్యారు. వీరి సమక్షంలోనే వారంతా యూనియన్‌లో చేరారు. యూనియన్ అధ్యక్షులు ఈశ్వరరావు వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్‌మ్యాన్ వర్కర్లను ఆర్టిజన్లుగా గుర్తించాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలనీ, చనిపోయిన, అంగవైకల్యం అయిన వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలనీ, స్కిల్డ్ వర్కర్ల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సిబ్బంది కొరతతో రోడ్లపై దుర్వాసన



నవతెలంగాణ - సంతోష్ నగర్

మురుగునీటి పారుదల నిర్వహణ పనులు జీహెచ్ఎంసీ నుంచి జలమండలికి బదిలీ అయినా.. ప్రస్తుతం సిబ్బంది కొరతతో రోడ్లపై దుర్వాసన నెలకొంది. జలమండలి భూగర్భ డ్రయినేజీ నిర్వహణ కోసం డివిజన్‌కు ఎనిమిది మంది సిబ్బందిని మాత్రమే కేటాయించారు. దీంతో ఒక్కో డివిజన్ లో భూగర్భ డ్రయినేజీ పూడిక, మురుగు కాల్వాల పుడిక తీయడం, వాటిని డంపింగ్ కేంద్రాలకు తరలించడంలో తీవ్ర జాప్యం నెలకొంటోంది. చంపాపేట్ డివిజన్ దుర్గా భవాని నగర్ రోడ్ నెంబర్ 5లో వారం రోజుల కిందట భూగర్భ డ్రయినేజీ తీసి రోడ్డుపై వదిలేశారు. దీంతో అక్కడ దుర్వాసన వెదజలడంతో రాకపోకలకు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అవసరమైన సిబ్బందిని తీసుకుని డ్రయినేజీ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టిన కార్పొరేటర్



నవతెలంగాణ -వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో గుంతలమయమైన రోడ్డుకు జేసీబీతో శుక్రవారం కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరమ్మతులు చేపట్టారు. డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ నుండి ఇంజాపూర్ వెళ్లే దారిలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిమిత్తం క్రిస్టల్ దగ్గర మెయిన్ రోడ్ బ్లాక్ చేశారు. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. పక్కనున్న మరో రోడ్డు నుంచి దారి ఏర్పాటు చేశారు. కానీ ఆ దారి గుంతలతో ఉండడం వలన ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని స్థానికులు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ ఆ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాఆరు. అనంతరం ఆయా కాలనీవాసులు కార్పొరేటర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ- బడంగ్ పేట్

సీసీ, బీటీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కాంట్రాక్టర్‌కు సూచించారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ సాయి బాలాజీ టౌన్ షిప్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కార్పొరేటర్లతో కలిసి మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అన్ని డివిజన్ల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎస్ఎన్‌డీపీ వరద కాల్వ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రామిడి మాధురి వీరకర్ణా రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, డీఈఈ జ్యోతి రెడ్డి, ఏఈఈ వినీల్ గౌడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

13వ రోజుకు చేరిన దళిత భూ బాధితుల దీక్ష



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని సర్వే నెంబర్ 2లో దళిత భూ బాధితులు చేపట్టిన దీక్ష శుక్రవారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధికార ప్రతినిధి బొర్ర రవి వంటవార్పు కార్యక్రమంలో భాగంగా భూ బాధితులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడంగ్ పేట్ దావత్ ఖాన్ గూడ భూ బాధితులకు న్యాయం చేయాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఎమ్మార్పీఎస్ తరపున విజ్ఞప్తి చేశారు. భూ సర్వే చేయించి మిగులు భూమిని మాదిగలకు పంచిపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల మాజీ అధ్యక్షులు పుట్టగల రాము మాదిగ, వంక ఉపేందర్ మాదిగ, చింతుల్లచిన్న మాదిగ, ఈర్ల కృష్ణయ్య మాదిగ, బడంగ్‌పేట్ అంబేద్కర్ విగ్రహ వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, భూ బాధితులు పాల్గొన్నారు.

ఐఐటీ బాంబే అంతర్జాతీయ ఈ-యంత్ర రోబోటిక్స్ కాంపిటీషన్

- ఈ నెల 25 నుంచి రిజిస్ట్రేషన్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

'ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్' ద్వారా విద్యార్థులను ఉత్తేజపరిచేందుకు ప్రతిష్టాత్మక ఈ-యంత్ర రోబోటిక్స్ కాంపిటీషన్ 2023-24 ఎడిషన్‌ను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బాంబే (ఐఐటీబీ) ప్రారంభించింది. వార్షిక పోటీ పాల్గొనే వారిని 'లెర్న్ బై డూయింగ్' విధానం, కఠినమైన సహకార షెడ్యూల్ ఉపయోగించి ఆరు నెలల సుదీర్ఘ సెషన్ ద్వారా తీసుకెళుంది. ఈ నెల 25వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్లు స్వీకరించనున్నారు. ఒకే సంస్థ, ఏ సంవత్సరం, శాఖ నుంచి ఇద్దరు నుంచి నలుగురు సభ్యుల బందంలో నమోదు చేసుకున్న కళాశాల విద్యార్థులందరికీ ఈ పోటీ అందుబాటులో ఉంటుంది. రూ.10 లక్షల నగదు బహుమతులు, ఐఐటీ బాంబేలో ఆరు వారాల సమ్మర్ ఇంటర్న్ షిప్ ఉంటుంది. ఈ ఏడాది ఎడిషన్ థీమ్ 'ది స్పేస్ బియాండ్' ఎంపిక చేసిన పాల్గొనే వారికి ఉచిత రోబోటిక్ కిట్లతో వివిధ హార్డ్వేర్ ఆధారిత థీంలు ఉన్నాయి. ఈ పోటీ రెండు దశలను కలిగి ఉంటుంది. మొదటి దశలో విద్యార్థులకు సిమ్యులేటర్లను ఉపయోగించి శిక్షణ ఇస్తారు. రెండో దశలో నిజమైన హార్డ్వేర్ను ఉపయోగించి "థీమ్స్" గా రూపొందించిన సమస్య పరిష్కార పనులపై పాల్గొనేవారిని పరీక్షిస్తారు. విద్యార్థులు ఒకే సంస్థ, ఏ సంవత్సరం. శాఖ నుంచి ఇద్దరు నుంచి నలుగురు సభ్యుల బందంగా నమోదు చేసుకోవచ్చు.

కుష్టువ్యాధిని రాష్ట్రం, దేశం నుంచి పారద్రోలాలి

- హైదరాబాద్ అదనపు కలెక్టర్ మధుసూదన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

కుష్టువ్యాధిని రాష్ట్రం, దేశం నుంచి పారద్రోలాలి అని హైదరాబాద్ అదనపు కలెక్టర్ మధుసూదన్ అన్నారు. శుక్రవారం కింగ్‌కోఠి జిల్లా హాస్పిటల్‌లో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమంలో భాగంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2027 నాటికి సమాజంలో కుష్టు వ్యాధి వ్యాప్తిని పూర్తిగా అరికట్టాలనే దక్పథంతో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. ఈనెల 16-31వ తేదీ వరకు ఇంటింటికీ వచ్చే ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలకు ప్రతి ఒక్కరూ సహకరించి తమకు గానీ, తమ కుటుంబ సభ్యులకు గానీ వ్యాధి లక్షణాలు ఉన్నాయా? లేదా? అని పరీక్షించుకోవాలన్నారు. వ్యాధి లక్షణాలు ఉంటే బహుళ ఔషధ చికిత్స ద్వారా వ్యాధి నుంచి స్వస్థత పొందవచ్చు అని తెలిపారు. హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.వెంకటి మాట్లాడుతూ శరీరంలో రాగి రంగు లేక గోధుమ రంగు మచ్చలు ఉండి వాటిపైన స్పర్శ లేకుండా ఉంటే అది వ్యాధి ప్రాథమిక చిహ్నం అని గుర్తించాలన్నారు. శరీర ఉపరితల నాడుల్లో వాపు లేక నొప్పి ఉంటే కుష్టు వ్యాధి చిహ్నంగా గుర్తించి దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బహుళ ఔషధ చికిత్స తీసుకుంటే ఎలాంటి అంగవైకల్యానికి గురికాకుండా పూర్తి స్వస్థత పొందుతారు అని తెలిపారు. ముఖం నిండా జిడ్డుగా ఉన్నా, చెవి తమ్మెలు వదులుగా ఉన్నా, కనుబొమ్మలపై వెంట్రుకలు రాలిపోయినా కుష్టు వ్యాధిగా అనుమానించి స్కిన్ స్మియర్ పరీక్ష చేసుకోవాలని తెలిపారు. స్కిన్ స్మియర్ పరీక్షలో మైక్రో బ్యాక్టీరియా సూక్ష్మ క్రిమి కనిపిస్తే బహుళ ఔషధ చికిత్స ద్వారా స్వస్థత పొందడమే కాక సమాజంలో కుష్టు వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు సహాయపడిన వాళ్లం అవుతామని తెలిపారు. ఇంటింటికీ వచ్చి సర్వే చేసే ఆరోగ్య కార్యకర్తలకు ప్రజలందరూ పూర్తి సహకారాన్ని అందించాలని కోరారు. అడిషనల్ డీఅండ్‌హెచ్ఓ డాక్టర్ నిర్మల ప్రభావతి మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ఉన్న భయాలు, ఆందోళనలను విడిచిపెట్టి వ్యాధిగ్రస్తుల పట్ల ఎలాంటి కళంకితభావం చూపకుండా ప్రజలు ముందుకు వచ్చి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సేవలను పూర్తిగా ఉపయోగించుకోవాలని కోరారు. కింగ్ కోఠి హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ మాట్లాడుతూ ఎలాంటి వివక్షత చూపకుండా కుష్టు వ్యాధిపీడుతలకు అన్నిసేవలు అందిస్తున్నాం అన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి మాట్లాడుతూ కుస్టు వ్యాధి వల్ల శాశ్వత అంగవైకల్యానికి గురైన వారి సంక్షేమం ప్రభుత్వమే చూసుకుంటున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్, వైద్య, ఆరోగ్య సిబ్బంది, కుష్టువ్యాధి నిర్మూలన అధికారులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణ కాలేజీపై చర్యలు తీసుకోవాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-సిటీబ్యూరో

మాదాపూర్ నారాయణ కాలేజ్ ప్రణవి క్యాంపస్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కనకరాజు మరణానికి కారణమైన ప్రిన్సిపల్, ఏజీఎం, కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ జావిద్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే నారాయణ విద్య సంస్థల్లో విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం పరిపాటిగా మారిందని, ఇది నాలుగో మరణం అని తెలిపారు. నారాయణ కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యార్థులను వేధింపులకు గురిచేస్తూ.. వారి ఆత్మహత్యలకు కారణం అవుతున్నారని, ఇంటర్ బోర్డు నిబంధన ప్రకారం ప్రతీ కళాశాలలో మానసిక నిపుణులకు సంబంధించి పర్యవేక్షణ చేయాలనే నిబంధనలు ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదని తెలిపారు. అందుకే నారాయణ, చైతన్య ఇతర కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని, వారికి ఫీజుల ధనదహమే తప్ప విద్యార్థి ప్రయోజనాల గురించి పట్టింపే లేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్ బోర్డు అధికారులు తక్షణమే కార్పొరేట్ విద్యా సంస్థలను నిషేధించి.. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కనకరాజు మృతికి కారణమైనటువంటి ప్రిన్సిపల్, ఏజీఎంలను కఠినంగా శిక్షించాలని డీవైఎఫ్ఐ తరపున జావిద్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

నాసాలో మీర్‌పేట్ శ్రీ చైతన్య విద్యార్థులకు ద్వితీయ బహుమతి



నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు నాసాలో డిజైన్ చేయడంలో ద్వితీయ బహుమతి సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం విద్యార్థులను అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి నాసా డిజైన్ పోటీల్లో మా విద్యార్థులు రాణించినందుకు ఆనందంగా ఉందన్నారు. 'లిమినస్ కాలనీ' ప్రాజెక్ట్ లో జాతీయ స్థాయిలో నిలిచిన 7మంది విద్యార్థులను అభినందించారు. మా పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఏజీఎం సతీష్, ఆర్ఐ రవీందర్ రెడ్డి, కో ఆర్డినేటర్ రఘువంశీ, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అధ్యక్షులు వెంకటాచలానికి మాతృవియోగం

నవతెలంగాణ - ధూల్ పేట్

దూద్ బోలి పైనీరు ముత్యాలమ్మ దేవాలయం అధ్యక్షులు, బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఓబీసీ మోర్చా కోశాధికారి వెంకటాచలం ముదిరాజ్‌కు మాతృవియోగం జరిగింది. ఆయన తల్లి సులోచన ముదిరాజ్ (95) వృద్ధాప్యంతో బాధపడుతూ అస్వస్థకులోనై శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆమెకు నలుగురు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న పలువురు సీనియర్ నాయకులు, వివిధ దేవాలయాల ప్రతినిధులు, స్థానికులు వెంకటాచలం ముదిరాజ్ నివాసానికి చేరుకుని..సులోచనమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శనివారం ఉదయం పురనాపుల్ స్మశాన వాటికలో అంత్యక్రియలు జరగనున్నట్లు వెంకటాచలం ముదిరాజ్ తెలిపారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : మంత్రి





నవతెలంగాణ- బడంగ్ పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి కొనియాడారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుర్మల్ గూడ గ్రామంలో భూములు కోల్పోయిన రైతులకు శుక్రవారం మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, కార్పొరేటర్ బద్రమోని రోహిణి రమేష్ ముదిరాజ్‌లతో కలిసి మంత్రి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కందుకూరు ఆర్‌డీవో సూరజ్ కుమార్, బాలాపూర్ మండల తహశీల్దార్ మాదవి రెడ్డి, నాదర్ గుల్ రైతు సహకార సంఘం బ్యాంక్ చైర్మన్ మర్రి నర్సిహారెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, డిప్యూటీ ఫ్లోర్ యాతం పవన్ కుమార్, కార్పొరేటర్లు పి.శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, శివకుమార్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



సీఎం సహాయ నిధి పేదలకు ఓ వరం అని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలో 27వ డివిజన్‌లో నివసించే నెమలి మల్లేష్ యాదవ్‌కు సీఎం సహాయ నిధి నుండి రూ.50,000 వేలు విలువ గల చెక్కు మంజూరైంది. ఈ మేరకు శుక్రవారం లబ్దిదారుడికి మంజూరైన చెక్కును మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఆపదలో ఉన్న లక్షలాదిమందికి సీఎం సహాయ నిధి పథకం ద్వారా కోట్లాది రూపాయలు మంజూరు చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీసీ సెల్ అధ్యక్షులు కోటగిరి జంగయ్య, 27వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండ విజయకుమార్ యాదవ్, 9వ డివిజన్ అధ్యక్షులు బాత్క రవికుమార్ యాదవ్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే కార్పొరేషన్ అభివృద్ధి

మీర్‌పేట్ :

అందరి సహకారంతోనే కార్పొరేషన్ అభివృద్ధి జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని గాయత్రి నగర్ లో గ్రంథాలయ భవన నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి కబ్జాలకు పాల్పడుతుందని అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడైనా గజం జాగాను సబితా ఇంద్రారెడ్డి కబ్జా చేసిందని నిరూపిస్తే.. మొత్తం భూమిని ప్రజలకు మీరే పంచేయాలని సవాల్ విసిరారు. మా కుటుంబం 42 ఏండ్లు రాజకీయాలలో ఉన్నామని తెలిపారు. దాంట్లో 19 ఏండ్లు మంత్రి పదవులలో ఉన్నామనన్నారు. పదవులు, సంపాదన, కబ్జాల కోసమో రాజకీయాలు చేస్తే..రంగారెడ్డి జిల్లాలో చాలా కబ్జాలు చేసేవాళ్లమని అన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో అధిక నిధులు తీసుకొచ్చి చెరువుల సుందరీకరణ, రోడ్ల విస్తరణ ఇతర అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. ఇంటి పన్నులు అధికంగా ఉన్నాయని ప్రజల కోరిక మేరకు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌తో మాట్లాడి పాత పద్ధతిలోనే ఇంటి పన్నులు వసూలు చేసే విధంగా మెమో ఇచ్చినట్లు తెలిపారు. కొందరు ఈ విషయాన్ని రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, సభ్యులు పంతంగి మాధవి, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వాణి, డీఈ గోపీనాథ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య శ్రీ డిజిటల్ హెల్త్ కార్డు తప్పనిసరి

డిస్ట్రిక్ కోఆర్డినేటర్ డాక్టర్ నరేష్



నవతెలంగాణ- సిటీ బ్యూరో


తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ డిజిటల్ హెల్త్ కార్డును ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్ జిల్లాల డిస్టిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ నరేష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రయివేట్ హాస్పిటల్‌లో వైద్యం ఖర్చుతో కూడుకున్నదన్నారు. అందుకే పేదలు తప్పని సరిగా గవర్నమెంట్ ప్రవేశపెడుతున్న ఆరోగ్యశ్రీ కార్డును తీసుకోవాలని సూచించారు. ఈ కార్డుతో ప్రయివేట్ హాస్పిటల్‌లోనూ మంచి వైద్యం పొందవచ్చని తెలిపారు. దీనికోసం సమీపంలోని ఆరోగ్య శ్రీ కౌంటర్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఆహార భద్రత, ఆధార్ కార్డు, ఆధార్‌తో లింక్ చేయబడిన ఫోన్ నెంబర్, మీ పూర్తి వివరాలను ఆరోగ్య మిత్రకు అందించి..ఆరోగ్యశ్రీ డిజిటల్ హెల్త్ కార్డును పొందవచ్చు అని వివరించారు.

'ఇంటింటికీ ప్రచారం చేయాలి'

నవతెలంగాణ - చాంద్రాయణగుట్ట

బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేయాలని చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముప్పిడి సీతారాం రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల కోసం నియోజకవర్గంలోని ఏడు డివిజన్ల సభ్యులు, ప్రెసిడెంట్లను కలుపుకొని శుక్రవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. లలితా బాద్ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాఘవేంద్ర రాజు, బార్కాస్ కంటెస్టెంట్ కార్పొరేటర్ సబిత, ఉప్పుగూడ కంటెస్టెంట్ కార్పొరేటర్ ఆకుల శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

'తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం'



నవతెలంగాణ- సంతోష్ నగర్

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం అని బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి సామ సుందర్ రెడ్డి అన్నారు. యాకుత్‌పురా నియోజకవర్గం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిందని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని కొనియాడారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మెట్టు భాస్కర్ రెడ్డి, నర్సింగ్ రావు, ప్రవీణ్ రాజ్, చింతల శ్రీనివాస్, సాయిబాబా, రజా అలీ మీర్జా, అజాజ్, సాబెర్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్ డ్రైవింగ్ వద్దు : ఏసీపీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ట్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ వద్దని ఏసీపీ జీ. శంకర్‌రాజు తెలిపారు. శుక్రవారం ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదాని క్యాపిటల్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏసీపీ మాట్లాడారు. తప్పని సరిగా వాహన దారులు కూడళ్లలోని సిగ్నల్స్ వద్దగల స్టాప్‌లైన్ వద్ద వాహనాలు ఆపాలన్నారు. ట్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్‌తో రోడ్డుప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలున్నాయని అభిప్రాయపడ్డారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని తెలిపారు. రోడ్లపై మైనర్లు వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే మైనర్లతోపాటు, వాహన యజమానులపై కేసులు నమోదయ్యే ఆస్కారం ఉందన్నారు. అతివేగంతో వాహనాలు నడిపించొద్దన్నారు. వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించని కారణంగా అధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, కొన్ని సందర్భాలల్లో అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. రోడ్లపై ట్రాఫిక్ పోలీసులు ఎలా విధులు నిర్వహిస్తారో వివరించారు. అనంతరం అదాని క్యాపిటల్ ఫైనాన్స్ పలువురు సిబ్బందికి హెల్మెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో సీఐ సంజీవ్, అదాని క్యాపిటల్ ఫైనాన్స్ ఆర్ఎస్ఎంఎస్ వెంకటశర్మ, బాధాలజైన్, ఆనంద్ పాల్గొన్నారు.

రోడ్డుపై పారుతున్న మురుగు



నవతెలంగాణ - సంతోష్ నగర్

సైదాబాద్ డివిజన్‌లోని మాధవ నగర్ కాలనీ రోడ్ నెంబర్ వన్ సమీపంలో నెల రోజులుగా డ్రయినేజీ పొంగి పొర్లుతుందని కాలనీవాసులు వాపోతున్నారు. సంబంధిత శాఖ సిబ్బంది పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా పోతుందని అంటున్నారు. నెల రోజులుగా డ్రయినేజీ పొంగడంతో ఆ రోడ్డు అంతా మురికి నీటితో జల మయంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మంత్రి గారూ..ఇచ్చిన మాట నిలబెట్టుకోండి

- డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి
- మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా





నవతెలంగాణ - మీర్ పేట్

పెంచిన ఇంటి పన్నులు, నీటి బిల్లులను తగ్గిస్తామని చెప్పిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి..తన మాటను నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. పెంచిన ఇంటి పన్నులు, నల్ల బిల్లులను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీర్‌పేట్ చౌరస్తాలో నిరాహార దీక్షకు పిలుపునిచ్చారు. కానీ పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అక్కడే బందోబస్తులో ఉన్న పోలీసులు ధర్నాకు దిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నియంత నిరంకుశ పాలన నడుస్తుందని మండిపడ్డారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు, పాలకులకు ఎన్ని సార్లు విన్నవించినా పరిష్కారం కాలేదని..అందుకే శాంతియుతంగా నిరసన చేస్తుంటే పోలీసులతో అరెస్టులు చేయిస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ జీహెచ్ఎంసీలో లేని పన్నుల విధానం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉండడం విడ్డూరంగా ఉందన్నారు. 120 గజాల స్థలంలోని ఇండ్లకు వేల రూపాయలు పన్నులు విధిస్తున్నారని.. దీంతో పేద, నిరుపేద, మధ్య తరగతి కుటుంబాల వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత, కొత్త కాలనీలకు జీహెచ్ఎంసీ వసూలు చేస్తున్న పన్నుల విధానానికి అదనంగా 50% ఎక్కువ వేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే.. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చల్లా కవిత బాల్ రెడ్డి, కార్పొరేటర్ సిద్దాల మౌనిక శ్రీశైలం, మాజీ వార్డ్ మెంబర్ కీసర యాదిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పందుల వెంకటేష్ గౌడ్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎరుకల వెంకటేష్ గౌడ్, ప్రోటో కాల్ మెంబర్ బంగారు బాబు, మాజీ ఎంపీటీసీ నిమ్మల వెంకటేష్ గౌడ్, ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి, మాజీ మహిళా అధ్యక్షురాలు గంగమ్మ, అరుణ దేవి, పద్మశ్రీ యాదవ్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'సమస్య పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి'



నవతెలంగాణ-హస్తినాపురం

ఏ.పీ.ఎస్.సీ.బీ కాలనీ ప్రధాన రహదారిపై ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాతా నాయక్, వనస్థలిపురం కార్పొరేటర్ జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. ఈ మేరకు శుక్రవారం వారు జల మండలి అధికారులతో కలిసి ఆ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనస్థలిపురం నుండి వచ్చే వరద నీరు, డ్రైనేజీలు ఏ.పీ.ఎస్.సీ.బీ కాలనీ ప్రధాన రహదారి వద్ద మ్యాన్ హెూల్ పొంగిపొర్లుతుండటంతో సమస్య పునరావృతమవుతున్నదని అన్నారు. దీంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ కర్తవ్యంగా తాత్కాలికంగా మ్యానుహోల్‌లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలన్నారు. ఈ పర్యటనలో జల మండలి మేనేజర్ రవీందర్ రెడ్డి, ఏఈ జ్యోత్స్న, ఏ.ఈ హేము నాయక్, శ్రీనివాస్ రెడ్డి, ఏ.పీ.ఎస్.సీ.బీ కాలనీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో ప్రోటోకాల్ రగడ



నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారులు అధికార పార్టీకి చెందిన నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తూ ప్రోటోకాల్ పాటించకుండా...మేయర్ పదవీలో ఉన్న నన్ను కించపరుస్తున్నారని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి ఆరోపించారు. శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కుర్మల్ గూడలో భూమిని కోల్పోయిన రైతులకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బ్యానర్ పై తన ఫొటోను పెట్టక పోవటంతో పాటు అధికారులు ప్రోగ్రాం సమాచారాన్ని సకాలంలో ఇవ్వడం లేదని మేయర్ రెవెన్యూ అధికారులు కందుకూరు ఆర్‌డీవో సూరజ్ కుమార్, బాలాపూర్ మండల తహశీల్దార్ మాదవి రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను అధికార పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నాటి నుండి వివక్షతకు గురవుతున్నట్లు తెలిపారు. అనుభవం ఉన్న రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాను సైతం ప్రజల చేత ఎన్నికైన ప్రజా ప్రతినిధిననే విషయాన్ని మార్చిపోయారా అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఐదుగురి అరెస్ట్

200 గ్రాముల గంజాయి స్వాధీనం



నవతెలంగాణ - వనస్థలిపురం

గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు యువకులను ఎల్బీనగర్ ఎస్వోటీ పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. వనస్థలిపురం సీఐ జలంధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ..రామగుండానికి చెందిన రోహిత్.. అప్పన్న అనే వ్యక్తి దగ్గర గంజాయి కొనుగోలు చేశాడు. కరీంనగర్‌కు చెందిన సూర్య, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తుర్కయాంజల్‌కు చెందిన శ్రీనివాస్, మేడిపల్లికి చెందిన తోట సాత్విక్, తిరుమలగిరికి చెందిన తొట్టి ఉదయ్ ఈ నలుగురికి రోహిత్ గంజాయి అమ్ముతాడు. విశ్వసనీయమైన సమాచారం మేరకు ఎస్వోటీ పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని వనస్థలిపురం పోలీసులకు అప్పగించారు. వారి వద్ద నుండి 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

బీఆర్ఎస్ నాయకుడికి కార్పొరేటర్ పరామర్శ



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్‌కు చెందిన బీ.ఆర్.ఎస్ నాయకుడు అశోక్ యాదవ్ అనారోగ్యంతో న్యూ లైఫ్ లైన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శుక్రవారం ఆస్పత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని, వారి కుటుంబం ధైర్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగిళ్ళ బాల్ రెడ్డి, సతీష్ రెడ్డి, పండు గౌడ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, బాల్ నరసింహ, కొప్పుల కుమార్, రాజు వంశరాజ్, తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని జోనల్ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-ఉప్పల్

రామంతపూర్ డివిజన్ అభివద్ధికి కృషి చేయాలని, పెండింగ్ పనులు పూర్తయ్యాల సహకరించాలని రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి జోనల్ కమిషనర్ పంకజను శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రామంతపూర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులు భరత్ నగర్ బాక్స్ డ్రైన్, వివేక్ నగర్ కమ్యూనిటీ హాల్, శ్రీనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ అదనపు అంతస్తు, డివిజన్‌లో ఐమాస్ట్ లైట్లు, పోల్స్, ఇందిరానగర్ లో సీసీ రోడ్డు పనుల పూర్తి అయ్యేలా సహకరించాలని కోరారు.

ర్యాగింగ్, డ్రగ్స్ వద్దు.. స్నేహం ముద్దు

- విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కళాశాల క్యాంపస్‌లదే కీలక పాత్ర
- మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్



నవతెలంగాణ-సిటీబ్యూరో/ఘట్కేసర్

ర్యాగింగ్, డ్రగ్స్‌తో జీవితాలు పాడు చేసుకోవద్దని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. శుక్రవారం ఘట్‌కేసర్‌లోని అనురాగ్ యూనివర్శిటీలో నిర్వహించిన యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమంలో రాచకొండ సీపీ డీ.ఎస్ చౌహాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ర్యాగింగ్, డ్రగ్స్ వాడకం, ఈవ్ టీజింగ్, ధూమపానం వంటి దురలవాట్ల మీద పోరాటం చేసేలా ప్రేరణ కల్పించారు. ఈ కార్యక్రమంలో యాంటీ ర్యాగింగ్ కమిటీ అండ్ యాంటీ డ్రగ్ క్లబ్‌లకు దిశా నిర్దేశం చేశారు. హాజరైన సుమారు 2000 మంది విద్యార్థుల చేత ర్యాగింగ్ ఫ్రీ క్యాంపస్ కోసం ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి సీపీ మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి విద్యార్థి భవిష్యత్తును ఎజెండాలో ఉంచుకుని కళాశాలలు విద్యార్థుల మధ్య సుహృద్భావ వాతావరణం ఉండేలా చూసుకోవాలని సూచించారు. రాచకొండ పోలీసులు, అన్ని విద్యాసంస్థల ఆధ్వర్యంలో చేపడుతున్న ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాల ప్రాముఖ్యతను సీపీ వివరించారు. ర్యాగింగ్ కార్యకలాపాలకు పాల్పడడం విద్యార్థుల భవిష్యత్తును పాడుచేసే అవకాశం ఉందన్నారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ ద్వారా ఇతర విద్యార్థులను వేధించే ముందు తమను ఎవరైనా వేదిస్తే ఎలా ఉంటుందో విద్యార్థులు ఊహించుకోవాలని సీపీ గుర్తు చేశారు. విద్యార్థులు తమ జూనియర్‌లను స్నేహితులుగా భావించి వారికి అండగా ఉండాలని, వారికి సహకరించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు, యువత ఇంటర్నెట్‌లో, సోషల్ మీడియాలో అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని, వీలైనంత వరకు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు కుటుంబ సభ్యులతో అధిక సమయం గడపాలని, తమ సమస్యలను వారితో పంచుకోవాలని, అనవసర స్నేహాల ఉచ్చులో పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం ర్యాగింగ్ శిక్షార్హమైన నేరమని సీపీ పేర్కొన్నారు. డ్రగ్స్‌తోపాటు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని, డ్రగ్స్ వాడడంతో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ మాట్లాడుతూ, విద్యార్థులు ర్యాగింగ్ వంటి హీనమైన చర్యలకు దూరంగా ఉండాలని, తమ భవిష్యత్తు నిర్మాణం కోసం కళాశాలను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, విద్యార్థుల దృష్టి తమ కెరీర్ మీద మాత్రమే ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ జానకి, ఏసీపీ నరేష్ రెడ్డి, కాలేజ్ సీ.ఇ.ఓ. రిజిస్ట్రార్, హెచ్‌ఓడిలతోపాటు దాదాపు 2000 మంది విద్యార్థులు ఇతర పోలీసు అధికారులు హాజరయ్యారు.

ఘట్కేసర్ స్టేషన్‌లో అన్ని ఎక్స్ ప్రెస్, సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలపాలి

- సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి బృందం



నవతెలంగాణ-కాప్రా

ఘట్కేసర్ రైల్వే స్టేషన్ లో అన్ని ఎక్స్ ప్రెస్,సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలపాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి బృందం కోరింది. శుక్రవారం సికింద్రాబాద్ రైల్వే నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే డిప్యూటీ జీఎం కె.ముత్యాల నాయుడును కలిసిన బృందం ఈ మేరకు వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ రైల్వే స్టేషన్ సికింద్రాబాద్-కాజీ పేట్ సెక్షన్ మధ్యన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు ముఖద్వారంగా నెలకొని ఉందన్నారు. ఘట్కేసర్ పట్టణం దాని చుట్టూ ప్రక్కల పరిసర గ్రామాలు అవుషా పూర్, ఎదులబాద్, బోగారం, యాంనంపేట్,రాంపల్లి, కొర్రెముల,చౌదరి గూడ, నారపల్లి, పోచారం, దమ్మాయి గూడ, నాగారం, మున్సిపాలిటీలలో వివిధ రాష్ట్రాల ప్రజలు వ్యాపార రీత్యా, ఉద్యోగ రీత్యా నివసిస్తున్నారన్నారు. ఇన్ఫోసిస్, రహేజా ఐ.టి పార్క్ లాంటి సంస్థల ఉద్యోగులు, ఎన్నో ఇంజినీరింగ్ కాలేజ్ విద్యార్థులు కూడా నివసిస్తున్నారని తెలిపారు. కావున ప్రజలు సుదూర ప్రాంతాలకు ఎక్స్ ప్రెస్ రైళ్లలో ప్రయాణం చేయాలంటే ఘట్కేసర్ నుంచి 25 కిలో మీటర్ల దూరంలో ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకోవడం హైదరాబాద్‌లోని ట్రాఫిక్ సమస్య వల్ల చాలా కష్టంగా ఉందన్నారు. కొన్ని సార్లు వేరే ప్రదేశాల నుంచి ఎక్స్ ప్రెస్ రైళ్లలో ప్రయాణం చేసి రాత్రి పూట సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మళ్లీ ఆయా గ్రామాలకు చేరాలంటే ఆటో, క్యాబ్‌లలో ప్రయాణం చేయడంతో ఆర్థికంగా ప్రజలు నష్టపోతున్నారన్నారు. ఎక్స్ ప్రెస్ రైళ్ల ప్రయాణికులు ఘట్కేసర్‌లో దిగిపోవడం వలన సికింద్రాబాద్ స్టేషన్ కు ప్రయాణికుల ఒత్తిడి తగ్గుతుందని.. కావున దయ చేసి ఘట్కేసర్ రైల్వే స్టేషన్‌లో అన్ని ఎక్స్‌ప్రెస్, సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్ల నిలిపి ప్రయాణికుల కష్టాలు తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆళవందార్ వేణు మాధవ్, ,కార్యవర్గ సభ్యులు కె.బీరయ్య, బంగారి రాజయ్య, నర్సింగ్ రావు,ప్రభాకర్ , ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.

గోసాయిగూడలో మంత్రి మల్లారెడ్డి పాదయాత్ర



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు, అనుబంధ గ్రామమైన గోసాయిగూడ గ్రామాల్లో శుక్రవారం మంత్రి మల్లారెడ్డి,సర్పంచ్ బాబు యాదవ్,పాలకవర్గ సభ్యులతో కలిసి పర్యటించి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో అన్ని బస్తీల్లో తిరిగి రోడ్డులేని చోట సొంత నిధులతో సీసీ రోడ్డులు వేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామ పంచాయతీ పరిధిలోని గోసాయిగూడలోని పోచమ్మ,భూలక్ష్మమ్మ గూడి,పూడూరులో గౌడ సంఘంలోని వారికి రేణుకా ఎల్లమ్మ గూడి,కుమ్మరి సంఘం వారికి షెడ్డు నిర్మాణనికి, ముదిరాజ్ ల పెద్దమ్మ తల్లి ఆలయానికి,యాదవ్ సంఘం నిర్మాణానికి, హరిజనుల ఆలయానికి,ముస్లింల స్మశాన వాటిక,రజక సంఘానికి,సాయిబాబా దేవాలయానికి అందరికీ ఐదు లక్షల చొప్పున మొత్తం పూడూరు గ్రామానికి రూ.50లక్షల నిధులు ప్రకటించినట్టు మంత్రి మల్లారెడ్డి వెల్లడించారు. అదేవిధంగా విధంగా గ్రామ పరిధిలోని యువజన సంఘాలకు జిమ్ కిట్ల పరికరాలు అందజేయనునట్టు తెలిపారు. అభివద్ధికి సహకరిస్తున్న మంత్రి మల్లారెడ్డికి సర్పంచ్ బాబు యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి,భాగ్యరెడ్డి,వార్డు సభ్యులు తపాలా మాణిక్యం, నీరుడు కవితా దేవేందర్,జనార్ధన్ యాదవ్, దుందిగాళ్ళ లింగమ్మ శంకర్,శశి కుమార్ యాదవ్, హనుమంత్‌రెడ్డి, రేగుఉమానాగేష్ తదితరులు పాల్గొన్నారు.

మునీరాబాద్,పూడూరు,రాజబొల్లారం,రాజబొల్లారం తండా గ్రామలలో మంత్రి పర్యటన

మేడ్చల్ మండల పరిధిలోని మునీరాబాద్, పూడూరు,రాజబొల్లారం,రాజబొల్లారం తండా గ్రామలలో మంత్రి మల్లారెడ్డి పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజబోల్లారం గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మంత్రి ప్రారంభించారు. అలాగే నూతన బస్టాండ్ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామలల్లో అసంపూర్తిగా ఉన్న



గూడులు, రోడ్డులేని చోట సొంత నిధులతో సీసీ రోడ్డులు నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. పూడూరు, రాజబొల్లారంలో మస్జీద్ అభివృద్ధికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మేడ్చల్ మండల అభివద్ధికి సహకరిస్తున్న మంత్రి మల్లారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టుగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్ రెడ్డి, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ దయాకర్ రెడ్డి, ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, ఎంపీటీసీలు,సర్పంచ్లు,ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేషన్ అంతటా వేగంగా ప్రగతి పనులు

- మేయర్ కావ్య

నవతెలంగాణ-జవహర్ నగర్

జవహర్‌నగర్ కార్పొరేషన్ అంతటా వేగంగా ప్రగతి పనులు జరుగుతున్నాయని మేయర్ కావ్య అన్నారు. శుక్రవారం కార్పొరేషన్ లోని 6వ డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో అండర్ గ్రౌండ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మేయర్ మాట్లాడుతూ ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ నల్లా కనెక్షను ఉచితంగా అందించామని తెలిపారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతోనే జవహర్ నగర్ తెలంగాణలోనే మోడల్ సిటీగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. కార్పొరేటర్ పల్లపు రవి మాట్లాడుతూ 6వ డివిజన్‌ను మోడల్ సిటీ గా తీర్చి దిద్దుతానని, 20 ఏండ్ల నాటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతున్నాయని, గతంలో రోడ్లపై మురుగునీటితో నడవలేని దుస్థితి నెలకొనేదని, తెలంగాణ ప్రభుత్వంలో డ్రయినేజీ, సీసీ రోడ్లతో జవహర్ నగర్ పూర్తిగా మారిపోయిందన్నారు. అనంతరం హరితహారంలో భాగంగా మొక్కలు పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి మొక్కలు అందజేస్తున్నామని, బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కమిషనర్ రామలింగం, మాజీ వార్డు సభ్యురాలు ఉపేంద్ర, యూత్ అధ్యక్షుడు పల్లపు ప్రశాంత్, డివిజన్ అధ్యక్షుడు జంగిటి రమేష్, మహిళా అధ్యక్షురాలు జనలక్ష్మి, మురళి, కళావతి, సత్తెమ్మ, రామలక్ష్మి, వాణి, వెంకట్రెడ్డి, అశోక్, మహేందరాచారి, విష్ణు కాలనీవాసులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే పాదయాత్ర



నవతెలంగాణ-ఉప్పల్

ప్రజాసమస్యలు పరిష్కారిస్తూ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాదయాత్రను కొనసాగిస్తూ ముందుకెళ్తున్నారు. శుక్రవారం మీకోసం ఎమ్మెల్యే పాదయాత్రలో భాగంగా 23వ రోజు హబ్సిగూడా డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్, కామాక్షి పురం, గుడిసె హోటల్, వాసవి నగర్, రాంరెడ్డి నగర్, కాలనీ, బస్తీలలో పర్యటించారు. ప్రజలతో మమేకం అవుతూ ప్రజలు సమస్యలను ప్రత్యక్షంగా చూశారు. వెంటనే జీహెచ్ఎంసీ అధికారులతో పరిష్కారానికి బాటలు వేశారు. ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటూ ఇంటింటికి తిరుగుతూ సమస్యలు, వారి యోగ క్షేమాలు తెలుసుకుంటూ ముందుకు సాగారు కామాక్షి పురం, వెంకటరెడ్డి నగర్, వాసవి నగర్, రామ్ రెడ్డి నగర్, డ్రయినేజీ వ్యవస్థను ఆధునికరించాలని, మ్యాన్ హోల్ కవర్స్ ఆధునికరించాలని , అవసరమైన చోట్ల కొత్త డ్రయినేజ్ పైప్ లైన్ వేయాలని, రాంరెడ్డి నగర్‌లోని ఓపెన్ డ్రయినేజీని ఆధునికరించాలని, కలుషిత నీటి సమస్యను పరిష్కరించాలని, తాగునీరులో ప్రెజర్ సమస్య పరిష్కరిం చాలని, పారిశుధ్య నిర్వహణ చేయించాలని, రోడ్లపై వర్షపు నీరు నిలువ లేకుండా చేయాలని, సీసీ రోడ్డు ప్యాచ్ వర్క్, నవరం గూడ,డ్రయినేజీ మ్యాన్ హోల్ కవర్స్ మార్చాలని , రోడ్లపై వేసిన చెత్త చెదారం తొలగించాలని, వంగిపోయిన విద్యుత్ స్తంభాలు ఆధునికరిం చాలని, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట బంచ్ కేబుల్ వేయాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం రామ్ రెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రెస్ మీట్ పెటి ఎమ్మెల్యే దష్టికి వచ్చిన సమస్యలను వివరించి, సమస్యలను త్వరతగతిన పరిష్కరించిన విషయాలను తెలియజేశారు. ఈ పాదయాత్రలో జలమండలి మేనేజర్ రవీందర్, హబ్సిగూడ జీహెచ్ఎంసీ సాయికిరణ్, ఎలక్ట్రికల్ లైన్మెన్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మీనారాయణ, మనోహర్, అరటి కాయల భాస్కర్ ముదిరాజ్, పిట్టల నరేష్ ముదిరాజ్, ఈరెల్లి రవీందర్ రెడ్డి, హబ్సిగుడా డివిజన్ సోమిరెడ్డి, జేసీబీ రాజు, స్థానిక నాయకులు వనంపల్లి గోపాల్ రెడ్డి, నందికంటి శివ, కొంగల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు .

వయోజనులందరూ ఓటు హక్కు కలిగి ఉండాలి

- బీఆర్ఎస్ బోడుప్పల్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిదని అందుకే ప్రతీ వయోజనుడు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ బోడుప్పల్ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం ఓటు హక్కు విలువను తెలియచేస్తూ ఎంఎస్ఆర్ యువ సేన అధ్వర్యంలో రుపోందించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తన ఓటును ప్రలోభాలకు గురి కాకుండా నిర్భయంగా వినియోగించుకోని ప్రజాస్వామ్య బలోపేతానికి కషి చేయాలన్నారు. ఓటు హక్కు ఎంతో పవిత్రమైనది దానికి ఎంతో సార్థకత ఉంటుంది. ఓటును నోటుకు అమ్ముకోవద్దన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు పనిచేసే ప్రజా ప్రభుత్వమే 'ప్రజాస్వామ్యం'. మన దేశం సర్వ స్వతంత్ర, లౌకిక, సామ్యవాద, సర్వసత్తాక, ప్రజాస్వామిక దేశం అని.. దేశంలోని ప్రతి ఒక్కరూ సమానం అన్నారు. అందరికీ సమాన స్వేచ్ఛ, హక్కులు రాజ్యాంగం ప్రకారం ఉంటాయని అన్నారు. బోడుప్పల్ లో చేపట్టిన ఓటరు నమోదు కార్యక్రమంలో అర్హులైన వారందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ నేతలు శ్రీహరి గౌడ్, మీసాల యాదగిరి,మైసగళ్ల మల్లేష్,సత్యమూర్తి యాదవ్,చంటి శ్రీనివాస్,కె.పాండురంగ, తాల్కా శత్రజ్ఞ,జీ.కుమార్, మోతే రాజు, ఉప్పరి విజయ్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎన్‌డీపీ పనులు త్వరగా పూర్తి చెయ్యాలి

- మేయర్ జక్క వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలో చేపట్టిన ఎస్ఎన్‌డీపీ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజా వినియోగంలోకి తీసుకురావాలని పీర్జాదిగూడ నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పీర్జాదిగూడ నగర పాలక సంస్థ కార్యాలయంలో స్టామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం, పీర్జాదిగూడ - పర్వతాపూర్ రోడ్డు విస్తరణ పనుల పురోగతి పై సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్,మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర పరిధిలో వరదముంపునకు శాశ్వత పరిష్కారం కోసం నిర్మిస్తున్న స్టామ్ వాటర్ డ్రైన్ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. పర్వతాపూర్ చెరువు వరకు డ్రైన్ పనులు పూర్తయినందున బోడుప్పల్ చింతల చెరువు, సుద్దకుంట చెరువు, ఆల్మస్ కుంట, పీర్జాదిగూడ పెద్ద చెరువు నుండి కూడా పనులు త్వరగా ప్రారంభించాలన్నారు. పీర్జాదిగూడ 4 లైన్ల రోడ్ విస్తరణలో భాగంగా ఎలక్ట్రికల్ పోల్స్, ట్రాన్స్‌ఫారంలను వేరే చోటకు మార్చడం మొదలైన పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. అదేవిధంగా రోడ్డు విస్తరణలో భాగంగా స్థలం, ఇల్లు కోల్పోతున్న నిర్వాసితులకు టీడీఆర్‌లను త్వరగా అందజేయాలని అధికారులకు ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులలో భాగంగా పాత పైప్ లైన్ స్థానంలో నూతన మంచి నీటి పైప్ లైన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జలమండలి అధికారులకు సూచించారు. వివిధ కాలనీల నుంచి చెరువులకు చేరుతున్న డ్రయినేజి నీటిని బైపాస్ ఏర్పాటు చేసి మూసికి చేరేవిధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ కమిషనర్ ఇస్లావత్ నమ్య, బోడుప్పల్ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి, పీర్జాదిగూడ డీఈఈ శ్రీనివాస్, ఏఈ భిక్షపతి, ఎస్ఎన్‌డీపీ ఈఈ నారాయణ, డీఈ పవన్ కుమార్, కాంట్రాక్టర్ వినీత్ రెడ్డి, హెచ్ఎండీఏ ఈఈ అప్పారావ్, ఏఈ రమేష్ బాబు, రోడ్ కాంట్రాక్టర్ పూర్ణచందర్ రావు, జలమండలి కాంట్రాకర్ట్, సుభాష్, మేడిపల్లి సీఐ గోవర్ధన్ గిరి తదితరులు పాల్గొన్నారు.



జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని సందర్శించిన రాగిడి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన బస్తి నిద్రలో భాగంగా చిల్కానగర్ డివిజన్‌లో సమస్యలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి శుక్రవారం జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని, తహసీల్దార్ కార్యాలయం సందర్శించి ప్రజలు పడుతున్న అవస్థలను అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిలకానగర్ డివిజన్‌లో నెలకొన్న అనేక సమస్యలు డ్రయినేజీ వ్యవస్థ, రోడ్ల దుస్థితి, నేటి పైప్ లైన్లలో కలుషితనీరు రావడం, కళ్యాణ్‌పురిలో రహదారి కిరువైపులా చెత్త డంపింగ్ వేయడం లాంటి సమస్యలను వెంటనే వాటిపై నివారణ చర్యలు తీసుకొని త్వరితగతిన పనులు చేపట్టాలని హెచ్చరించారు. మండల రెవెన్యూ ఆఫీస్‌లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గహలక్ష్మి పథకానికి గడువు తేదీ ముగియడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారని.. అలాగే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు, నోటరీ స్థలాలకు పట్టాలు కేటాయింపు లో తీవ్ర జాప్యంతో ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ వందలాది మహిళలు తిరుగుతూ ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. వంజరి సంతోష్ సాల్మన్ బాబు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి సాయిబాబా, ఉప్పల్ డివిజన్ మైనారిటీస్ చైర్మెన్ గజ్జల రాజు, శ్రావణ్ కుమార్, గొల్లూరి ప్రభాకర్, గ్యర కిరణ్, అమీర్, బన్నీ గౌడ్, పవన్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజలకు భరోసా

- బీజేపీకి బీ టీంగా బీఆర్ఎస్
- కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంటు ఇన్‌చార్జ్ అర్షద్ రిజ్వన్
- మేడ్చల్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యం : వజ్రెష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

కాంగ్రెస్ పార్టీ అంటేనే అన్ని వర్గాలకు భరోసా కల్పించేలా ఉంటుందని కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంటు ఇన్‌చార్జ్, కర్ణాటక ఎమ్మెల్యే అర్షద్ రిజ్వన్ అన్నారు. శుక్రవారం మేడిపల్లిలోని సంపూర్ణ హోటల్ లో జరిగిన మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు చాలా చైతన్యవంతమైనవాళ్లని ఈ సారి కేసీఆర్ అబద్ధపు మాటలకు మోస పోకుండా స్పష్టమైన తీర్పు ఇస్తారన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఈ ఏడాది జరిగిన ఎన్నికలలో ధనం, ఈడీ, సీబీఐ, ఐటీ,పోలీసు వ్యవస్థ, మీడియా మొత్తం బీజేపీ వైపు నిలబడినా ప్రజలు మాత్రం కాంగ్రెస్ కే పట్టం కట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా దాటని టీఆర్ఎస్ కేవలం బీజేపీకి బీం టీంగా ఉంచేందుకు గాను బీఆర్ఎస్ గా పేరు మార్చుకుందని తెలిపారు. బీజేపీ అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో అరాచకాలు, దాడులు, దౌర్జన్యాలు తప్ప అభివృద్ధి ఎక్కడా కనపడదన్నారు. కేసీఆర్ పైకి మాత్రమే బీజేపీ ని తిట్టడం జరుగుతుందని లోపల మాత్రం రెండు పార్టీల అజెండా ఒక్కటేనని కేవలం కాంగ్రెస్ ను నిలువరించేందుకు మాత్రమే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి మార్పు జరిగిందని తెలిపారు. అక్రమంగా సంపాదించిన డబ్బులతో అధికారంలోకి రావాలని చూస్తున్న కేసీఆర్‌కు కర్ణాటక లో బీజేపీకి పట్టిన గతే పడుతుందన్నారు. మార్కెట్ లో సరుకుల మాదిరిగా ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం ఇక్కడ బీఆర్ఎస్‌కు అక్కడ బీజేపీ కి వెన్నతో పెట్టిన విద్యేనని కానీ కర్ణాటక ప్రజలు ఈ సారి బీజేపీ మోసపూరిత మాటలను నమ్మకుండా కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజార్టి ఇచ్చారన్నారు.

అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

ప్రజలను కులాల వారిగా,మతాల వారిగా విడదీసి పాలించడం అలవాటుగా మారిందని కానీ కాంగ్రెస్ పార్టీ అంటేనే అన్ని వర్గాలకు భరోసా ఇచ్చే పార్టీగా పేరుందని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో మోడి, అమీత్ షా కేంద్ర మంత్రులు, అధికార యంత్రంగం మొత్తం బీజేపీ వైపు నిలబడినా కమీషన్ తీసుకొనే సర్కారు తమ కొద్దని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టపెట్టారని రాబోయే ఎన్నికలలో కేసీఆర్ కు అదే విధంగా బుద్ధి చెప్పడానికి తెలంగాణ ప్రజలు సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు.

మేడ్చల్ గెలుపును రాహుల్ గాంధీకి బహుమతిగా ఇస్తాం...

మేడ్చల్ అసెంబ్లీ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసి రాహుల్ గాంధీకి బహుమతిగా ఇస్తామని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు.అధికారాన్ని అడ్డంపెట్టుకోని అనేక అక్రమ పద్ధతులలో సంపాదించిన మంత్రి చామకూర మల్లారెడ్డి నేడు నియోజకవర్గ అభివద్ధి కోసం సర్కారు నిధులు తేలేకా అక్రమ సంపాదనతో రోడ్లు వేయిస్తున్నారని అన్నారు. జోకర్ మాటలతో బ్రోకర్ పనులు చేయడం మానుకొని హుందాగా ఉండాలని సూచించారు. కార్యకర్తలు అందరూ సమిష్టిగా ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్, టీ.పీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, టీ.పీసీసీ కార్యదర్శి సరితా వెంకటేష్, గ్రేటర్ హైదరాబాదు మహిళ కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు మచ్చ వరలక్ష్మి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొత్త సుశాంత్ గౌడ్, ఏ బ్లాక్ అధ్యక్షుడు వెముల మహేష్ గౌడ్, బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పీర్జాదిగూడ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,బోడుప్పల్ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి,పీర్జాదిగూడ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప గడ్డ నుంచి శ్రీనగర్ కాలనీ వరకు రోడ్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని అంతర్గత రోడ్ల సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, గత మూడు నెలలు నుంచి రోడ్లు తవ్వి వదిలేయడంతో ప్రజలు అనేక అవస్థలకు గురికావాల్సి వస్తుందని.. ప్రభుత్వం అధికారులు స్పందించి బీరప్ప గడ్డ నుండి శ్రీనగర్ కాలనీ వరకు వెంటనే రోడ్డు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) నాయకులు జె వెంకన్న, పెద్ద స్వామి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఉప్ప ల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారనివిమర్శించారు అంతర్గత రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు

కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-కాప్రా



ఈనెల జరగనున్న శివసాయినగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి రావలసిందిగా కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిని శుక్రవారం కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు బర్ల రామచంద్రారెడ్డి, కొండగళ్ల అశోక్, నారా నర్సింలు, ధర్మన్నగారి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-కాప్రా



మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ రాజీవ్ నగర్‌కు చెందిన ఇంజ వజ్రమ్మ (55) గుండె పోటుతో మరణించింది. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా బండారి లక్ష్మారెడ్డి అనేక సేవా సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్, నరహరి, నాగయ్య,క్రాంతి, గణేశ్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

బతుకుదెరువు కోసం వచ్చిన ముత్యాల ప్రవీణ్ ఓ భవనంలో ఎలక్ట్రికల్ పనిచేస్తుండగా కిందపడి రెండు కాళ్లు చచ్చుపడ్డాయి. స్పైనల్ కార్డ్ డ్యామేజ్ అయింది. ఆస్పత్రి ఖర్చులు అధికంగా అవడం వల్ల ఆ కుటుంబం మనోవేదనకు గురైంది. దాంతో చర్లపల్లి బి.యస్.రెడ్డి నగర్ ఫేస్ టు సొసైటీ పెద్దలు బోయిని సుభాష్ బాలు, నవీన్ కుమార్, కార్మిక విభాగం యూనియన్ లీడర్ మారుతి ప్రసాద్, ప్రవీణ్ బీఎల్ఆర్ ట్రస్ట్‌ను సంప్రదించగా ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మారెడ్డి మానవత దృక్పథంతో స్పందించి అన్ని విధాలుగా ఆదుకుంటానని ఆ కుటుంబానికి ధైర్యాన్నిచ్చారు.



దీన్ దయాల్‌నగర్‌లో కార్పొరేటర్ పర్యటన

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని దీన్ దయాల్ నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక మహిళలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినాయక నగర్ నుండి దీన్ దయాల్ నగర్ రోడ్ నెంబర్ 1 లోనికి వచ్చే వర్షపు నీరువల్ల కాష్ పిక్ మూతలు తెరుచుకుంటున్నాయని, ఇండ్లల్లోకి నీరు ప్రవహిస్తుందని స్థానికులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్, ఇంజనీరింగ్ సిబ్బందికి కనెక్టింగ్ వర్షపు నీటి కాలువను పూడిక తీసేలా ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఈ సంవత్సరం కొన్ని బాక్స్ డ్రైన్ పనులు పూర్తి అవ్వడంతో ఎక్కువ వరద ముంపునకు గురి అవ్వలేదని తెలిపారు. ఇక ముందు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా వర్షపు నీటి కాలువలను నిర్మిస్తామని కార్పొరేటర్ తెలిపారు.

దశల వారీగా స్థానిక సమస్యలను పరిష్కారిస్తా

- ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



దశల వారీగా స్థానిక సమస్యలను పరిష్కరిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శుక్రవారం ఆయన మచ్చ బొల్లారం 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, అధికారులతో కలిసి సెలెక్ట్ టాకీస్ హనుమాన్ టెక్డి పరిసర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతర్గత రోడ్లు, డ్రయినేజీ సమస్యల పై వారితో చర్చించారు. వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈ.మహేష్, కాలనీ వాసులు జయ చంద్రారెడ్డి, బలవంత రెడ్డి, నాగేశ్వరరావు, మలేశ్ ,నరసింహ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి



- మహిళలపై వేధింపుల నియంత్రణకు అంతర్గత కమిటీలను ఏర్పాటు చేయాలి
- మహిళా కేసుల్లో పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలి
- క్షేత్రస్థాయిలో స్వయంగా ఆకస్మికంగా తనిఖీలు చేస్తా
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం మహిళలకు కల్పించిన రక్షణ చర్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలును పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించి వివరాలను తెలుసుకున్నారు. జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సఖి, భరోసా కేంద్రాలకు వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల్లో యాక్టులు పటిష్టంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కేంద్రాలకు తానే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేయడానికి వస్తానని తెలిపారు. భార్యాభర్తలు సమస్యలతో సఖి కేంద్రానికి వచ్చే మహిళలకు వైద్యం, పోలీసు, న్యాయపరంగా సంపూర్ణ సహాయ, సహకారాలు అందిస్తూ, 5 రోజుల పాటు వసతి కల్పిస్తామని చెప్పారు. మహిళలు కష్టాలతో నిస్పృహతో సఖి కేంద్రానికి వస్తారని, వారి పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ భరోసా కల్పించాలని సఖి కేంద్ర నిర్వాహకులకు సూచించారు. జిల్లాలో ఉన్న సఖి కేంద్ర నిర్వాహకులు, షీ టీం పోలీస్ బృందాలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ మహిళలపై దాడుల నియంత్రణ, సఖీ కేంద్రం విధి విధానాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 టోల్ ఫ్రీ నెంబర్‌లను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు అన్ని రకాలుగా వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. బాలింతలకు కాన్పు కాగానే కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషియన్ కిట్, నగదును అందజేయాలని ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు స్త్రీ నిధికి సంబంధించిన రుణాలు అర్హులందరికీ అందేలా చూడాలని తెలిపారు. వంద శాతం వారికి రుణాలు వర్తింపచేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మెప్మా ఆధ్వర్యంలో 13 మున్సిపాలిటీల్లో 420 స్వయం సహాయక సంఘాలకు మహిళా ఆరోగ్య సమితి వివరాలను తెలిపారు. జిల్లాలోని 505 పాఠశాలల్లో మూడు వేల మంది టీచర్స్ పని చేస్తున్నారని, అందులో విద్యార్థినులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ప్రతీ విద్యార్థినికి, టీచర్లకు పోక్సో కేసులపై అవగాహన కల్పించాలని, అందుకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే 1098కు ఫోన్ చేసేలా వారికి తెలియజేయాలని డీఈవో.విజయకుమారికి సూచించారు.

డీఈవో .విజయకుమారి మాట్లాడుతూ జిల్లాలోని ఆయా పాఠశాలల్లో 50శాతం ఉపాధ్యాయురాళ్ళు పని చేస్తుండగా విద్యార్థుల్లో కూడా 50శాతం గర్ల్స్ ఉన్నారని తెలిపారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్‌లో స్వయం రక్షణ (సెల్ఫ్ డిఫెన్స్) కోర్సుల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో పోలీసు శాఖ మహిళల భద్రత పట్ల తీసుకుంటున్న చర్యలను వివరించారు. మహిళలు పోలీసు స్టేషన్ వస్తే వారి పట్ల గౌరవభావం చూపాలని, అవసరమున్న చోట సఖీ, ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లకు పంపాలని, మహిళా పోలీసు, మహిళా హెూమ్ గార్డ్‌లను ఏర్పాటు చేయాలని, మారుమూల పోలీసు స్టేషన్లలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఎన్ఆర్ఐ కేసులు త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని, బాధిత మహిళలకు త్వరగా న్యాయం అందాలని సూచించారు. షాదీముబారక్, కళ్యాణలక్ష్మీ చెక్కులు ఎంత వరకు వచ్చా యని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎవరైనా అంద ని వారు ఉంటే వెంటనే వారికి అందజేయాలని ఆర్డీఓలకు సూచించారు. ఆయా శాఖల్లో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరగా.. పలువురు అధికారులు సమస్యలను విన్నవించారు. అనంతరం సునీతా లక్ష్మారెడ్డిని శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, కమిటీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శుక్రవారం గాజులరామారం డివిజన్ పరిధిలోని నర్సింహా బస్తీ, హుస్సేన్ బస్తీ, పోచమ్మ బస్తీ, కట్టమైసమ్మ బస్తీ, అబిడ్ బస్తీలలో 99వ రోజు ప్రగతి యాత్రలో భాగంగా అధికారులు, స్థానికులతో కలిసి ఆయన పర్యటించారు. పాదయాత్రలో పూర్తి చేసిన రోడ్లు, డ్రయినేజీ వంటి అభివృద్ధి పనులు పరిశీలించారు. అదేవిధంగా మిగిలి ఉన్న పనులను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలనుండి వచ్చిన ఫిర్యాదులను అక్కడే ఉన్న సంబంధిత అధికారులకు వివరిస్తూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆశీసులతో 99 రోజులు ప్రగతియాత్ర కార్యక్రమం దిగ్విజయంగా పూర్తిచేసుకొని 100 రోజులకు అడుగు పెడుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని, ఈ ప్రగతియాత్ర కార్యక్రమం ద్వారా ఎన్నో సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి, జలమండలి జీఎం. శ్రీధర్ రెడ్డి, ఎలక్ట్రికల్ డీఈ. రఘుపతి, డీఈఈ. రూపా దేవి, జగద్గిరిగుట్ట సీఐ క్రాంతి కుమార్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్ కాలనీల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శుక్రవారం గాజులరామారం డివిజన్ పరిధిలోని బాలయ్య నగర్ లో రూ. 48 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులు, సుమారు రూ. 40 లక్షల వ్యయంతో శోధన లాబొరేటరీస్ వారు సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాల నూతన భవనము, ప్రహరీ గోడ పనులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేటీఆర్ సహకారంతో ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నియోజకవర్గంలోని ఎనిమిది డివిజన్‌లలో రాజకీయాలకతీతంగా అన్ని రకాలుగా అభివృద్ధి పరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శోధన లాబొరేటరీస్ సీఈఓ.డాక్టర్ తోట గిరిధర్, ఎండీ రాహుల్, జనరల్ మేనేజర్ సురేష్, అసిస్టెంట్ ఎంఈఓ రమేష్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల కస్తూరి బాలరాజు, అడ్వకేట్ ఎస్. కమలాకర్, పి. శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి శుక్రవారం 10వ రోజు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాదయాత్ర చేశారు. బాలానగర్ డివిజన్‌లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. గత 60 సంవత్సరాలుగా ఇందిరా నగర్ గుడిసెల్లో నివసించే ప్రజలకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఏమి చేయలేదని, కేంద్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలకు మౌలిక సదుపాయాలైన రోడ్లు, డ్రయినేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఇం దిరానగర్‌లో మంత్రి కేటీఆర్ సహకారంతో ఇంటికి తాగునీ రు, రోడ్లు, డ్రయినేజీలు, విద్యుత్ సౌకర్యం వంటివిఏర్పాటు చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే తెలిపారు. నియో జకవర్గంలోని బాలానగర్ డివిజన్, రాజీవ్ గాంధీ నగర్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే 11 వేల మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్‌తో కూడిన కిట్లను అందించామన్నారు.



అల్వాల్‌లో ప్రసిద్ధి చెందిన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీ లక్ష్మీ సుదర్శన మహా యజ్ఞం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మెన్ రాజా సంజయ్ గోపాల్ సించర్, ఈవో.ఎం.వీరేశం నేతృత్వంలో నిర్వహించారు. యజ్ఞ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది నరసయ్య, నరేష్, శివరామకృష్ణ, నాగేష్, రాజా నరసింహారెడ్డితో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-నేరేడ్‌మెట్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ, బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గ పరిధిలోని ప్రజలు శుక్రవారం గండి మైసమ్మలోని బీఆర్ఎస్ కార్యాల యంలో వివిధ బస్తీలకు చెందిన ప్రజలు పలు సమస్యలు పరిష్కరిం చాలని వినతి పత్రాలు అందజేశారు.
నవతెలంగాణ-దుండిగల్



ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శుక్రవారం భద్రాద్రి శ్రీ సీత రామచంద్రస్వామి రాములోరిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, రాజేష్, రచ్చ చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్

సీఐను సత్కరించిన కర్క నాగరాజు

నవతెలంగాణ-బాలానగర్



బోయిన్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఇటీవల పదవి భాధ్యతలు స్వీకరించిన బి.లక్ష్మీనారాయణరెడ్డిని బీఆర్‌టీయు కార్మిక విభాగం కూకట్‌పల్లి నియోజకవర్గం అధ్యక్షులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్కనాగరాజు కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి సీఐకి శుభాకాంక్షలు తెలిపుతూ అంబేద్కర్ చిత్ర పటాన్ని వారికి బహుకరించారు. అనంతరం కర్క నాగరాజు మాట్లాడుతూ కూకట్‌పల్లి సీఐగా పనిచేసిన కాలంలో శాంతి భద్రతలను కాపాడటంలో ప్రజల నుండి ప్రశంసలను అందుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకై భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలను గౌరవిస్తూ ప్రతి పౌరుడు పోలీసులకు విధిగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కూకట్‌పల్లి నియోజకవర్గం అధ్యక్షులు కుతాడి కృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు ఎం. శశికళ, గ్రేటర్ జాయింట్ సెక్రటరీ పరమేష్, హెచ్ఏఎల్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వై.భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేస్తాం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి గండిమైసమ్మ 8వ వార్డులో శుక్రవారం రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన సి.సి.రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ ,వైస్ చైర్మెన్ పద్మారావు, స్థానిక కౌన్సిలర్లు సాయి యాదవ్, మహేందర్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ వార్డు ప్రజల అభివృద్ధితో పాటు మౌలిక మౌలిక వసతు లు కల్పించేందుకు ఎల్లవేలలా కృషి చేస్తానన్నారు. మంజూ రైన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందు బాటులో తీసుకువస్తానని, ప్రజలకు మెరుగైన మౌలిక సదు పాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. అనంతరం వార్డులో పర్యటించి సమస్యలను స్థానికులను అడిగి తెలు సుకున్నారు. వార్డులోని నిర్మాణంలో ఉన్న ఆలయం పనులను పర్యవేక్షించారు. శమ్మిన్ మజీద్‌ను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌన్సిలర్ గోపా ల్ రెడ్డి, సీనియర్ నాయకులు జక్కుల శ్రీనివాస్ యాదవ్, పాక్స్ వైస్ చైర్మెన్ నాల్తూరి క్రిష్ణ, డైరెక్టర్ వెంకటేష్, వార్డు ప్రెసిడెంట్ సర్వర్, నాయకులు హాజీ, పార్టీ శ్రేణులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధిని చేసి చూపించాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-బాలానగర్



కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ బస్తీ ఏర్పడి 60 ఏండ్లు గడిచినా గత ఉమ్మడి ప్రభుత్వాల పాలనలో ఎందరో ముఖ్యమంత్రులు, నియోజకవర్గం మంత్రులు ప్రాతినిధ్యం వహించినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో నియోజకవర్గం రూపురేఖలే మారిపోయారన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌లో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, బస్తీ అధ్యక్షుడు గోవు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రగతి నివేధన సభలలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఇందిరానగర్ బస్తీ వాసులు గతంలో కురిసిన వర్షాలకు ఎంత ఇబ్బంది పడ్డారో గమనించాలని, నీళ్ల, రోడ్లు, విద్యుత్ లేక ఎంత అవస్థ పడ్డారో ఆలోచించాలని అన్నారు. రాష్ట్రం ఏరుపడ్డ తర్వాత ఎమ్మెల్యేగా గెలిపించి మీ కష్టాన్నిమీ బాధలని చూసి నవాడిగా ఒక్కొక్కటి నెరవేరుస్తూ మరో సారి మీ ముందుకు వస్తున్నానని, ఉమ్మడి రాష్ట్రంలో ఏ ప్రజా ప్రతినిధులు, ఏ మంత్రులు పట్టించుకోని బస్తీని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధిపరిచి చూపించానన్నారు. మరోసారి మీ ఆశీర్వాదం కోసం మీ ముందుకు వస్తున్నారని, మీరు శాసనసభకు పంపిస్తే ఇంద్రానగర్ బస్తీని ఇంద్రానగర్ కాలనీగా మార్చి చూపిస్తానని అన్నారు. ఇప్పటికే రోడ్లు, విద్యుత్, పాఠశాల, దేవాలయం, విద్యార్థులకు, యువతకు క్రీడాస్థలాన్ని, ఓపెన్ జమ్ములను ఏర్పాటు చేస్తామని ఆయన బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఐడీపీఎల్ యాజమాన్యం బస్తీ వాసులపై ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కేసులు పెట్టినా బస్తీ వాసుల పక్షాన ముందు నిలిచానని, ఇకపై ముందుంటానని తెలిపారు. బస్తీలో ఏ సమస్య తలెత్తిన నేరుగా తన సంప్రదించవచ్చని సమస్యలకు పరిష్కారమార్గం చూపుతామని సభాముఖంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా, నియోజకవర్గంలోని డివిజన్ల కార్పొరేటర్లు ఫతే నగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, సబియా గౌసుద్దీన్, దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు కాండూరి నరేంద్ర ఆచార్య, తూము శ్రావణ్ కుమార్ ఇంద్రనగర్ బస్తీ అధ్యక్షుడు గోవు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అభ్యర్థన మేరకు పాఠశాల నిర్మాణానికి ముందుకు వచ్చినటువంటి గ్రాండ్ ఫార్మ ప్రతినిధులు రఘురాం, గిరీష్, సంపత్, సుజాతలతో కలిసి మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ ప్రభుత్వ పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ జావిద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుట్‌పాత్‌లపై వెలసిన ఆక్రమాణలపై చర్యలు తీసుకోరా..



- బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రాయి విగ్నేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామారం సర్కిల్ అధికారుల నిర్లక్ష్యం జగద్గిరి గుట్ట డివిజన్ ప్రజల, ప్రయాణికుల పాలిట శాపంగా మారిందని.. అక్రమంగా వెలిసిన వాటిపై చర్యలు తీసుకోరా అని డివిజన్ బీఆర్ఎస్ యువజన అధ్యక్షులు రాయి విగ్నేష్ అధికారుల పనితీరును ప్రశ్నించారు. ఈ మేరకు శుక్రవారం మగ్దూంనగర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని వార్డు కార్యాలయం చుట్టుప్రక్కల రాజీవ్ గృహకల్ప కాలనీ పుట్ పాత్ పై చిరు వ్యాపారం చేసుకునే డబ్బాలు, రెండు చికెన్ షాపులు, అక్ర మంగా వెలిశాయని, చికెన్ వ్యర్థాలను నిర్వాహకులు సమీ పంలోనే పడేయడంతో తీవ్ర దుర్గంధంతో చుట్టుప్రక్కల ని వాసితులు, వార్డు కార్యాలయ సిబ్బంది చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారని దీంతో అనారోగ్యాల పాలవుతున్నానని తెలిపారు. వార్డు కార్యాలయం పక్కనే ఉన్నటువంటి ఖాళీస్థ లంలో కొంతమంది వ్యక్తులు ఇసుక, ఇటుకలు, ట్రాక్టర్లు పెట్టి వార్డు పార్కింగ్ స్థలాన్ని కబ్జా చేస్తున్నారన్నారు. ఈనెల 4న వార్డు కార్యాలయంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోకపో వడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే అధికా రులు స్పం దించి తొలగించాలని అక్రమ పార్కింగ్ జరగకుం డా ప్రభు త్వ హెచ్చరిక బోర్డు పెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని హెచ్చరించారు.

ప్రతీ ఒక్కరు చెత్తను స్వచ్ఛ ఆటోలో మాత్రమే వేయాలి

- కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



ప్రతి ఒక్కరు కూడా చెత్తను కేవలం స్వచ్ఛ ఆటోలో మాత్రమే వేయాలని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని 4 వ ఫేస్ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లోని రోడ్ల మీద చెత్త కుప్పల నిర్మూలన అవగాహన సదస్సులో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ మమతలు పాల్గొని డివిజన్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా.. రోడ్లమీద ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా, అలాగే కాలనీలు అసోసియేషన్ ప్రాంతాల్లో కూడా చెత్త నిర్మూలన కోసం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడానికి పైలెట్ ప్రాజెక్టుగా కేపిహెచ్‌బీ డివిజన్ ఎంపిక చేసామన్నారు. ప్రతి ఒక్కరూ చెత్తను కేవలం స్వచ్ఛ ఆటోలో మాత్రమే వేయాలని ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించి అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛ కేపీహెచ్‌బీ డివిజన్‌గా మార్చడానికి అందరూ చేయి చేయి కలుపుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్‌సి మమత, డీసీ రమేష్, డీసీ మోహన్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ సల్మాన్, ఎస్ఎస్ జమీల్, ఈ ఎస్ విశ్వనాథ్, ఎస్ఆర్పి శ్రీనివాస్, ఎస్ఎఫ్ఎలు హస్కి టీం స్నేహలత పాల్గొన్నారు.

ఇంటింటికి వెళ్లి అనాథ పిల్లలపై సర్వే నిర్వహించాలి



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాల్టీ పరిధిలోని అన్ని వార్డులలో ఇంటింటికి అధికారులు, సిబ్బంది వెళ్లి అర్ఫన్ పిల్లలపై సర్వే నిర్వహించి వివరాలు సేకరించాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కే. సత్యనారాయణ తెలిపారు. సీడీఎంఏ అధికారి ఆదేశాల ప్రకారం దుండిగల్ మున్సిపల్ పరిధిలో సంరక్షకుల వద్ద ఉంటున్న అనాథ పిల్లల పై (అర్ఫన్) (0-23 సంవత్సరాలు) సర్వే ను ఈ నెల 15 తారీకు వరకు పూర్తి చేయాలనీ మున్సిపల్ కమిషనర్ అధికారులకు సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ఇంటింటికి సర్వే నిర్వహించాలి అనాథ పిల్లల గుర్తింపు, వారి వివరాలను దరఖాస్తు ఫారమ్ నింపి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. వారి ప్రాంతాల్లోని అనాథ పిల్లలను గుర్తించేందుకు, దిఎన్యుమరేటర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎస్‌హెచ్‌జీల మహిళలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వంటి ఇతర క్షేత్ర స్థాయి ప్రభుత్వ సిబ్బంది, ఆశా వర్కర్ల మద్దతు తీసుకొని కమీషనర్ కే. సత్యనారాయణ రావు గాగిల్లాపూర్ వార్డు నందు సంరక్షకుల వద్ద ఉంటున్న అనాథ పిల్లలను గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ టి. నర్సింహులు, కే. నాగరాజు, బిల్ కలెక్టర్ సుజాత మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈపీఎస్ 95 పెన్షన్ కనీసం రూ.9 వేలుకు పెంచాలి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



ఈ.పీ.ఎస్.95 పెన్షన్ కనీసం రూ. 9 వేలకు పెంచిన వారికే తమ ఓటు వేస్తామని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్"(టాప్రా) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు వి. చెన్నకేశవులు అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి హెచ్.ఎం.టీ థర్డ్ వెంచర్ శాతవాహన నగర్ కమ్యూనిటీ హాల్‌లో "టాప్రా" కూకట్‌పల్లి ఏరియా కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కూకట్‌పల్లి ఏరియా కమిటీ అధ్యక్షుడు ఎల్.దుర్గాప్రసాద్ అధ్యక్షతన వహించారు. ఈ సమావేశంలో మరో అతిథిగా "టాప్రా" మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి టి. బాలగంగాధరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 85 లక్షల మంది ఈ.పీ.ఎస్. 95 పెన్షన్ దారులకు పూరట కలిగేలా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, వారు గౌరవ ప్రదంగా జీవించడానికి వెంటనే కనీస పెన్షన్ రూ.9000కు పెంచాలని, అలాగే కరువుభత్యం ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ పెంచి తీరాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ "టాప్రా" ఇచ్చిన పోరాటాల పిలుపుకు ప్రతి సభ్యుడు స్పందించి సహకరించాలని, అప్పుడే మనం కోరిన డిమాండ్లు నెరవేరతాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటు అడగడానికి వచ్చే ప్రతి అభ్యర్థికి ఈ.పీ.ఎస్. పెన్షన్ పెంపుదల కోసం నిలదీయాలని, పెన్షన్ దారులు అందరూ ఐక్యమత్యంతో పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం జాగో ఈపీఎస్ 95 పెన్షనర్స్", "నో హైయ్యర్ పెన్షన్ నో వోట్" (ఈ. పీ. ఎస్. 95 పెన్షన్ దారుడా మేలుకో!, పెన్షన్ లో పెంపుదల లేకపోతే వోటు వేసేది లేదు) అనే స్టిక్కర్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో కూకట్‌పల్లి ఏరియా కమిటీ కార్యదర్శి కే. శంకరరావు, సమావేశానికి విచ్చేసిన అతిథులకు, సభ్యులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఏరియా కమిటీ అధ్యక్షుడు ఆర్.అశోక్, శాతవాహన నగర్ సంక్షేమ సంఘ కార్యదర్శి వై. యాదిరెడ్డి, "టాప్రా" నాయకులు వేంకటరామరెడ్డి, రామ్ లక్ష్మణ్ రెడ్డి, మోహనరావ్, వెంకటరాజం, శ్రీమతి చంద్రకళ, విజయ కుమార్, బాలశెట్టి, ఆంజనేయులు, వీరయ్య పాల్గొన్నారు.

రాంరెడ్డిని కఠినంగా శిక్షించాలి

- కేవీపీఎస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

దళితుడిపై దాడి చేసిన రాంరెడ్డిని కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ మేడ్చ ల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం సెట్ పెల్లి గ్రామానికి చెందిన దళిత రైతు పశువులు అదే గ్రామానికి చెందిన అగ్రకుల పెత్తందారుడు సూరం రామిరెడ్డి పొలంలో పడ్డాయని, అగ్రకుల దురాహంకారంతో దళిత రైతును నానా బూతులు తిడుతూ ఇంట్లో నుంచి బజారుకు ఈడుస్తూ కొట్టుకుంటూ తీసుకొచ్చి చెట్టుకు కట్టేసి కొట్టిన చర్యను కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం తీవ్రంగా ఖండించింది. తక్షణమే రామిరెడ్డి పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కపాసాగర్, నాగనిగళల బాలపీరు రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. దుర్గం బాపును ఇంటి నుంచి తీసుకెళ్లి నడి ఊర్లో అందరి ముందు దళితున్ని కట్టేసి కొట్టడం హేయమైన చర్య అన్నారు. అగ్రకుల అహంకారంతో ఆధిపత్యం చెలాయిస్తున్న ఇంతటి దారుణానికి పాల్పడ్డ సూరం రామిరెడ్డి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. లేదంటే బాధితుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఆధునిక యుగంలో ఈ ఆటవిక చర్యలను పౌరసమాజం ముక్తకంఠంతో ఖండించాలన్నారు.

వరదనీటి కాలువ కొనసాగింపు పనులు ప్రారంభం

- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

నవతెలంగాణ-బాలానగర్



ప్రజా శ్రేయస్సు కొరకు అహర్నిశలు శ్రమిస్తూ, ప్రజలకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఘనుడు ఎమ్మెల్యే మధవారం కృష్ణారావు అని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని నేతాజీ కాలనీ, పైప్ లైన్ రోడ్డులో వర్షపు నీటి కాలువ కొనసాగింపు కోసం రూ.70 లక్షల అంచనా వ్యయంతో శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. జీహెచ్‌ఎంసీ ఏఈ. పవన్‌తో కలసి ఆయన డివిజన్ పరిధిలోని నేతాజీ కాలనీలో కోటి రూపాయలతో చేపట్టిన యుజీడీ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో ఎమ్మెల్యే అన్ని విభాగాల అధికారులతో కలిసి పాదయాత్ర చేస్తూ, స్థానిక ప్రజలతో మాట్లాడి ఇంకా మిగిలిన ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి వాటికి పరిష్కారం చూపుతున్నారన్నారు. అబద్ధ ప్రచారాలతో రాజకీయం చేస్తున్న బీజేపీ నాయకుల తీరును కార్పొరేటర్ తీవ్రంగా ఖండించారు. కూకట్ పల్లి నియోజకవర్గాన్ని దినదినాభివృద్ధి పరుస్తున్న ఎమ్మెల్యేపై జీర్ణించుకోలేక బీజేపీ నేతలు చేస్తున్న అసత్యపు ఆరోపణలు సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా తమ వంకరబుద్ధి మార్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కంచి రాజ్ కుమార్, బస్వ రాజు, కరుణకర్, జి.ఎస్.కేశవ రావు, వెంకట్ నర్సయ్య, వారాల స్వామి, కంచి స్వామి, రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నారాయణ హృదయాలయ మల్లారెడ్డి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శుక్రవా రం 130 డివిజన్ సుభాష్ నగర్ సూరా రంలో ఉచిత వైద్య శిబిర కార్యక్రమం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మెన్ మన్నే రాజన్న ఏర్పాటు చేశారు. పేద ప్రజలకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ సుభాష్ నగర్ బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నిమ్స్‌లో నేటి నుంచి 18వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ర్యాగింగ్ వ్యతిరేక అవగాహనా వారోత్సవాల్లో భాగంగా నిజాం వైద్య విజ్ఞాన సంస్థలో విద్యార్థుల కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ నెల 12న(నేడు) ఉదయం 8 గంటలకు సంస్థ బంజారా గేట్ నుంచి పంజాగుట్ట మెయిన్ గేట్ వరకు ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించనున్నారు. ముఖ్య అతిథిగా సంస్థ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప, అతిథులుగా డీన్ డాక్టర్ రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, ఎక్జిక్యూటివ్ రిజిస్ట్రార్ డాక్టర్ శాంతివీర్ ఈ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు. 14న వ్యాస రచన, 15న డ్రాయింగ్, 16న పోస్టర్ క్రియేషన్, 17న వివిధ ర్యాగింగ్ వ్యతిరేక చలనచిత్ర ప్రదర్శన, 18న లెర్నింగ్ సెంటర్, ట్రామా ఆడిటరియంలో అవగాహనా సదస్సు నిర్వహించనున్నట్టు ప్రోగ్రాం కో ముఖ్య ఆర్డినేటర్ డాక్టర్ శ్రవణ్, ప్రిన్సిపాల్, ఫిజియోతెరపీ కళాశాల తెలిపారు. ఈ కార్యక్రమానికి కో-ఆర్డినేటర్‌గా వైద్య అనుబంధ వత్తి విజ్ఞాన కళాశాల ప్రిన్సిపాల్ శిరందాస్ శ్రీనివాస్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ద్రాక్షయని వ్యవహరించనున్నారు.

స్ట్రీట్ లైట్స్ సమస్య పరిష్కరించాలి

నవతెలంగాణ-కాప్రా



నెల రోజుల నుంచి చక్రిపురం కాలనీలో స్ట్రీట్ లైట్స్ సమస్య తీవ్రం కాగా స్థానికులు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి దృష్టికి, ఎలక్ట్రికల్ లైట్స్ డిపార్ట్మెంట్ వారి దృష్టికి శుక్రవారం తీసుకెళ్లారు. ఈ మేరకు శనివారం స్ట్రీట్ లైట్ రిపేర్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి ఉపాధ్యక్షులు డీఎం కొండారెడ్డి సోమసాని అశోక్, ఎం జగన్ మోహన్ రెడ్డి, జి.మురళి, సంతోష్, కేసీ గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెట్రో నుంచి 'సూపర్ సేవర్ ఫ్రీడమ్' ఆఫర్

- రూ.59తో రోజంతా మెట్రో రైల్‌లో ప్రయాణం
- నేటి నుంచి 13, 15 తేదీల్లో అందుబాటులో..

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మెట్రో నగరవాసుల కోసం బంపర్ ఆఫ ర్ ప్రకటించింది. గత కొంతకాలంగా హైదరాబాద్ మెట్రో ప్రయాణికులే లక్ష్యంగా సరికొత్త ఆఫర్లు ప్రకటిస్తూ.. ప్రయాణికులను ఆకర్షిస్తోంది. దీంతో మెట్రోను ఆశ్రయిస్తున్నా వారి సంఖ్య రోజురోజుకి పెరుగు తోంది. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రయాణికులు సులువుగా తమ తమ గమ్యస్థానాలకు చేరుకుంటుడ డంతో.. వారిని మరింత ఆకర్షించేందుకు మెట్రో సైతం సరికొత్త ఆఫర్లతో ముందుకు వస్తోంది. ఈ క్రమంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శు క్రవారం హైదరాబా ద్ మెట్రో తమ ప్రయాణికుల కోసం సూపర్ సేవర్ ఫ్రీడమ్ ఆఫర్‌ను అందుబాటులోకి తెచ్చింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వారంతంలో ప్రయాణికుల అనుభూతిని మరింత పెంచేందుకు ఈ ఆఫర్ తీసుకువచ్చారు. ఈ ఆఫర్‌లో భాగంగా కేవలం రూ.59తో తమ సూపర్ సేవర్ మెట్రో హాలిడే కార్డ్‌ను రీఛార్జ్ చేయడం ద్వారా నేటి నుంచి 13, 15 తేదీల్లో అపరిమిత మెట్రో రైడ్ లను ఆస్వాదించవచ్చని పేర్కొంది. తమ విలువైన కస్టమ ర్‌లకు ఈ ప్రత్యేకమైన ఎస్ఎస్ఎఫ్ ఆఫర్‌ను అందించడం పట్ల చాలా సంతోషంగా ఉందని మెట్రో ఎండీ కేవీబీ రెడ్డి తెలిపారు. ఈ ఆఫర్ ప్రజల ప్రయాణాన్ని సులభతరం చేస్తు ందని, దీనిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



క్యాన్సర్ కేర్‌లో కాంటినెంటల్ హాస్పిటల్ మరో ముందడుగు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మన దేశంలో క్యాన్సర్ బాధితుల్లో ప్రతి ముగ్గురిలో ఇద్దరికి, వ్యాధి ముదిరిన తర్వాతే ఇది నిర్ధారణ అవుతోంది. దీంతో బతికే అవకాశాలు తగ్గిపోతున్నాయి. అవగాహన లేకపోవడం, నిరక్షరాస్యత, భయం, వివిధ రకాల అపోహల వల్లే క్యాన్సర్ నిర్ధారణ ఆలస్యం అవుతోంది. ఈ భయాలు, అపోహలను తరిమేసి, క్యాన్సర్ నుంచి ప్రజలను కాపాడేందుకు గచ్చిబౌలిలోని కాంటినెంటల్ హాస్పిటల్స్ క్యాన్సర్ కేర్‌లో మరో ముందుడుగు వేసింది. యూఎస్ఏ లో దశాబ్దాలుగా పని చేసిన సుప్రసిద్ధ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, డాక్టర్ గురు ఎన్ రెడ్డి, అమెరికాలో వలె భారతదేశంలో కూడా " ఎండీ ఆండర్సన్ క్యాన్సర్ ఉన్నంటి సౌకర్యాలతో ఒక క్యాన్సర్ సెంటర్ ఉంటే బాగుండనుకున్నారు. ఆ కోవలోనే గచ్చిబౌలిలో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన క్యాన్సర్ కేర్ స్పెషల్ సెంటర్‌ను కాంటినెంటల్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేశారు. దీన్ని సీఎం కేసీఆర్ 2014 సెప్టెంబర్ 27వ తేదీన ప్రారంభించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 'ట్రూ బీమ్ ఎస్టీ సిస్టం'తో ప్రారంభమైన మొట్టమొదటి క్యాన్సర్ కేర్ సెంటర్ ఇదే. 30 మందికి పైగా మెడికల్, సర్జికల్, రేడియేషన్ ఆంకాలజిస్టుల బందం గ్యాస్ట్రోఎంట్రాలజిస్టులు, న్యూక్లియర్ మెడిసన్, జెనెటిక్స్, రేడియాలజిస్ట్ నిపుణులు, న్యూట్రిషన్ అండ్ ప్రివెంటివ్ ఆంకాలజీ నిపుణులు, ఇలా అనేక రకాల నిష్ణాతులైన డాక్టర్ల పర్యవేక్షణలో కాంటినెంటల్ క్యాన్సర్ కేర్ సెంటర్ రెండు తెలుగు రాష్ట్రాల్లో వైద్య సేవలనందిస్తుంది. టోటల్ క్యాన్సర్ కేర్, క్యాన్సర్ నుంచి పూర్తిగా విముక్తి అనే నినాదంతో పని చేస్తున్న కాంటినెంటల్ క్యాన్సర్ సెంటర్.. ఇప్పుడు మరో మైలురాయిని చేరుకుంది. డాక్టర్ గురు ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో, క్యాన్సర్ చికిత్సలో ప్రఖ్యాత వైద్య నిపుణులుగా పేరుపొందిన డాక్టర్ పి.జగన్నాథ్ ఇప్పుడ కాంటినెంటల్ క్యాన్సర్ కేర్ సెంటర్‌కు నేతత్వం వహిస్తూ.. ఈ విభాగాన్ని మరింతగా విస్తరించనున్నారు. ప్రఖ్యాత సర్జికల్ అంకాలజిస్ట్ డా.పి.జగన్నాథ్‌కు క్యాన్సర్ వైద్యంలో నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉంది. ఈయన ప్రతిష్టాత్మకమైన టాటా మెమోరియల్ హాస్పిటల్లో 20 ఏండ్లు, సుప్రసిద్ధ లీలావతి హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో మరో 20 ఏండ్లు, ముంబాయిలోని రహేజా హాస్పిటల్‌లో కొన్నాళ్లపాటు వైద్య సేవలు అందించారు. ఇప్పుడు డాక్టర్ గురు ఎన్ రెడ్డితో కలిసి కాంటినెంటల్ క్యాన్సర్ సెంటర్‌ని, దేశంలోని క్యాన్సర్ కేర్‌కు సంబంధించిన ప్రధాన సంస్థల్లో అగ్రగామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు.



సంస్కృతిని కాపాడుకోవాలి



- సీఎస్ శాంతి కుమారి

నవతెలంగాణ-సిటీబ్యూరో

భారతీయ సంస్కృతిని మనందరం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అభిప్రాయ పడ్డారు. మన కళలు సాంప్రదాయాలు అపూర్వమని ఆమె కొనియాడారు. శుక్రవారం రవీంద్ర భారతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన పౌర సంబంధాల అధికారి వనం జ్వాల నర్సింహా రావు మనవ రాలు చిరంజీవి మేద వరణ్య లక్ష్మి కూచిపూడి రంగప్రవేశం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ విదేశాల్లో ఉంటూ, అక్కడ ఉత్తమ గురువు శిష్యరికంలో కూచిపూడి నాట్యరీతులు నేర్చుకొని, తన మాతృదేశంలో, తన కుటుంబీకులు, బంధువులు శ్రేయోభిలాషుల మధ్య రంగ ప్రవేశం చేయడం, బహుదా ప్రశంసనీయమని పేర్కొన్నారు. శ్రీ సిద్దేంద్ర యోగి ప్రసాదంగా కృష్ణా జిల్లా, మువ్వ మండలం కూచిపూడి గ్రామంలో 2వ శతాబ్ది ప్రాంతం నుండి దినదిన ప్రవర్ధమానమై, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తెలుగువారి నాట్యరీతి కూచిపూడి నాట్య కళ అని సి.ఎస్ అభిప్రాయపడ్డారు. కూచిపూడి గ్రామానికే చెంది, నట, నర్తక లక్షణాలను పూర్తిగా అంతర్లీనం చేసుకొని 'శ్రీ వేదాంతం వెంకట రామ రాఘవయ్య' రాఘవగా పిలువబడే గురుశ్రేష్టుని దగ్గర లక్ష్మి నాట్యం నేర్చుకోవడం అభినందనీయమని, నాట్యపరంపరకు ఆద్యమైన వేదాంతం కుటుంబం నుండి వచ్చిన ఉత్తమ గురువు శ్రీ రాఘవ పేరు కొణికి లక్ష్మి కొనసాగిస్తారని సి.ఎస్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ , ప్రభుత్వ సలహాదారు డా.కె.వి.రమణా చారి, సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.






నేడు మువ్వా పద్మావతి - రంగయ్య పురస్కారాల ప్రదానోత్సవం

నవతెలంగాణ-సిటీబ్యూరో

మువ్వా పద్మావతి - రంగయ్య పురస్కారాల ప్రదానం తోపాటు తన పుస్తకాల ఆవిష్కరణలు శనివారం(నేడు) జరుగుతా యని ఫౌండేషన్ వ్యవస్థాపకులు మువ్వా శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా 2021 ఏడాదికి గాను ఖాదర్ మొహియుద్దీనుకు, 2022 ఏడాదికి గాను ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్ కు పురస్కారాలు అందించనున్నట్టు తెలిపారు. అలాగే ఆవంత్స సోమసుందర్ తొలి పురస్కారాన్ని కె. ఆనందాచారికి అందించనున్నట్టు తెలిపారు. 2022 నవస్వరాంజలి పురస్కారాలను సుంకర గోపాల్, ఎన్. లహరి, గూండ్ల వెంకట నారాయణ, లావణ్య సైదీశ్వర్, స్ఫూర్తి కందివనం, ఎన్.విద్యాసాగర్, రూపా రుక్మిణి, మహ్మద్ గౌస్, షేక్ రిజ్వానాలకు శనివారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 5 గంటలకు జరిగే సభలో అందించనున్నట్లు తెలిపారు. అనంతరం అనితరుడు (మువ్వా శ్రీనివాసరావు కవితాంతరంగ విశ్లేషణలు), దృశ్యం (576 మెగా పిక్సెల్), సమాంతర ఛాయలు కన్నడ అనువాదం లక్కూరు ఆనంద, హిందీ అనువాదం శాంతసుందరి పుస్తకాలను ఆవిష్కరించనున్నట్టు తెలిపారు. ఆచార్య కొనకలూరి ఇనాక్ అధ్యక్షతన జరిగే ఈ సభ కు కె.శివారెడ్డి, నగ్నముని, అల్లం నారాయణ, జూలూరి గౌరీ శంకర్, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, సాక్షి సంపాదకులు వర్ధెల్లి మురళీ, ఆంధ్రప్రభ సంపాదకులు వైఎస్ఆర్ శర్మ తది తరులు హాజరుకానున్నట్టు తెలిపారు.

సాయిబాబా ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ లోని ధర్మపురి కాలనీలో శ్రీ షిరిడి సాయి బాబా ఆలయంలో 25 వసంతాల రజతోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి సత్యవతి రాథోడ్ స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ సాయిబాబా ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్, ఎద్దుల కొండల్ రెడ్డి,మహమూద్, సుందర్, ఆలయ కమిటీ సభ్యులు వేణు గోపాల్, శ్రీనివాస్, మాణిక్ ప్రభు,భాస్కర్ రెడ్డి,శర్మ, సురేందర్, రామా రావు, పరేష్, పెద్ద ఎత్తున భక్తులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఆలయ వాలంటీర్స్ పాల్గొన్నారు

IN THE COURT OF THE ADDL SENIOR CIVEL JUDGE (FTC) AT:GUDIVADA I.A.No. 944/2022 IN O.S.NO. 220 2015

Between:
Parvathaneni Gangaiah Chowdary ... Petitioner / plaintiffs
VS
INDIAN Oil Corporation (to Southern Regional OFFICE CHENNAI,Rep by it's Regional officer and 3 others ...Respondents/Defendant 1 to 4
To,
4th Respondent Defenfant
Paravathaneni Srena Venkata Chowdary is being Minor Rep by her mother. natural garden Paravathaneni Lavanya) w/o Gangaiah Chowdary, FLAT NO. 301,Sai Residency, Hydernagar
miyapur, HYDERABAD

పై నెంబరు I.A.No. 944/2022 మరియు OSNO 220/ 2018 నందు 4వ రెస్పాండెంట్ / 4వ ప్రతివాది యొక్క హాజరు నిమిత్తం ది. 17-08-2023వ తేదిన శ్రీ కోర్టు వారు వాయిదా వేసినారు ఉదయం 10:30 గం॥లకు పై తేదిన పై కోర్టు వారి ఎదుట హాజరై ఏమైన మీ ఆక్షేపణలు ఉన్న యెడల స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని తెలుపుకోనవలెను లేనియెడల సదరు I.A.No. 944/2022 మరియు OSNO 220/ 2018 నందు మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని యిందు మూలంగా తెలియపరచడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
ఇట్లు
మండవ రాజేష్
పిటిషనర్ల తరపు న్యాయవాది
9849065276

IN HTE COURT OF THE HON'BLE 1ST ADDL DISTRICT AND SESSION JUDGE AT BHONGIR O.S NO: 29 OF 2017

Between
P.SanjeevaReddy .....*Plaintiff*
And
P.RajenderReddy and anathars .....*Defendants*

NOTICE

To,
Periketi Parijatha W/o Laxmanachary Aged: about 45 years Occ: House wife, R/o Plot No: 60, Road No:3, High Court Colony, Near Deer Park, Venasthalipuram. Hyderabad

Please take notice that above named plaintiff filed a suit for specific performance against you and said case posted on 23-08-2023 for appearence inspit of this notice if you the above named Defendant fails to appear before the Hon'ble Court on 23-08-2023 at 10:30 am either in persanal or through an advocate otherwise your will be set exparte and the Hon'ble court will passed appropriate orders on merites
//BY ORDER OF THE COURT//
CH.Narendra Prasad
P.Sreedhar
I.Kistaiah
N.Mahendra
B.RamBabu
Cell: 9247121003

పబ్లిక్ నోటీసు

సమస్త హైద్రాబాద్ మరియు పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఏమనగా! పి.ఎ. రాజ్ కుమార్ తండ్రి: పి.అఖిలేష కుమార్, గాంధీ నగర్, సికింద్రాబాద్ అనే నా క్లయింట్ ఈ దిగువ పేర్కొన్న ఆస్తికి యజమాని మరియు హక్కుదారు అని సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయబడింది.

నా క్లయింట్ ఈ క్రింద పేర్కొన్న షెడ్యూల్ ఆస్తిని విక్రయించాలనుకుంటున్నారు. మరియు దీని యొక్క ఒర్జినల్ లింక్ డాక్యుమెంట్, డాక్యుమెంట్ నెం.2018/1995, సబ్ రిజిస్ట్రార్ వల్లభనగర్ పరిధిలోని సికింద్రాబాద్ గాంధీ నగర్‌లోని తన ఇంటి అంతస్తులను మరమ్మతులు/పునరుద్ధరణ/మార్పు చేస్తున్నప్పుడు పోయినది. ఎవరైనా వ్యక్తి/వ్యక్తులు షెడ్యూల్ ప్రాపర్టీ యొక్క ఒరిజినల్ లింక్ డీడ్ దొరికినచో, వాటిని వీలైనంత త్వరగా దిగువ సంతకం చేసిన వారికి అందజేయాలని కోరడమైనది, అందజేసిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

పైన ఉద్దేశించిన విక్రయ లావాదేవీకి ఎవరికైనా అభ్యంతరం, ఆక్షేపణలుగాని, దావా, ఆసక్తి, వివాదాలు ఉంటే, అతను/ఆమె/వారు ఏడు(7) రోజుల లోపు అతని/ఆమె/వారి అభ్యంతరాలు /క్లెయిమ్‌లు/వివాదాలు/వివాదాల వివరాలను ధృవీకరించే డాక్యుమెంటరీ రుజువుతో కింద సంతకం చేసిన వారిని సంప్రదించవచ్చు.

ఈ ప్రకటన అనంతరం ఎలాంటి ఆక్షేపణలు రానట్లయితే ఇట్టి షెడ్యూల్ ఆస్తికి సంబంధించి మూడవ పక్షం క్లెయిమ్‌లు/అభ్యంతరాలు/వివాదాలు లేనట్లుగా భావించి నా క్లయింట్ విక్రయ లావాదేవీని పూర్తి చేస్తాడు మరియు ఆ తర్వాత ఎలాంటి క్లెయిమ్‌లు/అభ్యంతరాలు/వివాదాలు ఉండవు/చెల్లవు

"ఆస్తి షెడ్యూల్"

ఫ్లాట్ నెం 403, రాధా కృష్ణ టవర్స్, బి-బ్లాక్, బేగంపేట్, హైద్రాబాద్.

ఇట్లు
నాయకం రమేష్‌కుమార్
కూరపాటి రామకృష్ణ
గంధం నాగరాజు
న్యాయవాదులు, హైద్రాబాద్, సెల్: 9396710002, మినిస్టర్ రోడ్, సికింద్రాబాద్

IN THE COURT OF THE HON'BLE PRL.DISTRICT JUDGE-cum- FAMILY COURT :: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI G.W. O.P.No. 59 OF 2023

BETWEEN:-
Palwai @Palavai Rama Devi & others ......Petitioners
AND
All Concerned ......Respondent
To,
All Concerned

You are hereby informed that the Petitioners in the above O.P., filed in the above said Hon'ble Court seeking for the relief of selling away or alienate the ½ share of the minor daughter of petitioner No.1 viz., Palvai @ Palwai Bhargavi in the Petition Schedule Property i.e., ½ share in open Plot No.103 admeasuring 266.66 Sq.Yards., or 222 Sq. Meters in Sy.No.86, situated at Boduppal Village and Gram Panchayat, Medipally Mandal (Erstwhile Ghatkesar Mandal), Medchal-Malkajgiri District and to deposit sale proceeds of the same in any nationalized Bank in the name of the said minor, after excluding the maintenance and educational expenses, and to spend interest accrued thereon for the educational and personal needs of the said minor daughter of the petitioner No.1, till she attains majority and the same is stood posted to 24.8.2023. If any person(s) had any objection to it, he/they may approach the above said Hon'ble Court by 10.30 a.m., on **24.8.2023** either in person or through their counsel, duly instructed. Otherwise, the matter will be decided exparte.
By order of the Court
(SAMA VENKAT REDDY)
ADVOCATE
Chamber of Lawyers' Collective
Plot No. 70, II Floor,
Above Karnataka Bank,
Shivaganga Colony,
L.B.Nagar, Hyderabad-74,
Mobile:9000383977.

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD O.S. No 227 OF 2022

BETWEEN:-
1) Smt. C. ALVEELA
2) C. SAI KUMAR .... PLAINTIFFS NO 1 & 2
AND
3) Smt. LAVANYA KUMARI
4) KRANTI KUMAR .... DEFENDANTS NO 1 & 2
To,
1) Smt.LAVANYA KUMARI W/o Late Arjun Kumar Age: about 52Yrs Occ: Government Servant (Osmania General Hospital) R/o H. No 18-4-36/2/A, Falaknuma, Hyderabad Cell No 8125695609
2) KRANTI KUMAR S/o Late Arjun Kumar Age: about 35 Yrs Occ: Private Service R/o H. No 18-4-36/2/A, Falaknuma, Hyderabad Cell No 8341048454 (DEFENDANTS NO 1 & 2)

NOTICE

Please take notice that the Plaintiffs filed the SUIT FOR DECLARATION AND RECOVERY OF POSSESSION WITH CANCELLATION OF RELEASE DEED DOCUMENT BEARING NO 488 OF 2003 DATED 04TH DAY OF DECEMBER 2003 EXECUTED BY DEFENDANT NO 2 IN FAVOUR OF DEFENDANT NO 1, in which notices and summons were issued you Defendants no 1 & 2, on the last known address, as per the order of the Hon'ble court, but the notices returned unserved, as such it is hereby informed you through this paper publication notice that the O.S. NO 227 OF 2022, ON THE FILE OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT HYDERABAD is posted matter to "14th Day of SEPTEMBER 2023", for your appearance and Written Statement, if any, else matter will be decided Exparte in your absence.
\\By the order of the Hon'ble court//
SYED AHMED ALI
MOHD ABDUL HAMEED
M. VENKATESHWAR
PATHAN ASLAM KHAN
ADVOCATES & ASSOCIATES
#16-6-4271, Osmanpurs, Kattelgude, Chaderghat
Hyderabad-500 024
Cell phone no 9848089460

IN THE COURT OF THE HON'BLE MACT/X Addl.CHIEF JUDGE CITY CIVIL COURT ; AT HYDRABAD O.P.NO. : 607 of 2022

Between:
N. Arvind ... Petitioners
AND
T. Venkanna & another ... Respondents
To,
1.T. Venkanna S/o. T. Dharasing, age Major, Occ: Business, R/o.H.No. 5-5-531, Plot No.11, Abhudhaya Nagar, SBI Bank line, Hayathnagar, Vansthalipuam, R. R. Dist.,

Please take notice that the above petitioner had filed the case for grant of compensation for the injuries sustained by me in a motor vehicle accident which occurred on 17-3-2022 under the limits of P.S. Pochampally.
The above case is posted to **21-08-2023, 10-30 AM** for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in advocate, else the case will be decided exparte. person or through an
(BY ORDER OF THE COURT)
P.V.RAMANA MURTHY
ADVOCATE
COUNSEL FOR THE PETITIONER
H.NO. 3-7-6 Sri Sai Nagar Colony, Mansoorabad, L.B. Nagar, Hyderabad-68
Cell No; 9391008850

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM- VII ADDL METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR. O.S. NO. 632 OF 2023

Between:
Gudala Padma and others. ...Plaintiffs
And
1. The Tahsildar Abdullapurmet Mandal, Ranga Reddy District and another ...Defendants.
To
The All Concerned

NOTICE

The Plaintiffs herein had filed the above suit for Declaration to declare them as legal heir of deceased Gudala Venkatesh in respect of property mentioned below. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to **29-08-2023 at 10.30 a.m.**, and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of LAW.

SCHEDULE "A" PROPERTY

All that the 1/2 share in land bearing Plot No.60, admeasuring 244.44 Sq.yards, or equivalent to 204.37 Sq.Mtrs., in Sy.No.240,241 and 242 situated at Turkayamjal village,Abdullapurmet Mandal, Ranga Reddy District, is bounded by:
North : Plot No.59
South : 25' Wide Road
East : Plot No.61
West : 20' Wide Road

SCHEDULE "B" PROPERTY

All that the land bearing Plot No. 12, in Sy.Nos. 66, 67, 161, 162, 163, 164, 165, 166, 167, 168, 175 Part, 176 Part & 180, admeasuring 212 Sq.yards, or 177.23 Sq.Mtrs., ward No.4, Block No. 11, Situated at Anmagal Hayathnagar Village, Hayathnagar Rev. Mandal, Ranga Reddy District, is bounded by:
North : Plot No.13
South : Plot No.11
East : 40' Wide Road
West : Plot No.10
Hence, this Notice.
(BY ORDER OF THE COURT)
D. RAVI KUMAR
ADVOCATE
#Bhavani Nilayam, III Floor, Flat No. 302, Plot No.1, H.No. 17-1-382/N/1, Road No.1, Nagarjuna Colony, Champapet, Hyderabad-79

IN THE COURT OF THE IV ADDL.METROPOLITAN MAGISTRATE CUM IV ADDL. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT COURTS AT: HYDERABAD I.A. No: 117 of 2022 In O.S.No: 1023 of 2021

Between:
M/s. Annapurna Finance, rep., its proprietor Sri. E.Vivekanda ...Petitioner/Plaintiff
And
Paloncha Laxmi and others ...Respondents/Defendants/ Proposed defendants 5 & 6.

1) P. Radikala, D/o. Late. P. Brahmachary, aged Major, R/o. H.No.2-6-14, Jaipuri Colony, Nagole, Ranga Reddy District, Hyderabad
2) P. Padma, D/o. D/o. late. P. Brahmachary, aged Major, R/o. H.No.2-6-14, Jaipuri Colony, Nagole, Ranga Reddy District, Hyderabad ....Proposed Defendants

NOTICE

Please take notice the above suit filed by the plaintiff against defendants for recovery of the money. Being the legal hairs of the late P. Brahmachary both of the you are necessary parties in the suit. Please make it convinenant and appear before the court on **11-9-2023 at 10-30am** failing which you will be set exparte and case is decided in your absence.
(Notice as per the orders of the court)
Counsel for the Petitioner
D. Siva Rama Prasad
Advocate
Plot No: 9 APAU Colony
HYDERABAD-60

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT AT HYDERABAD I.A. NO.38 OF 2022 IN O. S. No 227 OF 2022

BETWEEN:-
1) Smt. C. ALVEELA
2) C. SAI KUMAR .... PETITIONERS/ PLAINTIFFS NO 1 & 2
AND
1) Smt. LAVANYA KUMARI
2) KRANTI KUMAR .... RESPONDENTS/ DEFENDANTS NO 1 & 2
To,
1) Smt. LAVANYA KUMARI W/o Late Arjun Kumar, Age: about 52Yrs Occ: Government Servant (Osmania General Hospital) R/o H. No 18-4-36/2/A, Falaknuma, Hyderabad Cell No 8125695609
2) KRANTI KUMAR S/o Late Arjun Kumar, Age: about 35 Yrs Occ: Private Service R/o H. No 18-4-36/2/A, Falaknuma, Hyderabad Cell No 8341048454
(RESPONDENTS/ DEFENDANTS NO 1 & 2)

NOTICE

Please take notice that the Plaintiffs filed the SUIT FOR DECLARATION AND RECOVERY OF POSSESSION WITH CANCELLATION OF RELEASE DEED DOCUMENT, along with an injunction Petition to not to alienate the suit schedule property pending disposal of the suit, in which notices and summons were issued you Respondents/ Defendants no 1 & 2, on the last known address, as per the order of the Hon'ble court, but the notices returned unserved, as such it is hereby informed you through this paper publication notice that the I.A.NO 38 OF 2022 IN O.S. NO JUDGE 227 OF 2022, ON THE FILE OF THE HON'BLE VIII JUNIOR CIVIL CITY CIVIL COURT, AT HYDERABAD is posted matter to "14th Day of SEPTEMBER 2023", for your appearance and Counter, if any, else matter will be decided Exparte in your absence.
\\By the order of the Hon'ble court//
SYED AHMED ALI
MOHD ABDUL HAMEED
M. VENKATESHWAR
PATHAN ASLAM KHAN
ADVOCATES & ASSOCIATES
#16-6-4271, Osmanpurs, Kattelgude, Chaderghat
Hyderabad-500 024
Cell phone no 9848089460

IN THE COURT OF THE MACT CUM XXV CHIEF JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD O.P.No.1417 OF 2022

BETWEEN:
Medabalivi Rangaiah. .....Petitioner.
AND
E.Arpana and others. ...Respondents.
To,
1. E. Arpana W/o E. Madhava Reddy, Age: Major, Owner of Passion Pro motor cycle Bearing No.TS-07-HN-3448, R/o.Plot No.347 & 348, (plot No.256) YSR Colony, Balapur, Badangpet, Ranga Reddy District-500 058. .....Respondent no.1.
2. Etikala Madhava Reddy S/o Etikala Venkat Reddy, Age: Major, Rider of Passion Pro motor cycle bearing No.TS-07-HN-3448, R/o.Plot No.256, YSR Colony, Almasguda, Saroor Nagar, Ranga Reddy District-500 058. ...Respondent No.3.

Please take notice that the Petitioner has filed the above O.P. for claiming compensation for the injuries sustained by the petitioner in a road accident which was occurred on **14/06/2022** at 19.30 PM Near New Municipal Office, Badangpet, Rachakonda caused by your Passion Pro motor cycle Bearing No.TS-07-HN-3448. The said O.P. is posted to 21.09.2023 at 10.30 AM for your appearance and counter. Kindly make it convenient to be present on the said date before the Hon'ble Court by 10.30 AM in person or through your counsel. Otherwise the matter will be decided in your absence.
Hence this notice.
BY ORDER OF THE COURT
M. VIJAY REDDY
ADVOCATE
2-2-647/A/58, Saibabanagar, Shivam Road, Bagh Amberpet, Hyderabad
Ph: 7673904549, 9330489999

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE CITY COURTS AT: SECUNDERABAD O.S.No. 584 OF 2023

BETWEEN:-
S Rajani Bai & another .....Plaintiffs
AND
Bata India Limited, ...Defendants
Rep. by its Manager, Sri. Ramesh & others
To,
All concerned

You are hereby informed that Plaintiffs in the above suit had filed in the above said Hon'ble Court seeking for the relief of declaration that the Plaintiffs are the sole legal heirs of late S.Suraj Singh, S/o. late B.Satayanarayan Singh and to succeed to the 1/4th undivided share in the Suit Schedule Property i.e., RCC building admeasuring 160.60 Sq. Yards out of 173.60 Sq. yards having its plinth area of 1071 Sq. Fts., out of 1563 Sq. fts., bearing Municipal door No. 3104 (Old) 4-2-353 to 4-2-355 (New), situated at Subash Road, Secunderabad, bounded by : **North** : Subhash Road & Part of premises No.3132 (Old) & 4-2-356 (New); **South**: Premises No.3098 (Old) & 4-2-50 (New) Subash Road belongs to Goud Family; **East** :Premises No.3102 (Old) & 4-2-3 (New), R.P.Road, Belongs to Sri. D.Pavan Singh & anr and Part of Premises No.3132 (Old) & 4-2-356 (New) Subash Road belonging to Navagraha Hanuman Temple & **West** : Premises No.3105 (Old) & 4- 2-352 (New) Subash Road, belonging to Justice Eshwaraiah Goud and the same is stood posted to 29.09.2023. If any person(s) had any objection to it, he/they may approach the above said Hon'ble Court by **10.30 a.m., on 29.09.2023** either in person or through their counsel duly instructed. Otherwise, the matter will be decided exparte.
By order of the Court
(GAJJALA VENKATA REDDY)
ADVOCATE
Chamber of Lawyers' Collective
Plot No.80/B, H.No. 11-13-177/1, Road No.3, Green Hills Colony, Kothapet, Hyderabad-35

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL DISTRICT JUDGE-CUM-SESSIONS JUDGE, AT MEDAK I.A. No. 705 of 2016 In A.S. No. 10 of 2016

Between:
Y.Ganesh .....Petitioner/Appellant
AND
Y.Ushamma (Died) and others ..Respondents/Respondents
To.
1. Y.Sudhakar S/o. Late Narsing Rao, Aged about 41 years, R/o. H No. C-261 and 262, Moulali Railway Quarters, Prashanth Nagar, Moula-ali, Hyderabad - 500 040 ...Defendant No. 3
2. Y.Venkat, S/o. Late Mallaiah, Aged about 65 years, R/o. 17/1162/2, New Venkateshwara Nagar, Tukaramgate, Hyderabad Dist. ....Defendant No. 5

Please take notice that the above suit is posted on 01.09.2023 for your appearance before the Honorable Principal District Judge-Cum-Sessions Judge, At Medak in I.A. No. 705 of 2016 and A.S. No. 10 of 2016. You are hereby directed to preset in person or through an Counsel / Advocate before the Honorable Principal District Judge-Cum-Sessions Judge. At Medak when the manner is called for on **01.09.2023**. If you fail to present and represent the matter in the above suit then the Honorable Court will pass orders setting you exparte.
(T.RAJALINGAM)
Advocate
9849711691
Office: 10-5-482/3/A, Srinivasa Medical Hall Upstair, Thukaram Gate, Secunderabad-500017.

IN THE COURT OF THE HON'BLE XII Addl.CHIEF JUDGE, CITY CIVIL COURTS, SECUNDERABAD, AT: SECUNDERABAD O.S.NO. 97 Of 2023

Between:
1. PRATAPSANKRITH .....PLAINTIFF
And
1. VIJAYALAKSHMI & OTHERS
2. ALL CONCERNED .....DEFENDANTS

COURT NOTICE

It is informed and notice that the above suit has been filed by the plaintiff for seeking the relief for declaring the plaintiff as the owner and possessor of the said scheduled property bearing housing No.12-1-1329, consisting of ground, First, Second Floor, and Pent House admeasuring 246 Sq.jyards or 205.65 Sq.meteres, situated at Shanthi Nagar, North lallaguda, Secunderabad and bounded by **NORTH**: ROAD, **SOUTH**: NEIGHBOURS HOUSE, **EAST**:H.NO.12-1-1329/1, **WEST**: H.NO.12-1-1332. which coming for by way of this paper publication made against all concerned. If you have any objection the all of you appear before the Hon'ble Court on **12-09-2023 at 10.30 A.M.**to answers the claim in the above suit either personal or through an Advocate, otherwise the matter will decide on merits and passed the appropriate orders.
BY ORDER OF THE HON'BLE COURT
SAROJA,
ADVOCATE
Counsel for the plaintiff
#2-09-15/1 A, Srinivasa Colony, Uppal, Hyderabad-39, T.S.
E-mail: saroja.lawyer@gmail.com
Cell:8897767719

IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE: AT BHONGIR I.A.NO. 1 OF 2022 IN O.S.NO. 104 OF 2013

Between:
Smt. Gujjula Laxmi .... Petitioner/Plaintiff
AND
Smt. Nareddy Andamma .... Respondents/Defendants
AND
Jammigumpula Jogeshwera Rao .... Respondents/Defendants and proposed Defendant No.2

NOTICE

To
Jammigumpula Jogeshwera Rao, S/o Ramalingaiah, age about 31 Years, OccG Pvt employee, R/o H.No. 48-348, Chinthal, Jeedimatla, Quthbullapur, Medchal-Malkajigiri Dist. .... Respondents/Defendants and proposed Defendant No.2

Take notice that tha above said I.A.No.1 OF 2022 AND main case OS NO. 104 Of 2013 is filed against you for impeding as defendant No.2 and you addressee herein intentionaly avoiding to receive the same, and as such the court ordered to publish the Notice of you and the above said case and IA is posted to 12-09-2023 at 10.30 AM for your appearance and if you failed to appear either personally or through an advocate on above said date, you will be set exparte and matter will be decided as per law. Hence this notice for your information.
(BY ORDER OF THE COURT)
V.DAMODAR REDDY,
ADVOCATE: BHONGIR
Cell: 9848583919

నాలాలపై దృష్టి సారించండి

కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్‌గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

నాలాలపై అధికారులు ఎప్పటికప్పుడు దృష్టి సారించి చెత్తాచెదారాలు, మట్టి కుప్పలు వేయకుండా చూడాలని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్‌కు మార్ గౌడ్ అన్నారు. శుక్రవారం అంబర్‌పేట డివిజన్ పరిధి లోని నాలా, డ్రయినేజ్ కాలువను పరిశీలించి, ఎస్టీపీలో జరుగుతున్న పనుల పరిశీలించారు. నాలాడ్రైనేజ్ పరిసర ప్రాంతంలో మట్టి కుప్పలు ఉండటంతో కార్పొరేటర్ సం బంధిత అధికారి ఏఈ యాదగిరిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను వివరించి మట్టి కుప్పల సమస్యను పరిష్కరించారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేష్ ముదిరాజ్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ సేవా కేంద్రాలను సందర్శించిన శ్రీ గణేష్

నవతెలంగాణ-కంటోన్మెంట్



సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో శ్రీగణేష్ ఫౌండేషన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఆన్‌లైన్ సేవా కేంద్రాలను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీ గణేష్ సందర్శించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ చోట్ల సెంటర్ లను ఏర్పాటు చేస్తూ శ్రీ గణేష్ ఫౌండే షన్ సేవలంది స్తుందన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంల శుక్రవారం రసూల్ పురవార్డు 2లో ఇందిరమ్మనగర్, పోచమ్మ దేవాలయం, తాడుబండ్, తిరుమలగిరి, బోయిన్‌పల్లి, బొల్లారం సెంటర్లలో ప్రజలకు ఉచిత ఆన్‌లైన్ సర్వీసు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. గత 12 రోజులుగా దాదాపుగా 24 వేల మంది ఉచిత ఆన్‌లైన్ సర్వీసులను పొంది నట్లు తెలిపారు. స్థానిక ప్రజల కోసం సేవలను మరిన్ని సెంటర్లను ఏర్పాటు చేస్తామని, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాల మృతవీరుల ఆశయాలను సాధిద్దాం

- మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మెన్ జి.చెన్నయ్య

నవతెలంగాణ-సిటీబ్యూరో

మాల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మాల మృత వీరుల సంస్మరణ సభ లక్డీకపూల్ ఏసీ కార్డ్స్‌లోని ఏటూరి టవర్స్ నందు శుక్రవారం నిర్వహించారు. ఈ సభకు మా ల ప్రజాసంఘాల జేఏసీ చైర్మెన్ చెన్నయ్య పాల్గొన్నారు. ముందుగా 11వ తేదీన మాల వీరుల చిత్రపటాలకు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, పీవీరావు చిత్రపటాలకు పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మెన్‌లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, పుణ్య భాను ప్రకాష్‌ల ఈ సభకు హాజర య్యారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ఆనా డు చంద్రబాబు నాయుడు ప్రజలను విభజించి పాలించే రీతిలో ఎస్సీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ 1997లో తీసుకొస్తే దానికి నిరసనగా ఆనాడు మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు సీవీరావు తన ఉద్యోగాల్ని వదిలి నిరసనగా సచివాలయం ముట్టడి కార్యక్రమానికి ఉమ్మడి రాష్ట్రంలో పిలుపునిచ్చారు. ఈ అనంతరం ఆగస్టు-11, 1997 వ సంవత్సరంలో దాదాపు 5 లక్షల మంది మాల కార్యకర్తలు సచివాలయాన్ని ముట్టడి చేశారు. అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశానుసారం మాలలపై లాఠీచార్జితో పా టు గుర్రాలతో తొక్కించి మహిళలపై పాశవికంగా దాడి చేశారు. ఈ దాడిలో పాణంగి శేషయ్య, రెడ్డి సత్యనారా యణ, గొప్పతో టీ.నారాయణ, సుదర్శన్‌లు చనిపోగా, వందలా దిమంది గాయపడి వికలాంగులయ్యారు. ఇది చరిత్రలో చీకటి రోజు ఈ మృతవీరులను స్మరించు కుం టూ ఎస్సీల వర్గీకరణ అడ్డుకుంటామని మృతవీరుల ఆశ యాలను నెరవేరుస్తామని చెన్నయ్య తెలిపారు. ఈ కార్య క్రమంలో మాల ప్రజాసంఘాల జేఏసీ కన్వీనర్లు గాజుల నాగరాజు, బైండ్ల శ్రీనివాసు, బంగి ఆనంద్ రావు, రామా ంజనేయులు, డేవిడ్, శేఖర్, జెట్టిగిరి, ప్రసాద్, విజయ రావు రాకేష్, భావన సాహెడ్ న్యాయవాది పాల్గొన్నారు.

రాష్ట్రం ఏర్పడిన తర్వాతే అభివృద్ధి చెందిన సనత్‌నగర్

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్



రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలో చాలా అభివృద్ధి జరిగిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం అమీర్‌పేట డివిజన్‌లో కాస్ట్ ఎస్ఆర్‌టీలో మంత్రి వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. ఇటీవల కాలనీవాసులు మంత్రి శ్రీనివాస యాదవ్‌ను కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిం చారు. ఈ మేరకు మంత్రి శుక్రవారం డివిజన్‌లో అధికారులతో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న డ్రయినేజీ నిర్మాణ పనులను పరిశీలించి స్థానిక ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డ్రయినేజీ పైప్‌లైన్‌తో పాటు వాటర్ లైన్ ఏర్పాటు చేయించాలని మంత్రిని కోరారు. కాలనీ వాసుల కోరిక మేరకు వాటర్ లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులను మంత్రి ఆదేశించారు. రెండు రోజులలలో పూర్తి చేసిన అనంతరం వీడీసీసీ నిర్మాణం చేపట్టనున్నట్లు వివరిం చారు. డివిజన్‌లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కారం చేస్తామని చెప్పారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, కాలనీ వాసులు శ్రీనివాస్, విటల్ నారాయణ, శివ, అశోక్, రాజు, శేఖర్ తదితరులు ఉన్నారు.

ఆలయ అభివృద్ధి కి ప్రణాళికలు : మంత్రి తలసాని

గురుమూర్తినగర్‌లోని శ్రీవినాయక దేవాలయం అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం ఆయన ఆలయాన్ని దర్శించుకొని ఆలయ అభివృద్ధి, భక్తులకు కల్పిం చాల్సిన సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ఆలయం ముందు ఖాళీ స్థలంలో షెడ్డు నిర్మాణం, గర్భగుడి వెనుక జి+4 విధానంలో భవన నిర్మాణం చేపట్టే విధంగా ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆలయ ఈఓ నరేందర్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు. భవన నిర్మా ణంలో ఈఓ కార్యాలయం, పాలకమండలి సభ్యుల కార్యాలయం, కిచెన్, అర్చకుల గది, టాయిలెట్స్ ఉండే విధంగా ప్రణాళికలు త యారు చేయాలన్నారు. ఆలయంలో పలు అభివృద్ధి పనులు చేపట్టామని, ఇంకా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు తనవంతు కృషి చేస్తానని ప్రకటించారు. మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆలయ ఈఓ, తదితరులు ఉన్నారు.

డిజిటలైజేషన్‌తో సమాజంలో పెను మార్పులు



- పాలనా విభాగానికి ప్రభుత్వ పాలన శాస్త్ర అధ్యయనం ఎంతో అవసరం
- చైర్మెన్ ప్రొ.ఆర్ లింబాద్రి

నవతెలంగాణ-ఓయూ

డిజిట లైజేషన్ అనేది నేడు ప్రజల్లో మమేకమై ఉం దని, విద్యార్థుల డిగ్రీ అడ్మిషన్ల కోసం తీసుకువచ్చిన దోస్త్ ఎంతోమంది విద్యార్థులకు ఉపయోగపడుతుందని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొ.ఆర్ లింబాద్రి అన్నారు. 'పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఇన్ డిజిటల్ ఎరా ఛాలెంజెస్ అండ్ ప్రాస్పెక్ట్స్' అనే అంశంపై డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మిని స్ట్రేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలన విభాగాధిపతి ప్రొఫె సర్ బాల బ్రహ్మచారి, బీఓఎస్ చైర్మెన్, కన్వీనర్ ప్రొ. అరుణ జ్యోతి అధ్యక్షతన గత రెండు రోజులుగా దూరవిద్యా కేంద్రం కాన్ఫరెన్స్‌హాల్లో జరిగిన జాతీయ సెమినార్ శుక్రవారం ముగిసింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మెన్ ప్రొ.ఆర్.లింబాద్రి, ఓయు రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మీనారాయణ, ఎస్వీ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ బీఓఎస్ చైర్మెన్ ప్రొ.బివి. మురళీధర్ హాజ రయ్యారు. ఈ సందర్భంగా వా రు మాట్లా డుతూ. డిజిట లైజేషన్ అనేది నేడు ప్రజల్లో మ మేకమై ఉందని, విద్యార్థుల డిగ్రీ అడ్మిషన్ల కోసం తీసు కువచ్చిన దోస్త్ ఎంతోమంది విద్యార్థులకు ఉపయోగపడు తుంద న్నారు. ఈ టెక్నాలజీతో గ్రామీణ ప్రాంత విద్యార్థు ల కు ఎంతో ఉపయోగపడతుందున్నారు. అదేవిధంగా యూ జీ స్థాయిలో సైబర్ సెక్యూరిటీ కోర్సును తీసుకువస్తు న్నా మన్నారు. డిజిటలైజేషన్ సమాజంలో పెనుమార్పులకు అవకాశం కలిగిందన్నారు. యూజీసీ డీన్ ప్రొ.జి. మల్లేశం, సైబర్ క్రైమ్స్ ఏసిపి సురేందర్, పలువురు అధ్యాపకులు, డాక్టర్ రజిని, మేడం డాక్టర్ మాధవి, డాక్టర్ రుపాలి, డాక్టర్ ప్రేమయ్య, డాక్టర్ మనోహర్, డాక్టర్ పుష్పలత, డాక్టర్ లావ ణ్య, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ రమణారావు, డాక్టర్ రవితేజ, రీసెర్చ్ స్కాలర్స్ విష్ణు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి రోబోటిక్ గైనకాలజికల్ సర్జరీపై జాతీయ సదస్సు

నవతెలంగాణ-బంజారాహిల్స్



అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన రోబోటిక్ సర్జన్స్ (ఏజీఆర్ఎస్) మొట్టమొదటిసారి ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఫర్ ఇంట్యూటివ్ సర్జిరూమ రెండు రోజుల సదస్సు గచ్చి బౌలిలోని షెరటాన్ హోటల్లో జరగనుందనీ రోబోజిన్ ఇండియా ఆర్గనైజింగ్ చైర్‌పర్సన్, ఏజీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ రూమా సిన్హా తెలిపారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని హైత్ ప్యాలెస్ హోటల్ ఏర్పాటు చేసి న సమావేశంలో ఆమె మాట్లాడుతూ అసోసియేషన్ ఆఫ్ గైనకాలజికల్ రోబోటిక్ సర్జన్స్ ఆఫ్ ఇండియా (ఏజీఆర్ ఎస్) సహకారంతో రోబోటిక్ గైనకాలజికల్ సర్జరీపై జరిగే మొట్టమొదటి సదస్సును నగరంలోని వైద్య నిపుణులతో పాటు క్లినికల్ అప్లికేషన్‌తో భారతదేశం అంతటా ఉన్న వైద్యులకు ఈ కాన్ఫరెన్స్ ద్వారా అందరికీ చేరువ కానుం దని, ఇది అధునాతన రోబోటిక్ సర్జరీలు చేయడంలో గైనకాలజిస్ట్‌లకు శిక్షణ ఇవ్వడం, నైపుణ్యం కల్పించడంలో భారతదేశంలోనే మొట్టమొదటి అసోసియేషన్ అన్నారు. ఈ సదస్సును అపోలో ఆస్పత్రి గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి ప్రారంభించగా తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ హాజరైతరాని ఆమె తెలిపారు. రోబోటిక్ సిస్టమ్స్ ద్వారా కచ్చితత్వం, నైపు ణ్యంతో గైనకాలజిస్ట్‌లు అత్యుత్తమ ఫలితాలను సాధించ గలరని దీంతో సంక్లిష్టతలు తగ్గుతాయన్నారు. ఈ సం దర్భంగా నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ డాక్టర్ జోయింగ్, అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీ (న్యూ యార్క్) చెందిన డాక్టర్ ఆర్నాల్డ్ అడ్వియున్‌కులా మాట్లా డుతూ గైనకాలజికల్ సర్జరీ ప్రపంచవ్యాప్తంగా ఒక విప్ల వాన్ని సృష్టిస్తోందన్నారు. ఇంట్యూటివ్ ఇండియా ఉపాధ్య క్షుడు, కంట్రీ జీఎం మన్‌దీప్ సింగ్ కుమార్ మాట్లా డుతూ.. ఇండియా హెల్త్‌కేర్ సిస్టమ్ కొత్త యుగం హెల్త్ టెక్నాలజీని అందిపుచ్చుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఆర్ఎస్ ఉపా ధ్యక్షుడు, గైనే ఆంకాలజీ, ఫోర్టిస్ మెమోరియల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపల్ డైరెక్టర్, హెచ్వోడీ డాక్టర్ రామ జోషి, డాక్టర్ ఆర్నాల్డ్ అడ్వింకులా, (యూఎస్ఏ), డాక్టర్ జియోంగ్-యోల్ పార్క్, డాక్టర్ టోనీ చల్‌హౌబ్, (యూకే), డాక్టర్ జోసె ఫ్ (సింగపూర్), వారు భాగస్వా ము లు అయ్యారని ఈ సందర్భంగా తెలిపారు.

కేటీఆర్ చేసిన కృషికి ఫలితం దక్కింది



- మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ క్రిశాంక్

నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ ప్రాంతంలో స్కై ఫ్లై బ్రిడ్జిలో నిర్మాణం చేపట్టాలని, రహదారులు విస్తరింప చేయాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేసిన కృషికి ఫలితం దక్కిందని రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ చైర్మెన్ క్రిశాంక్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శుక్ర వారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో మాట్లాడుతూ కంటోన్మెంట్ జీహెచ్ ఎంసీలో విలీనం చేయాలని ఆ ప్రాంతంలో స్కై బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని ఢిల్లీ పెద్దలతో అనేకమార్లు చర్చిం చారని గుర్తు చేశారు. ఆయన చర్చలు ఫలితమే ఈరోజు రక్షణ శాఖ లైవ్ వీడియో నిర్మాణం కోసం 33 ఎకరాల స్థలం కేటాయించిందని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. మల్కాజిగిరి సమస్య పట్టించుకోని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు రేవంత్ రెడ్డి అనేకసార్లు ఈ విషయంపై కేటీఆర్‌ను విమర్శిస్తూ మాట్లాడారని, ఇప్పుడు ఏమంటారో చెప్పాలన్నారు. కంటోన్మెంట్ విలీనం రక్షణ శాఖ భూములు కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వాలని అనేకమార్లు కేంద్ర మం త్రులను కలిసిన కేటీఆర్ వీడియోలను కూడా క్రిశాంక్ ప్రదర్శించారు. కంటోన్మెంట్ బోర్డు మొత్తం విలీనం అయ్యే ది కూడా ఎక్కువ సమయం లేదని అది అతి త్వరలో ఈ శు భవార్త కూడా కంటోన్మెంట్ ప్రజలు వింటారని ఆనందం వ్యక్తం చేస్తే చెప్పారు. మాజీ బోర్డు సభ్యుడు ప్యారసాని శ్యామ్ కుమార్, మోని, రఘు, సాయి కిరణ్, సాయి, రాకేష్ చారి, సూరజ్, శ్రీను, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు..

కాంట్రాక్టు ఏఎన్ఎంలు, ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



- సీఐటీయూ

నవతెలంగాణ ముషీరాబాద్

వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు ఏఎన్ ఎంలు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యు లరైజ్ చేయాలని కోరుతూ శుక్రవా రం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, అంబర్‌పేట మ్మెల్యే కాలేరు వెంక టేష్‌ను తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్‌హెల్త్ ఎంప్లాయిస్ యూని యన్ సీఐట ీయూ ఆధ్వర్యంలో వినతి పత్రాలు సమ ర్పిం చారు. ప్రభుత్వం దృష్టికి ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకుపోతామని అన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర అధ్యక్షులు జనగామ కుమారస్వామి, యూనియన్ జనరల్ సెక్రెటరీ కిరణ్మయి మాట్లాడుతూ గత 20 సంవ త్సరాలుగా అన్ని అర్హతలు ఉండి డీఎస్సీ ద్వారా సెలక్ట్ చేయబడి రూల్ ఆఫ్ రిజర్వేష న్ పాటించబడి విధుల్లో చేరిన పని చేస్తున్న మమ్మల్ని రెగ్యులర్ చేయకుండా కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చి రాత పరీక్ష ద్వారా మళ్లీ రెగ్యులర్ పోస్టులోకి రావా లనడం అన్యాయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పిన వాగ్దానంలో భాగంగా మమ్మల్ని ఖాళీ పోస్టులలో భర్తీ చేయగలరని కోరుతున్నామన్నారు లేనిపక్షంలో 15వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు కుమారస్వామి ఏఎన్ఎంలు రమా, నాగమణి, అకౌంటెంట్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నగరవాసికి మిస్టర్ ఇండియా అవార్డు

నవతెలంగాణ-బంజారాహిల్స్



పంకజ్ ఏర్పాటు చేసిన రు బారు సంస్థ ఆధ్వర్యంలో 2023వ సంవత్సరంలో గోవాలో జరిగిన మిస్టర్ ఇండియా అ వార్డు నగరవాసిని వరిం చింది. శుక్రవారం జాతీయ అధ్యక్షులు ప్రదీప్ ప్రతినోద్ చేతుల మీదుగా నగర యువకుడు జేసన్‌డిలాన్ బ్రెట్ ఫెలన్ అందుకున్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన తల్లిదండ్రులు వాలెంటైన్ చందన, బ్రేక్ ఫెలెన్‌తో కలిసి ఆయ న మాట్లాడారు. ఈ అవార్డు కోసం 65 వేల యువత పోటీ పడగా టాప్‌టెన్‌లో 32 మందిని తర్వాత 20 మందిని సెలెక్ట్ చేయగా అందులో జేసన్ మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. నవంబర్‌లో జరగనున్న గ్లోబల్ ప్యాజెంట్ ఆర్గ నైజేషన్ ఆధ్వర్యంలో థాయిలాండ్‌లో జరిగే కార్యక్రమానికి తమ కుమారుడు ఎంపిక అవడం ఆనందంగా ఉందన్నారు. ఫ్యామిలీ ఎడువిజన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా తాము కుష్టురోగులకు సేవలందిస్తున్నట్లు వారు తెలిపారు.

మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

-నరసింహబస్తీలో రూ.73 లక్షలతో సీసీ రోడ్డు పనులు



నవతెలంగాణ-అంబర్‌పేట

మౌలిక సదుపాయాలు కల్పనకు నిరంతర కృషి చేస్తానని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం నల్లకుంట డివిజన్ పరిధిలోని నరసింహ బస్తీలో రూ.73 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ వై.అమృతతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బస్తీలో పాద యాత్రగా పర్యటించి స్థానిక ప్రజలతో మాట్లాడ వారి సమస్యలను అడిగి తెలు సుకున్నారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో, నియో జకవర్గంలోని ప్రతిబస్తీలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, అభి వృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. నరసింహబస్తీలో ఇప్పటి వరకూ సుమారు రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు, మరిన్ని పనులు కూడా చేపట్టను న్నట్లు ఆయన ప్రకటించారు. ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకువచ్చిన "గృహలక్ష్మి" పథకానికి సంబంధించి, ఎమ్మెల్యే బస్తీ ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించి, అర్హులైన వారు, దరఖాస్తులను పూర్తి చేసి తమ కార్యాలయంలో అందజే యాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు మేడి ప్రసాద్, నాయకులు లక్ష్మణ్, శంకర్, భూపతినాథ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రజా ఆయుధం ఓటు

- కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట



ప్రజాస్వామ్యంలో ప్రజా ఆయుధం ఓటు అని అర్హులైన వారందరూ ఓటుహక్కు నమోదు చేసు కోవాలని బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మవెంకట్ రెడ్డి సూచిం చారు. శుక్రవారం బాగ్ అంబ ర్‌పేట డివిజన్ పరిధిలోని బతుకమ్మ కుంట వార్డు కార్యాలయంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ "ఓటర్ నమోదు" చేసుకోవాలని, గతంలో ఉన్న ఓటర్లలో తప్పులు ఉంటే మార్పులు చేర్పులు చేసుకోవచ్చని, కుటుంబంలోని ఓట్లు అందరివి ఒకే బూత్ లో ఉండే విధంగా ఓటర్ కార్డు అడ్రస్ ప్రూఫ్ తీసుకుని వెళ్లి సరి చేయించుకోవాలని సూచించడం జరిగింది. మాజీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చుక్కజగన్, ప్రధాన కార్య దర్శి రమేష్ ముదిరాజ్, అచ్చిని రమేష్, మిరియాల శ్రీనివాస్, వెంకటేష్ ముది రాజ్, సాయన్న, చిట్టిబాబు, బాలకృష్ణ గౌడ్, యాదగిరి, నర్సింగ్ రావు ముది రాజ్, వాసు గౌడ్ జీహెచ్ఎంసీ అధికారులు చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటులో మోడీది మోసపూరిత ప్రసంగం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవి శ్వాస తీర్మానంపై మూడు రోజులు జరిగిన చర్చలకు ప్రధాని మోడీ సమాధా నం చెపుతూ ప్రభుత్వ రంగాన్ని సమర్థిస్తున్న ప్రతిపక్షా లను విమర్శించడం సహించరా నిదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్ శుక్రవారం పేర్కొ న్నారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ రంగానికి, ప్రతిపక్షా లు ప్రభుత్వ రంగా నికి అనుకూలమనే విషయం భారత ప్రజలందరికి తెలుసు అన్నారు. మణిపూర్ సమస్యపై అవిశ్వాసం పెడితే ఆ సమస్యపై మాట్లాడకుండా ఇతర అం శాలు ప్రస్తావించటం ప్రధాని తెలివి తక్కువ తనానికి నిదర్శనమని, మోడీకి అబద్దాలు చెప్పడం అసందర్భంగా మాట్లాడటం వెన్నతో పెట్టిన విద్యని విమ ర్శించారు. బ్యాంకులు, ఎల్ఐసీ, డిఫెన్స్ పరిశ్ర మలు, హెచ్ఏఎల్ లాంటి కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రస్తావించి వాటిల్లో జరుగుతున్న మెరుగైన పని విధానం మోడీ తన గొప్పగా చెప్పుకోవటం సిగ్గు చేటన్నారు. ఒక ప్రక్క ప్రభుత్వ రంగ సంస్థలకు సమాధి కడుతూ మరో ప్రక్క కార్పొరేట్ సంస్థలకు ఎర్రతివా చీలు పరుస్తున్న మోడీ ప్రభుత్వ రంగ సంస్థల గురించి మాట్లాడడం దెయ్యా లు వేదాలు వల్లించి నట్లుగా ఉందని ఆయన మండిపడ్డారు. ద్రోహాలను అరిక ట్టాలని, కార్మికులను చేస్తున్న దోపిడిని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

గ్రూప్-2 పరీక్ష వాయిదా వేసి అభ్యర్థులకు న్యాయం చేయాలి

- ఏఐఎస్ఎఫ్-ఎస్ఎఫ్ఐ-పీడీఎస్‌యూ (విజృంభన)

నవతెలంగాణ-ఓయూ



ఏఐఎస్ఎఫ్-ఎస్ఎఫ్ఐ-పీడీఎస్‌యూ(విజృంభన) రీసెర్చ్ స్కాలర్స్ ఆధ్వర్యంలో గ్రూప్-2 పరీక్ష వాయిదా వేసి నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేయాలని శుక్ర వారం సాయంత్రం ఓయూ లైబ్రరీ నుండి ఆర్ట్స్ కళాశాల వరకు ఓయూ విద్యార్థుల, నిరుద్యోగ అభ్యర్థుల శాంతి ప్రద ర్శన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీ అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్ప డిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను నింపడంలో విఫలమైందని, ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించిందని ఈ మధ్య నోటి ఫికేషన్లు ఇచ్చిన ప్రశ్నపత్ర లీకేజీల కారణంగా విద్యార్థులు మనోవేదన గురయ్యారన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీకి కారణమైన టీఎస్‌పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేయ కుండానే ఉద్యోగ నోటిఫికేషన్ లకు తేదీలు ఖరారు చేశారని.. ఆ ఖరారు చేసి న తేదీల మధ్య కనీసమైన కాల వ్యవధి కూడా లేకపోవడం కారణంగా విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్నాయని, త్వరితగతిన ఉద్యో గాలు నింపాలని అనుకుంటున్నారు. విద్యార్థుల మానసిక స్థితిని వాళ్ళ ఆవేదనను అర్థం చేసుకునే పరిస్థితిలో ప్రభు త్వం లేదని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. వెంటనే గ్రూప్-2 పరీక్ష ను వాయిదా వేసి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే ఓయూ విద్యార్థులను, నిరుద్యోగ అభ్యర్థులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్య దర్శి లు, గ్యార నరేష్, నెల్లిసత్య, ఎస్ఎఫ్ఐ ఓయూ అధ్యక్షులు ఆంజనేయులు, పీడీఎస్‌యూ విజృంభన) కన్వీనర్ బొద్దు పల్లి అఖిల్, దళిత శక్తి పవర్ రాష్ట్ర అధ్యక్షులు వలిగొండ నరసింహ, రీసర్చ్ స్కాలర్స్ యాదగిరి, సుమన్, లక్ష్మణ్ కిషోర్ పెద్ద ఎత్తున నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ నూతన పథకాలు అందని ద్రాక్షలు



- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ

నవతెలంగాణ-అడిక్‌మెట్

రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందని ద్రాక్ష లాగా ఉన్నాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఆరోపించారు. శుక్రవారం విద్యానగర్ బీసీభవన్‌లో బీసీ నాయకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తొమ్మిదిన్నర సంవత్సరాల పా లన ప్రజలకు ఏ పథకాన్ని కూడా పూర్తిగా అందించలేదని, ఎన్నికలు మూడు నెలల ముందు వివిధ పథకాలు ప్రకటిం చి అవి అందకుండా పోయాయన్నారు. మూడు రోజుల గ డువుతో మూడు నెలలు కష్టపడ్డారని, సర్టిఫికెట్ నిబం ధనలతో గృహలక్ష్మి పథకాన్ని ఎలా పెట్టారని ప్రశ్నించారు. వైన్ షాప్‌కు 15 రోజుల గడువు అవసరమైన పొడిగింపు ఉం టుంది కానీ సగటు ప్రజల పథకానికి మూడు రోజులు విధించడం ఏంటని ప్రశ్నించారు. బీసీలకు లక్ష రూపాయల పథకాన్ని ప్రవేశపెట్టి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, అసెంబ్లీలో నిరుద్యోగ భృతి అందరికీ రేషన్ కా ర్డులు అనే ఆశ చూపి దాని ఊసేలేదన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా సోషలిజం సెక్యులరిజం లను విజయ వంతంగా రూపుమాపి ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని కూడా అం తంమోదించే దిశగా ఎన్నికల కమిషన్ నియామకాన్ని రాజ కీయ నాయ కత్వానికి అప్పగించే విధంగా బిల్లును ఆమో దింపజేసి స్వతంత్ర వ్యవస్థల పరిరక్షణకు భిన్నంగా ప్రవర్తి స్తుందని తెలిపారు. పి.సుధాకర్ ముదిరాజ్, రాజేందర్, కృష్ణ, నరసింహ గౌడ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ యాదాటి కాశీపతి ఆశయాలను కొనసాగిస్తాం

- ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సరళ, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి ఏ. సాంబ

నవతెలంగాణ-అడిక్‌మెట్



ప్రముఖ విప్లవ కవి జర్నలిస్ట్ కామ్రేడ్ యాదాటి కాశీపతి ఆశయాలను కొనసాగిస్తామని ప్రగతిశీల మహి ళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సరళ, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి ఏ. సాంబ తెలిపారు. విద్యానగర్‌లోని చంద్ర పుల్లారెడ్డి భవన్ లో ప్రముఖ కవి జర్నలిస్ట్ కామ్రేడ్ యాదాటి కాశీపతి 7వ వర్ధంతి సందర్భంగా కాశీపతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా సరళ, సాంబ, మాట్లాడుతూ కాశీ పతి విప్లవ రచయితల సంఘం వ్యవస్థాపక సభ్యులుగా చాలా కాలం పని చేశారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, భార తదేశంలో నెలకొన్న సమస్యలపై ఉత్తమ కమ్యూనిస్టు కామ్రేడ్ చద్రపుల్లారెడ్డి భావాలకు ఆయన రూపొందించిన ప్రతిఘటన పోరాటాలకు కాశీపతి వారధిగా పనిచేశా రన్నారు. తన జీవితం చివరి వరకు విప్లవదేవం కోసం పరితపించారు ఆయనకు వచ్చిన కలెక్టర్ ఉద్యోగాన్ని కూ డా తిరస్కరించి ఆదర్శ కమ్యూనిస్టుగా నిలిచాడు ఆశయ సాధన కోసం నూతన ప్రజాస్వామ్య విప్లవంలో భాగస్వా ములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, పి.డి.ఎస్.యు సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి తీగల శ్యామ్ నాయకురాలు ధరణి, ప్రజాపంథా మేనేజర్ మల్లిక్, ఐఎఫ్‌టీయూ నాయకులు కొండలు, తిరుపతి పాల్గొన్నారు.

వృద్ధులు, తల్లిదండ్రులను హింసిస్తే చర్యలు

- మొత్తం పది కేసులు విచారణ : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో



వృద్ధులు, తల్లిదండ్రుల పోషణకు సంబంధించిన కేసులు ప్రతి శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో సాయ ంత్రం 3.30 గంటల నుంచి 5.30 గంటల వరకు విచా రిస్తామని, ఇందుకు సంబంధించి జిల్లాలో మొత్తం 10 కేసులు విచారించినట్టు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అను దీప్ దురిశెట్టి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వృద్ధులు, తల్లిదండ్రుల పో షణ, సంక్షేమ చట్టం-2007 ద్వారా వృద్ధులను, తల్లి దండ్రులను ఎవరైనా హింసిస్తే వారిని ఈ చట్టం ద్వారా శిక్షిస్తామని, కనీసం 3నెలల జైలు శిక్ష లేదా రూ.5వేల జరి మానా లేదా రెండు విధించనున్నామని తెలిపారు. వృద్ధు లు, తల్లిదండ్రులను హింసించినా లేక వారి పోషణను చూడకపోయినా వారికి తల్లిదండ్రులు ఇచ్చిన స్థిర, చరా స్తుల డీడ్‌లు రద్దు చేస్తామని, వారిని ఇంటి నుంచి గెంటి వేస్తామన్నారు. జిల్లాలో ఇలాంటి వారు ఎవరైనా ఉంటే వెంటనే అప్పీలు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఏడుపాయల వన దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న బీఆర్ఎస్ అంబర్ పేట డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్ సీనియర్ నాయకులు భవాని ప్రసాద్

నవతెలంగాణ-అంబర్‌పేట



జబర్దస్త్ ఫేం వర్ష నూతన సంవత్సరం మోడల్స్ ను బంజారాహిల్‌లోని ఓ షాపులో నిర్వాహకులతో కలిసి శుక్రవారం లాంఛ నంగా ప్రారంభించారు.



నవతెలంగాణ-బంజారాహిల్స్

చూసీ చూడనట్టు వదిలేస్తుంటే...

ఈ రోజుల్లో పిల్లల అల్లరిని కంట్రోల్ చేయడం తల్లిదండ్రులకు కాస్త కష్టమే. ఒకరిని ఇంకొకరు ఏడిపించుకోవటం మామూలే. చాలా మంది వాటిని చూసీ చూడనట్టు వదిలేస్తారు. కానీ అలాంటి గిల్లికజ్జాలను మనం చూసిచూడనట్టు ఊరుకోవటం కూడా అంత మంచిది కాదంటున్నారు మానసిక నిపుణులు. ఎందుకంటే ఇలాంటివి పిల్లల మనసు మీద మాత్రమే కాదు, వారి చదువు, నిద్ర, ఆహారం మీద కూడా ఎంతో ప్రభావాన్ని చుపిస్తాయట. ఎంతో చిన్నవిగా కనిపించే సమస్యలైనా సరైన సమయంలో పట్టించుకుని సరైన పరిష్కారాలు వెతకకపోతే అవే పెద్దవిగా మారి పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపిస్తాయి.

ఇంట్లో ఉండే తోడపుట్టినవారు ఒకరు ఇంకొకరిని అదే పనిగా ఆటపట్టిస్తూ, ప్రతి నిమిషం ఏడిపిస్తూ ఉండటం కనిపిస్తే దానిని కచ్చితంగా దృష్టిలో ఉంచుకుని వారిని గమనించాలట. ఎందుకంటే ఏడిపించే పిల్లల ప్రవర్తనలో ఎలాంటి మార్పు లేకపోయినా వాళ్ళు ఎవరినైతే ఏడిపిస్తున్నారో వారిలో మాత్రం ఎన్నో మార్పులు కనిపిస్తాయట. మన దేశంలో నూటికి 35 శాతం మంది పిల్లలు ఇలాంటి సమస్యతో బాధపడుతున్నారట. పేరెంట్స్ ఇద్దరు ఉద్యోగస్తులు అయిన ఇండ్లలో ఇలాంటి సమస్య ఎక్కువగా తలెత్తుతోందని పరిశోధకులు గుర్తించారు.

గుర్తించటం ఎలా?


ఇదో పెద్ద సమస్యా అని అనుకుంటే పొరపాటే. ఎందుకంటే ఈ సమస్యతో బాధపడే పిల్లలు వచ్చి పేరెంట్స్‌తో వాళ్ళు నన్ను ఏడిపిస్తున్నారు చూడు అని చెపితే అది అందరి ఇండ్లలో ఉండే గోలగానే చూస్తుంటారు. కాని అదే వాళ్ళకి చెప్పుకోలేని పెద్ద సమస్య. ఇటువంటి సమస్యని ఎదుర్కొనే పిల్లలు సరిగా భోజనం చెయ్యరు, చదువుపై దృష్టి పెట్టలేకపోతారు, అందరిలో తొందరగా కలవరు, ఏ విషయానికి వెంటనే స్పందించరు. మొహంలో హావభావాలు చూపించరు. ఏదో కోల్పోయిన వాళ్ళలా దిగాలుగా కూర్చుంటారు. అంతేకాదు ఇంట్లో ఉండే పిల్లలు ఒకరిని ఇంకొకరు కావాలని దూరం చేస్తూ ఉంటారు. ఇలా ఉండే వీరు వాళ్ళ అక్కగాని అన్నయ్యగాని ఊరు వెళ్లి పేరెంట్స్ దగ్గర ఒక్కరు ఉంటే ఎంతో హుషారుగా ఉంటారు. చెప్పలేని ఆనందం వారి ముఖంలో కనిపిస్తుంది.



మరి పరిష్కారం..?

ఇలాంటి సమస్య ఎదురైనప్పుడు ముందుగా దీనిని గుర్తించటం అవసరం. ఇంట్లో సాధారణంగా పేరెంట్స్ పెద్ద పిల్లలకు వాళ్ళ కన్నా చిన్నవాళ్ళని చూసుకునే బాధ్యతని అప్పగిస్తూ ఉంటారు. దానితో పెద్దవారు దీనినే ఆసరాగా తీసుకుని తమ అజమాయిషీ చెలాయించే ప్రయత్నాలు మొదలుపెడతారు. ఎక్కడ కూర్చోవాలో, ఎవరితో ఆడాలో, ఎవరితో మాట్లాడాలో అన్ని విషయాల్లో తమ పెద్దరికాన్ని చూపిస్తూ ఉంటారు. ఇలా మొదలైన సమస్యని చిన్నగా ఉన్నప్పుడే తల్లితండ్రులు గుర్తించి వాళ్ళ ఇద్దరి మధ్య సానుకూల వాతావరణాన్ని పెంపొందించేలా చేయాలి. తిరిగి వాళ్ళు మామూలు స్థితికి వచ్చే దాకా ఒంటరిగా ఇద్దరినీ వదలకూడదు. వీలయితే సమస్య సర్దుకునేదాకా ఇద్దరినీ కాస్త దూరంగా ఉంచాలి. అలా దూరంగా ఉంచిన సమయంలో ఇద్దరి మధ్య ఆప్యాయత నెలకోనేలాగా కౌన్సిలింగ్ ఇస్తూ ఉండాలి.

అతి జోక్యం... అసలుకే నష్టం...



ఈ మధ్య కాలంలో పిల్లల కాపురాలలో తల్లిదండ్రుల జోక్యం బాగా పెరిగిపోతున్నది. ప్రతి చిన్న విషయంలో జోక్యం చేసుకుని సలహాలు ఇస్తుంటారు. పిల్లలకు ఆలోచించుకునే అవకాశమే ఇవ్వరు. ఏమైనా అంటే 'నువ్వు చిన్న పిల్లవి, నీకేమీ తెలియదు' అని నోరు మూయించేస్తారు. పెండ్లి తర్వాత అమ్మాయి వేరే ఇంటికి వెళుతుంది. అక్కడ పరిస్థితులు, వ్యక్తులు అన్నీ వేరుగా ఉంటాయి. అమ్మాయి వాటిని అర్థం చేసుకోవడానికి కొంచెం సమయం ఇవ్వాలి. అలా కాకుండా చిన్న సమస్య వస్తే చాలు పిల్లల కాపురాల్లో కలగజేసుకునే తల్లి దండ్రుల వల్ల ఆ పిల్లల జీవితాల్లో ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయో దానికి ఉదాహరణే ఈ వారం ఐద్వా అదాలత్...

సలేహకు ప్రస్తుతం 25 ఏండ్లు. ఐదేండ్ల కిందట పెండ్లి చేశారు. ఐదుగురు అన్నదమ్ములకు ఒక్కతే చెల్లెలు. దాంతో అందరూ గారాబంగా చూసుకునేవారు. ఇంట్లో ఏ పనీ చేయించే వారు కాదు. అలాంటి అమ్మాయికి పెండ్లి చేసి పంపించారు. అత్తగారి కుటుంబం పెద్దది. ఇంట్లో ఉండేది ఆమె, భర్త, అత్తగారు అయినప్పటికి ఎప్పుడూ ఎవరో ఒకరు వస్తూనే ఉంటారు. సలేహాకేమో ఎలాంటి పనీ రాదు. వంట అసలే తెలియదు. వంట వరకు అత్త చేసినా కనీసం వడ్డించడం కూడా రాదు. పుట్టింట్లో అల్లారుముద్దుగా సాగిన ఆమె జీవితం పెండ్లి తర్వాత పూర్తిగా మారిపోయింది.


అప్పుడప్పుడు ఆడపడుచులు వచ్చి రెండు మూడు రోజులు ఇక్కడే ఉండేవారు.

సలేహకు ఏ పనీ చేయడం రాదని తెలిసి వాళ్ళే ఎవరు పని వారు చేసుకునే వారు. నెమ్మదిగా చిన్న చిన్న పనులు చేయడం నేర్చుకో అని చెప్పేవారు. కూరగాయలు కట్ చేయడం, బట్టలు మడత పెట్టడం, ఇల్లు ఊడవడం లాంటివి నేర్పించే ప్రయత్నం చేసేవారు. అది ఆమెకు చాలా ఇబ్బందిగా అనిపించింది. దాంతో తల్లికి ఫోన్ చేసి 'ఇక్కడ నాతో ఇంట్లో పనులు చేయిస్తున్నారు, నేను చేయలేకపోతున్నాను, ఇంటికి వచ్చేస్తాను' అని చెప్పింది. వెంటనే ఆమె వచ్చి సలేహను తీసుకువెళ్ళింది. భర్త పిలిచినా, అత్త పిలిచినా రాలేదు.

అప్పటికి పెండ్లై ఆరు నెలలు మాత్రమే అవుతుంది. కోడలు ఇలా ఇల్లు వదలి వెళ్ళడం బాగోలేదని పెద్దవాళ్ళందరినీ పిలిచి పంచాయితీ పెట్టించారు.

'పని చేయడం ఇబ్బందిగా వుంటే పనమ్మాయిని పెట్టుకుందాం' అని చెప్పి భర్త తీసుకుని వెళ్ళాడు. చెప్పినట్లు గానే ఇంట్లో పనుల కోసం ఒక అమ్మాయిని పెట్టుకున్నారు. అంతా బాగానే ఉంది. కానీ సలేహ తన అత్తగారింట్లో జరిగే ప్రతీది తల్లికి చెప్పాలి. ప్రతి రోజు కూతురికి ఫోన్ చేసి 'మీ అత్తయ్య ఎలా ఉన్నారు, పని నేర్చుకోమని మళ్ళీ ఇబ్బంది పెడుతుందా, వంట ఎవరు చేస్తున్నారు, నీవు ఏం చేయకు. ఆమెతోనే వంట చేయించు. ఏదైనా ఎక్కువగా అంటే చెప్పు, నేను వచ్చి మాట్లాడతా' అనేది. అంతే కాదు భర్తతో కూడా జాగ్రత్తగా ఉండమని, చెప్పిన మాట వినకపోతే దూరం పెట్టమని చెప్పేది.

అలా ఏడాది గడిచింది. సలేహకు వాళ్ళ అమ్మతోనే ఉండాలని ఉండేది. అదే విషయం తల్లికి చెప్పింది. ఆమె వెంటనే వెళ్ళి కూతురిని ఇంటికి తీసుకెళ్ళింది. అల్లుడిని కూడా అక్కడే ఉండమంది. దానికి అతను ఒప్పుకోలేదు. 'నువ్వు ఇలా ప్రతి చిన్న విషయం మీ అమ్మతో చెప్పడం బాగోలేదు. రా ఇంటికి వెళ్దాం' అంటే 'నేను రాను' అంటూ తల్లి దగ్గరే ఉండిపోయింది. 'రాకపోతే నేను ఇంకో పెండ్లి చేసుకుంటాను' అన్నాడు. దాంతో ఆమె 'భార్య వుండగా ఇంకో పెండ్లి ఎలా చేసుకుంటావు' అంటూ ఐద్వా అదాలత్ వద్దకు వచ్చింది. సలేహ తల్లితో పాటు మొత్తం 15 మంది వచ్చారు. మేము సలేహాతో మాట్లాడి తన భర్త ఆరీఫ్‌కు ఫోన్ చేసి పిలిపించాము.



> అవసరానికి తగ్గట్టు అన్ని పనులు నేర్చుకోవాలి. రేపు పిల్లలు పుడతారు. అప్పుడు తల్లిగా నీ బాధ్యతలు మరింత పెరుగుతాయి. ఏదైనా నేర్చుకుంటే వస్తుంది, అయితే కొంత సమయం పడుతుంది. పెండ్లి తర్వాత అత్తగారి ఇల్లే నీ ఇల్లు. పైగా వాళ్ళు నిన్ను బాగానే చూసుకుంటున్నారు. అనవసరంగా నీ ప్రవర్తనతో మంచి కుటుంబాన్ని దూరం చేసుకోకు. అమ్మ జీవితంలో అవసరమే అలాగే పెండ్లి తర్వాత, భర్త అతని కుటుంబం కూడా చాలా అవసరం. రేపు మీ అన్నలకు పెండ్లి అవుతుంది. వదినలు వస్తారు. వాళ్ళ ముందు నువ్వు ఇలా పుట్టింట్లో ఉంటే ఏమనుకుంటారు. నీ భవిష్యత్తు బాగుండాలి అంటే నీవు నీ భర్తతో ఉండడం మంచిది.

అతను మాట్లాడుతూ 'నా భార్యకు ఒక్క పని రాదు. మేము ఇంట్లో ఉండేది ముగ్గురం. ఎంత పని ఉంటుంది. ఇంట్లో పనులు చేయడానికి ఇబ్బంది అంటే పనమ్మాయిని పెట్టుకున్నాం. నాకు వచ్చే జీతం తక్కువ. అయినా ఆమెకు ఇబ్బంది లేకుండా ఉండాలని పనమ్మాయిని పెట్టించాను. వంట మా అమ్మనే చేస్తుంది. కూరగాయలు కట్ చేయడం కూడా ఆమె పెద్ద పనిలా ఫీల్ అవుతుంది. పెండ్లయి ఏడాది అవుతున్నా ఇంత వరకు నేర్చుకోలేదు. ఆమెకు నేర్చుకోవాలి అని ఉన్నా వాళ్ళ అమ్మ నేర్చుకోవద్దని చెబుతుంది. ప్రతి చిన్న విషయం వాళ్ళ అమ్మకు చెప్పి ఆమె చేయమంటే చేస్తుంది. లేకపోతే లేదు. మా అక్కచెల్లెలు వచ్చినా వారితో సరిగా మాట్లాడదు. నీవు వారితో మంచిగా మాట్లాడితే వాళ్ళు మొత్తం వచ్చి ఇక్కడే ఉంటారు, తర్వాత ఇబ్బంది పడాల్సింది నువ్వే' అంటూ కూతురికి చెబుతుంది.

వాళ్ళు ఇక్కడకు వచ్చినా అన్నీ పనులు వాళ్ళే చేసుకుంటారు. నాతో ప్రేమగా కూడా వాళ్ళ అమ్మ చెప్పినప్పుడే ఉంటుంది. నన్ను వచ్చి వాళ్ళ ఇంట్లో ఉండమంటుంది. ఈమె కోసం ఇంకా ఎంత వరకు సర్దుకు పోవాలో అర్థం కావడం లేదు. అందుకే నేను రెండో పెండ్లి చేసుకుంటాను అని చెప్పాను. మా దగ్గర అలా రెండో పెండ్లి చేసుకునే అవకాశం ఉంది. మా అమ్మ ఆరోగ్యం బాగుండటం లేదు. ఆమెకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలి. అది నా బాధ్యత. కాబట్టి ఇలాంటి నిర్ణయం తీసకున్నాను' అంటూ తన మాటలు ముగించాడు.

అంతా విన్న తర్వాత అర్థమయింది ఏంటంటే ఇక్కడ అసలు సమస్య భార్య, భర్తలది కాదు. వాళ్ళ అమ్మ. ప్రతి తల్లి ఉన్నంతలో తన కూతురిని బాగానే చూసుకుంటుంది. పెండ్లి తర్వాత కూడా కూతురు అలాగే ఉండాలి అంటే అది కష్టం. దానిని ప్రతి తల్లి అర్థం చేసుకోవాలి. వాళ్ళ ఇద్దరి మధ్య తల్లి జోక్యం మొదట తగ్గించాలని సలేహా తల్లిని పిలిచి 'మీరు మీ కూతురి కాపురంలో ప్రతి చిన్న విషయంలో జోక్యం చేసుకుంటున్నారు. తల్లిగా బాధ్యతగా ఉండాలి. కానీ అది వారి కాపురానికి నష్టం కలిగించేలా ఉండకూడదు. ఆమెను సొంతగా ఆలోచించుకోనివ్వాలి. అక్కడ పరిస్థితులకు అలవాటు పడనివ్వాలి. మరీ అక్కడ కష్టాలు పడుతుంటే మీరు కల్పించుకోవచ్చు. కానీ మీరు చెప్పిన దాంట్లో కానీ, వాళ్ళు చెప్పిన దాంట్లో కానీ పెద్దగా సమస్యలేమీ లేవు. మీరు వాళ్ళ విషయం లో కలగ జేసుకోవడం కాస్త తగ్గిస్తే సరిపోతుంది. భార్యాభర్తలకు ఒకరంటే ఒకరికి అప్రేమ ఉంది. కానీ పంతాలకు పోయి కష్టాలు తెచ్చుకుంటున్నారు. సలేహా తనతో రానందని కోపంతో అతను రెండో పెండ్లి చేసుకుంటానన్నాడు కానీ అతనికి నిజంగా అలాంటి ఆలోచన లేదు. అతనికి లేని ఆలోచన మీరే కల్పించారు' అన్నారు.

అలాగే సలేహాతో మాట్లాడుతూ 'పెండ్లయి ఇన్ని రోజులైనా ఇంకా పని నేర్చుకోక పోవడం సరైనది కాదు. అవసరానికి తగ్గట్టు అన్ని పనులు నేర్చుకోవాలి. రేపు పిల్లలు పుడతారు. అప్పుడు తల్లిగా నీ బాధ్యతలు మరింత పెరుగుతాయి. ఏదైనా నేర్చుకుంటే వస్తుంది, అయితే కొంత సమయం పడుతుంది. పెండ్లి తర్వాత అత్తగారి ఇల్లే నీ ఇల్లు. పైగా వాళ్ళు నిన్ను బాగానే చూసుకుంటున్నారు. అనవసరంగా నీ ప్రవర్తనతో మంచి కుటుంబాన్ని దూరం చేసుకోకు. అమ్మ జీవితంలో అవసరమే అలాగే పెండ్లి తర్వాత, భర్త అతని కుటుంబం కూడా చాలా అవసరం. రేపు మీ అన్నలకు పెండ్లి అవుతుంది. వదినలు వస్తారు. వాళ్ళ ముందు నువ్వు ఇలా పుట్టింట్లో ఉంటే ఏమనుకుంటారు. నీ భవిష్యత్తు బాగుండాలి అంటే నీవు నీ భర్తతో ఉండడం మంచిది. నీకు ఏదైనా ఇబ్బంది అయితే మాకు చెప్పు, మేము నీ భర్త, అత్తగార్లతో మాట్లాడతాం. అంతే కానీ మీ అమ్మకు ప్రతి చిన్న విషయాన్ని చెప్పకు' అన్నారు.

ఆరీఫ్‌తో 'ఏ కమ్యూనిటీలోనైనా మొదటి భార్య ఉండగా రెండో పెండ్లి చేసుకుంటే కేసు అవుతుంది. మొదటి భార్య అనుమతి ఇస్తేనే మీకు రెండో పెండ్లి చేసుకునే అవకాశం ఉంది. అంతేగానీ ఆమె అనుమతి లేకుండా చేసుకుంటే మీకే నష్టం. ఇంట్లో పనులు నెమ్మదిగా నేర్చుకుంటుంది. అందులో మీరు ఆమెకు సహాయం చేయండి. మీ అత్తరి జోక్యం మేము తగ్గిస్తాం' అని చెప్పాము. దానికి అందరూ అంగీకరించి వెళ్లారు.

- వై. వరలక్ష్మి, 9948794051

విలీనం ఓకే... సమస్యల సంగతేంటి?

(మొదటిపేజీ తరువాయి)

పీ రవీందర్‌రెడ్డి, కోశాధికారి గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే సత్తిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు బీ సుధాకర్, పీ చంద్రప్రకాష్ సభ్యులుగా ఉన్నారు. ఈ బృందం అనేక అంశాలపై అధ్యయనం చేసి ఇచ్చిన సిఫార్సుల నివేదికను టీఎస్‌ఆర్టీసీ విలీన కమిటీ చైర్మెన్‌తో పాటు, రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, టీఎస్‌ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్‌కు అందచేసినట్టు తెలిపారు. టీఎస్‌ఆర్టీసీలో ప్రస్తుతం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, రావల్సిన ఆర్థిక ప్రయోజనాలు, అమలవుతున్న విధివిధానాలపై సమగ్రమైన సూచనలతో నివేదికను ఇచ్చారు. విలీన ప్రక్రియ పూర్తయ్యాక ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కారాలనూ తమ సిఫార్సుల్లో సూచించారు. మొత్తం 37 అంశాల్లో, ఉపాంశాలను కూడా ప్రస్తావిస్తూ సమగ్రమైన నివేదికను రూపొందించి ఇచ్చినట్టు వివరించారు.

అధ్యయన బృందం సిఫార్సుల్లో కొన్ని...

కార్మికులు దీర్ఘకాలం నుంచి డిమాండ్ చేస్తున్న ఆర్‌పీఎస్ బకాయిలు, 2017 ఏప్రిల్ 1 నుంచి రావల్సిన 31 శాతం డీఏ పాయింట్ల విలీనంతో కూడిన వేతన ఒప్పందం, 2021 ఏప్రిల్ 1 నుంచి రావల్సిన మరో వేతన ఒప్పందం, 2023 జనవరి, జూలై మాసాల డీఏలు ప్రకటించి, వాటితో పాటే ఏడు డీఏల బకాయిలు రూ.700 కోట్లను చెల్లించాలని కోరారు. టీఎస్‌ఆర్టీసీ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (సీసీఎస్)కి యాజమాన్యం ఇవ్వాల్సిన రూ.1.070 కోట్లు చెల్లించాలనీ, పీఎఫ్ ట్రస్ట్‌కు ఇవ్వాల్సిన రూ.1,270 కోట్లు తక్షణం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హయ్యర్ పెన్షన్ స్కీం ఆప్షన్‌లో దరఖాస్తుచేసుకున్న వారి ఖాతాల్లోని సొమ్మును వెంటనే పీఎఫ్ కమిషనర్ ఖాతాకు జమచేయాలని విజ్ఞప్తి చేశారు. సర్వీసులో ఉండి చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే ఎంప్లాయిస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ స్కీం (ఈడీఎల్ఐఎస్) కనీస మొత్తాన్ని రూ. 7 లక్షలకు పెంచి, తక్షణం అమల్లోకి తేవాలని కోరారు. స్టాఫ్ రిటైర్‌మెంట్ బెనిఫిట్ స్కీం (ఎస్ఆర్‌బీఎస్) ద్వారా ఒక్కో కార్మికుడు ప్రతినెలా రూ.250 జమ చేస్తున్నారనీ, ఈ సొమ్ము రూ.540 కోట్లను యాజమాన్యం స్వంతానికి వాడేసుకున్నదనీ, దాన్ని ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. సర్వీసులో ఉండి చనిపోయిన కార్మికుల కుటుంబాల కోసం నిర్వహిస్తున్న స్టాఫ్ బెనెవలెంట్ అండ్ థ్రిఫ్ట్ ఫండ్ (ఎస్‌బీటీ) సొమ్ము రూ.140 కోట్లను కూడా యాజమాన్యం స్వంతానికి వాడేసుకున్నదని తెలిపారు.

ఈ స్కీం కోసం కార్మికులు ప్రతినెలా తమ వేతనాల నుంచి రూ.100 జమ చేస్తున్నారని గుర్తుచేశారు. విలీన కమిటీలో ఆర్టీసీలో పనిచేస్తున్న రిజిస్టర్డ్ ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులకూ ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు. బస్సుల సంఖ్య పెంచాలనీ, ఎలక్ట్రిక్ బస్సుల్ని ఆర్టీసీనే కొనుగోలు చేసి నడపాలనీ, కార్మికులకు అమలవుతున్న బత్తాలు, అలవెన్సులు ఇతర సదుపాయాలన్నింటినీ కొనసాగించాలని కోరారు. 2014 నుంచి అమలుకు నోచుకోని లీవ్‌ఎన్‌క్యాష్‌మెంట్‌ను పునరుద్ధరించాలనీ, విలీనం కంటే ముందు రిటైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు రావల్సిన టెర్మినల్ బెనిఫిట్స్‌ను వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికులు, రిటైర్డ్ కార్మికులు, కుటుంబసభ్యులకు అమలవుతున్న అపరిమిత వైద్య సదుపాయాలను కొనసాగించాలనీ, కార్పొరేట్ వైద్యం పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని సిఫార్సు చేశారు. ప్రస్తుతం ఆర్టీసీ ఉద్యోగులకు ఏటా ఇస్తున్న మూడు పాస్‌ల జారీని కొనసాగించాలనీ, పనిభారాలు తగ్గించాలనీ, డిపో స్పేర్ విధానాన్ని ఎత్తేయాలనీ, ప్రమాద సమయంలో డ్రైవర్లకు ప్రభుత్వమే బెయిల్ ఇవ్వాలనీ, టిక్కెట్ తీసుకొనే బాధ్యత ప్రయాణీకులదేననీ, కండక్టర్లపై అనవసర వేధింపులు నిలుపుదల చేయాలని కోరారు. బ్రెడ్ విన్నర్ స్కీం ద్వారా ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న కుటుంబాలలోని వారికి రాష్ట్ర ప్రభుత్వం తరహాలో సూపర్ న్యూమరీ పోస్టు సృష్టించి, రెగ్యులర్ ప్రాతిపదికన నియామకాలు చేయాలని కోరారు. ఈ స్కీం ద్వారా నియమితులైన 168 సెక్యూరిటీ గార్డుల సర్వీసును రెగ్యులర్ చేయలని కోరారు. సంస్థలో అక్కౌంట్స్ విభాగాన్ని కేంద్రీకరిస్తూ విడుదల చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలనీ, విలీన ప్రక్రియ సమయంలో భవిష్యత్‌లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాలతో సంప్రదింపులు జరపాలని విజ్ఞప్తి చేశారు.

మరో రైతాంగ ఉద్యమానికి సిద్ధం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

కమిటీ సిఫార్సుల అమలు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్‌కేఎం తెలంగాణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. దీనికి ఎస్‌కేఎం రాష్ట్ర కన్వీనర్లు టి. సాగర్, పశ్యపద్మ, వి ప్రభాకర్, మండల వెంకన్న, భిక్షపతి, జక్కుల వెంకటయ్య, కన్నెగంటి రవి, వసుకుల మట్టయ్య, నాగిరెడ్డి, ప్రమీల, పి రామకృష్ణ, గొనె కుమరస్వామి, తుకరామ్‌నాయక్, ఎస్ బాలమల్లేష్, వెంకట్రాములు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. అనంతరం పలువురు ఎస్‌కేఎం జాతీయ నాయకులు మాట్లాడారు. జాతీయ స్థాయిలో మరో రైతాంగ ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరముందని సదస్సులో ఎస్‌కేఎం జాతీయ నాయకులు హన్నన్‌మొల్లా పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ర్యాలీలు, ధర్నాలు, రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అందుకనుగుణంగా రైతు ఉద్యమ కార్యచరణను రూపొందించాలని సూచించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి గొప్ప పేరుందన్నారు. ఆ స్ఫూర్తితో ముందుకు సాగాలని చెప్పారు. అదే స్ఫూర్తితో మూడు వ్యవసాయ సాగు చట్టాలను తిప్పికొట్టిందని గుర్తు చేశారు. సుదీర్ఘ పోరాట ఫలితంగానే మోడీ ఆ చట్టాలను వెనక్కి తీసుకుంటన్నారని తెలిపారు. ఆ సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. అందు కోసం మరో ఉద్యమాన్ని నిర్వహించాలన్నారు. రావుల వెంకయ్య మాట్లాడుతూ రైతులు ఐక్యం కాబోరు. వారు విప్లవవర్గం కాదనే అభిప్రాయాలను ఢిల్లీ రైతాంగ ఉద్యమం పటాపంచలు చేసిందని తెలిపారు. మోడీ పాలిట ఆ ఉద్యమం సింహస్వప్నమైందని చెప్పారు. అందుకే బేషరతుగా సాగు చట్టాలను రద్దు చేశారని గుర్తు చేశారు. రమిందర్ సింగ్ పాటియా మాట్లాడుతూ సోకాల్డ్ నేషనలిస్టులు రైతుల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రజాపంపిణీ వ్యవస్థ నిర్వీర్యమైందని చెప్పారు. ఆహార భద్రతను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. రైతు వ్యతిరేక విధానాలపై ఢిల్లీలో మహాపడావ్ నిర్వహిస్తామన్నారు. వడ్డే శోభనాదీశ్వరరావు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీజేపీని గద్దెదించితేనే రైతులకు రక్షణ ఉంటుందని చెప్పారు. అందుకు ఊరూరా ప్రచారం నిర్వహించాలని కోరారు. రావుల చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తన చర్యల ద్వారా రైతులను నట్టేట ముంచుతున్నదని తెలిపారు. విస్సా కిరణ్ మాట్లాడుతూ రైతులను కేంద్ర దగా చేస్తున్నదని విమర్శించారు. మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కేఎం జాతీయ నేతలు చిట్టిపాటి వెంకటేశ్వరరావు, వేములపల్లి వెంకట్రామయ్య, గిరీష్‌కుమార్, గాదరిగోని రవి, ప్రసాద్, నారాయణరావు, భాగం హేమంతరావు, పోతినేని సుదర్శన్, కార్మిక నేతలు బాలరాజ్, సూర్యం, నాగిరెడ్డి తదితరులు మాట్లాడారు.

తీర్మానం

'2020–21లో జరిగిన చారిత్రాత్మక ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమాన్ని మళ్లీ ఉధృతం చేసి తక్కిన డిమాండ్లను కూడా సాధించుకోవాలి, మోడీ సర్కారు రైతులకు, కూలీలకు, ఆదివాసీలకు, శ్రామికవర్గాలకు చేస్తున్న దగాను బహిర్గతం చేయాలి. కార్పొరేట్లకు దేశాన్ని కట్టబెట్టే విధానాలపై రాష్ట్ర నలుమూల ప్రచారం నిర్వహించాలి'

ఉద్యమ కార్యచరణ ఇలా...

- ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యాన్ని,రాజ్యాంగాన్ని కాపాడుకుందామనే నినాదంతో కార్యక్రమాలు
- నెలాఖరులోగా అన్ని జిల్లాల్లో జిల్లా సదస్సులు, కమిటీల ఏర్పాటు
- సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో అన్ని జిల్లాల్లో పాదయాత్రలు, వాహన యాత్రలు
- నవంబరు 26, 27,28 తేదీల్లో వేలాది మంది రైతులతో హైదరాబాద్‌లో మహాధర్నా

మత్స్యశాఖలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయండి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మత్స్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాకూ రెండు చొప్పున చేప/ రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రాలను నిర్మించాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు శుక్రవారం ఆయన లేఖ రాశారు. మత్స్య పరిశ్రమ అభివృద్ధి కోసం 2017, జులై ఐదున జీవో నెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తు చేశారు. దాని ప్రకారం మెరిట్ ఆధారంగా 29 మంది ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్లు, 73మంది ఫిషరీస్ అసిస్టెంట్లు, 75 మంది ఫిషర్‌మెన్స్, 15మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లు మొత్తం 193 మందిని కాంట్రాక్టు ఉద్యోగులుగా నియమించారని వివరించారు. మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమం, ఉచిత చేప/ రొయ్య పిల్లల పంపిణీ, సమీకృత మత్స్య అభివృద్ధి, బీఆర్ఎస్, పీఎంఎంఎస్‌వై లాంటి ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో సీఎం కృషి కీలకమని తెలిపారు. మత్స్య సంపదను పెంచి అనేక రాష్ట్రాలకు, దేశాలకు అందించడంలో ఆయన సేవలు మరవలేనివని పేర్కొన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలంటూ చాలాసార్లు సంబంధిత మంత్రి, కమిషనర్‌ను కలిసి విన్నవించారని గుర్తు చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో ఈనెల మూడు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలకు వారు పూనుకున్నారని తెలిపారు. అందువల్ల మత్స్య శాఖలో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనీ, ఈ శాఖలో పనిచేసే ఉద్యోగుల సంఖ్యను అవసరాలకనుగుణంగా మరింతగా పెంచాలని తమ్మినేని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి, జల వనరులు అభివృద్ధి అయిన నేపథ్యంలో ప్రతి జిల్లాలో నీటి ప్రాజెక్టుల పక్కన చేప/ రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రాలను నిర్మించాలని కోరారు.

శంషాబాద్‌లో మహిళ దారుణ హత్య

నవతెలంగాణ-శంషాబాద్

శంషాబాద్‌లో ఓ మహిళను దుండగులు దారుణంగా హత్య చేసి, ఆపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఆనవాళ్లు కూడా లేకుండా చేశారు. మృతదేహం గుర్తుపట్టలేనంతగా కాలిపోయింది. జన సంచారం ఉన్నచోట ఈ దారుణ హత్య జరగడం స్థానికంగా సంచలనం రేపింది. విషయం తెలుసుకున్న ఏసీపీ రామచంద్రరావు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆర్.శ్రీనివాస్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఆర్‌జీఐ ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం వెలుగుజూసింది. ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. అస్సాం రాష్ట్రం టీన్సుకే జిల్లా లేకపని గ్రామానికి చెందిన సూరజ్‌రావు శంషాబాద్‌లోని డీటీసీపీలో లేబర్‌గా పనిచేస్తున్నాడు. శ్రీనివాస ఎన్‌క్లేవ్ ఎస్వీ నిలయంలో ఒక గదిలో నివాసం ఉంటున్నాడు. గురువారం అర్ధరాత్రి డీటీసీపీలో పని ముగించుకొని తన నివాసానికెళ్లాడు. ఈ క్రమంలో సమీపంలో ఏదో తగలబడుతున్నట్టుగా గమనించాడు. వెంటనే తన సహచరులు జీవన్ తాపా, లలిత్ ప్రధాన్‌కు ఫోన్ చేసి విషయం చెప్పాడు. వారితో కలిసి ఘటనాస్థలానికెళ్లారు. అక్కడ ఎవరినో చంపేసి తగలబెట్టినట్టు గుర్తించి వెంటనే 100 నెంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. సుమారు 35- 40 ఏండ్ల వయసున్న గుర్తు తెలియని మహిళను హత్య చేసి పెట్రోల్ పోసి నిప్పంటించినట్టు గుర్తించారు. గుర్తుపట్టరానంతగా కాలిపోయింది. మృతురాలి కాళ్లకు మెట్టెలు, ఇతర ఆధారాలతో వివాహితగా తేల్చారు. పోలీసులు క్లూస్ టీంతో ఘటనా స్థలాన్ని తనిఖీ చేసి ఆధారాలు సేకరించారు. సీసీ టీవీ పుటేజ్‌లను పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను పట్టుకోవడం కోసం గాలింపు చేపట్టారు.

విద్వేష ప్రసంగాలపై సుప్రీం కొరడా...

(మొదటిపేజీ తరువాయి)

జనరల్ కేఎం నటరాజన్‌ను ఆదేశించింది. విద్వేష ప్రసంగాలకు సంబంధించిన వీడియాలు, ఇతర సమాచారాన్ని నోడల్ ఆఫీసర్లకు అంద చేయాలని పిటిషనర్‌ను కూడా ధర్మాసం ఆదేశించింది. కమిటీ ఏర్పాటుకు పోలీస్ చీఫ్‌ను ఆదేశిస్తామనీ, వివిధ ప్రాంతాల్లో పోలీస్ స్టేషన్లకు అందిన విద్వేష ప్రసంగాలను ఈ కమిటీ పరిశీలిస్తుందని జస్టిస్ ఖన్నా పేర్కొన్నారు. అనంతరం, తదుపరి విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది.

ఆర్టీసీ కార్మికులకు సర్కారీ జీతాలు

(మొదటిపేజీ తరువాయి)

డిపోలు, బస్టేషన్లు కూడా ఉండబోవన్నారు. బ్రెడ్ విన్నర్ స్కీం కొనసాగుతుందనీ, ఇప్పటికి 170 మందికి ఈ స్కీం క్రింద ఉద్యోగాలు ఇచ్చామనీ, మరో 500 మంది పెండింగ్‌లో ఉన్నారని అన్నారు. త్వరలోనే ఉద్యోగుల విలీన ప్రక్రియ పూర్తిఅవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కంటోన్మెంట్‌లో తీరనున్న ట్రాఫిక్ కష్టాలు

(మొదటిపేజీ తరువాయి)

బోర్డు ఆమోదం తెలిపింది. దాంతో బోయిన్‌పల్లి, తిరుమలగిరి ప్రాంతాల్లో త్వరలో ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. కంటోన్మెంట్ వెరీడ్ బోర్డ్ అధ్యక్షుడు సోమశేకర్, సీఈఓ మధుకర్ నాయక్, నామినేటెడ్ బోర్డ్ మెంబర్ రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలతోపాటు కంటోన్మెంట్ నుంచి 33 ఎకరాల స్థలాన్ని ఇచ్చే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ.. ఎన్‌హెచ్ 44 ప్యారడైజ్-సుచిత్ర, ఎన్‌హెచ్ 1 జింఖానా గ్రౌండ్-హకీంపేట వరకు రోడ్డు విస్తరణకు 33 ఎకరాల కంటోన్మెంట్ భూములను ఇచ్చేందుకు తీర్మానం చేసినట్టు తెలిపారు. ఆర్మీ ప్రయివేటు, బీ2 కలిపి మొత్తం 124 ఎకరాల కేటాయింపు విషయం ఆయా శాఖలు చేస్తాయని వెల్లడించారు.

త్వరలో డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్లు

ఉత్తర తెలంగాణకు ముఖ ద్వారంగా ఉండే కంటోన్మెంట్‌లో రెండు ప్రధాన రహదారులపై డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్‌లు రానున్నాయి. నగరంలోనే తొలిసారిగా మెట్రో, ఫ్లైఓవర్‌లతో రూపుదిద్దుకోనున్న డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌లకు కంటోన్మెంట్ వేదిక కానుంది. ప్రతిపాదిత ఫ్లై ఓవర్ల నిర్మాణానికి స్థలం ఇచ్చేందుకు ఆర్మీ అంగీకారం తెలపడంతో ఎనిమిదేండ్ల ప్రతిపాదనలు త్వరలోనే పట్టాలెక్కనున్నాయి. రాజీవ్ రహదారి రాజసం పెరగనుంది. నాగ్‌పూర్ హైవేలో నాగ్‌పూర్ మోడల్ స్కైవే అందుబాటులోకి రానుంది. ఇక ప్రతిపాదిత రెండు ఫ్లై ఓవర్‌లలో ఒకటి ప్యారడైజ్ నుంచి నేరుగా సుచిత్ర వరకు, మరొకటి పరేడ్ గ్రౌండ్ నుంచి హకీంపేట వరకు నిర్మించనున్నారు. ఆర్మీ స్థలాల సేకరణ పూర్తయితే ఈ ప్రాజెక్టు శరవేగంగా పట్టాలెక్క నుంది.2015లోనే రాష్ట్ర ప్రభుత్వం సెక్రటేరియెట్, స్కైవేలకు స్థలం ఇవ్వాల్సిందిగా కేంద్ర రక్షణ శాఖను కోరింది. సెక్రటేరియెట్ కోసం 60 ఎకరాలు, స్కైవేలకు 90 ఎకరాల ఆర్మీ, కంటోన్మెంట్ స్థలాలు ఇచ్చేందుకు 2017లో కేంద్రం సూత్రప్రాయ అంగీకారం తెలిపింది. అయితే, ఆర్మీకి ప్రత్యామ్నాయ స్థలంతోపాటు ఏడాదికి రూ.30 కోట్ల చొప్పున సర్వీసు చార్జీ ఇవ్వాలని కోరడంతో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. తాజాగా మంత్రి కేటీఆర్ చొరవతో మరోసారి కేంద్రం స్పందించింది. గతంలో అంగీకరించిన 90 ఎకరాలకు అదనంగా మరో 60 ఎకరాలు ఇచ్చేందుకు ముందుకొచ్చింది.

ఆందోళనలో వ్యాపారులు

కీలకమైన ప్రాజెక్టుల రాకతో కంటోన్మెంట్ రూపురేఖలు మారుతాయని స్థానికులు ఆశగా ఎదురు చూస్తుండగా.. వ్యాపారులు మాత్రం తీవ్ర ఆందోళనలో ఉన్నారు. 30 నుంచి 60 అడుగుల వెడల్పు మాత్రమే ఉన్న రెండు ప్రధాన రహదారులు 200 అడుగులకు విస్తరించనున్నారు. అంటే రాజీవ్ రహదారి, నాగ్‌పూర్ హైవేలపై ప్రస్తుతమున్న వ్యాపారాలు పూర్తిగా కనుమరుగు కానున్నాయి. ప్రతిపాదిత స్కైవేల నిర్మాణానికి స్థల సేకరణ చేపడితే కంటోన్మెంట్‌లో 70 శాతం కమర్షియల్ నిర్మాణాలు పోతాయి. రాజీవ్ రహదారి మార్గంలో సికింద్రాబాద్ క్లబ్ నుంచి మొదలుకొని, అల్వాల్ వరకు రోడ్డుకు ఇరువైపులా పెద్ద సంఖ్యలో వ్యాపార సముదాయాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ రోడ్డు కొన్ని చోట్ల 10 మీటర్ల నుంచి, గరిష్టంగా 30 మీటర్ల వరకు మాత్రమే ఉంది. ఈ రోడ్డును 60 మీటర్లకు విస్తరిస్తే ఇరువైపులా వ్యాపార కేంద్రాలు దాదాపు తొలగించాల్సి వస్తుంది. ప్యారడైజ్– బోయిన్‌పల్లి మార్గంలోనూ కొన్ని వ్యాపార కేంద్రాలు రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించాల్సి వస్తుంది. దాంతో వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.



అందరి చూపులు అతడిపైనే! : తిలక్ వర్మ

అమీతుమీ

- సిరీస్ సమంపై టీమ్ ఇండియా గురి
- చిరస్మరణీయ సిరీస్ వేటలో కరీబియన్లు
- భారత్, విండీస్ నాల్గో టీ20 నేడు

రాత్రి 8 నుంచి డిడిస్పోర్ట్స్‌లో..

భారత్, వెస్టిండీస్ టీ20 సవాల్ అమెరికాకు చేరుకుంది. కరీబియన్ గడ్డపై మూడు మ్యాచులు ముగియగా ఆతిథ్య విండీస్ 2-1తో ముందంజ వేసింది. అమెరికాలో మంచి రికార్డున్న టీమ్ ఇండియా చివరి రెండు మ్యాచుల్లో విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. సమంపై భారత్, వశంపై విండీస్ ఆశలు పెట్టుకోగా.. వరుణుడు సైతం స్టేడియంలోకి వచ్చేందుకు ఎదురుచూస్తున్నాడు!. భారత్, వెస్టిండీస్ నాల్గో టీ20 పోరు నేడు.

నవతెలంగాణ-లాడర్‌హిల్

తొలి రెండు మ్యాచుల్లో ఓటమి నుంచి పుంజుకున్న టీమ్ ఇండియా కీలక మూడో మ్యాచ్‌లో నెగ్గి టీ20 సిరీస్‌లో ఆశలు సజీవంగా నిలుపుకుంది. గత మ్యాచ్‌లో ఏకపక్ష విజయం హార్దిక్ సేనను రెట్టింపు ఉత్సాహంలో పడేసింది. కీలక ఆటగాళ్లు ఫామ్‌లోకి రావటంతో నేడు లాడర్‌హిల్ టీ20లో భారత్ హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. పొట్టి ఫార్మాట్‌లో దీటైన కరీబియన్ జట్టు నిర్మాణం దిశగా సాగుతున్న పావెల్.. 2017 తర్వాత విండీస్‌కు వరుసగా రెండో టీ20 సిరీస్ విజయాన్ని అందించేందుకు సిద్ధమవుతున్నాడు. హార్దిక్ సారథ్యంలో ఒక్క సిరీస్ ఓడని టీమ్ ఇండియా.. నేడు నాల్గో టీ20లో విండీస్‌ను ఏ మేరకు నిలువరిస్తుందో చూడాలి.

రేసు ఆసక్తికరం : ఫోకస్ బ్యాటర్ల వైఫల్యం నుంచి ఆసియా, వరల్డ్‌కప్ జట్టు కూర్పుపైకి మళ్లింది. యువ బ్యాటర్ తిలక్ వర్మ మిడిల్ ఆర్డర్‌లో నిర్మాణాత్మక ఇన్నింగ్స్‌లతో అందరి మెప్పు పొందుతున్నాడు. వన్డే జట్టులో సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్, సంజు శాంసన్‌లకు గట్టి పోటీదారుగా నిలిచాడు!. దీంతో తాజా సిరీస్‌లో మెరుపులు.. వన్డే జట్టు కూర్పులో ప్రకంపనలు సృష్టించనుంది. సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యఫామ్‌లోకి రావటం, తిలక్ వర్మ జోరందుకోవటం భారత్‌కు అనుకూలం. టాప్ ఆర్డర్‌లో యశస్వి జైస్వాల్‌కు తోడు శుభ్‌మన్ గిల్ మెరిస్తే భారత్‌కు తిరుగుండదు. సంజు శాంసన్ సత్తా చాటిల్సిన సమయం మించిపోతుండగా.. అక్షర్ పటేల్ సైతం బ్యాట్‌తో మెరవాలని జట్టు కోరుకుంటుంది. కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్ స్పిన్ జోడీ మరోసారి భారత్‌కు కీలకం. ముకేశ్ కుమార్, అర్షదీప్ సింగ్‌లు కొత్త బంతి, డెత్ ఓవర్లలో సవాల్ స్వీకరించాల్సి ఉంది.

విండీస్ ఉత్సాహంగా : భారత్‌తో టీ20 సిరీస్ ఫలితాన్ని మిడిల్ ఓవర్లలో షిమ్రోన్ హెట్‌మయర్, నికోలస్ పూరన్‌లు స్పిన్ ఎదుర్కోవటంపైనే ఆధారపడి ఉంటుందని ఆ జట్టు కెప్టెన్ పావెల్ ఆరంభంలోనే చెప్పాడు. నికోలస్ పూరన్ ధనాధన్ మోత మోగిస్తున్నాడు. కానీ షిమ్రోన్ హెట్‌మయర్ విఫలమవుతున్నాడు. వన్డేల్లో 11, 9, 4 పరుగులే చేసిన హెట్‌మయర్.. టీ20ల్లో 10, 22, 9 పరుగులే సాధించాడు. దక్షిణాఫ్రికాపై టీ20 సిరీస్‌ను 2-1తో గెల్చుకున్న కరీబియన్లు.. 2017 తర్వాత వరుసగా రెండో సిరీస్ సాధించాలనే పట్టుదలతో ఉన్నారు. ఆతిథ్య జట్టు ప్రణాళికల ప్రకారం నికోలస్‌కు తోడుగా హెట్‌మయర్ సైతం మెరిస్తే బ్యాటింగ్‌లో ఎదురుండదు. కెప్టెన్ పావెల్ గత మ్యాచ్‌లో ఫామ్ సాధించాడు. టాప్ ఆర్డర్‌లో కైల్ మేయర్స్, బ్రాండన్ కింగ్స్‌లు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయటం లేదు. మూడో స్థానంలో చార్లెస్ సైతం నిరాశపరుస్తున్నాడు. ఈ ముగ్గురు సైతం గాడిలో పడాలని కరీబియన్లు కోరుకుంటున్నారు. జేసన్ హోల్డర్ ఫిట్‌నెస్ సాధిస్తే తుది జట్టులో రోస్టన్ ఛేజ్ స్థానంలో ఆడనున్నాడు. షెఫర్డ్, మెక్‌కాయ్, అల్జారీ జొసెఫ్‌లు అంచనాల మేరకు రాణిస్తున్నారు.



టీ20 సిరీస్ ట్రోఫీతో రోవ్‌మాన్ పావెల్, హార్దిక్ పాండ్య

పిచ్ రిపోర్టు

కరీబియన్ పిచ్‌లపై స్వల్ప స్కోర్ల థ్రిల్లర్స్ చూశాం. కానీ లాడర్‌హిల్ భారీ స్కోర్లకు వేదిక. ఇక్కడ భారత్ తొలుత బ్యాటింగ్ చేసిన రెండు సార్లు 191, 188 పరుగులు చేసింది. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే వీలుంది. ఇక్కడ తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు 11 (13 మ్యాచుల్లో)మ్యాచుల్లో విజయాలు సాధించింది. భారత్, విండీస్ ఇక్కడ ఆరు మ్యాచుల్లో తలపడగా నాలుగింట భారత్ గెలుపొందగా, ఓ మ్యాచ్ విండీస్ నెగ్గింది. వర్షంతో ఓ మ్యాచ్ రద్దయ్యింది.

వర్షం సూచన

తొలి మూడు టీ20లకు సైతం వర్షం సూచనలు కనిపించినా.. వరుణుడు అంతరాయం కలిగించలేదు. నాల్గో టీ20కి సైతం వర్షం సూచనలు ఉన్నాయి. మ్యాచ్ రోజు 47 శాతం వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ తెలిపింది. వర్షం నేపథ్యంలో ఛేదనకు మొగ్గు చూపే అవకాశాలు సైతం లేకపోలేదు. అమెరికాలో వరుణుడు ఆటంకం కలిగిస్తాడేమో చూడాలి.

తుది జట్లు (అంచనా)

భారత్ : యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య (కెప్టెన్), అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, ముకేశ్ కుమార్, యుజ్వేంద్ర చాహల్.

వెస్టిండీస్ : కైల్ మేయర్స్, బ్రాండన్ కింగ్, జాన్సన్ ఛార్లెస్, నికోలస్ పూరన్ (వికెట్ కీపర్), రోవ్‌మాన్ పావెల్ (కెప్టెన్), షిమ్రోన్ హెట్‌మయర్, జేసన్ హోల్డర్, రోమారియో షెఫర్డ్, అకీల్ హోసేన్, అల్జారీ జొసెఫ్, ఒబెడ్ మెక్‌కాయ్.

మళ్లీ నిలుపుదల!

రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలపై పంజాబ్, హర్యానా హైకోర్టు స్టే



నవతెలంగాణ-న్యూఢిల్లీ

మల్లయోధులు సహా భారత క్రీడా రంగంలో అత్యంత ఆసక్తి రేకెత్తించిన భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) ఎన్నికలు మరోసారి వాయిదా పడ్డాయి. హర్యానా రెజ్లింగ్ సంఘం (హెచ్‌డబ్ల్యూఏ) దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన ది పంజాబ్, హర్యానా హైకోర్టు ఈ మేరకు భారత రెజ్లింగ్ సమాఖ్యకు ఆగస్టు 12న (నేడు) జరగాల్సిన ఎన్నికలను నిలుపుదల చేస్తూ ఆదేశించింది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన డబ్ల్యూఎఫ్ఐ ఎన్నికలు.. తాజాగా న్యాయస్థానం స్టే ఆర్డర్‌తో మరోసారి వాయిదా పడింది. గతంలో గువహటి హైకోర్టు జులై 11న జరగాల్సిన ఎన్నికలపై స్టే విధించగా.. సుప్రీంకోర్టు నిలుపుదల ఆదేశాలపై స్టే ఇచ్చి ఎన్నికల ప్రక్రియకు లైన్ క్లియర్ చేసిన సంగతి తెలిసిందే.

స్టే ఎందుకంటే? : హర్యానాలో రెజ్లింగ్‌పై రెండు వర్గాలు పోటీపడుతున్నాయి. హర్యానా రెజ్లింగ్ సంఘానికి ఎంపీ దీపేందర్ హుడా అధ్యక్షుడిగా కొనసాగుతుండగా.. హర్యానా అమేచర్ రెజ్లింగ్ సంఘం పేరిట మరో అసోసియేషన్ సైతం ఉంది. డబ్ల్యూఎఫ్ఐతో పాటు హర్యానా ఒలింపిక్ సంఘం గుర్తింపు తమకే ఉందని హర్యానా అమేచర్ రెజ్లింగ్ సంఘం వాదించింది. దీంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అమేచర్ రెజ్లింగ్ సంఘానికి ఓటు హక్కు కల్పించారు. రిటర్నింగ్ ఆఫీసర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హర్యానా రెజ్లింగ్ సంఘం న్యాయస్థానంలో పిటిషను దాఖలు చేసింది. హర్యానా అమేచర్ రెజ్లింగ్ సంఘానికి డబ్ల్యూఎఫ్ఐ గుర్తింపు ఉంది కానీ, హర్యానా ఒలింపిక్ సంఘం నుంచి గుర్తింపు లేదని హైకోర్టులో అడ్వకేట్ రవీందర్ మాలిక్ వాదించారు. తప్పుడు ఆధారాలతో హర్యానా అమేచర్ రెజ్లింగ్ సంఘం ఎన్నికల్లో ఓటు వేస్తే.. ఎన్నికలు సైతం చెల్లవని రవీందర్ తెలిపారు. దీంతో జస్టిస్ వినోద్ ఎస్ భరద్వాజ్ నేడు జరగాల్సిన ఎన్నికలపై స్టే విధించారు.

ఇప్పుడెలా? : నేడు జరగాల్సిన ఎన్నికలు వాయిదా పడటంతో భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ నుంచి సస్పెన్షన్ ఎదుర్కొనే ప్రమాదంలో పడింది. ఎన్నికలు వాయిదా పడితే వేటు వేసేందుకు వెనుకాడమని ఇదివరకే యుడబ్ల్యూడబ్ల్యూ హెచ్చరించింది. మరోవైపు మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ అనుచరులు రెజ్లింగ్ సమాఖ్య ఎగ్జిక్యూటివ్ కమిటీలో ఎన్నికయ్యేందుకు రంగం సిద్ధం చేసుకోవటంతో ఆందోళనకు దిగిన రెజ్లర్లు కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌తో సమావేశమయ్యారు. బ్రిజ్‌భూషణ్, అతడి కుటుంబ సభ్యులతో పాటు సన్నిహితులు, అనుచరులను సైతం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిలువరించాలని మహిళా రెజ్లర్లు క్రీడాశాఖ మంత్రిని కోరారు. పంజాబ్, హర్యానా హైకోర్టు తీర్పును డబ్ల్యూఎఫ్ఐ అడ్‌హాక్ కమిటీ సుప్రీంకోర్టులో సవాల్ చేసే అవకాశం ఉంది.

టాప్‌లేపిన కిరాక్ హైదరాబాద్

- సెమీస్ చేరిన తెలుగు జట్టు
- ప్రొ పంజా లీగ్ తొలి సీజన్

న్యూఢిల్లీ : ప్రొ పంజా లీగ్ (ఆర్మ్ రెజ్లింగ్)లో తెలుగు రాష్ట్రాల జట్టు, కిరాక్ హైదరాబాద్ టాప్ లేపింది. గ్రూప్ దశలో పది మ్యాచుల్లో ఏకంగా ఎనిమిదింట విజయాలు నమోదు చేసిన కిరాక్ హైదరాబాద్ 137 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. శుక్రవారం న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో ముంబయి మజిల్‌పై కిరాక్ హైదరాబాద్ 13-9తో గెలుపొందింది. సీజన్లో వరుసగా ఏడో విజయం నమోదు చేసిన కిరాక్ హైదరాబాద్.. వరుస విజయాల ఊపుతో సెమీఫైనల్లోకి ప్రవేశించింది. హైదరాబాద్ ఆర్మ్ రెజ్లర్లు సిద్దార్థ్ మలాకర్, జగదీశ్, స్టీవ్ థామస్, మధుర, షోయబ్ అక్తర్‌లు రాణించారు.



హైదరాబాద్‌ను అగ్రస్థానంలో నిలిపి, సెమీఫైనల్స్‌కు చేర్చిన ఆర్మ్ రెజ్లర్లను ఫ్రాంచైజీ యజమానికి నెదురుమల్లి గౌతం రెడ్డి, సీఈవో త్రినాథ్ రెడ్డి అభినందించారు. నేడు జరిగే ప్రొ పంజా లీగ్ సెమీఫైనల్లో రోహతక్ రౌడీస్‌తో కిరాక్ హైదరాబాద్ తలపడనుండగా.. కోచి కెడి'ఎస్‌తో ముంబయి మజిల్ పోటీపడనుంది. ఆదివారం ఫైనల్స్ జరుగుతాయి.

రోమానియాకు ఆసియా రెజ్లర్లు

- విదేశీ శిక్షణకు ఆరుగురు మల్లయోధులు



న్యూఢిల్లీ : ఆసియా క్రీడల్లో పోటీపడనున్న ఆరుగురు రెజ్లర్లను క్రీడామంత్రిత్వ శాఖ శుక్రవారం విదేశీ శిక్షణ శిబిరానికి పంపించింది. రోమానియాలో శిక్షణ క్యాంప్‌లో భాగంగా అక్కడ జరుగున్న రెండు కాంపిటీషన్లలో సైతం ఆరుగురు రెజ్లర్లు పోటీపడనున్నారు. ఈ మేరకు క్రీడామంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. గ్రీకో రోమన్ విభాగంలో పోటీపడుతున్న జ్ఞానేందర్ (60 కేజీలు), నీరజ్ (67 కేజీలు), వికాశ్ (77 కేజీలు), సునీల్ కుమార్ (87 కేజీలు), నరిందర్ చెమ్మ (97 కేజీలు), నవీన్ (130 కేజీలు) రోమానియాలో శిక్షణ పొందనున్నారు. ఇందులో వికాశ్, సునీల్ కుమార్, నరిందర్‌లు ఖేలో ఇండియా అథ్లెట్లు కావటం విశేషం. ఆరుగురు రెజ్లర్లు, సహాయక సిబ్బంది పూర్తి ఖర్చులను క్రీడాశాఖ భరించనుంది.

ఫైనల్లో హాకీ ఇండియా

- సెమీస్‌లో జపాన్‌పై 5-0తో గెలుపు



చెన్నై : హాకీ ఆసియా చాంపియన్‌షిప్స్ ట్రోఫీలో టీమ్ ఇండియా ఫైనల్లోకి దూసుకెళ్లింది. శుక్రవారం చెన్నైలో జరిగిన సెమీఫైనల్లో జపాన్‌పై ఏకపక్ష విజయం సాధించిన భారత్.. టైటిల్ పోరుకు చేరుకుంది. మరో సెమీఫైనల్లో దక్షిణ కొరియాపై 6-2తో గెలుపొందిన మలేషియా.. ఆదివారం టైటిల్ పోరులో ఆతిథ్య భారత్‌తో తలపడనుంది. ఇక సెమీస్‌లో జపాన్‌పై మనోళ్లు గోల్స్ వర్షం కురిపించారు. అర్షదీప్ (19), హర్మన్‌ప్రీత్ (పెనాల్టీ, 23), మన్‌ప్రీత్ (30), సుమిత్ (39), కార్తీ (51 నిమిషం) గోల్స్ నమోదు చేశారు. చివరి మూడు క్వార్టర్లలో జపాన్ డిఫెన్స్‌ను ఛేదించిన భారత్.. 5-0తో ఎదురులేని విజయం సాధించింది. దిగ్గజ గోల్‌కీపర్ పిఆర్ శ్రీజేశ్ ఈ మ్యాచ్‌లో కెరీర్ 300వ మ్యాచ్ ఆడాడు.

నవచిత్రం

వినాయక చవితి కానుకగా చంద్రముఖి 2 రిలీజ్

రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ భారీ బడ్జెట్ మూవీ 'చంద్రముఖి 2'. బాలీవుడ్ హీరోయిన్ కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో నటిస్తోంది. సీనియర్ డైరెక్టర్ పి.వాసు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. డిఫరెంట్ కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలతో పాటు భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మిస్తున్న అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ ఈ సినిమాను అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తోంది. సుభాస్కరన్ నిర్మాత. శుక్రవారం ఈ సినిమా నుంచి 'స్వాగతాంజలి...' అనే లిరికల్ పాటను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో కంగనా రనౌత్ ఆభరణాలను ధరించి రాజనర్తకి చంద్రముఖిలా డాన్స్ చేయటాన్ని చూడొచ్చు.



కంగనా రనౌత్

ఇక సినిమా కోసం వేసిన సెట్స్, కంగనా రనౌత్, రాఘవ లారెన్స్ కాస్ట్యూమ్స్ వావ్ అనిపిస్తున్నాయి. అలాగే ఆస్కార్ విన్నర్ ఎం.ఎం.కీరవాణి సంగీత సారథ్యంలో పాట వినసొంపుగా ఉంది. శ్రీనిధి తిరుమల పాడిన ఈ పాటను చైతన్య ప్రసాద్ రాశారు. 2005లో పి.వాసు దర్శకత్వంలో రూపొందిన 'చంద్రముఖి' సినిమా ఎంత పెద్ద బ్లాక్ బస్టర్ హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే. హర్రర్ జోనర్‌లో సరికొత్త సెన్సేషన్‌ను క్రియేట్ చేసిన 'చంద్రముఖి' చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు 'చంద్రముఖి 2' సినిమాను రూపొందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మూవీకి ఆర్.డి.రాజశేఖర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. జాతీయ అవార్డ్ గ్రహీత తోట తరణి ప్రొడక్షన్ డిజైనర్, ఆంథోని ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. వినాయక చవితి కానుకగా ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ లెవల్లో విడుదల చేస్తున్నారు' అని చిత్ర బృందం తెలిపింది. వడివేలు, లక్ష్మీ మీనన్, మహిమా నంబియార్, రాధికా శరత్ కుమార్, విఘ్నేష్, శృష్టి డాంగే, శుభిక్ష, సాయి అయ్యప్పన్, సురేష్ మీనన్, శత్రు, టి.ఎం.కార్తీక్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.



నేహా శెట్టి, కిరణ్ అబ్బవరం

అంచనాలు పెంచిన పాటలు..

కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'రూల్స్ రంజన్'. రత్నం కృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో 'డీజే టిల్లు' ఫేమ్ నేహా శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. ఈ సినిమాని స్టార్ లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళి కృష్ణ వేమూరి నిర్మిస్తున్నారు. అమ్రిష్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు. ఇప్పటికే విడుదలైన 'ఎందుకు రా బాబు', 'సమ్మోహనుడా', 'నాలో లేనే లేను' అనే మూడు పాటలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రతి పాట దేనికదే ప్రత్యేకను చాటుకుంటూ కట్టి పడేశాయి. పాటలు సినిమాపై అంచనాలను పెంచేశాయి. 'సమ్మోహనుడా' మెలోడీ పాట యూట్యూబ్‌లో 14 మిలియన్ల మార్కును దాటి విశేష ఆదరణ పొందుతోంది. 'నాలో లేనే లేను', 'ఎందుకు రా బాబు' పాటలు కూడా తక్కువ సమయంలోనే 6 మిలియన్లు, 3 మిలియన్ల వీక్షణలను సంపాదించి సత్తా చాటాయి. ఈ మూవీ ట్రైలర్‌ను ఈనెల 18న విడుదల చేస్తున్నారు. భావోద్వేగాలు, ప్రేమ, హాస్యం, అద్భుతమైన సంగీతం కలగలిసిన ఈ విందుభోజనం లాంటి చిత్రం కుటుంబ ప్రేక్షకులను, యువతను ఆకట్టుకునేలా ఉంటుందని చిత్రబృందం నమ్మకంగా చెబుతోంది. ఇప్పటికే సినిమా చిత్రీకరణ పూర్తయింది. నిర్మాణానంతర కార్యక్రమాలు కూడా చివరి దశకు చేరుకున్నాయి. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ రెండో వారంలో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

ఆద్యంతం వైవిధ్యభరితం

'నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి, మన్మధుడు' లాంటి ఎన్నో విజయవంతమైన చిత్రాలను అందించిన డైరెక్టర్ కె. విజయభాస్కర్ చాలా విరామం తర్వాత చేస్తున్న యూత్‌ఫుల్ ఫన్ అండ్ థ్రిల్లర్ ఎంటర్‌టైనర్ 'జిలేబి'. ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ ఎస్ఆర్కే ఆర్ట్స్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అంజు అశ్రాని చిత్రాన్ని సమర్పిస్తున్నారు. విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో శివాని రాజశేఖర్ కథానాయికగా నటిస్తోంది. రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషిస్తున్నారు.

ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం టీజర్, పాటలకుకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ట్రైలర్‌ని విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్ అవుట్ అండ్ అవుట్ ఫన్ అండ్ థ్రిల్ రైడ్‌ని అందించింది.



శివాని రాజశేఖర్, శ్రీకమల్

దర్శకుడు విజయ్ భాస్కర్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఫన్ ఫుల్ యూత్ ఎంటర్‌టైనర్ అందించబోతున్నారని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ట్రైలర్‌లో శ్రీకమల్, శివాని రాజశేఖర్ పాత్రలు వినోదాత్మకంగా ఉన్నాయి. చివర్లో హర్రర్ ఎలిమెంట్స్ చాలా క్యూరియాసిటీ పెంచాయి. మణిశర్మ అందించిన నేపథ్య సంగీతం ఫన్, థ్రిల్‌ను మరింత ఎలివేట్ చేసింది. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి. ఈనెల 18న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. మురళీ శర్మ, గెటప్ శ్రీను, గుండు సుదర్శన్, బిత్తిరి సత్తి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డీవోపీ: సతీష్ ముత్యాల, ఎడిటర్ : ఎం.ఆర్ వర్మ

ఛాలెంజింగ్ రోల్ చేశా..

శ్రీ సింహ కోడూరి కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్'. కావ్యా కళ్యాణ్ రామ్ హీరోయిన్. వారాహి చలనచిత్రం, క్రిషి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై ఫణిదీప్ దర్శకత్వంలో రజినీ కొర్రపాటి, రాకేష్ రెడ్డి గడ్డం, హిమాంక్ రెడ్డి దువ్వూరు ఈ సినిమాను నిర్మించారు. ఈ సినిమా నేడు (శనివారం) గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది.



శ్రీసింహ కోడూరి

ఈ సందర్భంగా హీరో శ్రీసింహ కోడూరి మీడియాతో మాట్లాడుతూ, 'ఇందులో సూర్య అనే యువకుడి పాత్రలో కనిపిస్తాను. ఇప్పటి వరకు నేను చేసిన నాలుగు సినిమాల్లో ఇది నా క్యారెక్టర్ మీదనే రన్ అవుతుంది. ఎమోషన్స్ కూడా ఎక్కువగా ఉంటాయి. నటుడిగా సంతృప్తిని ఇచ్చిన సినిమా. ఇందులో హీరో తన ఎమోషన్స్‌ను బైక్ వల్ల కంట్రోల్ చేసుకోగలుగుతాడు. హీరోకి లైఫ్‌లో బైక్ వల్ల చాలా విషయాలు జరుగుతాయి. అందుకనే హీరో తన బైక్‌నే ఉస్తాద్ అని పిలుచు కుంటుంటాడు. ఎలాంటి గోల్‌లేని వ్యక్తి బైక్ వల్ల ఎలా సరైన దారిలో పడ్డాడనేదే కథ. సూర్య కాలేజ్ సమయంలో ఎలా ఉంటాడు, కాలేజ్ తర్వాత లైఫ్‌లో ఏం చేయాలో తెలియని స్థితి. పైలట్ అయిన తర్వాత తన లైఫ్ ఎలా సాగుతుందనేది చూడొచ్చు. కాలేజ్ కుర్రాడి పాత్ర చేస్తున్నప్పుడు ఎక్సర్‌సైజులు, స్పెషల్ డైట్ తీసుకుని బరువు తగ్గాను. ఇక మరో పాత్ర కోసం గడ్డం, జుట్టు పెంచాను. ఇలా మూడు వేరియేషన్స్‌లో కనిపించటం అనేది ఛాలెంజింగ్‌గా అనిపించింది' అని తెలిపారు.

అద్భుతమైన క్లైమాక్స్

శ్రీ సుమన్ వేంకటాద్రి ప్రొడక్షన్స్ - పద్మాలయా ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా బేబీ డమరి సమర్పణలో నిర్మించిన సౌత్ ఇండియా చిత్రం 'ఎర్ర చీర'. ఇటీవల షూటింగ్‌తోపాటు పోస్ట్ ప్రొడక్షన్ పూర్తిచేసుకుని నవంబర్ 9న ఈ సినిమా విడుదలకు సిద్ధమైంది.

ఇందులో కళ్లు చెదిరేలా 36 నిమిషాల గ్రాఫిక్స్, లక్షలాది మంది అఘోరాలతో క్లైమాక్స్‌తో కూడిన మదర్ సెంటిమెంట్, హర్రర్, యాక్షన్ ఎలిమెంట్స్‌తో మంచి నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని నిర్మించామని నిర్మాతల్లో ఒకరైన ఎన్వీవీ సుబ్బారెడ్డి తెలిపారు. దీపావళి కానుకగా నవంబర్ 9న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం అని దర్శకుడు, నటుడు అయిన సుమన్ బాబు తెలిపారు.

ఈ సినిమాలో ప్రధాన పాత్రలలో శ్రీరామ్, అయ్యప్ప పీ శర్మ, సీనియర్ నటులు రాజేంద్ర ప్రసాద్ మనవరాలు సాయి తేజస్విని, కారుణ్య చౌదరి, కమల్ కామరాజు, సుమన్ బాబు, అజయ్, అలీ, రఘుబాబు, గీతాసింగ్, జీవ, భద్రం, సురేష్ కొండేటి, అన్నపూర్ణమ్మ, సత్య కృష్ణ తదితరులు నటించారు. ఈ చిత్రానికి మాటలు- గోపి విమల పుత్ర, సంగీతం- ప్రమోద్ పులిగిల్ల, నిర్మాతలు-సుమన్ బాబు, ఎన్‌వివి. సుబ్బారెడ్డి, కథ-స్క్రీన్ ప్లే-దర్శకత్వం : సుమన్ బాబు.



శ్రీరామ్

నాయి బ్రాహ్మణుల జీవితాల నేపథ్యంలో..

మల్లిక్ బాబు, వినయ్, ఇషా, ప్రియాన్స్ హీరో, హీరోయన్లుగా నటిస్తున్న సినిమా 'దుమారం'. సుమన్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ చిత్రాన్ని జీఎల్బీ సినిమా బ్యానర్ పై జీఎల్బీ శ్రీనివాస్ నిర్మిస్తూ, దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దర్శక, నిర్మాత జీఎల్బీ శ్రీనివాస్ మాట్లాడుతూ,'నాయి బ్రహ్మణుల జీవితాల నేపథ్యంతో సాగే చిత్రమిది. పూర్తి కమర్షియల్ అంశాలతో సాగుతుంది. సోమవారం నుంచి కొమురవెల్లిలో చిత్రీకరణ కొనసాగిస్తాం. హీరో తండ్రి పాత్రలో సుమన్ నటిస్తున్నారు. అందరినీ ఆకట్టుకునేలా సినిమా ఉంటుంది' అని తెలిపారు.'నాయి బ్రహ్మణుల జీవితాలు, ఈ వృత్తిలో వారు పడుతున్న ఇబ్బందులను ఈ సినిమాలో చూపిస్తున్నాం. నేను బార్బర్ క్యారెక్టర్ చేస్తున్నాను' అని సుమన్ చెప్పారు.



ఇషా, మల్లిక్ బాబు, సుమన్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

గౌతం అదానికి భారీ షాక్..!

- అడిటర్‌గా వైదొలిగిన డెల్లాయిట్
- లావాదేవీల్లో విభేదాలు



న్యూఢిల్లీ: ప్రముఖ బిలియనీర్ గౌతం అదానీకి ఆడిటర్ డెల్లాయిట్ ఊహించని షాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లో ఆర్థిక లావాదేవీల్లో తేడాలపై సందేహాలు వ్యక్తం చేస్తూ.. డెల్లాయిట్ హాస్కిన్స్ అండ్ సెల్స్ సంస్థ ఆడిటర్‌గా వైదొలిగినట్లు శుక్రవారం బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ చేసింది. ఆర్థిక లావాదేవీల రికార్డింగ్‌లో తేడాలు రావడమే ఇందుకు కారణం. కొన్నేళ్లుగా అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ అడిటర్‌గా డెల్లాయిట్ కొనసాగుతుంది. అదానీ గ్రూప్ స్టాక్ మార్కెట్లలో అవకతవకలు, మోసాలకు పాల్పడుతున్నదని గత జనవరిలో యూఎస్ షార్ట్ సెల్లింగ్ కంపెనీ హిండెన్ బర్గ్ రీసెర్చ్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ అడిటర్‌గా డెల్లాయిట్ వైదొలుగుతుందని అనుమానాలు వ్యక్తం అవుతోన్నాయి.

కొన్ని లావాదేవీల విషయంలో కంపెనీ యాజమాన్యంతో డెల్లాయిట్‌కు విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. 2017-18 నుంచి అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ అడిటర్‌గా డెల్లాయిట్ కొనసాగుతుంది. గతేడాది 2021-22లో కొనసాగింపు ఒప్పందాన్ని కుదర్చుకుంది. వచ్చే ఐదేళ్లకు గాను ఆడిటర్‌గా నియమించుకుంది. అదాని పోర్ట్స్ స్థానిక చట్టాలకు లోబడి అదానీ కంపెనీలు వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నాయన్న సంగతి ధృవీకరించుకోలేదని డెల్లాయిట్ హాస్కిన్స్ పేర్కొంది. హిండెన్‌బర్గ్ ఆరోపణాలపై విస్తృత దర్యాప్తు చేసిన డెలాయిట్ ఈ నిర్ణయం తీసుకుందని సమాచారం. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఆడిటింగ్ సంస్థగా వైదొలగనున్నట్లు వచ్చే రెండు మూడు రోజుల్లో అధికారిక నిర్ణయం వెలుపడొచ్చని అంచనా. డెలాయిట్ స్థానంలో బిడిఒ ఇండియా ఎల్ఎల్‌పిఎస్ సంస్థను ఆడిటర్‌గా నియమించుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ అంశంపై డెలాయిట్ హాస్కిన్స్ అండ్ సెల్స్, బిడిఒ, అదాని పోర్ట్స్ కానీ అధికారికంగా స్పందించలేదు.

రుణాలు ప్రియం

- వడ్డీ రేట్లు పెంచిన పలు బ్యాంక్‌లు

న్యూఢిల్లీ : రుణాలపై వడ్డీ రేట్లను పెంచుతూ పలు ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు నిర్ణయం తీసుకున్నాయి. ఆర్‌బిఐ రెపోరేటును యథాతథంగా కొనసాగించాలని గురువారం నాటి ఎంపిసి భేటీలో నిర్ణయించినప్పటికీ.. నిధుల ఆధారిత రుణ రేట్ల (ఎంసిఎల్ఆర్)ను 10 బేసిస్ పాయింట్ల వరకు పెంచాలని మూడు బ్యాంక్‌లు భావించాయి. వీటిలో బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్‌తో సహా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఉన్నాయి. ఏడాది కాలపరిమితి ఎంసిఎల్ఆర్‌ను 8.65 శాతం నుంచి 8.70 శాతానికి చేర్చినట్లు బిఒబి తెలిపింది. కెనరా బ్యాంక్ కూడా 5 బేసిస్ పాయింట్లు పెంచి 8.70 శాతంగా నిర్ణయించింది. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 10 బేసిస్ పాయింట్లు పెంచి 8.50 శాతం నుంచి 8.60 శాతానికి చేర్చింది.

ఏథర్ నుంచి కొత్త 450ఎస్ స్కూటర్



బెంగళూరు : ప్రముఖ ద్విచక్ర విద్యుత్ వాహనాల కంపెనీ ఏథర్ కొత్తగా ఏథెర్ 450ఎస్ స్కూటర్‌ను విడుదల చేసింది. దీన్ని మూడు వేరియంట్లలో అందుబాటులోకి తెచ్చినట్లు ఆ కంపెనీ పేర్కొంది. ఒక్కసారి చార్జింగ్ చేస్తే 115 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చని తెలిపింది. 450ఎస్ ధరను రూ.1.29 లక్షలుగా నిర్ణయించింది. 115 కిలోమీటర్ల ప్రయాణించగల 450ఎక్స్ ధరను రూ.1.37 లక్షలుగా, 145 కిలోమీటర్ల రేంజ్ కలిగిన మరో వేరియంట్ ధరను రూ.1.44 లక్షలుగా ప్రకటించింది. దశలవారిగా స్కూటర్ల డెలివరీని ప్రారంభిస్తామని ఏథర్ ఎనర్జీ సిఇఒ తరుణ్ మెహతా తెలిపారు. ఓలాకు పోటీగా వీటిని ఆవిష్కరించినట్లు మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

మాక్స్ ఫ్యాషన్స్ ఫ్రీడమ్ ఆఫర్లు



హైదరాబాద్ : మ్యాక్స్ ఫ్యాషన్స్ ఫ్రీడం ఫెస్టివల్ ఆఫర్లను ప్రారంభించినట్లు తెలిపింది. ఆగస్ట్ 11 నుండి ఆగస్ట్ 15 వరకు తమ ఉత్పత్తులపై రాయితీలను అందిస్తున్నట్లు పేర్కొంది. ఇందులో భాగంగా తమ స్టోర్లలో ఎంపిక చేసిన శ్రేణీపై ఒక్కటి కొటే మరొక్కటి ఉచితంగా పొందే ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించింది. రాయితీ ఆఫర్‌లతో ఆనంధాలను పంచుకోవాలని పేర్కొంది.

లాట్ మొబైల్స్‌లో వార్షికోత్సవ ఆఫర్లు



హైదరాబాద్ : మల్టీబ్రాండ్ మొబైల్ రిటైల్ చెయిన్ లాట్ మొబైల్స్ 11 వార్షికోత్సవం సందర్భంగా నూతన ఆఫర్లను అందిస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ఎం అఖిల్ మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లోని 150కి పైగా స్టోర్స్‌ల్లో భారీ డిస్కౌంట్లపై ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు. రూ.3,999 విలువ చేసే ఎయిర్‌పాడ్స్ లేదా వైర్‌లెస్ బ్లూటూత్ హెడ్‌సెట్‌లను కేవలం రూ.11కే అందిస్తామన్నారు. తమ వద్ద కొనుగోలు చేసే ప్రతీ స్మార్ట్‌ఫోన్, స్మార్ట్ టివి, ఎయిర్ కండీషనర్స్ ఇతర ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులపై రూ.2500 వరకు ఇన్‌స్టాంట్ డిస్కౌంట్ ఇస్తున్నామన్నారు. తమ వద్ద ప్రారంభ ధర రూ.8,499 నుంచి స్మార్ట్ టివిలు, రూ.16,500తో బ్రాండెడ్ ల్యాప్‌టాప్‌లు లభ్యమవుతాయన్నారు. పలు మొబైల్స్‌పై రూ.10వేల వరకు క్యాష్ బ్యాక్, స్మార్ట్ గాడ్జెట్స్‌పై 80 శాతం వరకు తగ్గింపుతో ఉత్పత్తులు లభ్యమవుతాయని ఆ సంస్థ డైరెక్టర్ ఎం సుప్రజ తెలిపారు.

దీప్ మేళాను ప్రారంభించిన సుధా రెడ్డి



హైదరాబాద్ : నగరంలోని హైటెక్స్‌లో దీప్ మేళా సందడి మొదలైంది. ఈ నెల 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరగనున్న ఈ ప్రదర్శనను ఎంఇఐఎల్ డైరెక్టర్ సుధారెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మేళాలోని ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి దేశ నలుమూలల నుండి వచ్చిన వస్తువులను ఆమె తిలకించారు. ఇది దీపిక్షా మహిళా క్లబ్ ఆధ్వర్యంలో ఈ మేళా కొనసాగుతోంది. ఈ మేళా ద్వారా వచ్చిన ఆదాయాన్ని అనాథలకు సాయంగా ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

వసంత్ విల్లాలో చెడ్డి గ్యాంగ్ హల్‌చల్

- 40 తులాల బంగారు ఆభరణాలు చోరీ

నవతెలంగాణ-మియాపూర్

రంగారెడ్డి జిల్లా మియాపూర్‌లోని వసంత్ సిటీ విలాస్‌లో చెడ్డి గ్యాంగ్ హల్‌చల్ సృష్టించింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్ హైటెక్స్ రైల్వే ట్రాక్ సమీపంలో గల వసంత్ విల్లాస్‌లో చెడ్డి గ్యాంగ్ చొరబడింది. ఆ ఇండ్లలో సుమారు 40 తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లింది. రెండ్రోజుల కిందట జరిగిన ఈ ఘటన జరగ్గా ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. రామచంద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా చెడ్డి గ్యాంగ్ చోరీకి పాల్పడినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

ఫుడ్ సేఫ్టీ కమిషనర్‌గా హరిచందన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ఫుడ్ సేఫ్టీ కమిషనర్‌గా హరిచందనను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం హరిచందన ఆయుష్ కమిషనర్‌గా పనిచేస్తున్న విషయం తెలిసిందే.



వ్యవసాయ రంగంలో తెలంగాణే నెంబర్ వన్

ఎడిక్స్ ఏర్పాటు చరిత్రలో కొత్త అధ్యాయం

- అగ్రికల్చర్ డేటా ఎక్స్చేంజ్
- ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వ్యవసాయరంగంలో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. దేశానికే అన్నం పెట్టేంతగా ధాన్యం పండిస్తున్నామని చెప్పారు. రైతులకు బీమా కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తమదేనన్నారు. తెలంగాణ ప్రభుత్వం, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ సంయుక్త సహకారంతో ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి అగ్రికల్చర్ డేటా ఎక్స్చేంజ్(ఎడిక్స్), అగ్రికల్చర్ డేటా మేనేజ్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్(ఏడీఎంఎఫ్)ను హైదరాబాద్‌లోని శంషాబాద్ నోవాటెల్‌లో మంత్రి కేటీఆర్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎడిక్స్‌తో భారతీయ వ్యవసాయ చరిత్రలో ఒక కొత్త అధ్యాయం ఆవిష్కృతమైందన్నారు. వ్యవసాయ రంగానికి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌గా దీన్ని అభివృద్ధి చేశామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకమైన కాళేశ్వరాన్ని అతి తక్కువ సమయంలో నిర్మించామని చెప్పారు.

గతంలో పాలమూరు నుంచి వలసలు ఉండేవని, ఇప్పుడు లేవని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. రైతులకు ఉచితంగా 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. దేశంలో నాణ్యమైన పత్తి తెలంగాణ నుంచి వస్తున్నదని చెప్పారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించామనన్నారు. వ్యవసాయ డేటాను సరళంగా, సమర్థవంతంగా ఉపయోగించుకు నేందుకు ఎడిక్స్, ఏడీఎంఎఫ్ రెండూ సరైన ప్లాట్‌ఫారమ్‌లేనని కేటీఆర్ ఈ సందర్భంగా తెలిపారు. ప్రత్యేకంగా అగ్రి సెక్టార్‌లో డేటా ఆర్థిక వ్యవస్థకు పెద్ద ప్రోత్సాహాన్ని అందిస్తోందని అన్నారు. ఆహార వ్యవస్థల పరివర్తనను నడపడానికి, రైతుల జీవనోపాధిని మెరుగుపరచడానికివీలుగా ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించ డంలో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ హెడ్ పురుషోత్తం కౌశిక్ మాట్లాడుతూ 'వ్యవసాయ రంగంలో బాధ్యతాయుతమైన ఆవిష్కరణలకు డేటా, డిజిటల్ పర్యావరణ వ్యవస్థలు కీలకం. వ్యవసాయ డేటా మార్పిడి, డేటా నిర్వహణ ఫ్రేమ్‌వర్క్ అనేది బహుళ-వాటాదారుల శక్తిని హైలైట్ చేస్తుంది. వ్యవసాయ రంగంలో సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించేందుకు సంఘాలు, సమిష్టి చర్యగా కృషి చేయాలి' అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖల ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్, వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు, ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్ డైరెక్టర్ రమాదేవిలంక, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ చీఫ్ అడ్వైజర్ జె.సత్యనారాయణ, ఐఐఎస్‌సీ డైరెక్టర్ జి.రంగరాజన్, ఐయూడీఎక్స్ సీఈవో డాక్టర్ ఇందర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై డీజీపీ సమీక్ష

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గోల్కొండ కోటలో ఆగష్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను శుక్రవారం డీజీపీ అంజనీకుమార్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ఆరోజు ఉదయం సికింద్రాబాద్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి, 11 గంటలకు గోల్కొండ కోటలో జాతీయ పతాకావిష్కరణ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి అవాంతరాలు జరగకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు.

హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సీవీ ఆనంద్, అడిషనల్ డీజీ స్వాతి లక్రా, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, ప్రోటోకాల్ డైరెక్టర్ అరవింద్ సింగ్, టూరిజం కార్పొరేషన్ ఎండి మనోహర్, టిఎస్ఐఐసి ఎండి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. సందర్శకుల కోసం 14 ప్రత్యేక ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. లైవ్ కవరేజ్ కోసం 10 కెమెరా యూనిట్లు, లైవ్ కవరేజ్ లింకింగ్‌కు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సభకు వచ్చిన ముఖ్య అతిధులు, అధికారులు, సందర్శకులు, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

విద్యార్థుల కోసం 'గాంధీ' సినిమా

స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకల సందర్భంగా ఈ నెల 14 నుంచి 24వ తేదీ వరకు అన్ని జిల్లాల్లోని 582 సినిమా స్క్రీన్లలో 'గాంధీ' చలన చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించనున్నట్టు సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 14వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 11.30 గంటల వరకు, 16 నుంచి 24వ తేదీ వరకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు ఈ చిత్రాన్ని ప్రదర్శిస్తున్నామన్నారు. అయితే 15, 20 తేదీల్లో ఈ చిత్ర ప్రదర్శనలు ఉండబోవన్నారు. విద్యార్థులు, సాధరణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, గాంధీ చిత్రాన్ని వీక్షించాలని విజ్ఞప్తి చేశారు.

కొత్త కానిస్టేబుళ్లకు అక్టోబర్ 1 నుంచి శిక్షణ?

- వీరికి శిక్షణపై పోలీసు అధికారులకు
- వారం పాటు తరగతులు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో కొత్తగా నియమితులవుతున్న కానిస్టేబుళ్లకు అక్టోబర్ 1 నుంచి శిక్షణను ప్రారంభించటానికి పోలీసు శాఖ రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలిసింది. ఈ అంశంలో రాష్ట్రంలోని పోలీసు ట్రెనింగ్ కాలేజీలు, జిల్లా ట్రెనింగ్ కాలేజీలు, సిటీ ట్రెనింగ్ కాలేజీలతో పాటు ఆర్.బి.వి.ఆర్ పోలీసు అకాడెమీ సైతం అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని సూచనలతో కూడిన సమాచారం నగర పోలీసు కమిషనర్లు, జిల్లాల ఎస్పీలతో సహ సంబంధిత అధికారులకు వెళ్లినట్టు తెలిసింది. రాష్ట్రంలో దాదాపు 16వేల మంది కానిస్టేబుళ్ల, తత్సమాన పోస్టుల కానిస్టేబుళ్ల అభ్యర్థులకు తుది రాత పరీక్ష నిర్వహించటం, అందులో అర్హత సాధించినవారి వివరాలను టీఎస్ఎల్‌పీఆర్‌బీ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా, వీరిలో ఎంత మందిని కటాఫ్ మార్కుల ద్వారా పోస్టులకు ఎంపిక చేసే ప్రక్రియను సాగిస్తున్న బోర్డు త్వరలోనే ఫలితాలను ప్రకటించనున్నది. ఈ నేపథ్యంలో పోలీసు శాఖకు చెందిన ట్రెనింగ్ విభాగం అధికారులు.. రాబోతున్న కొత్త కానిస్టేబుళ్ల శిక్షణకు సంబంధించి ఏర్పాట్లను చేసుకుపోతున్నారు. అయితే, వీరి ట్రెనింగ్ కార్యక్రమాన్ని అక్టోబర్ 1 నుంచి మొదలు పెట్టాలని సూత్రప్రాయంగా అధికారులు నిర్ణయించినట్టు తెలిసింది. వీరికి శిక్షణనివ్వటానికి గానూ రాష్ట్రవ్యాప్తంగా 64 మంది అధికారులకు ఆర్.బి.వి.ఆర్ పోలీసు అకాడెమీలో శిక్షణనివ్వనున్నారు. వీరికి ఈనెల 21 నుంచి 26 వరకు శిక్షణనివ్వడానికి పోలీసు అకాడెమీలో ఏర్పాట్లు చేసినట్టు తెలిసింది.శిక్షణ సమయంలో కొత్త కానిస్టేబుళ్లు ఏ విధంగా వ్యవహరించాలి? వారిలో ఎలాంటి క్రమ శిక్షణను కల్పించాలి? మొదలుకొని వారికి బోధించే అంశాలకు సంబంధించి కూడా ట్రైనర్స్‌కు తర్ఫీదునియ్యనున్నారని తెలిసింది. ఈ 64 మంది అధికారులను ఎంపిక చేసి పంపించే బాధ్యతను నగర పోలీసు కమిషనర్లు, జిల్లాల ఎస్పీలకు డీజీపీ అప్పగించారని సమాచారం.

బాపుపై దాడి చేసిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు పెట్టాలి



నవతెలంగాణ-కోటపల్లి

మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం షెట్‌పల్లి గ్రామంలో దళిత రైతు దుర్గం బాపుపై దాడి చేసిన సూరం రాంరెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. రాంరెడ్డిపై చర్య తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ, పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంకె రవి మాట్లాడుతూ.. నిందితులపై చర్యలు తీసుకోకపోవడంతో నియోజకవర్గంలో గతంలో ఇలాంటి ఘటనలు అనేకం జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. మందమర్రి మండలం మామిడిగట్టు, జైపూర్ మండలం గంగిపల్లిలో దళితులపై దాడి జరిగిందన్నారు. సిర్సా గ్రామంలో ప్రేమ పేరుతో పెండ్లి చేసుకొని వెన్నెల అనే దళిత అమ్మాయి మరణానికి పెత్తందారులు కారణమయ్యారని తెలిపారు. లింగన్నపేటలో దళిత బాలికను చంపేశారని చెప్పారు. తాజాగా దళిత రైతును కట్టేసి కొట్టారని, ఇన్ని దుర్మార్గాలు జరుగుతుంటే జిల్లా అధికార యంత్రాంగం ఏం చేస్తున్నట్టని ప్రశ్నించారు. దుర్గం బాపుపై దాడి చేసి, కొట్టి అవమానపరిచిన సూరం రామిరెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు తిగిరి పునరావృతం కాకుండా మండలాల్లో, గ్రామాల్లో ప్రతినెలా సమావేశాలు నిర్వహించాలని కోరారు. బాధిత రైతు బాపుకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. అంతకు ముందు బాపు ఇంటికెళ్లి పరామర్శించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) చెన్నూర్ పట్టణ కార్యదర్శి ఎండి అవేజ్, కావేరి, మండల కార్యదర్శి రవి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్, నాయకులు గద్దం పోసక్క, ఉమారాణి, దాసరి సంధ్య, మారయ్య, నగేష్, బండారి రాజేశ్వరి, సుందిల్ల రాజేశ్వరి, రుక్సానా, మధు, రమ్య, ఆర్ఎం.ఖాన్, బండారి శ్రీనివాస్, రేణుక, ప్రసన్న, రజిత, సౌందర్య, మంజుల, రమేష్, శంకర్, మధుకర్, జక్కయ్య, రాజన్న, పద్మ, లక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎల మానవహారంఎమ్మెల్యేలకు వినతులు


ఏఎన్ఎం నియామక నోటిఫికేషన్ రద్దుకు డిమాండ్

నవతెలంగాణ- విలేకరులు

నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం వివిధ రూపాల్లో నిరసన తెలిపారు. వివిధ కార్మిక సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారిపై మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏఎన్ఎంల నియామకం కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఇది ఇప్పటివరకు పని చేస్తున్న వారికి గుదిబండగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలను ఫణంగా పెట్టి రెండో ఏఎన్ఎంలు కరోనా సమయంలో విధులు నిర్వర్తించారని చెప్పారు. గతంలో రోస్టర్ విధానంలో పరీక్ష రాసి రెండో ఏఎన్ఎంల నియామకం చేపట్టారని, మళ్లీ వారిని పరీక్ష రాయాలనడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేయాలని, పాతవారికి వెయిటేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే 16 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయుసీ,సీపీఐ,ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు. మంచిర్యాలలో కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గోమాస ప్రకాష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావుకు వినతిపత్రం అందజేశారు.నల్లగొండ జిల్లా కేంద్రంలో డీఎంహెచ్ఓ కార్యాలయం నుంచి గడియారం సెంటర్ వరకు భారీ ర్యాలీ, నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద సెకండ్ ఏఎన్ఎంలు నిరసన తెలిపి మానవహారం నిర్వహించారు. అర్వపల్లి మండలకేంద్రంలో సెకండ్ ఏఎన్ఎంలు జనగాం,సూర్యాపేట రహదారిపై మానవహారంగా ఏర్పడ్డారు. కోదాడ పట్టణంలోని రంగాథియేటర్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మానవహారం, రాస్తారోకో నిర్వహించారు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. నోటిఫికేషన్ రద్దు చేసి, కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఫస్యుద్దీన్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలయంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు.

ప్రపంచ గమనం


రష్యాపై ఆంక్షల పర్యవసానం... జర్మన్ పరిశ్రమలు నాశనం



యూరోపియన్ యూని యన్‌లో అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన జర్మనీ పరిశ్రమలు రష్యాపైన ఆంక్షలు విధించటం వల్ల నాశనమౌతున్నాయని జర్మన్ పార్లమెంట్ సభ్యుడు, యూవె షుల్జ్ హెచ్చరించారు. మితవాద ఏఎఫ్డీ పార్టీ సభ్యుడైన షుల్జ్ ఆ పార్టీ వెబ్ సైట్‌లో ఒక ప్రకటన చేస్తూ రష్యాను నష్టపరచాలనే ఆంక్షలు ఘోరంగా విఫలమవటమే కాకుండా అవి జర్మన్ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశాయని చెప్పాడు. పర్యవసానంగా 2022లో రష్యన్ ఫెడరేషన్ జర్మనీని వెనక్కు నెట్టి ప్రపంచంలో ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిందన్నారు. తాజా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ రిపోర్ట్ ప్రకారం ప్రపంచంలోని ఐదు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో రష్యా ఒకటి. పర్చేజ్ పవర్ ప్యారిటీ(పీపీపీ) ని అనుసరించి 2022 చివరలో ఐరోపా ఖండంలో చరిత్రలో ఏ దేశంపైనా విధించని ఆంక్షలను విధించినప్పటికీ రష్యా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. పీపీపీతో కొలిచినప్పుడు ఐదు ట్రిలియన్ డాలర్ల జర్మన్ ఆర్థిక వ్యవస్థను రష్యా అధిగమించిందని ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎమ్ఎఫ్)లు ప్రచురించిన అంచనాలు తెలియజేస్తున్నాయి. 31ట్రిల్లియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థతో చైనా ప్రపంచంలో అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిదని, ఆ తరువాత స్థానాలలో అమెరికా, ఇండియా, జపాన్‌లు ఉన్నాయని, పది అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఇండోనేషియా, బ్రాజిల్, టర్కీలు ఉన్నాయని ప్రపంచ బ్యాంకు ప్రచురణ పేర్కొంది. రష్యాపైన విధించిన ఆంక్షల ప్రభావం జర్మన్ ఆర్థిక వ్యవస్థపైన వినాశకరంగా ఉన్నదని నిరాశాజనకమైన 2023 జర్మన్ ఆర్థిక సూచికలు తెలియజేస్తున్నాయని షుల్జ్ పేర్కొన్నాడు. జర్మనీలో వస్తువుల తయారీ ఉత్పత్తి దిగజారటం కొనసాగుతున్నట్టు తెలుస్తోంది. కాబట్టి జర్మన్ ఆర్థిక వ్యవస్థ మరింతగా దెబ్బతినకముందే వెంటనే రష్యాపైన విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని సదరు పార్లమెంట్ సభ్యుడు విజ్ఞప్తి చేశాడు.

జర్మన్ ఆర్థిక వ్యవస్థ ఇక ఏమాత్రం పోటీపడే స్థితిలో లేదని, అది 'జబ్బుపడిన ఐరోపా వాసి'గా మారిపోయిందని మెటల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పరిశ్రమలకు చెందిన జర్మన్ ఫెడరేషన్ ఆఫ్ ఎంప్లాయర్స్ అసోషియేషన్స్ అధినేత, స్టెఫాన్ వోల్ఫ్ అన్నారు. ఈ సంవత్సరం రెండవ అర్ధభాగంలో జర్మనీలో మాంధ్యం నెలకొనే అవకాశమున్నట్టు ఆయన అంచనా వేస్తున్నాడు. ఉక్రెయిన్‌తో రష్యా చేస్తున్న యుద్ధం కారణంగా యూరోపియన్ యూనియన్ రష్యపైన ఆంక్షలను విధించిన తరువాత యూరోప్ లో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన జర్మనీకి రష్యా గ్యాస్, చమురు ఎగుమతులు నిలిచిపోయాయి. అంతకుముందు జర్మనీ ఆర్థిక వ్యవస్థ గ్యాస్ డిమాండ్‌లో 40శాతం, చమురు అవసరాల్లో మూడవ వంతు రష్యా నుంచి దిగుమతి అయ్యేవి.

ఆసియా ఆర్థిక వ్యవస్థల అవసరాలకు రష్యా చమురు



జూన్ నెలలో భారత దేశం, చైనాలకు రష్యా అన్నిదేశాలకంటే ఎక్కువగా చమురును ఎగుమతి చేసిందని ఆర్గనైజేషన్ ఆఫ్ ద పెట్రోలియం ఎక్స్‌పోర్టింగ్ కంట్రీస్ (ఒపెక్) గురువారం విడుదల చేసిన చమురు మార్కెట్ నివేదిక పేర్కొంది. ఒపెక్ విడుదల చేసిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నదేమంటే ఒపెక్ రిపోర్టింగ్ కాలంలో చైనా చమురు దిగుమతుల మొత్తంలో 20శాతం రష్యా నుంచి వస్తోంది. గత ఆరు నెలలుగా చైనాకు అత్యధిక స్థాయిలో క్రూడ్‌ను ఎగుమతి చేస్తున్న దేశంగా రష్యా నిలిచింది. చైనాకు చమురును ఎగుమతి చేస్తున్న దేశాల్లో సౌదీ అరేబియా 15శాతంతో రెండవ స్థానంలోను, మలేషియా 11శాతంతో మూడవ స్థానంలోను నిలిచాయి. చైనా దిగుమతి చేసుకుంటున్న రష్యా చమురు జూన్ నెలలో 10.5మిలియన్ టన్నులుగా ఉంది. ఇది అంతకుముందు సంవత్సరం ఇదే నెలతో పోలిస్తే 40శాతం అధికం. మొత్తంమీద మే నెలతో పోల్చినప్పుడు చైనా చమురు దిగుమతులు 5శాతం పెరిగాయి. పరిమాణం పరంగా అవి రోజుకు(బీపీడీ) 12.7 మిలియన్ బ్యారెల్స్ చైనాకు దిగుమతి అవుతున్నాయి.అలాగే జూన్ నెలలో ఇండియా చేసుకున్న చమురు దిగుమతుల్లో 45శాతం రష్యా నుంచి వచ్చింది. గత సంవత్సరంగా ఇండియాకు అత్యధి కంగా క్రూడ్‌ను సరఫరా చేస్తున్న దేశంగా రష్యా నిలిచింది. ఇండియా చమురు దిగుమతుల్లో ఇరాక్ వాటా 17శాతం, సౌదీ అరేబియా వాటా 16 శాతంగా ఉన్నాయి. ఒపెక్ రిపోర్టింగ్ కాలంలో ఇండియా చేసుకుంటున్న మొత్తం దిగుమతులు మే నెలతో పోల్చినప్పుడు 3శాతం క్షీణించి 4.7 మిలి యన్ బిపిడిగా ఉన్నాయి. 2023లో మొదటి ఐదు నెలల కాలంలో ఇండి యా రష్యా నుంచి 37మిలియన్ టన్నుల చమురును దిగుమతి చేసుకు న్నది. ఇది 2022 సంవత్సరం అంతా చేసుకున్న దిగుమతులకంటే అధికం.ఇండియా, చైనాలు రష్యా చమురును చాలా తక్కువ ధరకు కొంటున్నాయి. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా రష్యాపైన పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షలవల్ల రష్యా తన సంప్రదాయ పశ్చిమ ఐరోపా మార్కెట్ ను కోల్పోవటంతో ఇండియా, చైనాలకే కాకుండా రష్యా చాలా దేశాలకు చమురు ధరను తగ్గించి అమ్ముతోంది.

కేసీఆర్‌ను మూడోసారి లక్ష మెజార్టీతో గెలిపించుకోవాలి

- గతుకుల గజ్వేల్‌ను బతుకుల గజ్వేల్‌గా మార్చారు : మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

రెండుసార్లు గజ్వేల్ నుంచి పోటీ చేసి వందేళ్లకు సరిపడే అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌ను మూడోసారి లక్ష మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత కార్యకర్తలపై ఉందని మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో బీసీబంధు చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. అనంతరం సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలిచిందని, ఆ ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. గజ్వేల్‌లో కాంగ్రెస్ ఖాళీ అయిందని, బీజేపీ జాడే లేకుండా పోతుందని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మౌలిక వసతులు సమకూర్చడంలో అన్ని వర్గాల వారికీ సమన్యాయం చేస్తుందన్నారు. గత పాలకులు చేయని సంక్షేమం మన ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్‌లో గెలవక ముందు ఒకప్పుడు గజ్వేల్ వెనుకబడిన ప్రాంతంగా ఉండేదన్నారు. రోడ్లు సరిగా ఉండేవి కాదన్నారు. గతుకుల గజ్వేల్‌ను బతుకుల గజ్వేల్‌గా కేసీఆర్ మార్చారని చెప్పారు. త్వరలో మరో వంద పడకల ప్రభుత్వాస్పత్రిని ప్రారంభించటోతున్నామని తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, ఎమ్మెల్సీ యాదరెడ్డి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పటేల్, ఎఫ్‌డీసీ చైర్మెన్ ప్రతాపరెడ్డి, డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.